సంపుటము - IX
నెం. 4

27 నవంబర్, 1998
శుక్రవారము
(శక సం. 1920
అగ్రహాయణ - 6)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

### విషయసూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభాకార్యక్రమము :<br>వాయిదా తీర్మానముల అనుమతి గురించి | ... 411 |
| 2. | ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు | ... 413 |
| 3. | ప్రకటన :<br>1. నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వాటి సమాధానములు (జాబితాలో చేర్చబడినవి) సభా సమక్షంలో ఉంచుట గురించి<br>2. 74 మరియు 304 నియమముల క్రింద ప్రస్తావించబడిన అంశముల (ఆజెండాలో చేర్చబడనివి) సమాధానములు వేరుగా సభ్యులకు పంపించుట గురించి. | ... 485 |
| 4. | జీరో అవర్ | ... 486 |
| 5. | సభాపతి రూలింగ్ :<br>హైకోర్టు జడ్జీల ఖాళీల భర్తీకై సిఫారసుల ప్రస్తావన గురించి | ... 513 |
| 6. | సభాసమక్షంలో ఉంచిన పత్రములు | ... 514 |
| 7. | నివేదికల సమర్పణ :<br>1. తిరుపతిలో పుష్పతోటను దుకాణాల సముదాయంగా మార్చుటను గూర్చి నియమించబడిన సభా సంఘం నివేదిక<br>2. గాజువాక పురపాలక సంఘంపై నియమించబడిన సభా సంఘం నివేదిక | ... 515 |

(తరువాయి మూడో కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1999

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | : శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉప సభాపతి | : శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : శ్రీ ఎ.వి. సూర్యనారాయణరాజు<br>శ్రీ కె. జయరాం<br>శ్రీ కరణం రామచంద్రరావు<br>డా. అబ్దుల్ రెహమాన్, ఎస్.<br>శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్<br>శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | : శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | : శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | : శ్రీ టి.వి. శర్మ<br>శ్రీ కె. తుల్జానందసింగ్ |
| ఉప కార్యదర్శులు | : శ్రీ టి.వి. సత్యనారాయణ<br>శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్<br>శ్రీ ఆర్. భాస్కరన్<br>శ్రీ ఆర్. అంజయ్య<br>శ్రీ సయ్యద్ అహమద్ |
| సహాయ కార్యదర్శులు | : శ్రీ ఎస్.వి. రామిరెడ్డి<br>శ్రీమతి వి. జయకుమారి<br>శ్రీమతి ఇందిరాగాంధి<br>శ్రీ పి. కాశిరాజు<br>శ్రీ కె. హరినారాయణరావు<br>శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎమ్.ఎ. సిద్దిఖీ<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ టి. పద్మారెడ్డి<br>శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| చీఫ్ రిపోర్టర్ | : శ్రీ ఎస్. రాజసదారామ్ |

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పదిహేనవ సమావేశము : పదవ రోజు)

---

శుక్రవారము, నవంబర్ 27, 1998.

---

(సభ ఉదయం 9.00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

### సభా కార్యక్రమము
### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- అధ్యక్షా, అడవులను మిగల్చడం లేదు, వన్యమృగాలను మిగల్చడం లేదు, అన్నింటినీ తినేస్తున్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- కోట్ల రూపాయల విలువచేసే కలపను దొంగ పర్మిట్లతో తీసుకెళుతున్నారు, ఖమ్మం జిల్లాలో అడవినంత నరికేశారు సార్, కాంట్రాక్టర్లు పోలీసు అధికారులు, ఫారెస్టు అధికారులు అంతా కలసి అడవులను నాశనం చేస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ ప్రభుత్వంవారు వన్యమృగాలను రక్షించలేకపోతున్నారు, అడవులను రక్షించలేకపోతున్నారు, జంతువులను మింగేస్తున్నారు.

Mr. Speaker:- Today, lot of agenda is there. I want to inform the House that I will give chance in zero hour to as many Members as possible as today is the last day. I will conduct the House upto 2.30 p.m., and you have to complete the agenda.

(Interruptions)

I have received four adjourfnment motion notices. The first notice was given by Sri P. Janardhan Reddy, Sri Gade Venkat Reddy, Sri J.C. Diwakar Reddy, Sri M. Kodanda Reddy, Sri K. Lakshminarayana, Sri K. Rambhupal Reddy, Sri K.R. Sures Reddy,



J.No.333-1

Dr. D.L. Ravindra Reddy, Sri M. Sashidhar Reddy, Dr. P.V. Ranga Rao, Sri G. Nagender, Sri T. Jeevan Reddy, Sri N. Varadarajulu Reddy, Sri M. Sikhamani, Sri Y.S. vivekananda Reddy, Sri G. Muddukrishnama Naidu, Sri Devineni Rajasekhar, Sri M. Narsimhulu, Sri Kotha Kota Prakash Reddy, Sri N. Gade Lingappa, Sri P. Indra Reddy, Sri R. Venkat Reddy, Sri R. Damodhar Reddy, Sri P. Rajasekharam, Sri E. Pratap Reddy, Sri S. Sambaiah, Sri D.S. Redya Naik, Sri N. Venkata Rama Raju, Smt. K. Jyothi Devi, Sri Gudibandi Venkat Reddy and Sri M. Narayana Reddy with regard to the smuggling of teakwood worth of crores of rupees from Khammam forest by the contractors with the connivence of the forest officials. It has been disallowed.

The second notice for adjournment motion was given by Sri Puvvada Nageswara Rao, Sri Ch. Rajeswara Rao, Sri Vanka Satyanarayana, Sri M. Anjaneyulu, Sri Ch. Vittal Reddy, Sri K. Subba Raju, Sri K. Ramakrishna, Sri D. China Mallaiah, Sri M.B. Chowhan, Sri U. Narayana Rao, Sri P. Saraiah, Sri V. Abbaiah, Sri G. Demudu, Sri G. Yadagiri Reddy, Sri G. Mallesh, Sri B. Pullaiah with regard to the large scale smuggling of forest produce in Khammam district with the connivence of corrupt forest officials. It has been disallowed.

The third notice for adjournment motion was given by Sri M. Narsimhulu with regard to the categorisation of Scheduled Caste community into A,B,C,D. It has been disallowed.

The fourth notice for adjournment motion was given by Sri P. Ramaiah, Sri N. Raghava Reddy, Sri Jakka Venkaiah, Sri M.A. Gafoor, Sri N. Narsimha Reddy, Sri N. Ram Mohan Rao, Sri D. Raja Gopal, Smt. P. Bharathi, Sri K. Venkata Narasaiah, Sri Kunja Bojji, Sri K. Ramulu, Sri S. Venkata Veeraiah, Sri J. Ranga Reddy, Sri T. Chenchaiah, Sri Ch. Raji Reddy with

Khammam district with the connivence of corrupt forest officials. It has been disallowed.

(Interruptions)

You raise it during zero hour, or you can mention it after completing the question hour. I will allow you. Question No.1 (6095) -- Minister for Higher Education.

(The Hon'ble Minister for Higher Education was not present in the House)

I will take up the first question later.

(Interruptions)

Don't waste the time of the House. Try to finish the question hour as early as possible so that you can avail time during the zero hour. Question No. 2 (4217) is postponed at the request of the Minister since he is at present in Adilabad in looking after all relief measures.

## ప్రశ్నలు-వాగ్రూప సమాధానములు

### కుడవెల్లివాగుపై రోడ్డు వంతెన

5—

*7576–సర్వశ్రీ ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి), టి. విజయరామారావు (గజ్వేల్), జి. వీరశివారెడ్డి (కమలాపురం), కె. అచ్చన్నాయుడు (హరిశ్చంద్రాపురం), పి. కేశవ్ (ఉరవకొండ), శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ రెడ్డి సత్యనారాయణ (మాడుగుల), కేతంరెడ్డి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), ఆర్. చంద్రశేఖరరెడ్డి (వనపర్తి), చింతల రామచంద్రారెడ్డి (వాయల్పాడు):- పంచాయతీరాజ్ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజామాబాద్, మెదక్ జిల్లాలను కలుపుతూ, తుజాల్పూర్, దోమకొండ మండలాల నుండి 3 కి.మీ. దూరంలో ప్రవహిస్తున్న కుడవెల్లి వాగుపై రోడ్డు వంతెన నిర్మించాలని 1981లోనే ప్రతిపాదించడం జరిగినదా;

(ఆ) అయినచో, ఆ రెండు జిల్లాలలోని వాణిజ్యాన్ని పెంపొందించుటకోసం ఈ వంతెన నిర్మాణాన్ని ఎప్పుడు చేపడతారు?

పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖామంత్రి తరఫున రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ టి· దేవేందర్‌గౌడ్):– (అ) లేదండీ·

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు·

శ్రీ ఎన్· అంజనేయులు:– అధ్యక్షా, కుడవల్లి వాగు నిజామాబాదు జిల్లా, మెదక్ జిల్లా, అదిలాబాదు జిల్లాల మధ్య వున్నది కేవలం మూడు కిలోమీటర్ల పంచాయితీరాజ్ రోడ్డును పూర్తి చేసినట్లయితే 16 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది· 40 గ్రామాలకు ఈ వంతెనవల్ల చాలా ఉపయోగం వుటుంది· కాబట్టి రెండు జిల్లాలకు అనుకూలంగా వుండే విధంగా ప్రభుత్వంవారు త్వరగా నిధులు మంజూరు చేసి, వంతెనను పూర్తి చేయాలని కోరుతున్నాను· ఈ వంతెనయొక్క అవశ్యకతను దృష్టిలో పెట్టుకొని వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాను·

శ్రీ గంపా గోవర్ధన్‌రెడ్డి (కామారెడ్డి):– ఈ కుడవల్లి వాగుపై వంతెన కట్టడానికి గత 20 సంవత్సరాల నుంచి కూడా నిధులను శాంక్షన్ చేస్తామని చెబుతున్నారు· ఎస్టిమేట్స్ లేవని మంత్రిగారు సమాధానం చెప్పడం జరిగింది· రూ· 1·50 కోట్ల ఎస్టిమేషన్స్ ఇ·ఎన్·సి· ఆఫీసులో పెండింగ్‌లో వున్నాయి· గత 20 సంవత్సరాల నుంచి పెండింగ్‌లో వుంది· రూ· 1·50 కోట్లు ఖర్చుచేసి ఆ వంతెనను పూర్తి చేసినట్లయితే, సుమారు 40 గ్రామాల ప్రజలు, రైతులకు అటు అదిలాబాదు మార్కెట్‌కు వెళ్ళడానికి, కామారెడ్డి మార్కెట్‌కు వెళ్ళడానికి వీలవుతుంది· అదేవిధంగా బి·టి· రోడ్డు కంప్లీట్
9·10 అయింది· కేవలం ఈ వంతెన నిర్మాణాన్ని చేపడితే ఖమ్మం, సూర్యాపేట, సిద్ధిపేట
ఉ· మీదుగా నిజామాబాద్, నాగ్‌పూర్ వెళ్ళే రోడ్డుకు కూడా లింక్ అవుతుంది· కాబట్టి దీని ప్రాధాన్యతను దృష్టిలో పెట్టుకొని ఈ వంతెనకు మంజూరు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ సి· ముత్యంరెడ్డి (దొమ్మాట):– అధ్యక్షా, నేను రెండుసార్లు ఎం·ఎల్·ఎ·గా ఎన్నిక కావడం జరిగింది· ఈ వంతెనకై ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నాం· ఈనాడు ఎన్నో ప్రాజెక్టులను మంజూరు చేయడం జరుగుతోంది· నాబార్డ్ స్కీములో ఈ వంతెనను తీసుకోవాలంటే 1 కోటి 50 లక్షల రూపాయలు పెద్ద మొత్తమేమీకాదు· దీనివల్ల ఎన్నో గ్రామాలకు లింక్ ఏర్పడుతుంది, ఎక్స్‌ట్రీమిస్ట్ ప్రాంతాలను కూడా కంట్రోల్ చేసేందుకు ఉపయోగపడుతుంది· రోడ్ కమ్యూనికేషన్ లేకపవోడంవల్ల అనేక గ్రామాలకు పోలీసు వాహనాలుగాని, పనులు చేయడానికి ఇంజనీరింగ్ సిబ్బందిగాని వెళ్ళడానికి వీలులేకుండా ఇబ్బంది కలుగుతోంది· కాబట్టి రెండు జిల్లాలను కలిపే ఈ బ్రిడ్జిని, 40, 50 గ్రామాలకు లింక్ ఏర్పడే ఈ బ్రిడ్జిని నాబార్డు స్కీములో తీసుకోవాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, గౌరవ శాసనసభ్యులు తెలియజేసినట్లుగా ఇది మెదక్, నిజామాబాద్ జిల్లాలను కలిపే బ్రిడ్జి· మాకు ఇచ్చిన సమాచారంలో ఇది చాలా

ప్రాధాన్యతగల బ్రిడ్జి అని అధికారులు చెపుతున్నారు. అక్కడి రోడ్డు ఉపయోగంలోకి రావాలంటే ఈ బ్రిడ్జి కంపల్సరీ. ఈ బ్రిడ్జి నిర్మాణానికి రూ. 1 కోటి 15 లక్షలు ఖర్చవు తుందని ప్రాథమిక అంచనా వేయడం జరిగినది. దీనికి మూడు కిలో మీటర్ల రోడ్డును ఫామ్ చేయాలి, బి.టి. చేయాలంటే రూ. 34 లక్షలు ఖర్చవుతుందని అంచనా వేసారు. ఈ విధంగా మొత్తం రూ. 1 కోటి 50 లక్షలవరకు ఖర్చవుతుందని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేసుకొంటున్నాను. ఇది ప్రాధాన్యతగల బ్రిడ్జి కాబట్టి గౌరవ ముఖ్యమంత్రిగారి దృష్టికి, కన్సర్న్డ్ మినిస్టరుగారి దృష్టికి తీసుకువెళ్ళి త్వరలో అయ్యేటట్లు చర్య తీసుకొంటామని మీద్వారా గౌరవ శాసనసభ్యులకు తెలియజేస్తున్నాను.

**Mr. Speaker:**– Q.No. 4 (7326) is postponed at the request of the Minister.

## పి.డబ్ల్యు.డి. మెకానికల్ డివిజను మూసివేత

5—

*7299– సర్వశ్రీ పాటూరు రామయ్య (వేమూరు), ఎం.ఎ. గఫూర్ (కర్నూల్), ఎన్. నరసింహారెడ్డి (నల్గొండ), జె. రంగారెడ్డి (మిర్యాలగూడ), ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్), జక్కా వెంకయ్య (అల్లూరు), ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), ఎస్. రామమోహనరావు (మంగళగిరి), శ్రీమతి పి. భారతి (సత్తెనపల్లి) సర్వశ్రీ సిహెచ్. రాజిరెడ్డి (జనగామ), జి. విజయరామారావు, రెడ్డి సత్యనారాయణ, డి. రాజగోపాల్ (అచంట), ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), పి. జనార్ధన్‌రెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి), ఎస్. సాంబయ్య (చిలుకలూరిపేట), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):– పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రధానమైన పి.డబ్ల్యు.డి. మెకానికల్ డివిజన్లను, వర్క్‌షాపులను మూసి వేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా; అయినచో, అందుకుగల కారణాలెవ్వి; దాని పర్యవసానాలెవ్వి;

(ఆ) సర్వవ్యాప్త నిరసన దృష్ట్యా ఈ విధానాన్ని ప్రభుత్వం పునః పరిశీలిస్తుందా?

భారీ, మధ్యతరహా సాగునీటి శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):– (అ) లేదండి.

(ఆ) పని భారంవున్న ప్రాజెక్టులు/పథకాలలో సిబ్బందిని తిరిగి నియమించడంద్వారా సాగునీటి శాఖకు చెందిన మెకానికల్ యూనిట్లను పునరుద్ధరించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

శ్రీ ఎం.ఎ. గఫూర్:– అధ్యక్షా, పి.డబ్ల్యు.డి. వర్క్ షాప్‌కు సంబంధించి చాలా కాలంగా రాష్ట్రంలో పెద్ద ఏజిటేషన్ జరుగుతున్నది. ప్రభుత్వం మూసివేయాలనే ఆలోచన లేదని సమాధానం చెప్పింది. రేషనలైజ్ చేస్తామంటున్నారు. మనం పెద్ద పెద్ద

ప్రాజెక్ట్సుకోసం 60, 70 సంవత్సరాలనుంచి వర్క్‌షాప్స్ పెట్టుకొన్నాం. 130 సంవత్సరాల చరిత్ర కలిగిన వర్క్‌షాప్స్ కూడా ఉన్నాయి. మనం అనేక మేజర్, మైనర్ ఇరిగేషన్ డామ్స్‌ను మెయింటెయిన్ చేస్తున్నాం. గవర్నమెంట్ వద్ద అనేక వెహికిల్స్ ఉన్నాయి. వాటిని మెయింటెయిన్ చేయడానికిగాని, డ్యామ్స్‌కు కావలసిన అత్యవసర రిపేర్స్ చేయడానికి గాని మెయింటెయిన్ చేయడానికి గాని రీజియన్–వైజ్‌గా వర్క్‌షాప్స్ పెట్టుకొన్నాం, హైదరాబాదులో కూడా పెట్టుకొన్నాం. ఈ రాష్ట్రంలో ప్రైవేట్ వర్క్‌షాపుల్లో లేని ఎక్విప్‌మెంట్‌ను ప్రభుత్వ వర్క్‌షాపుల్లో ప్రొక్యూర్ చేసుకోవడం జరిగింది. కొన్ని కోట్ల రూపాయల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను డెవలప్ చేసుకొని దానిని ఉపయోగించుకోకుండా, ఆ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో చాలా తక్కువ ఖర్చుతో మనకు అవసరమయ్యే పనులు చేసుకోవచ్చునన్న వాస్తవం కళ్ళముందు కనపడుతుంటే పనులను మొత్తం ప్రైవేటు వాళ్ళకు అప్పజెపుతున్నారు. ఇప్పుడు వర్క్‌షాప్స్‌ను మూసివేస్తున్నారా అంటే 'లేదు' అని సమాధానం ఇస్తున్నారు. అంటే వాళ్ళకు జీతాలు ఇస్తున్నారు కానీ పని చేయించడం లేదన్నమాట. వర్కర్స్‌ను వి.ఆర్.ఎస్.ను తీసుకొమ్మని వత్తిడి చేస్తున్నారు. వర్క్‌షాప్స్ అన్నీ వర్చువల్‌గా క్లోజ్ అయిన పరిస్థితిలో వున్నాయి. పనులను ప్రైవేటువాళ్ళకు అప్పగించిన విషయం వాస్తవమా, కాదా? మీ దగ్గర ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను పెట్టుకొని, వర్కర్స్‌ను పెట్టుకొని ప్రైవేటు వాళ్ళకు పనులు అప్పగిస్తున్నారంటే కుమ్మక్కయ్యే పద్ధతులలో కూడా ఇది జరుగుతున్నది. దీనివల్ల ప్రజా ధనం దుర్వినియోగమవుతున్నది, ప్రజలమీద భారం పడుతున్నది కాబట్టి ఈ వర్క్‌షాప్స్‌ను యాక్ ఇటీజ్‌గా మెయింటెయిన్ చేయండి. ప్రైవేటు వారికి పనులు ఇచ్చే బదులు వర్క్‌షాప్స్‌లో వున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను, వర్కర్స్‌ను యిటిలైజ్ చేసుకోండి. రేడియల్ గేట్స్‌వంటి వాటిని ప్రైవేట్ వర్క్‌షాపులలో చేయలేరు, మన వర్క్ షాపులలోనే చేయగలుగుతాము. ప్రైవేటువారు ఇన్ టైంలో సప్లయి చేయకపోతే ప్రాజెక్టులు డిలే అయిపోయి కోట్లాది రూపాయలు వృధా అయిపోయే పరిస్థితి ఉంది. దయచేసి ఈ విషయంలో ప్రభుత్వం పునరాలోచిస్తుందా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు ప్రాజెక్టుల మెయింటెనెన్స్‌కు వర్క్‌షాప్స్ అవసరం, వాటిని క్లోజ్ చేసే పరిస్థితిలేదు. వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలనే ఆలోచన ఉంది. భవిష్యత్తులో వర్క్ షాపులను పూర్తి సామర్థ్యంతో వినియోగించుకొనడానికి వర్క్‌పుట్ చేస్తాం, ఎక్కడా క్లోజ్ చేసే పరిస్థితిలేదని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అధ్యక్షా, అసలు గవర్నమెంట్ క్రింద వున్న వర్క్‌షాప్స్ ఎన్ని? వాటిలో పనిచేసే వర్కర్స్ ఎంతమంది ఉన్నారు? ఇక రెండవది ఇప్పుడు కొన్ని మిషన్స్‌ను వేలం వేస్తున్న మాట వాస్తవమా, కాదా? ఎందుకు వాటిని వేలం వేస్తున్నారు? పోలే ప్రైవేట్ వర్క్‌షాప్స్‌లో తయారుచేసే షట్టర్స్‌కంటే గవర్నమెంట్ వర్క్‌షాప్స్‌లో తయారు చేసే షట్టర్స్ ఎక్కువ కాలం మనగలుగుతున్న విషయం వాస్తవమా కాదా? నిజాం కాలంనుంచి చూస్తున్నాం, గవర్నమెంట్ వర్క్‌షాప్స్‌లో తయారౌతున్న షట్టర్స్ మొదలైనవి ఎక్కువకాలం మన్నుతున్నాయి. కాని ప్రైవేటు వర్క్‌షాప్స్‌లో తయారు చేసేవి తొందరగా పాడైపోతున్నాయి. అలాంటప్పుడు ప్రైవేటు వాళ్ళను ప్రోత్సహించడానికి కారణం ఏమిటి?

గవర్నమెంట్ వర్క్‌షాప్స్ ద్వారా షట్టర్స్ మొదల్నైనవి తయారుచేయించుకోనేందుకు ఎందుకు అవకాశం లేదో దయచేసి చెప్పాలని మంత్రిగారిని అడుగుతున్నాం.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— మొత్తం 12 డివిజన్స్ ఉన్నాయి. అందులో 7 డివిజన్లు ఫ్రాబ్రికేషన్స్ డివిజన్స్, 5 డివిజన్లు మెయింటెనెన్స్‌కు ఉన్నాయి. వాటిలో మొత్తం 2316 మంది వర్క్ ఛార్జ్‌డ్ ఉద్యోగులు ఉన్నారు, 992 మంది ప్రొవిన్షియల్ ఉద్యోగులు ఉన్నారు. ఒకేసారి రెండు, మూడు ప్రాజెక్ట్సుకు గేట్స్ ఎరక్షన్ చేయవలసి వస్తే, అంటే ఒకే సంవత్సరం జూరాలగాని, సింగూరుగాని, సోమశిలగాని ఇలా అనేక ప్రాజెక్ట్సులకు కంప్లీట్ చేయాలనుకొన్నప్పుడు 1, 2 ప్రైవేటువారికి ఇచ్చిన మాట వాస్తవం. అది కూడా గవర్నమెంట్ వర్క్‌షాపుల్లో వర్క్ లోడ్‌కు మించిన విధంగా పని వున్నప్పుడే ఇచ్చాం తప్ప సాధారణ వర్క్‌లోడ్ వున్నప్పుడు ప్రైవేటు వాళ్లకు ఇవ్వవలసిన అవసరం లేదు. భవిష్యత్తులో కూడా మనకు ఉన్న సామర్థ్యాన్ని పూర్తిగా ఉపయోగించుకొన్నాకే ప్రైవేటు వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది తప్ప మన వర్క్‌షాప్స్‌ను నిర్లక్ష్యం చేసే పరిస్థితి రాదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:— అధ్యక్షా, మంత్రిగారు గవర్నమెంట్ వర్క్‌షాప్స్‌లో వర్క్‌లోడ్ ఎక్కువ వున్నప్పుడే ప్రైవేటు వాళ్లకు ఇవ్వడం జరుగుతుంది అంటున్నారు. అది వాస్తవం కాదు. వర్క్ షాప్స్‌లో చేయగలిగిన సామర్థ్యం ఉన్నా కొంత మంది హయ్యర్ అఫిషియల్స్ బయట ఇచ్చిన మాట వాస్తవమేనా? రెండవది సీతానగరంలో ఇప్పటివరకు వర్క్ ఆర్డర్స్ ఎంత ఉన్నాయి? ఎంత మందికి సరిపోను వర్క్ ఉంది. ఇంకా వర్క్ వున్నా కొంత మంది వర్కర్స్‌ను తగ్గించాలని మీరు ఆర్డర్ ఇచ్చిన మాట వాస్తవమా? దానికి కారణం ఏమిటి? సీతానగరం వర్క్‌షాప్‌లో ఇంకో 5 సంవత్సరాలకు సరిపోయే వర్క్ వున్నా వర్కర్స్‌ను తగ్గించడానికి కారణం ఏమిటి? వర్కర్స్‌ను తగ్గించడం జరగదని పోయినసారి ఈ సభలోనే మంత్రిగారు చెప్పారు. సీతానగరం వర్క్‌షాప్‌లో పని చేయిస్తాం, వర్కర్స్‌ను తగ్గించడం జరగదని చెప్పి అందుకు విరుద్ధంగా ఇప్పుడు ఆర్డర్స్ ఇష్యూ చేసిన మాట వాస్తవమా? ఈ ఆర్డర్స్ ఇష్యూచేసిన అధికారులపై ఏమైనా చర్య తీసుకొంటారా?

9.20 ఉ. | శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— అధ్యక్షా, శ్రీ కన్నా లక్ష్మీనారాయణగారు అడిగిన దానికి సంబంధించి సీతానగరం వర్కుషాపులో వర్కులోడు వున్న మాట వాస్తవమే. తగినట్లుగానే ఎంప్లాయీస్‌ను పొజిషన్‌లో ఉంచుతాము. ప్రమోషన్స్ వచ్చి బయటికి వెళితే తప్ప కావాలని ఎవరిని కూడా తగ్గించేది లేదు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:— మంత్రిగారిని కోరేదిఏమిటంటే, ఆల్‌రెడీ సి.ఇ.గారు ఆర్డర్స్ ఇచ్చారు. రెడ్యూస్ చేస్తూ ఇచ్చారు.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— పూర్తిస్థాయిలో వర్కర్సునుపెట్టి అక్కడి వర్కును పూర్తి చేస్తాము.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ముఖ్యంగా యీ వర్కుషాపు పి.డబ్ల్యు.డి. వారి అధీనంలో వున్నది. మెకానికల్ డివిజన్ కూడా, సెంట్రల్ మెకానికల్ వర్కుషాపు కూడా వుంది. ఇక్కడ యీ వర్కుషాపులో పనిచేసే గవర్నమెంటు వెహికిల్స్, లేక ట్రాక్టర్సుగాని, క్రెస్టుగేట్స్‌గాని వేయడానికి పని అంతా ఆగిపోతున్నది. పని జరగడంలేదు. మినిష్టరు వెహికిల్స్ ప్రైవేటు వర్కుషాపులకు పంపుతున్నారు. వర్కర్సుకు పనిలేక కూర్చుంటున్నారు. వారిని కూర్చోబెట్టి జీతాలు యిస్తున్నారు. ఎందుకు యిస్తున్నారు? పనిచేయడానికి వారు సిద్ధంగా వున్నారు. ఎందుకు వారిచేత వేయిస్తలేరు? ఈరోజు పి.డబ్ల్యు.డి. వర్కుషాపు స్థలాన్ని కొందరు బిల్డర్స్ పోయి చూస్తున్నారు. గవర్నమెంటు అమ్మదలచుకొన్నదా ఎంతవరకు వాస్తవం? నాగార్జునసాగర్ రైట్ బ్రాంచి కెనాల్, లెఫ్టు బ్రాంచి కెనాల్‌కు సంబంధించి క్రెస్టు గేట్ల పని చేస్తున్నారు. ఇరిగేషన్ డిపార్టుమెంటులో నీటిసంఘాల వారికి పనికి వచ్చేటట్లు జీతాలు యిస్తామంటున్నారు. లేకుంటే లేదు అంటున్నారు. ఇది రాజకీయం అవుతోంది. నీటి సంఘాలు తెలుగుదేశం వారి చేతిలో వున్నాయి. వర్కు చేసేవారికి అటెండెన్సు అక్కడ వున్న సూపర్‌వైజరు చూడాలి గాని, నీటి సంఘాల అధ్యక్షులు చూడడం జరుగుతోంది. వీరు ఎక్కడో వుంటారు, వారు సర్టిఫికెట్ ఇస్తేనే జీతాలు ఇస్తామంటున్నారు. ఇది ఎక్కడి న్యాయం? మరీ అన్యాయంగా వుంది. యీ వర్కుషాపులో గవర్నమెంటు వెహికిల్స్ పని ఆపివేసింది. వెహికిల్స్ పంపించి వారికి పని కల్పించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— ప్రభుత్వ వహనాలు ప్రభుత్వం యొక్క వర్కుషాపులో చేస్తున్నాము. సఫిషియెంటు వర్కర్సు అక్కడ పనిచేస్తున్నారు. శ్రీ జనార్ధన్‌రెడ్డిగారు చెప్పినట్లు వర్కుషాపును అమ్మే ప్రపోజల్ అయితే లేదు. సలహాలు వుంటే తమరు యిస్తే తీసుకోవడానికి సిద్ధంగా వున్నాం. అదేవిధంగా లాకర్సు అన్ని వాటర్ యూజర్సు సంఘాల అధీనంలో వున్నాయి. నీటి సంఘాల అధ్యక్షుల పరిధిలోకి తీసుకురావాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):— జీతాలు లేవు – పని ఆగిపోయింది. కనుక ప్రాజెక్టు దగ్గర రిట్రెంచుమెంటు యిస్తున్నారు. ముఖ్యంగా, కర్నూలు జిల్లాలో సుంకేసుల బారేజ్ దగ్గర 18 క్రెస్టు గేట్లు – షట్టర్సు వర్కు జరుగుతోంది. యిది గవర్నమెంటు పి.డబ్ల్యు.డి. వర్కుషాపులో చేపిస్తారు. క్వాలిఫైడ్ మెన్ చాలా తక్కువగా వున్నారు. 20-30 శాతం ఎక్సెస్ కోట్ చేసి కోట్లాది రూపాయలు తీసుకుంటున్నారు. గవర్నమెంటుకు నష్టం వస్తున్నది. చేతిలోవున్న వర్కును డిపార్టుమెంటుతో చేపిస్తారాయని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— డిపార్టుమెంటు కెపాసిటీని బట్టి డిపార్టుమెంటుతో చేయిస్తాము అధ్యక్షా.

'క్రెష్' సెంటర్ ఉపాధ్యాయులకు జీతాలు

అ—

7304-(కుఱ)- సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు, జి. దేముడు (చింతపల్లి), కె. చిట్టినాయుడు (పాడేరు), పి. పురుషోత్తమరావు (కాగజ్‌నగర్), వి. సింగన్నదొర (పోలవరం):- మహిళా, శిశు సంక్షేమ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని 'క్రెష్ సెంటర్ల'లో పని చేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రతినెల సక్రమంగా జీతాలను చెల్లించడం లేదను విషయం వాస్తవమేనా;

(ఆ) కొన్ని క్రెష్ సెంటర్లలో జీతాలను మండల పరిషత్ సాధారణ నిధుల నుండి చెల్లిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, క్రెష్ సెంటర్లలో పని చేస్తున్న సిబ్బందికి భవిష్యత్తులో సక్రమంగా జీతాలను చెల్లించుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

మహిళా, శిశుసంక్షేమ శాఖామంత్రి (శ్రీమతి పడాల అరుణ):- (అ) లేదండీ. గిరిజనాభివృద్ధి శాఖ క్రెచ్చి కేంద్రాల జీతాలు మినహా, ఇతర క్రెచ్చిలలోని ఉపాధ్యాయులకు జీతాలను సక్రమంగా చెల్లించడం జరుగుతున్నది.

(ఆ) అవునండి. గిరిజనాభివృద్ధి శాఖ క్రెచ్చి కేంద్రాల జీతాలను మండల పరిషత్తుల సాధారణ నిధులనుండి చెల్లించడం జరుగుతున్నది. మహిళాభ్యుదలయం, శిశు సంక్షేమ శాఖ సహాయక గ్రాంటును విడుదలచేసిన తరువాత, పై మొత్తాన్ని సర్దుబాటు చేయడం జరుగుతుంది.

(ఇ) మండల పరిషత్తు అభివృద్ధి అధికార్లనుండి సవివరమైన వివరాలను పొందడం జరిగింది. చెల్లింపులను చేయడానికి అవసరమైన అదనపు నిధులను విడుదల చేయడం జరుగుతున్నది.

శ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు:- యీ నాలుగు సంవత్సరాలలో యీ క్వశ్చన్ మూడుసార్లు వచ్చింది. రెండు సందర్భాలలో వ్రాతపూర్వకంగా వచ్చింది. యీసారి సభలో వచ్చింది. అప్పుడు కూడా చెప్పాను. సరిగా సమాధానం చెప్పలేదు. జీతభత్యాలు చెల్లించడం లేదు. క్రెచ్చి సెంటర్సులో లేవు. గతంలో కూడా స్టేటుమెంటు ఇవ్వడం జరిగింది. ఇప్పటికి కూడా జీతాలులేకుండా బాధపడుతున్నారు. వారికి జీతాలు సక్రమంగా చెల్లించాలని మంత్రిగారిని కోరుతున్నాను. 1998-99 సంవత్సరానికి గ్రాంటు రిలీజ్ చేశారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ జి. దేముడు:- ఉద్యోగస్థుల విషయం వచ్చినపుడు నెల నెల తీసుకునే వారికి కూడా ఒక నెల ఇవ్వకపోతే ఎంత బాధ ఉంటుందో

ఇందులో తక్కువ జీతాలతో పనిచేసేవారు ఎక్కువగా వున్నారు. రూ. వెయ్యి, రూ. 800–500 జీతాలతో ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. ఇప్పుడు అది చాలా బర్నింగు ప్రాబ్లమ్‌గా వుందని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. ఇప్పుడు, యీ మండల పరిస్థితి అభివృద్ధి అధికారుల నుంచి సరైన వివరాలు పొందడం జరిగిందని చెల్లింపు చేయడానికి అవసరమైన అదనపు నిధులు విడుదల చేయడం జరుగుతుందని చెప్పారు సమాధానంలో. ఇది ఎప్పుడు పంపారు? ఎప్పుడు వివరణ ఇచ్చారు? రెండవది – ఈ మండల ప్రజాపరిషత్తు, జిల్లా ప్రజాపరిషత్తులోని జనరల్ ఫండు అందువల్ల ఇవ్వలేకపోతున్నామని అంటున్నారు. అలాంటపుడు ఏవిధంగా వారికి జీతాలు చెల్లిస్తారు? మూడవది – ప్రభుత్వం అట్లాంటి పరిస్థితులో డబ్బు లేదు కాబట్టి, ప్రభుత్వం ఏవిధంగా దానికి బడ్జెట్ కేటాయించి వారికి జీతాలు చెల్లిస్తారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పడాల అరుణ:– అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన దానికి మాకు సాధారణ క్రెచెస్ కేంద్రాలు 160 వున్నాయి. మొబైల్ క్రెష్ సెంటర్సు 46 వున్నాయి. ట్రైబల్ డిపార్టుమెంటు క్రెచెస్ 23 వున్నాయి. వీటన్నిటికి కూడా సాధారణ క్రెచెస్ మండల ప్రజా పరిషత్తువారు డైరెక్టుగా ఫండ్సు ఇవ్వడం జరుగుతుంది. ట్రైబల్ డెవలప్‌మెంటు క్రెచెస్‌కు మాత్రం డైరెక్టుగా ఎం.పి.డి.వో. యుటిలైజేషన్ సర్టిఫికేట్ తీసుకున్న తరువాత ఇస్తారు. ఎంతవరకు అనేది జనరల్ ఫండ్సు నుంచి రావాలని జనరల్ నార్మ్సులో ఉన్నాయి. అదేరకంగా వీరికి 1997–98లో ఎంత ఇచ్చారు అని అంటే, లక్షా 75 వేల 510 రూపాయలు బడ్జెట్‌లో ఇవ్వడం జరిగింది. లక్షా 71 వేయి రూపాయలు ఖర్చు చేశాము. 1998లో రూ. 4 లక్షలు ప్రొవైడ్ చేయడం జరిగింది. శాంక్షన్ కూడా యివ్వడం జరిగింది. కాని, ఈస్టు గోదావరిలో యుటిలైజేషన్ సర్టిఫికెట్స్ రానందున 1–2 తారీఖులో మీటింగు పెట్టడం జరిగింది. వచ్చిన వెంటనే 4 లక్షల రూపాయలు వారికి ట్రైబల్ క్రెచెస్‌కు యివ్వడం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

## రవాణాలో బొగ్గు నష్టం

7——

*4957– సర్వశ్రీ బి. పాలికుంటప్ప (రాయదుర్గ్), కె. రామకృష్ణ (అనంతపూర్), బి.సి. గోవిందప్ప (కల్యాణదుర్గ్):– అడవులు, పర్యావరణం శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రవాణాలో ధూళి రూపంలో పెద్ద మొత్తంలో బొగ్గు నష్టమవుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) బొగ్గు ధూళి కాలుష్యాన్ని, ఆరోగ్యపరమైన ప్రమాదాలను కలుగ చేస్తున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) బొగ్గు ధూళిని, బొగ్గు నష్టాన్ని నివారించుటకు పశ్చిమ దేశాల వారు కొన్ని రసాయనాలను వినియోగిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఈ) అయినచో, బొగ్గు ధూళిని, బొగ్గు నష్టాన్ని నివారించుటకు సదరు రసాయనాలను ఉపయోగించాలను ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద కలదా,

(ఉ) అయినచో, ఎప్పటిలోగా ఆ ప్రతిపాదనను అమలుపరచడం జరుగుతుంది?

అడవులు, పర్యావరణ శాఖమంత్రి (శ్రీ కె. ఇ. ప్రభాకర్):— (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఇ) సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ అందించిన సమాచారం ప్రకారం, బొగ్గు ధూళిని అణచివేయడంకోసం పాశ్చాత్య దేశాలలో కొన్ని రకాల రసాయనాలను ఉపయోగిస్తున్నారు.

(ఈ) బొగ్గు ధూళిని నివారించడానికి ఏవైనా రసాయనాలను ఉపయోగించే ప్రతిపాదన ఏదీ ఇప్పటివరకు ప్రభుత్వంవద్ద లేదు. సాధారణంగా భారతదేశంలో రవాణా సమయంలో బొగ్గు ధూళిని నివారించడానికై బొగ్గును నీటితో తడపడం అంటే బొగ్గుపై నీటిని చల్లడం జరుగుతున్నది.

(ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

9-30 ఉ. శ్రీ కె. రామకృష్ణ:— మంత్రిగారి సమాధానంలో ధూళిరూపంలో బొగ్గు నష్టం లేదని చెప్పారు. ఇది అవాస్తవం. ముఖ్యంగా ట్రాన్స్‌పోర్టేషన్‌తో 1 శాతం లాస్ ఉంటుందని యు.కె. గవర్నమెంట్ రిపోర్టు ఇచ్చారు. ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే 4,500 టన్నుల బొగ్గు అవసరం. అందులో 45 టన్నులు అంటే 1 శాతం నష్టపోవడం జరుగుతోంది. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన వారు కూడా ఈ ధూళి వలన శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని రిపోర్టు ఇచ్చారు. లేబర్ యూనియన్ రిప్రజెంటేషన్ చేసింది. ఇది మనుష్యుల ఆరోగ్యానికి, పర్యావరణానికి సంబంధించినది. సమాధానంలో వారే ఒప్పుకుంటున్నారు. సింగరేణి కాలరీస్ సమాచారం ఉంది. వెస్ట్రన్ కంట్రీస్‌లో కొన్ని కెమికల్స్ యూజ్ చేస్తున్నారని ఉంది. అటువంటి చర్యలు చేపడతారా? లేబర్ యూనియన్ రిప్రజెంట్ చేశారు. హెల్త్ విషయంలో ప్రభుత్వం చర్యలు ఆ రకంగా తీసుకుంటారా?

శ్రీ కె.ఇ. ప్రభాకర్:— యు.కె. గవర్నమెంట్ రిపోర్టు ప్రకారం సింగరేణి కాలరీస్‌లో బొగ్గుని ధూళి రూపంలో నిలువ చేయడం జరుగుతోందని చెప్పడం జరిగింది. కానీ సింగరేణి కాలరీస్‌లో ధూళి రూపంలో ఎప్పుడూ నిలువ చెయ్యడంలేదు. అదే విధంగా 5 శాతం మాత్రమే ఈ బొగ్గు రవాణా రోడ్డు ద్వారా జరుగుతోంది. మిగతా 95 శాతం రైల్వే ద్వారా జరుగుతుంది. శ్వాసకోశ వ్యాధులకు సంబంధించి అడిగారు. బొగ్గు పని చేసే కార్మికులకు ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం సింగరేణి కాలరీస్‌లో 1,10,[illegible] మంది కార్మికులు పనిచేస్తున్నారు. వారికి గత 5 సంవత్సరాలుగా పరీక్షలు చేయిస్తే

మెడికల్ టెస్ట్లలో కేవలం 27 మందికి మాత్రమే ఈ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. దీని నివారణకు కంపెనీ హాస్పటల్లో తగిన చికిత్స కూడా ఏర్పాటు చెయ్యడం జరిగిందని తెలియచేస్తున్నాను.

## దుర్భిక్ష ప్రభావిత ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్లను నెలకొల్పుటకు

8——

*8027– శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి (పాణ్యం):– ఇంధన శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పంటలను రక్షించడానికిగాను మెరుగ్గా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడంకోసం దుర్భిక్ష ప్రభావిత ప్రాంతాలలో ట్రాన్స్‌ఫార్మర్లను నెలకొల్పేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి మండలికి ఎంత మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి?

విద్యుచ్ఛక్తి శాఖమంత్రి (శ్రీ కె. రామచంద్రరాజు):– (అ) అనావృష్టికి గురైన ప్రాంతాలలో విద్యుత్ ప్రసారం, పంపిణీని పెంచడంకోసం సహాయాన్ని సమకూర్చడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ సంస్థకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1997, సెప్టెంబరులో రూ. 25.00 కోట్ల మొత్తాన్ని విడుదలచేసింది.

(ఆ) అనావృష్టికి గురైన ఆరుజిల్లాలలో అంటే కరీంనగరు, నిజామాబాదు, మహబూబ్‌నగర్, నల్గొండ, మెదక్, రంగారెడ్డి జిల్లాలలో పంపిణీ ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లకొరకు కండక్టర్లను ఏర్పాటు చేయడంకోసం ఈ మొత్తాన్ని వినియోగించడమయింది.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:– అధ్యక్షా, లో వోల్టేజ్ ప్రాబ్లమ్‌వల్ల చాలా ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి చాలా మంది రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఎన్ని కాలిపోయిన వాటిని రీప్లేస్ చేశారు? ఈ ఆరు నెలలో ఎన్నిటిని సప్లయ్ చేశారు? కర్నూలు జిల్లాలో లోవోల్టేజివల్ల చాలా ఇబ్బందిగా ఉంది. ఎస్.ఇ.కి చెప్పినా, ఫండ్స్ లేవని, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చెయ్యలేమని అన్నారు. ఎక్కడయినా ఈ సమస్య ఉంటే ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చేందుకు ఎస్.ఇ.కి ఆదేశాలిస్తారా?

శ్రీ కె. రామచంద్రరాజు:– కరీంనగర్‌కు 170 డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము. 510 కి.మీ.లకు కండక్టర్ ఇచ్చాము. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు 4 ఇచ్చాము. నిజామాబాదులో 170 డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 510 కి.మీ. కండక్టర్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు 4 ఇచ్చాము. మహబూబ్‌నగర్‌కు 150 డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్లు, 450 కి.మీ.లకు కండక్టర్, 4 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము. రంగారెడ్డి జిల్లాకు

150 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు, 450 కి·మీ·లకు కండక్టర్, 4 పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చాము·

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:— లిస్ట్ టేబుల్ మీద పెట్టండి·

శ్రీ కె· రామచంద్రరాజు:— సమాధానంలో ఇచ్చిన తీరు జిల్లాల విషయం చెప్ప నివ్వండి· మిగతావి సభ్యులకు ఇస్తాను· నల్గొండ జిల్లాలో 170 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్ ఫార్మర్లు, 510 కి·మీ·లకు కండక్టర్, 4 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము· మెదక్‌కు 170 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు, 510 కి·మీ·లకు కండక్టర్, 4 పవర్ ట్రాన్స్ ఫార్మర్లు ఇచ్చాము·

(ఇంటరప్షన్స్)

ఈ 25 కోట్ల రూపాయలు ఈ 6 జిల్లాలకే కాకుండా కర్నూలు జిల్లాలో లో వోల్టేజీ నివారణకు 180 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము· 260 కి·మీ·లకు కండక్టర్ ఇచ్చాము· 2 పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము· అట్లాగే గౌరవ సభ్యుని నియోజకవర్గంలో 50 కి·మీ· కండక్టర్, 65 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము·

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:— అధ్యక్షా, ఇచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లకి హెచ్·టి· కండక్టర్ తక్కువ అయింది· ఎల్·టి· కండక్టర్ సరిపోలేదు· అదనంగా ఇస్తారా? డబ్బు కట్టిన వారికి ఇచ్చారు· అనాథరైజ్డ్ రెగ్యులేషన్ చేసిన వారికి ఇచ్చారు· హెచ్·టి· ఎల్·టి· కండక్టర్ ఎప్పటిలోగా ఇస్తారు?

శ్రీ టి· జీవన్‌రెడ్డి (జగిత్యాల):— అనావృష్టికి గురయిన కరువు జిల్లాలోని రైతాంగాన్ని ఆదుకోడానికి రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా రూ· 25 కోట్లు విడుదల చెయ్యడం జరిగింది· మంత్రిగారు ఈ మాట చెప్పారు· దురదృష్టవశాత్తు ఆరు జిల్లాలు తెలంగాణా జిల్లాలే· గత సంవత్సరం కరీంనగర్ జిల్లాలో వచ్చిన కరువు పరిస్థితిని పరిశీలించడానికి గౌరవ ముఖ్య మంత్రిగారు స్వయంగా వచ్చారు· నేను కూడా ఆ సమావేశంలో పాల్గొన్నాను· రైతాంగాన్ని ఆదుకోడానికి వారు స్వయంగా కరీంనగర్‌కు ప్రత్యేకించి 400 ట్రాన్స్ ఫార్మర్లు, రెండు వేల విద్యుత్ కనెక్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించారు· మంత్రిగారు 170 మాత్రమే డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు విడుదల చేసినట్లు చెప్పారు· ముఖ్యమంత్రిగారు స్వయంగా ప్రకటించిన విధంగా 400 ట్రాన్స్‌ఫార్మర్లు విడుదల చేస్తామని, 2 వేల కనెక్షన్స్ ఇస్తామని చెప్పారు· ప్రత్యేకంగా ఇచ్చే మాట దేముడెరుగు· సాధారణంగా మంజూరు చేసే కనెక్షన్స్ కూడా లేవు· కేవలం 1600 మాత్రమే చేశారు· దురదృష్టం· ముఖ్యమంత్రిగారి వాగ్దానాన్ని వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటారా?

శ్రీ కె· రామచంద్రరాజు:— అధ్యక్షా, ఈ ఆరు దుర్భిక్ష జిల్లాల గురించి రెవెన్యూ డిపార్ట్‌మెంట్ మాకు చెప్పింది· దాని ప్రకారం ఈ డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు కండక్టర్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము·

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారు కరీంనగర్‌కు వచ్చినప్పుడు స్వయంగా ప్రకటించాడు.

శ్రీ కె. రామచంద్రరాజు:- కరీంనగర్‌కు 1997-98లో 778 డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చాము.

(ఇంటరప్షన్స్)

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఈ విధంగా సభను తప్పుదోవ పట్టిస్తే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:- జీవన్‌రెడ్డిగారూ మీరు 400 అంటే వారు 700లకు పైగా ఇచ్చామన్నారు. కూర్చోండి. కేటగారికల్‌గా చెప్పారు.

శ్రీ కుంజ బొజ్జి (భద్రాచలం):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో 100 గ్రామాలకు కరెంటు కావాలని ముఖ్యమంత్రిగారికి, విద్యుత్ బోర్డు ఛైర్మన్‌కు లెటర్ ఇచ్చాము. ఖమ్మం జిల్లాలో 31 మండలాలలో మారుమూల ప్రాంతాలున్నాయి. వాటికి ఎప్పటికి కరెంటు ఇస్తారు?

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- గత సంవత్సరం దుర్భిక్ష ప్రాంతంగా గుర్తించబడిన 6 జిల్లాలలో రూ. 25 కోట్లు ఇచ్చారు. డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లు, వైర్, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చారు. డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లకు పోల్స్, కండక్టర్స్, ఇతర మెటీరియల్ ఇవ్వటం. విద్యుత్ అధికారులను అడిగితే ఒ.వై.టి.లో వచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లకు మాత్రమే మెటీరియల్ ఇవ్వాలనే ఆదేశం ఉందన్నారు. అప్పుడు ఇచ్చిన వాటికి మెటీరియల్ ఇచ్చేందుకు ఆదేశాలు లేవని అన్నారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్లు పని చెయ్యడానికి మెటీరియల్ వెంటనే ఇచ్చి, రైతులను ఆదుకోవాలి.

9-40 ఉ. శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా చాలా సంవత్సరాలుగా ఈ జిల్లాలను నిర్లక్ష్యం చెయ్యడంవల్ల విద్యుత్‌పరంగా ఇబ్బందులు వచ్చాయి. వాటిని ప్రభుత్వం గుర్తించి ఈ 6 జిల్లాలకు రూ. 25 కోట్లు ఇచ్చింది. డిస్ట్రిబ్యూటరీ ట్రాన్స్‌ఫార్మర్లను చాలా సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేశారు. దీంతో కొంత మెరుగయింది. ఇంకా కొన్ని చోట్ల చెయ్యాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో 64 మండలాలు ఉన్నాయి చాలాకాలంగా ఇవి నిర్లక్ష్యం కాబడినాయి. ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి.

శ్రీ కె. జయరాం (శింగనమల):- అధ్యక్షా, అనంతపురం జిల్లా వెనుకబడిన జిల్లాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రికార్డులో ఉంది. కానీ ఇప్పుడు ఇచ్చిన ఈ ఆరు జిల్లాల లిస్టులో ఈ జిల్లా లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాలోని 63 మండలాలను కరువు క్రింద డిక్లేర్ చేసింది. అక్కడ 300 అడుగులు, 400 అడుగులు పోయినా బోర్‌లో వాటర్ పడదు. అటువంటి పరిస్థితులలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు ఓవర్‌లోడ్ అయి, లోవోల్టేజి సమస్య వస్తోంది. రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఈ సదుపాయం అనంతపూర్‌కు కూడా ఇచ్చి ఆదుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. హరీశ్వరరెడ్డి (పరిగి):— రంగారెడ్డి జిల్లాలో చెరువులు, కుంటలు లేవు. బోర్‌వెల్స్ మాత్రమే ఉన్నాయి. కరెంటు డిపార్ట్‌మెంట్ వారు ఎక్కడ లోడ్ ఎక్కువ ఉంది, ఎక్కడ తక్కువ ఉందనే స్టాటిస్టిక్స్ తియ్యలేదు. ట్రాన్స్‌ఫార్మర్లు ఏ ప్రాంతంలో వేశారో, ఎక్కడ లేవో రిపోర్టు వారి వద్ద లేదు. ఇల్లీగల్‌గా బోర్స్ నడుపుతున్నారు. లిస్టు లేక ఇబ్బంది అవుతోంది. రంగారెడ్డి జిల్లాలో చాలా అవసరం. హైదరాబాదు చుట్టు ప్రక్కల ట్రాన్స్‌ఫార్మర్లు చాలా అవసరం. బోర్స్ ఎక్కువ వేశారు. చెరువులు, కుంటలు లేవు. బ్యాక్‌వర్డ్ జిల్లా. ఇది వరకు ఇచ్చిన వాటికి వైర్‌లేదు. మంత్రిగారు చెప్పాలి

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:— నల్గొండ జిల్లాలో డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్లు లోవోల్టేజివల్ల చాలా వరకూ కాలిపోతున్నాయి. నల్గొండ జిల్లాలో 37 గ్రామాలలో లోవోల్టేజివల్ల వ్యవసాయం కావడంలేదు. విద్యుత్ బోర్డుకు, మంత్రిగారికి దరఖాస్తు చేసుకున్నారు. డిస్ట్రిబ్యూటర్ ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం. ఇవ్వాలి. రైతులను ఆదుకోవాలి.

శ్రీ ఎం.టి. చౌహాన్ (దేవరకొండ):— ఈ ప్రశ్నకు నా నియోజకవర్గానికి సిమిలారిటీ ఉంది. డి.పి.ఎ.పి. కేంద్రప్రభుత్వం నా నియోజకవర్గాన్ని గుర్తించాయి. విద్యుత్‌కొరత చాలా తీవ్రంగా ఉంది. మోటార్లు కాలిపోతున్నాయి. ఎ.సి.డి.టి. ఫండ్స్ నుంచి 30 ట్రాన్స్‌ఫార్మర్లకు ప్రపోజ్ చేశాము. మంజూరయినాయి. మా ఎం.పి.గారు 15 వేశారు. మొత్తం 45కి గాను ఇంతవరకూ చాలా ఇవ్వలేదు. ఇచ్చిన 5 ట్రాన్స్‌ఫార్మర్లకు మెటీరియల్ లేదు. ఇచ్చిన ఆ అయిదిటిని అట్లాగే కూర్చోబెట్టారు. ఒ.వై.టి.లో ఇచ్చిన వాటికి కూడా మెటీరియల్‌లేదు. మా ఊరిలో ఎస్.సి. కార్పొరేషన్ అనేక బావులకు మోటార్లు ఇచ్చారు. వాటికి కరెంట్ కనెక్షన్ ఇవ్వలేదు. మంత్రిగారు దయచేసి మా ప్రాంతం డి.పి.ఎ.పి ఏరియాలో ఉంది కనుక ఒ.వై.టి.లో మేము ఇచ్చిన వాటికయినా మెటీరియల్ ఇచ్చి, కనెక్షన్ ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ టి. యాదగిరిరెడ్డి (రామన్నపేట):— మా నియోజకవర్గంలో సి.డి.ఎఫ్. ఫండ్స్ నుంచి ఎం.పి. ఇచ్చిన వాటినుంచి 150 ట్రాన్స్‌ఫార్మర్లు ఇవ్వడం జరిగింది. కానీ వాటికి మెటీరియల్ ఇవ్వలేదు. ఇవ్వాలని కోరుతున్నాను. చాలా ఇబ్బందిగా ఉంది. రైతులు దీనివల్ల ఇబ్బంది పడుతున్నారు. మెటీరియల్ ఇవ్వవలసిన వాటికి ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):— మెదక్ జిల్లాలో ట్రాన్స్‌ఫార్మర్లు కేటాయించారు. వృథాగా పడి ఉన్నాయి. ఆ వివరాలు సేకరించి, ఎంత కండక్టర్ కావాలో, ఎంత ఇతర మెటీరియల్ కావాలో ఇచ్చే ప్రయత్నం చేస్తారా?

9.50 ఉ. శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి (బాలకొండ):— అధ్యక్షా, సభ్యులు చెప్పినన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఇవాళ ఇవ్వలేరు. గత సంవత్సరం సింగూరు జలాలను నిజాంసాగర్ ప్రాజెక్టుకు వదలి, నిజాంసాగర్ కమాండింగ్ ఏరియాను కాపాడే బాధ్యత మన్న స.దర్భంలో ఆ జిల్లాలను హైదరాబాదుకు పంపించినప్పుడే నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద ఆయకట్టు

చాలా దెబ్బతిన్న మాట వాస్తవం. ఆ సమయంలో నిజాంసాగర్ ఆయకట్టుదారులను రక్షించడానికి ప్రత్యేకంగా కొన్ని ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రకటించారు. అదే సమయంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు చరిత్రలో మొదటిసారి సీజన్‌లో ఎండిపోవడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు, నిజాంసాగర్ ప్రాజెక్టు క్రింద వున్న ఆయకట్టుదారులను రక్షించడానికి, పంటను కాపాడడానికి ప్రభుత్వం కొన్ని ప్రత్యేకమైన ట్రాన్స్‌ఫార్మర్లు ఒక స్పెషల్ ప్యాకేజ్‌గా ఎనౌన్స్ చేయడం జరిగింది. వారు ఎనౌన్స్ చేసిన ట్రాన్స్‌ఫార్మర్లు 10 శాతం కూడా ఆ జిల్లాలకు రాలేదు. బ్యాలెన్స్ ట్రాన్స్‌ఫార్మర్లు విడుదల చేసి అక్కడుండే రైతులను ఆదుకుంటారా? (2) ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లు ఎక్కువ లోడ్ వలన కాలిపోయాయి. ట్రాన్స్‌ఫార్మర్లు రిపేరింగ్ సమయంలో బిల్లులు చెల్లించనందున ఆ ట్రాన్స్‌ఫార్మర్ల రిపేర్ సెంటర్స్ మూతపడుతున్నందున కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్ కావడంలేదు కాబట్టి వెంటనే పెండింగ్ బిల్స్ క్లియర్ చేసి ట్రాన్స్‌ఫార్మర్లు రిపేర్ చేయిస్తారా? (3) ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చిన తరువాత కూడా కండక్టర్స్ ఇంతవరకు ఇవ్వలేదు. వాటిని ఎప్పుడు రిలీజ్ చేస్తారు?

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):- మా జిల్లాలో 250 ట్రాన్స్‌ఫార్మర్లు రావాలి. నా నియోజకవర్గానికి 45 ట్రాన్స్‌ఫార్మర్లు అవసరం వున్నది. అవి వర్క్ అయి వున్నాయి. వాటిని విడుదల చేసే ఏర్పాటు చేయాలి. ఇదివరకు ఇచ్చిన ట్రాన్స్‌ఫార్మర్లకు వైర్, పోల్ రాలేదు. అవి కూడా విడుదల చేయించాలి. సబ్ స్టేషన్స్ మంజూరు అయి వున్నాయి. వాటిని ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఓవర్ లోడ్ వున్న చోట రైతుల విజ్ఞప్తి మేరకు అడిషనల్ ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేస్తారా? ఇప్పుడు ప్రభుత్వం ఇచ్చే ట్రాన్స్ ఫార్మర్లు విజయా ఎలక్ట్రికల్ వాళ్లనుంచి తీసుకుంటున్నారు. ఆ ట్రాన్స్‌ఫార్మర్లు సరిగ్గా పనిచేయడంలేదని రైతుల నుంచి కంప్లయింట్స్ వస్తున్నాయి వారి నుంచి ఎన్ని ట్రాన్స్ ఫార్మర్లు తీసుకున్నారు?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, అనంతపురం జిల్లా అతివృష్టికి, అనావృష్టికి నిలయమై వున్నది. ట్రాన్స్‌ఫార్మర్లు కొన్నిచోట్ల అసలు లేనేలేవు. ఇంతవరకు కండక్టర్స్ లేనందువలన గత సంవత్సరంగా గ్రామ చావిడీలలో, చెట్ల క్రింద వున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? కండక్టర్లు ఎందుకులేవంటే కండక్టర్లు తయారు చేసే వాళ్లకు కోటి రూపాయల వరకు ప్రభుత్వం బకాయి వున్నది కాబట్టి కండక్టర్లు ఇవ్వలేదన్న మాట వాస్తవమా? గత మూడు సంవత్సరాలలో ఈ విజయా ఎలక్ట్రికల్ వారికి ఎన్ని ట్రాన్స్ ఫార్మర్లు ఆర్డరు చేశారు? దాని విలువ ఎంత? ఇతరులకు ఎన్ని ఇచ్చారు? వాటి విలువ ఎంత?

శ్రీ పి. రాములు (ఇబ్రహీంపట్నం):- అధ్యక్షా, ఈ సంవత్సరం అధిక వర్షాల వలన బావులలో, చెరువులలో నీరు ఎక్కువగానే వున్నది. కానీ ఈ రబీ సీజన్‌లో రైతాంగానికి కావలసిన కరెంటు ప్రభుత్వం నిర్ణయించిన 9 గంటలు సక్రమంగా సరఫరా

వేయడానికి విద్యుత్ బోర్డువారు ఏదయినా ప్రణాళికను తయారు చేయడం జరిగిందా? ఎందుకంటే లో వోల్టేజ్ ప్రాబ్లం తీరాలంటే ఈనాడు అధికంగా డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్లు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు కావాలి. అదే విధంగా కల్వకుర్తిలో 220 కె.వి. సబ్ స్టేషన్‌లో గత 5 లేక 6 సంవత్సరాల నుంచి లోఓల్టేజీవల్ల దాదాపు కల్వకుర్తి, నాగర్ కర్నూల్, అచ్చంపేట, మహబూబ్‌నగర్ ప్రాంతాలకు కావలసినంత కరెంటు సరఫరా కానందున 100 కె.వి. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు కావాలని ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాదించడం జరిగింది. బేస్‌మెంట్ పూర్తి అయింది. నవంబర్‌లోపల దానిని పెడతామన్నారు కానీ ఇంతవరకు పూర్తి చేయలేదు. దయచేసి రైతులకు లోఓల్టేజ్ ప్రాబ్లంలేకుండా కల్వకుర్తిలో 100 కె.వి. పవర్ ట్రాన్సఫార్మర్లు ఏర్పాటు చేయడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ చింతల రామచంద్రారెడ్డి:– అధ్యక్షా, డ్రైలెండ్ జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో రైతులు బావులు, బోర్లమీద ఆధారపడి వ్యవసాయం చేసుకుంటున్నారు. ఈ రోజు ఒ.వై.టి. క్రింద ఎం.ఎన్.ఎ. కోటాలో ఈ ట్రాన్స్‌ఫార్మర్లు ఇస్తున్నారు కండక్టర్లు ఇవ్వడం లేదు. ఈ ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటీకంటే మించి కనెక్షన్లు ఇస్తున్నారు కాబట్టి తమద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే స్ట్రిక్ట్‌గా ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వాలి. అనవసరంగా కనెక్షన్స్ ఇవ్వడంవలన ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం జరుగుతున్నది. ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతే ఇమ్మీడియట్‌గా రీప్లేస్ చేయడం లేదు. వీలైనంత త్వరగా రీప్లేస్ చేసేట్లు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్. సాంబయ్య:– అధ్యక్షా, సంవత్సరం క్రితం నుంచే మెట్ట ప్రాంతాలలో, వర్షాధారమైన ప్రాంతాలలో 5 ఎకరాల లోపువున్న చిన్న, చిన్న రైతులు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకుని పంట వేసుకుంటున్న వాళ్ళు ఎ.పి.ఎస్.ఇ.డి.సి. వారి అంచనా మేరకు ట్రాన్స్ ఫార్మర్లకు, వగైరాలకు డబ్బు కడతామని అన్నా కూడా డబ్బు కట్టించుకోకుండా సంవత్సరమున్నర నుంచి రూ. 10 వేల నుంచి రూ. 15 వేల విలువకలిగిన స్కీములు పవర్ సప్లయి లేక మూలపడివున్న వాటికి వెంటనే పవర్ సప్లయి చేస్తారా?

శ్రీ కె. దయాకర్‌రెడ్డి (అమరచింత):– అధ్యక్షా, మహబూబ్‌నగర్ జిల్లాలో చాలా చోట్ల ఎ.సి.డి.పి. క్రింద కానీ, ఎం.పి.డి.పి. క్రింద కానీ రైతులు డబ్బులు కడితే ట్రాన్స్‌ఫార్మర్లు ఇచ్చారు. దానికి వైర్లు, పోల్స్ సప్లయ్ చేసే దానిలో చాలా జాప్యం జరుగుతున్నది. దాని గురించి ఏమయినా చర్యలు తీసుకుంటారా? రైతులకు ఇల్లీగల్ కనెక్షన్స్ క్రింద హార్స్‌పవర్‌కు వెయ్యి రూపాయల చొప్పున ఇచ్చాము. రూ. 2500 కట్టారు. ఇంకా రూ. 3500 కట్టవలసి వున్నది. అవి కట్టి బిల్లులు అన్నీ అప్‌టుడేట్‌గా క్లియర్ చేస్తే వైర్, పోల్స్ ఇచ్చి కనెక్షన్స్ ఇస్తారా?

శ్రీ పి. కనకసుందరరావు (తాడేపల్లిగూడెం):– అధ్యక్షా, నేను ప్రాతినిధ్యం వహిస్తున్న వాడపల్లి నియోజకవర్గంలో అప్‌ల్యాండ్ ఎక్కువగా వున్న [illegible] మండలంలో రైతులను ఆదుకోవడం గురించి ప్రభుత్వం ఈ మధ్య పూచేపల్లి [illegible] స్కీమ్ [illegible]

చేసింది. జోలెపాలెంలో ఈ మధ్యన 8 ఎం.ఇ.ఎ కె.వి. ట్రాన్స్‌ఫార్మర్ శాంక్షన్ అయింది. జోలెపాలెం బదులు కుంచేపల్లిలో పెడితే ఆ రైతాంగం సమస్య కూడా కొంత తీరుతుంది. అది చేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఎం. నరసింహులు (అలేర్):- అధ్యక్షా, నా నియోజకవర్గంలో రెండు సంవత్సరాల క్రింద 50 శాతం రైతాంగం, 50 శాతం ఎం.ఎల్.ఎ. నిధుల నుంచి 150 ట్రాన్స్‌ఫార్మర్లు రైతులకు యివ్వడం జరిగింది. ఈ రోజువరకు మెటీరియల్ లేక ట్రాన్స్ ఫార్మర్లన్నీ ఇళ్ల ముందరనో లేకపోతే బావుల దగ్గరనో వున్నాయి తప్ప వాటితో పని లేసుకునే అవకాశం లేదు. మెటీరియల్ ఇవ్వడం లేదు. ఫ్యూజ్ వైర్ రైతులను కొనుక్కోమనే దుర్దశకు ఈ ప్రభుత్వం వున్నదంటే చాలా దురదృష్టం ఇప్పటికయినా ఆలేరు నియోజకవర్గంలో 150 ట్రాన్స్‌ఫార్మర్లకు మెటీరియల్ మంజూరు చేస్తారా?

శ్రీ కె. రామచంద్రరాజు:- అధ్యక్షా, మన రాష్ట్రంలో కరెంట్ కొరత తీర్చాలని, రైతులకు కరెంట్ సప్లయ్ చేయాలనే ఉద్దేశ్యంతోటి మన దేశంలో ఎక్కడా లేని విధంగా 1996 నుంచి 1998వ సంవత్సరం వరకు ఆంధ్రప్రదేశ్‌లో 1121 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయడం జరిగింది. ఏ రాష్ట్రంలో కూడా ఈ రెండు సంవత్సరాలలో ఇంత ఉత్పత్తి జరగలేదు. [illegible]గతా సభ్యులు అడిగిన ప్రశ్నలన్నిటికి కూడా 1995-96వ సంవత్సరంలో [illegible]స్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు సప్లయ్ చేశాము. 1996-97వ సంవత్సరంలో [illegible], 1997-98వ సంవత్సరంలో 12,755, 1998-99వ సంవత్సరం నవంబర్ నెలవరకు 5,130 డిస్ట్రిబ్యూషన్ ట్రానసఫార్మర్లు సప్లయ్ చేశాము. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు 1995-96వ సంవత్సరంలో 114, 1996-97వ సంవత్సరంలో 98, 1997-98వ సంవత్సరంలో 91, 1998-99వ సంవత్సరంల నవంబర్ నెలవరకు 54 సప్లయ్ చేశాము. కండెక్టర్స్ 1995-96వ సంవత్సరంలో 36,524 కిలోమీటర్లు, 1996-97వ సంవత్సరంలో 13,672 కిలోమీటర్లు, 1997-98వ సంవత్సరంలో 21,542 కిలోమీటర్లు, 1998-09వ సంవత్సరం నవంబర్ నెలవరకు 27,039 కిలోమీటర్లు
10·00 సప్లయ్ చేశాము. పోల్స్ విషయానికి వస్తే, 1995-96లో 2,90,000 పోల్స్
ఉ· సప్లయ్ చేశాం. 1996-97లో 60 వేలు, 97-98లో 78 వేలు, 98-99 సంవత్సరంలో నవంబర్ నెలవరకు 1,50,000 పోల్స్ సప్లయ్ చేశాం.

తరువాత సభ్యులందరూ ఆవేదనతో ట్రాన్స్‌ఫార్మర్స్‌కాని, కండక్టర్స్ కాని ఇవ్వడం లేదని చెప్పారు. ఈ సంవత్సరం రైతులకు తొమ్మిది గంటలపాటు ఎటువంటి ఆటంకం లేకుండా కరెంట్ సప్లయి చేయడానికి కావలసిన మెటీరియల్ సప్లయ్ చేస్తున్నాం. 1996-97లో మెటీరియల్ కొనుగోలుకుగాను 120 కోట్ల రూ.లు ఖర్చు పెట్టాం. 97-98లో 120 కోట్ల రూ.లు, 98-99లో ఇప్పటివరకు 80 కోట్ల రూ.లు ఖర్చు పెట్టాం. అయితే కండక్టర్స్ సప్లయ్ చేసే విషయంలో జాప్యం జరుగుతున్నది. వాటిని కూడ తొందరగా సప్లయ్ చేసి, ఎటువంటి అంతరాయం లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా చేస్తాం.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— ఓ.వై.టి. క్రింద డబ్బులు కట్టినప్పటికీ, ట్రాన్స్‌ఫార్మర్లకు అవసరమయ్యే మెటీరియల్ ఇవ్వమని మేము అడుగుతూ ఉంటే ఆ సంవత్సరం అన్ని పోల్స్ ఇచ్చాం, ఈ సంవత్సరం ఇన్ని పోల్స్ ఇచ్చామని మంత్రిగారు చెపుతారేమిటి?

మిస్టర్ స్పీకర్:— మీరు అడిగిన వాటిన్నింటికి ఇక్కడ రాకండి.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):— మంత్రిగారు చాల కార్యక్రమాలు చేపట్టామని రిపోర్టు ఇస్తున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల కొరతే కాకుండా, సబ్–స్టేషన్ల కొరత కూడ ఉండటంవల్ల నా నియోజకవర్గంలోని ముస్తాబాద్‌లో నాలుగు సంవత్సరాలనాడు ఎన్.టి. రామారావుగారు 133 కె.వి. సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసినా ఇంతవరకు దానిని ప్రారంభించలేదు. మా ఎలక్ట్రిసిటీ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా దాదాపు 2 కోట్ల రూ.లు అడ్వాన్స్ కూడ ఇచ్చాం కూడ. దయచేసి దానిని పూర్తి చేయమని ఎన్నిసార్లు అడిగినా, అదిగో, ఇదిగో అంటున్నారు. విద్యుత్‌బోర్డుకు ఎందుకు ఇంత అధ్వాన్న పరిస్థితి వచ్చింది? గత రెండు సంవత్సరాలుగా బోర్డు ఆర్థిక పరిస్థితి ఎందుకు దిగజారి పోతున్నది? దీనివల్ల రాష్ట్రాభివృద్ధికి చాల పెద్ద నష్టం వస్తున్నది. దయచేసి వెంటనే ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కొమిరెడ్డి జ్యోతిదేవి (మెట్‌పల్లి):— అధ్యక్షా, నా నియోజకవర్గంలోని బండ్ర, రాఘవయ్యపేట గ్రామాలలో సబ్-స్టేషన్లు కావాలని ఎన్నోసార్లు అడగడం జరుగుతున్నది. వాటిని తక్షణమే మంజూరు చేయాలని చెప్పి మీ ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. అట్లాగే అదనపు శక్తిగల ఇంప్రూవ్డ్ ట్రాన్స్‌ఫార్మర్లను మా జిల్లాకు మంజూరు చేయాలని మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, 1,65,000 వ్యవసాయ పంపుసెట్ల ఇల్లీగల్ కనెక్షన్స్ రెగ్యులరైజ్ చేస్తామని రైతుల దగ్గర నుండి కోట్లాను కోట్ల రూపాయలు తీసుకొన్నారు. వాటికి ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరం అవుతాయి? ఇప్పటి వరకు ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ సప్లయ్ చేశారు? ఇంకా ఎన్ని వేయాలి? 50 వేల కనెక్షన్స్ ఇంకా ఇస్తామన్నారు. వాటికి ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ కావాలి? ఇప్పటివరకు ఏన్నెన్ని కొన్నారా? సప్లయ్ చేస్తున్నారా, లేదా? విజయవాడ ఎం.పి.గా కోటి చేసిన బయటపడ్డాకకు పెంచిన రుద్రావరంలోని విజయ్ ఎలక్ట్రికల్స్ నుండి గత మూడు సంవత్సరాలుగా ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ కొన్నారు? విజయ్ ఎలక్ట్రికల్స్ కంపెనీ నుండి కొన్న ట్రాన్స్‌ఫార్మర్స్ సరిగా పనిచేయడంలేదు. ఆఫీసర్స్ నుండి సర్టిఫికేషన్ తెప్పించుకొని ఏస్తున్నారు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి (కార్వాన్):— ఎలక్ట్రిసిటీ బోర్డు నుండి ఎన్ని కావాలంటే అన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తామంటున్నారు. ఇవ్వరు, ఇవ్వడం అని కాదు. అందుకే ట్రాన్స్‌ఫార్మర్స్ ఎరక్షన్ చేయడానికి డబ్బు ప్రజలే కట్టుకోమంటున్నారు. కాంట్రాక్టులకు కూడా పోల్స్ ఇవ్వరు, వాటికి కావలసిన మెటీరియల్ ఇవ్వడంలేదు. అందువల్ల ట్రాన్స్‌ఫార్మర్స్ పెట్టుకోలేకపోతున్నారు. దానికి ప్రభుత్వం చర్య తీసుకోవాలి. రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలు చాల దుర్భిక్ష జిల్లాలు. అక్కడ ఉన్న సబ్–స్టేషన్లకు సర్వీస్ ...

లేకపోవడంతో ట్రాన్స్‌ఫార్మర్స్ దెబ్బతింటున్నాయి. కాబట్టి లోడ్ పెంచే విధంగా చర్యలు తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్స్ అయినా ఏర్పాటు చేస్తారా?

శ్రీ ఎం. నారాయణరెడ్డి (రాయచోటి):- అధ్యక్షా, నా నియోజకవర్గం, లక్కిరెడ్డి పల్లి నియోజకవర్గాలు "రెస్కో" పరిధిలో వస్తాయి. మొన్న పార్లమెంట్ ఎలక్షన్స్ అప్పుడు తెలుగుదేశం పార్టీ వాళ్ళు 22 ట్రాన్స్‌ఫార్మర్స్ కొని ప్రజలకు సప్లయ్ చేయడం జరిగింది. కాని ఇంతవరకు వాటిని పెట్టిన దాఖలాలు లేవు. నా ప్రాంతం డ్రాట్ ఏరియా. ట్రాన్స్‌ఫార్మర్స్ లేక, లో-ఓల్టేజ్ సమస్యతో రైతులు చాల ఇబ్బంది పడుతున్నారు. ఓ.వై.టి. స్కీమ్ క్రింద ట్రాన్స్‌ఫార్మర్స్ కొంటే వాటిని ఫిక్స్ చేయడానికి "రెస్కో"కు మెటీరియల్ ఇవ్వడంలేదు. మొన్న ఎలక్షన్స్‌లో కొన్న ట్రాన్స్‌ఫార్మర్స్‌ను ఎరక్ట్ చేస్తారా, లేక వాటిని అట్లాగే ఉంచుతారా?

శ్రీ కె. రామచంద్రరాజు:- పెద్దలు రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ ఓ.వై.టి. క్రింద డబ్బులు కట్టిన రైతులకు ట్రాన్స్‌ఫార్మర్స్ ఇంతవరకు ఇవ్వలేదన్నారు. ఇప్పటి వరకు 4690 కండక్టర్స్ ఇచ్చాం. ఇంకా 2792 బ్యాలన్స్ ఉంది. వాటిని మేము మార్చి లోపల వారికి ఇచ్చేస్తాం. పెద్దలు రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ డబ్బులు కట్టినా ఇంకా మెటీరియల్ ఇవ్వలేదని చెప్పారు. దానిని నేను నోట్ చేసుకొన్నాను. నేను వెరిఫై చేసుకొని, వారికి వెంటనే మెటీరియల్ ఇస్తాం. జ్యోతిదేవిగారు మాట్లాడుతూ ఒక సబ్ స్టేషన్ అడిగారు. దానిని వరల్డ్ బ్యాంక్ ఎయిడ్ క్రింద ఫస్ట్ ఫేజ్‌లోనే చేర్చి, ఆ సబ్-స్టేషన్ శాంక్షన్ చేస్తాను. జనార్దన్‌రెడ్డిగారు మాట్లాడుతూ, ఇల్లీగల్ పంప్ సెట్స్ రెగ్యులరైజ్ చేయడానికి ఎంత డబ్బు కట్టించుకున్నారు అని అడిగారు. 53 కోట్ల రూ.లు కట్టారు. ఈ 53 కోట్ల రూ.లు 1,60,000 ఇల్లీగల్ కనెక్షన్స్‌కు అవసరమయ్యే ట్రాన్స్‌ఫార్మర్స్ కొనడానికి అయిపోతాయి. పోల్స్ ఇచ్చాం. అయితే కండక్టర్స్ సప్లయ్‌లో కొంత లోపం ఉంది. కండక్టర్స్‌ను తొందరలోనే సప్లయ్ చేసి, వాటన్నింటిని రెగ్యులరైజ్ చేయడానికి మెటీరియల్ కూడ ఇస్తామని తమరి ద్వారా జనార దన్‌రెడ్డిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అన్నీ ఇచ్చేస్తామంటున్నారు. 5 లక్షల ఇంటి జాగాలు ఇచ్చే స్తామంటారు. 50 వేల కనెక్షన్స్‌కు కావలసిన ట్రాన్స్‌ఫార్మర్స్ ఇచ్చేస్తామంటారు. ఈ నాలుగు రాష్ట్రాల ఎలక్షన్స్ రిజల్ట్స్ చూసుకొని అన్నీ ఇస్తామంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- 50 వేల ట్రాన్స్‌ఫార్మర్స్ ఇక్కడకు తీసుకొని వస్తే ఈ హాల్ పట్టదు కదా. ఇస్తారు. కూర్చోండి.

శ్రీ కె. రామచంద్రరాజు:- 50 వేల కనెక్షన్స్‌కి మీరు ఎన్ని ట్రాన్స్‌ఫార్మర్స్ ఇస్తారు అని జనార్ధన్‌రెడ్డిగారు అడిగారు. ఈ 50 వేల కనెక్షన్స్ ఇవ్వడానికి మెటీరియల్ అంతా సిద్ధం చేశాం అని తమరిద్వారా గౌ. సభ్యులకు తెలియచేస్తున్నాను. రెగ్యులరైజేషన్ క్రింద; ఇంకా 25 కోట్ల రూ.లు రావలసి ఉంది. అయినా కూడ మెటీరియల్ అంతా

సప్లయ్ చేస్తున్నాం. గత రెండు సంవత్సరాలుగా దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యుత్ ఉత్పత్తి చేసి, కరెంట్ కోత లేకుండా చర్యలు తీసుకొంటున్నామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- Question No. 9 (7300) is postponed at the request of the Minister.

### తుర్కయాంజాల్‌వద్ద ఆర్.టి.సి. బస్ డిపో

10—

*7303-(యు)- సర్వశ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి (మలక్‌పేట), ఎన్. హరికృష్ణ (హిందూపూర్):- రవాణా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ మండలంలోని తుర్కయాంజాల్, రాగన్నగూడ, బ్రాహ్మణపల్లి గ్రామాలకు కేంద్ర ప్రాంతంలో ఆర్.టి.సి. బస్ డిపోను నిర్మించాలను ప్రతిపాదన చాలా కాలంగా అపరిష్కృతంగానున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి?

రవాణా శాఖమంత్రి (శ్రీ కె. చంద్రశేఖర్‌రావు):- (అ) లేదండీ, లాభసాటిగా లేదని భావించినందున ఆ ప్రతిపాదనను 1993లోనే విరమించుకోవడం జరిగింది.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

10.10 ఉ. శ్రీ చప్పిడి వెంగయ్య (కంభం):- అధ్యక్షా, రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ గురించి నాకు తెలియదు కాని, రాష్ట్రంలో బస్సు డిపోలను ఏ ప్రాతిపదికప్పైన మంజూరు చేస్తున్నారు? ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నారా, లేక వేరే కారణాలతో చేస్తున్నారా? నా కంభం నియోజకవర్గంలోని........

మిస్టర్ స్పీకర్:- మీ నియోజకవర్గం కాదు ఇక్కడ. ఇక్కడ స్పెసిఫిక్ క్వశ్చన్ ఉంది.

శ్రీ చప్పిడి వెంగయ్య:- నా నియోజకవర్గంలో 106 గ్రామ పంచాయితీలున్నాయి. బస్సు డిపో కావాలని.......

Mr. Speaker:- It is very simple question. I cannot prolong it.

శ్రీ చప్పిడి వెంగయ్య:- నాలుగు సంవత్సరాల నుండి బస్సు డిపో కావాలని మంత్రిగారికి చెపుతూ ఉన్నాను. అయినప్పటికీ...........

Mr. Speaker:- It is very simple question. In what way are you concerned with it?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, రంగారెడ్డి జిల్లా తుర్కయాంజాల్, రాగన్నగూడ, బ్రాహ్మణపల్లి ప్రాంతాల మధ్య బస్ డిపో ఏర్పాటు చేస్తారా అంటే లేదన్నారు. అధ్యక్షా, ఇది బాగా వెనుకబడిన ప్రాంతం. ఈ మధ్య ఆర్.టి.సి. బోర్డు మెంబర్స్, ఛైర్మన్ కూర్చొని 21 బస్ డిపోలను ఏర్పాటు చేయాలని చెప్పి నిర్ణయించడం జరిగింది. అంటే యాక్చ్యువల్‌గా బోర్డు మెంబర్స్ అంతా ఈ 21 డిపోలను పంచుకున్నారు. వాళ్ళ వాళ్ళ ప్రాంతాల్లో పెట్టుకోవడానికి పంచుకున్నారు. నా దగ్గర లిస్ట్ ఉంది. ప్రయాణీకులు ఎక్కువగా లేని దగ్గర, సర్వీస రోడ్డు లేనిచోట్ల డిపోలు కట్టడానికి డెసిషన్ తీసుకొన్నారు. వీటికి ఫైనాన్స్ డిపార్టుమెంట్ పర్మిషన్ కూడ లేదు. ఒక్కొక్క బస్ డిపో కట్టాలంటే కనీసం 2 కోట్ల రూ.లు అవుతుంది

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గం రంగారెడ్డి జిల్లాకు బార్డర్‌గా ఉంది. నా నియోజకవర్గాన్ని అనుకొని ఉన్న ఇబ్రహీంపట్నం బస్ డిపో నిర్మాణానికి 18 ఎకరాల స్థలం ఇచ్చాం......

Mr. Speaker:- I am sorry, I am not allowing anybody. It is not a general question.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- 10 సంవత్సరాల నుండి అడుగుతున్నాం... ...

Mr. Speaker:- I am not allowing any other question. If you want, you approach the Minister separately. The question is very specific and it is with regard to sanction of R.T.C. Depot. This House cannot discuss any private/individual issues.

శ్రీ కె. చంద్రశేఖర్‌రావు:- బస్ డిపోల నిర్మాణం అన్నది ఎవరో వ్యక్తులు చేసేది కాదు. ఆర్గనైజేషన్ ఉంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని డిపోల నిర్మాణం చేయడం జరుగుతుంది. మెంబర్స్ ఇంటరెస్టును బట్టి జరగదు. తుర్కయాంజాల్ వద్ద బస్ డిపో నిర్మాణం లాభసాటిగా ఉండదని చెప్పి డ్రాప్ చేయడం జరిగింది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, నేను అడిగిన దానికి జవాబు చెప్పలేదు.

Mr. Speaker:- Your question is very wide one

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మంత్రిగారు డిపార్టుమెంట్‌ను సేవ్ చేస్తున్నారు.

Mr. Speaker:- You put separate question.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఈ మధ్య బోర్డు మీటింగ్ జరిగింది. అందులో 21 డిపోల నిర్మాణం గురించి నిర్ణయం తీసుకున్న మాట వాస్తవమేనా? నేను మనవి చేసేదేమిటంటే, ఇబ్రాహీంపురంలో డిపో కట్టాలని నిర్ణయం తీసుకొన్నారు. దానికి కారణం

మోహన్‌రావుగారు బోర్డు మెంబర్‌గా ఉండటం అందుకనే అక్కడ శాంక్షన్ చేయడం జరిగింది. ప్రయాణీకులు, ప్రజలు ఉన్న దగ్గర శాంక్షన్ చేయకుండా, ఇంటీరియర్ ప్లేస్‌లో కట్టి, ఆర్.టి.సి. సంస్థకు నష్టం తెస్తున్నారు. అసలే ఇప్పుడు ఉన్న బస్సులను క్యాన్సిల్ చేస్తున్నారు. ఇక డిపోలు కట్టడం ఏమిటి? నేను మీ ద్వారా మనవి చేసేదేమిటంటే, ఈ మధ్య వారు ఏమైన డిపోలు శాంక్షన్ చేశారా లేదా చెప్పమనండి.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– అధ్యక్షా, ఈ మధ్య జరిగిన ఆర్.టి.సి. బోర్డు మీటింగ్‌లో 21 బస్సు డిపోలను కట్టాలని చెప్పి శాంక్షన్ చేసిన మాట వాస్తవం. అన్నీ పరిశీలించాకే, అవసరం ఉన్నదనే చెప్పే శాంక్షన్ చేయడం జరిగింది. అవి కూడ ఒక్కొక్క డిపోను క్రమ పద్ధతిలో టేకప్ చేయడం జరుగుతుంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– అవి అవసరమా? అజెండాలో లేదు. ఫైనాన్స్ డిపార్టుమెంట్ శాంక్షన్‌లేదు. ఇష్టం వచ్చినట్లు ఆర్.టి.సి.ని పంచుకుంటున్నారు.

శ్రీ కె. చంద్రశేఖరరావు:– ఆర్.టి.సి. మునిగిపోతున్నదని ఏదయితే చెపుతున్నారో, అది పూర్తిగా సత్యదూరం. ఆర్.టి.సి. మునిగిపోవడం లేదు. ప్రతి సంవత్సరం ఆర్.టి.సి. తన కార్యకలాపాలను బ్రహ్మాండంగా చేసుకొంటూ పోతున్నది. గత మూడు సంవత్సరాలుగా, ప్రతి సంవత్సరం 2500 బస్సులను కొత్తగా పెంచుకొంటూ పోతున్నాం. అదే విధంగా ఆపరేషన్స్ దూరాన్ని పెంచుకొంటూ పోతున్నాం.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఎజెండాలో లేదు. ఫైనాన్స్ డిపార్టుమెంట్ శాంక్షన్ లేదు..

(కాంగ్రెస్, సి.పి.ఎం. పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– జనార్ధన్‌రెడ్డిగారూ మీరు వినండి. What about this Depot?

శ్రీ కె. చంద్రశేఖరరావు:– అధ్యక్షా, వారన్నా మాట్లాడాలి. లేకపోతే నేనన్నా మాట్లాడాలి. డిపోల నిర్మాణం చేయడం అన్నది సాంకేతికపరంగా, ఫీజిబిలిటీ బట్టి, అక్కడ ఉన్నటువంటి సరౌండింగ్ డిపోలను బట్టి, క్యాటరింగ్ నీడ్స్‌ను బట్టి వారు ముందుగా టెక్నికల్ శాంక్షన్ చేస్తారు. ఆ తరువాత ఫైనాన్స్‌కు వెళ్ళడం జరుగుతుంది. ఆ తరువాత బోర్డుకు వెళ్ళడం జరుగుతుంది. బోర్డులో ఒకసారి పాలసీ డెసిషన్ తీసుకున్న తరువాత, ఒక్కొక్క డిపో నిర్మాణాన్ని క్రమబద్ధంగా నిర్మిస్తూ వస్తారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– మీ ముందు ఫైల్స్ పెట్టమనండి అధ్యక్షా.

Mr. Speaker:– This question is different and it is put by somebody. Why do you bother? Moreover, this question is not put by you. This is very simple question.

10-20 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– ఇది చాలా ముఖ్యమయిన ప్రశ్న సార్. ఆ ఫైల్స్ మీ ముందు పెట్టమనండి.

Mr. Speaker:- Why do you waste the time of the House? The question is very simple. You look at the question. Why do you widen it? I do not ask the Government.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- నా నియోజకవర్గంలోని హాయత్‌నగర్ మండలంలో తుర్కయాంజాల్, పరిసర ప్రాంతాలలో ఆర్.టి.సి. డిపో నిర్మించాలనే ప్రతిపాదన ఉందా? అయితే డిపో అక్కడ నిర్మించడానికి అవకాశం లేనందున నా నియోజకవర్గంలోని మరో ప్రాంతం వనస్థలిపురం అనే కాలనీ ఉంది అక్కడ రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆర్.టి.సి. డిపో నిర్మించాలనే ప్రతిపాదన ఉందా? లేక వనస్థలిపురం చుట్టు ప్రక్కల నిర్మించాలనే ఆలోచన ఉందా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- ప్రస్తుతం జంటనగరాలలో 192 డిపోలు పనిచేస్తున్నాయి. ఇంకా 2 డిపోలు గచ్చిబౌలిలోనూ, మియాపూర్‌లోనూ నిర్మించడం జరుగుతోంది. ఇక్కడి ప్రయాణీకుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆర్.టి.సి. జంటనగరాలలో మరో 7, 8 డిపోలు నిర్మించాలనీ పాలసీ నిర్ణయం తీసుకొన్నారు. స్థలం ఎంపిక జరుగుతోంది. ఆ ప్రత్యేకమయిన సమావేశానికి బద్దం బాల్‌రెడ్డిగారిని, మల్‌రెడ్డి రంగారెడ్డిగారిని పిలిపించి ఫైనలైజ్ చేస్తామనీ తెలియజేస్తున్నాను.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- సిటీ ఎం.ఎల్.ఏ.లను అందరినీ పిలవమనండి సార్.

శ్రీ కె. చంద్రశేఖరరావు:- జంటనగరాల శాసనసభ్యులను పిలుస్తాము. పి. జనార్ధన్‌రెడ్డి గారిని గ్యారంటీగా పిలుస్తాము.

(Interruptions)

Mr. Speaker:- He said that he would convene a meeting with all che city legislators. He has already answered the question. The postponed Questions No. 31 (7828) and 17 (7847) are clubbed. Q.No. 31 (7828) has already been answered on 19-11-98.

## రాష్ట్రంలో బలహీనవర్గాల గృహాల మంజూరు

17.

*7847-(సి)- సర్వశ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు), సి. జనార్ధన్‌రెడ్డి, జె.సి. దివాకరరెడ్డి, కన్నా లక్ష్మీ నారాయణ, ఎం. కోదండరెడ్డి, కె.ఆర్. సురేష్‌రెడ్డి, ఇ. ప్రతాప్‌రెడ్డి, ఎం. నర్సింహులు, టి. జీవన్‌రెడ్డి, శ్రీమతి కె. జ్యోతిదేవి:- గృహ నిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1997-98 ఆర్థిక సంవత్సరంలో బలహీనవర్గాలకు మంజూరు చేసిన గృహాల సంఖ్య ఎంత;

(ఆ) పరిపాలనాపరమైన మంజూరు నీయవలసిందిగా జిల్లా కలక్టర్లకు ఏవైనా ఆదేశాలను జారీ చేశారా;

(ఇ) అయినచో, అట్టి గృహాలు ఎన్నింటికి పరిపాలనాపరమైన మంజూరును యిచ్చారు;

(ఈ) 1997-98లో ఐ.ఎ.వై. పథకం క్రింద మంజూరు చేసిన గృహాల సంఖ్య ఎంత?

గృహ నిర్మాణశాఖమంత్రి (శ్రీ పి. శ్రీనివాసరెడ్డి):- (అ) 1997-98లో 24-12-1997 తేదీగల ఎంఎస్.నెం. 120 జి.ఓ.లో 4,00,000 ఇళ్ళను మంజూరు చేయడం జరిగింది.

(ఆ) అవునండి.

(ఇ) 30-6-1998 తేదీనాటికి 9 జిల్లాలలో మొత్తం 19,053 ఇళ్ళను మంజూరు చేయడమయింది.

(ఈ) 1997-98లో ఇ.ఎ.వై. పథకం క్రింద 58,803 ఇళ్ళను మాత్రమే మంజూరు చేయడం జరిగింది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ ప్రశ్నకు సంబధించినంతవరకు ప్రభుత్వంలో విధానం, పద్ధతి ఎట్లా వుందో తమరు ఓపికతో వినాలి. 1997-98లో బడ్జెట్ స్పీచ్‌లోని 5వ పేజి 118వ పేరాలో ఆర్థిక మంత్రి అశోక గజపతిరాజుగారు ఏమన్నారంటే బలహీనవర్గాల గృహ నిర్మాణంకోసం మనం తీసుకొన్న కార్యక్రమాన్ని కొనసాగిస్తాము. సుమారు 7 లక్షల ఇండ్లు నిర్మించడం జరుగుతుందని అన్నారు. Seven lakh houses were proposed to be constructed during that year. This is there in the speech of our Finance Minister during the Budget Session అని తమరి దృష్టికి తెస్తున్నాను. 4 లక్షల ఇండ్లు గ్రామీణ ప్రాంతాలలో, ఇక పట్టణ ప్రాంతాలలో గృహ నిర్మాణం గురించి క్యాటగర్జైజేషన్ చేశారు. 7 లక్షలు అని చెప్పిన తరువాత మార్చి నెలలో పాలసీ ఎనౌన్స్ చేశారు. మార్చి 31న అప్రూవ్ అయింది. జి.వో. 24.12.97న ఇష్యూ చేశారు. After a lapse of ten months. The programme that has been announced by the Government during 1997-98. It was approved in the end of April and a G.O. was issued on 24-12-1998. It is G.O.Ms.No. 120. ఏమి చేశారంటే దీంట్లో 4 లక్షల ఇండ్లకు మేము ఆర్డర్స్ ఇచ్చామని చెబుతూ ఎస్.పి.ఆర్. 10 వేలు, ఆర్.పి. 1123, ఈ విధంగా క్యాటగర్జైజేషన్ చేస్తూ 4 లక్షల ఇండ్లు ఈ విధంగా ఇచ్చారు. కలక్టరుగారికి ఎలాట్మెంట్ అయిన తరువాత మమ్ములను అడిగారు. మీరంతా లిస్టు ఇవ్వండి సంవత్సరం చివరలో వచ్చిందని అన్నారు. అప్పుడు ఎలక్షన్ వచ్చిందనే పేరుతో మొత్తం ప్రోగ్రాం 17.5.98 నాడు ఇచ్చిన సర్క్యులర్ ద్వారా The District Managers were requestred to furnish the latest progress reports to Government through the Collector. G.O.Ms.No.120 is

going to be modified and a separate G.O. issued and the District Managers are requested to furnish reports in respect of the houses which were sanctioned by various authorities. This memo was issued by way of a circular on 17-5-1998. The answer furnished by . ఇలాంటి పెద్ద ఎత్తు చూపిస్తున్నారు అంటే మొత్తం 4 లక్షలు కట్టామని చెబుతున్నారు. 97–98లో వారు ఇచ్చిన సమాచారం ప్రకారం 4 లక్షల ఇళ్ళకు ఇష్యూ చేసినా 19 వేల ఇళ్ళు మాత్రమే ఇచ్చారని మనవి చేస్తున్నాను. అగ్రికల్చర్ కోసం గంటలు సంవత్సరం కట్టించారు . అదే 97–98లో హౌసింగ్ ప్రోగ్రాం లేదు. 4–7 గా లక్షలు ........ 7 లక్షలు కడతామని పర్మిషన్ ఇచ్చారు. 97–98లో బడ్జెట్ స్పీచ్ చదివి వినిపిస్తాను. 5 లక్షల 20 వేల ఇండ్లు కడతామని అన్నారు. ఇది గవర్నమెంట్ కోటా. మొత్తం 19 లక్షల ఇండ్లు. ఈ మూడు సంవత్సరాలకి చెప్పారు. జి.ఓ. ఇష్యూ చేశారు. ఇంప్లిమెంటేషన్ వరకు వచ్చేప్పటికి 30-7-98 నాటికి 6 లక్షల ఇండ్లు ......... అంటే మీరు బడ్జెటులో పెట్టిన దానికి యాక్చువల్‌గా ఇంప్లిమెంటేషన్ చెయ్యడానికి సంబంధం లేదు. చాలా తేడా వుంది దీనిని మోడిఫై చేసి మొన్న 17వ తేదీన ఒక జి.వో. ఇష్యూ చేశారు. 98-99లో 7 లక్షలు కడతామని అన్నారు. 3 లక్షలకు జి.వో. ఇష్యూ చేశారు. 87 వేల ఇండ్లు వీక్ మినిస్టర్లుగారి కోటాలో పెట్టారు. నియోజకవర్గాలవారీగా ఎలాట్‌మెంట్ ఇచ్చారు. ఇన్ని సంవత్సరాలుగా ఇది ఏదయితే ఈ గృహనిర్మాణ పథకం ఉందో అది కాగితాలకే పరిమితం అయింది తప్ప ప్రజానీకానికి ఉపయోగపడలేదని దృష్టికి తెస్తున్నాను. 28-7-98న ఎ.సి.డి.పి. నోటీసు ఇచ్చింది.

(అంతరాయం)

10.30, 28–7–1998వ తేదీన షార్ట్‌నోటీస్ క్వశ్చన్ క్రింద డిస్కషన్‌కు వచ్చింది. సమురు ......... అవసరం అని కోరినట్లైతే ఆ ప్రొసీడింగ్స్ చదివి వినిపిస్తాను. It is a fact that the Government has sanctioned Rs. 50.00 lakhs for each and every Constitutency during 1997-98 under Assembly Constituency Development Programme. It is also a fact that out of Rs.50.00 lakhs Rs. 25.00 lakhs is earmarked for construction of houses for weaker sections. This was promised by the Hon'ble Finance Minister on 28-7-1998 on the Floor of the House. But, no G.O. is issued. సర్, 1997-98 ప్రోగ్రాంలో జి.ఒ. ఇష్యూ చేసారు, ఇంప్లిమెంటేషన్ కాలేదు. 1993లో మీరు ఎ.సి.డి.పి. క్రింద రూ. 25.00 లక్షలు ఇస్తానని అన్నారు. కాని జి.ఒ. ఇష్యూ చేయలేదు. మొట్టమొదటినుండి జి.ఒ. సెపరేట్‌గా ఇష్యూ చేసుకుంటూ వచ్చే ప్రభుత్వం, ఎందుకు ఈ సందర్భంలో ఇష్యూ చేయలేదో అర్థం కావడంలేదు. 5.00 లక్షలు ప్రామిస్ చేస్తున్నామని అన్నారు, 3.00 లక్షలకు జి.ఒ. ఇష్యూ చేసారు. ఈ రకంగా తప్పుడు సమాచారమని నేను అనను కాని, పాపం The intention of the Government is very good. కాని ఇంప్లిమెంటేషన్ వచ్చేసరికి జరగడంలేదు. 1997–98 సంవత్సరానికి సంబంధించి జి.ఒ. ఇష్యూ చేయమనండి, ఇళ్ళు ఇవ్వమనండి, ఎ.సి.డి.పి. క్రింద ఇళ్ళు ఇవ్వమనండి. ఇక ముందు

కూడా వచ్చే ఇళ్ళలో, ఇంకొక డిస్క్రిమినేషన్ వస్తోంది. మాకు 50 శాతం అనే మాట పేరుకు తప్పించి ఎలాట్‌మెంట్ సి.ఎం.గారి దగ్గర పెట్టుకుని అపోజిషన్ ఎం.ఎల్.ఏ.ల దగ్గరకు వచ్చేసరికి 35 నుండి 40 శాతం వస్తోంది. We are at your mercy. మీటింగ్ కన్వీన్ చేయమనండి, గవర్నమెంట్‌తో కన్‌సల్ట్ చేయండి. న్యాయబద్ధమైన పద్ధతిలో హౌజెస్ ఎలాట్‌మెంట్ జరగాలి. ఎ.సి.డి.పి. కోటా కూడా ఇమ్మీడియట్‌గా రిలీజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు, పెద్దలు శ్రీ గాదె వెంకట రెడ్డిగారు మాట్లాడారు. వారికి కూడా తెలుసు, తెలుగుదేశం ప్రభుత్వానికి నిలువ నీడలేని నిరుపేదలకు నీడ కల్పించాలన్నదే ఏకైక లక్ష్యం. వారు కొన్ని సంఖ్యలు చెప్పారు, వారి దగ్గర సంఖ్యలు వుండవచ్చు. కాని ప్రభుత్వపరంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటిసారిగా పక్కా ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టిన విషయాన్ని ఎవరూ కాదని అనలేరు. 1983–84 నుండి ఇప్పటివరకు 31.15 లక్షల ఇళ్ళు ఆంధ్ర రాష్ట్రంలో కట్టడం జరిగింది. ఇది భారతదేశ చరిత్రలో, మొత్తం దేశంలో 52.00 లక్షల ఇళ్ళు కడితే, ఒక్క ఆంధ్ర రాష్ట్రంలోనే 31.15 లక్షల ఇళ్ళను కట్టారు. అదే విధంగా వారు చెప్పారు, ఏ సంవత్సరం ఎన్ని కట్టారని. నేను వారికి వివరాలను ఇస్తాను. తెలుగుదేశం ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం అధికారంలోకి రాకముందు 8.84 లక్షల ఇళ్ళను కట్టింది. అంటే సంవత్సరానికి 1.31 లక్షల చొప్పున కట్టడం జరిగింది. వారు 1989లో అధికారంలోకి వచ్చారు. 1989 నుండి 1994వరకు పేద వారికి వారు కూడా ఇళ్ళను కట్టించారు. 9.52 లక్షల ఇళ్ళను అంటే సంవత్సరానికి 1.90 లక్షల ఇళ్ళను నిర్మించడం జరిగింది.

(అంతరాయం)

అదే విధంగా తిరిగి 1994లో తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. 31–10–1998 వరకు – ఈ 4 సంవత్సరాల కాలంలో 12,31,590 ఇళ్ళను కట్టించడం జరిగింది. ఇది కూడా సంవత్సరానికి యావరేజ్ తీసుకుంటే, 3,07,898. అందులో చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కట్టిన ఇళ్ళు 11,25,792. సర్, ఇక్కడ కాదని అనడానికి లేదు, ఇళ్ళు కట్టినవి వున్నాయి. పేదవారందరికీ నీడ కల్పించడమే ప్రభుత్వంయొక్క ఏకైక లక్ష్యం. 1997–98 సంవత్సరానికి జి.ఓ. ఇష్యూ చేయడం గురించి చెప్పారు. 1997–98 సంవత్సరంలో, డిసెంబరు మాసంలో జి.ఓ. ఇష్యూ చేసారు. జి.ఓ. ఇష్యూ చేసిన నాటికి బ్యాక్‌లాగ్ హౌజెస్ ఈ రాష్ట్రంలో 4,33,008 వున్నాయి. దానికి కారణం ఏమిటంటే, ఎప్పుడో యూనిట్ కాస్ట్ రూ.12,000/–గా నిర్ణయించారు. ఈ రూ. 12,000 యూనిట్ కాస్ట్ పేదవారికి ఇళ్ళను నిర్మించేందుకు సరిపోనందువల్ల, బ్యాక్‌లాగ్ హౌజెస్ సంఖ్య పెరిగినందువల్ల ముఖ్యమంత్రిగారు నిర్ణయంచ తీసుకుని ఆ యూనిట్ కాస్ట్‌ను రూ. 12,000 నుండి 17,500/–లకు గ్రామీణ ప్రాంతాల వారికి, రూ.15,000 నుండి రూ. 25,000 వరకు అర్బన్ ప్రాంతాల వారికి పెంచి జూలై మాసంలో మరొక జి.ఓ.ను ఇష్యూ చేయడం జరిగింది. దాని ప్రకారం

ఒక్కొక్క కేటగిరికి రూ.17,500/- ఇళ్ళనిర్మాణానికి వస్తుంటే, అందులో రూ.2,500 శానిటరీ పర్పసెస్‌కు రూ.15,000 ఇంటి నిర్మాణానికి ఖర్చుచేయడం జరుగుతుంది.

అందువల్ల ఇక్కడ వున్న సంఖ్యనుబట్టి చూస్తే, దేశంలో మన రాష్ట్రమే అగ్రస్థానంలో వుంది. ఈ 3 సంవత్సరాల కాలంలో మనం రికార్డు స్థాయిలో చేసాము. ఈ 3 సంవత్సరాల కాలంలో 11,25,792 ఇళ్ళను చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయిన తరువాత కట్టించడం జరిగింది. వారు 5 సంవత్సరాల కాలంలో 9.52 లక్షల ఇళ్ళను కట్టారు. మరి 3 సంవత్సరాలకు 11.25 లక్షల ఇళ్ళు ఎక్కువ అవుతాయా, 5 ఏళ్ళలో 9.52 లక్షల ఇళ్ళు ఎక్కువ అవుతాయా అనేది ఆలోచించాలి. ఎ.సి.డి.పి. గురించి అడిగారు. ఎ.సి.డి.పి. క్రింద వున్న బడ్జెట్‌ను గ్రామీణ గృహ నిర్మాణపథకం క్రింద ఎడ్జస్టు చేయడం జరిగింది. ఎ.సి.డి.పి. క్రింద నిర్మించవలసిన ఇళ్ళను ఆ పథకం క్రింద తీసుకోవడం జరిగింది.

అదే విధంగా పట్టణ ప్రాంతాలలో 1998-99 సంవత్సరానికి జి.ఒ. 54 ద్వారా 1.00 లక్ష ఇళ్ళను, 1998-99 సంవత్సరానికి జి.ఒ. 55 ద్వారా గ్రామీణ ప్రాంతానికి 3 లక్షల ఇళ్ళను మంజూరు చేయడం జరిగింది. ఇది ఒక కంటిన్యూవస్ ప్రాసెస్. నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది. ఒక రోజులోనో, ఒక నెలలోనో ఆగిపోయే కార్యక్రమం కాదిది. ఈ సంవత్సరానికి తీసుకున్న 4 లక్షల ఇళ్ళు కాకుండా 1998-99 సంవత్సరానికి బోటిల్ బ్యాక్‌లాగ్ 59,000, ఐ.ఎ.వై. క్రింద 51,000 కలుపుకుని, ఈ సంవత్సరం ఇతర స్పెషల్ స్కీమ్స్‌ను కలుపుకుంటే మొత్తం 6,55,028 ఇళ్ళు అవుతాయి. అందులో 71,829 ఇళ్ళు ఇప్పటికి పూర్తి చేయడం జరిగింది. ఇదే కాకుండా మార్చి 99 నాటికి ముఖ్యమంత్రిగారి ఆదేశాల మేరకు మిగిలిన 6.55 లక్షల ఇళ్ళను పూర్తిచేసి అదనంగా పేదవారికి ఇళ్ళ కార్యక్రమాన్ని కూడా పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేసు కుంటున్నాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సర్, మినిస్టర్‌గారు దీనిని సరిగా అర్థం చేసుకున్నారో లేదో తెలియదు. This is the statement given by the Hon'ble Minister for Finance on the Floor of the House. This is the policy statement. మా పార్టీ అధికారంలోకి రాకముందు 1.83 లక్షల ఇళ్ళు, పర్మనెంట్ హౌజింగ్ క్రింద కట్టారని డాక్యుమెంట్స్ కూడా వున్నాయి. మీ పార్టీ స్టేట్‌మెంట్, పెర్ఫార్మెన్స్ స్టేట్‌మెంట్ నేను చదువుతాను. అందువల్ల దీంట్లో డిస్‌ప్యూట్‌లేదు. ఎవరు కట్టారు అనేది పక్కన పెట్టండి. మీరు 12.00 లక్షలని అంటున్నారు. 1995-96కు మీరు చూపించిన లెక్క 3,33,124. 1996-97కు 1,82,237 ఇళ్ళు, 1997-98 పేరుతో, మీరు చెబుతున్నాను. జి.ఒ. ఇష్యూచేసామని చెప్పింది. 3,32,715. ఈ 3,32,715కు 1,82,000 కలుపుకుంటే 7.95 లక్షలకు వచ్చింది. అయితే మీరు 12.00 లక్షల కార్యక్రమం గురించి చెబుతున్నారు. ఇది అఫిషియల్ డాక్యుమెంట్. దీనిని డిస్‌ప్రూవ్

చేయమనండి మంత్రిగారిని, నాకు అభ్యంతరంలేదు. అందువల్ల ఈ పేపర్స్‌ను తమకు పంపుతున్నాను. 30–6–1998 నాడు వున్న Performance of Government regarding housing scheme తమరికి పంపుతున్నాను. అదేవిధంగా నేను మంత్రి గారికి మనవి చేస్తున్నాను, ఎ.సి.డి.పి.కి సంబంధించినంత వరకు 1992–93లో 666 ఇళ్ళను కాంగ్రెస్‌వారు ఉన్నప్పుడు ఇచ్చారు. తరువాత గౌరవనీయులైన ఎన్.టి. రామా రావుగారు ఉన్నప్పుడు డబ్బును 12,000కు పెంచి, సబ్సిడీ పెంచకుండా, సబ్సిడీని డివైడ్ చేసి, 178 ఇళ్ళను ఇచ్చారు. 2 సంవత్సరాలు మీరు ఎ.సి.డి.పి. క్రింద హౌజెస్‌ను ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను. అందుచేత రూ. 25.00 లక్షలు ఎ.సి.డి.పి. గురించే ఇచ్చారు, మరి ఇళ్ళను ఎందుకు ఇవ్వలేదని అడుగుతున్నాను. మంత్రిగారు రూ.7,000 సబ్సిడీ ఇచ్చామని అంటున్నారు. అందువల్ల దయచేసి నేను అశోక గజపతిరాజు గారు చెప్పిన మాటలను ప్రొసీడింగ్స్ నుండి చదివి వినిపిస్తాను. Sir, I am reading out the past proceedings wherein an answer with regard to the Housing Programme was given by Hon'ble Minister for Legislative Affairs.

10·40 ఉ.

Sir, the Question put forward was: 1. Whether it is a fact that the Government have sanctioned Rs. 50.00 lakhs towards Assembly Constituency Development Programme during 1997? (2) Whether it is also a fact that out of Rs.50.00, Rs.25.00 lakhs is earmarked for construction of houses for weaker section? (3) If so, the number of houses sanctioned under this programme in each Assembly Constituency?

Sir, this was the question put forward to the Government as Short Notice Question. కాబట్టి రూ. 25 లక్షలు ఉన్నాయి. దీనిమీద ఆధారపడి ఇళ్ళు ఇస్తామని అన్నారు. Sir, they gave many oral answers. But, here I am not reading out a written answer, given by Sri P. Ashoka Gajapathi Raju.

"So far no sanction was accorded for the construction of houses under ACDP Programme for the year 1997/98. The Number of houses will depend upon the eligibility of subsidy at the rate of Rs. 7,000/- for Rural Permanent Housing Progrfamme and Rs. 3,000/- for Urban Permanent Housing Programme. " Sir this was the answer furnished to the House. అందువల్ల ఈ విషయంలో డీవియేట్ కావచ్చు. ఫాక్ట్స్ అండ్ ఫిగర్స్ వెరిఫై చేసి చెప్పవలసిందిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– శ్రీనివాసరెడ్డిగారు మంత్రి పదవి స్వీకరించిన తరువాత అందరు ఎమ్.ఎల్.ఏ.లకు వారి వారి ప్రాంతాల్లో గృహ నిర్మాణం త్వరితగతిన చేపట్టమని, అందరి సహకారం కావాలని ఉత్తరాలు వ్రాశారు. చాలా సంతోషం. కాని వారు మంత్రిపదవి స్వీకరించిన తరువాత ఒక ఇల్లు కూడా శాంక్షన్ చేయలేదు. ఇప్పుడు 11,28,000 ఇళ్ళు ఉన్నాయి. మూడు సంవత్సరాల్లో కట్టమని చెబుతున్నారు. నేను కంటెస్ట్ చేస్తున్నాను. ఏమంటే ఈ హౌస్‌లో నేనయినా క్షమాపణ చెబుతాను లేదా వారయినా చెప్పాలి బడ్జెట్ స్పీచ్‌లో ఒక్క సంవత్సరంలో 7 లక్షల ఇళ్ళు కడతామని చెప్పారు. ఇందాకే వెంకటరెడ్డిగారు మాట్లాడారు. చదివి వినిపించారు. ఒక సంవత్సరంలో 5,28,000 ఇళ్ళు, ఇంకొక సంవత్సరంలో ఇంకొన్ని ఇలా చేస్తామని ఏదీ చేయలేదు. అధ్యక్షా తమరు వినాలి. చెవిటివారి ముందు శంఖం ఊదినట్లుకాకుండా ఉండాలి. . ఇది పోస్ట్‌పోన్ అయింది. కాబట్టి ఇప్పుడు తమరయినా మా రెస్క్యూకి రావాలి. మీ నియోజక వర్గంలో ఏమయినా ఇచ్చారేమో, మాకు తెలియదు. మీరు స్పీకర్ కాబట్టి మీకు ఇచ్చారేమో: సబ్జెక్ట్ టు కరెక్షన్ 1997–98లో ఒక్క ఇల్లయినా మీ నాయోజకవర్గంలో ఇస్తే అదయినా చూపించండి. ఎక్కడయినా అలా అడ్మినిస్ట్రేషన్‌కి శాంక్షన్ ఇచ్చి కట్టింది ఉన్నదా? ఇయర్ ప్రోగ్రామ్, బ్యాక్‌లాగ్ కాదు. [illegible]
ఉన్నదా? ఇయర్ ప్రోగ్రామ్, బ్యాక్‌లాగ్ కాదు. Sir, we all know that Budget Speech got some sanctity. 1997–98లో నిజంగా ఇచ్చారా? ఫిబ్రవరిలో ఎన్నికలయ్యాయి. మార్చి నెలలో బడ్జెట్ శాంక్షన్ అయింది. డిసెంబర్ వరకూ అంటే ఈ 9 నెలలు ఎందుకు మాట్లాడలేదు. తరువాత ఎలక్షన్ కమీషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అని అన్నారు. 1997–98లో 7 లక్షల ఇళ్ళు శాంక్షన్ చేస్తాము, తలా కొన్ని ఇస్తామని అన్నారు. ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. ఏ.సి.డి.పి. క్రింద కట్టిస్తున్నామన్నారు. 'పంచపాండవులని చివరకు సున్నా'. సామెత చెప్పినట్లు, అవుతుంది. 1996–98 బడ్జెట్‌లో అశోకగజపతిరాజుగారు ఒప్పుకున్నారు. తరువాత మీరు, మేము ముఖ్యమంత్రిగారిని అడిగాము. 25 లక్షలు రిలీజు చేశారు. డెవలప్‌మెంట్ వర్క్స్ హౌజింగ్ స్కీమ్ క్రింద ఇవ్వవలసిన డబ్బు ఇక్కడ ప్రామిస్ చేశారు. రికార్డ్స్‌లో ఉన్నాయి. It is an assurance made by the Government. ఈ హౌస్‌ని మోసం చేయవలసిన అవసరం లేదు. క్రితంసారి సమావేశాల్లో అడిగాము. అంతకుముందు సమావేశాల్లోనూ అడిగాము. గవర్నర్ ప్రసంగంలో చెప్పించారు. అశోక గజపతిరాజుగారు బడ్జెట్ స్పీచ్‌లోనూ ఉంది. ఇంతమంది పెద్దలు చెప్పిన రికార్డ్ ఉంది. ఏ.సి.డి.పి. క్రింద గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు 660 ఇళ్ళు ఇచ్చారు. వీరి ప్రభుత్వం వచ్చినప్పుడు 170 ఇళ్ళు వచ్చాయి. మొత్తం ఇళ్ల డబ్బులు, సబ్సిడి పెంచారు. ఇప్పుడు వస్తాయని ఇంతవరకూ అనుకున్నాము. ఇప్పుడు మంత్రిగారు చెప్పిన తరువాత అర్థం అయింది. ఈ 25 లక్షల రూపాయలు కరిమింగిన వెలగపండులాగా చేయడానికి సిద్ధంగా ఉన్నారు. Sir, it is nothing but cheating. మీరు ప్రామిస్ చేశారు. 25 లక్షల రూపాయలు గృహ నిర్మాణ పథకం క్రింద ఇప్పిస్తామని మీరు కూడా మా అందరికి చెప్పారు. బి.ఎ.సి.లో చెప్పారు. మీ రైట్స్ కాపాడతామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:– మళ్లీ బి·ఎ·సి· అయితే·········

(అంతరాయం)

బి·ఎ·సి·ది ఇక్కడ చెబితే ఎలా? What I told in B.A.C. and about which I also want to refer here is that I will go through the records and find out whether any assurance was given by the Government. Then only I will sort out the issue.

శ్రీ పి· నాగేశ్వరరావు:– అధ్యక్షా, ఇందులో డిస్క్రిమినేషన్ జరిగింది· ఇష్టం వచ్చినట్లు కాంగ్రెస్ హయాంలో ఉండింది· 50 శాతం ఎం·ఎల్·ఎలకు, 50 శాతం ఇన్ఛార్జి మినిస్టర్ వారి చేతుల్లో పెట్టుకొని డి·డి·ఆర్·సి·లో పాస్ చేయడం జరుగుతోంది· కోపం ఉంటే ఉండవచ్చు· వారికి ఇష్టం లేకపోతే లేదా? చింతపల్లి ఎమ్·ఎల్·ఏగారికి ఇళ్ళు ఇవ్వలేదు· కలెక్టర్ ద్వారా ఇష్టం వచ్చిన వారికి ఇచ్చారు· చింతపల్లి ఎమ్·ఎల్·ఏ·కి ఉంటే దానిని నర్సీపట్నం ఎమ్·ఎల్·ఏ·కి సంబంధించి 200 ఇళ్ళు ఆయన బెనిఫిషరీస్‌కి శాంక్షన్ చేస్తూ ఉత్తర్వు ఇచ్చారు·

మిస్టర్ స్పీకర్:– నా ప్రక్కనున్న నియోజక వర్గమేకదా, నాకు చెప్పి ఉండ వచ్చుకదా?····

శ్రీ పి· నాగేశ్వరరావు:– మీకు లాభం జరిగితే మాకు సంతోషమే· ఇది ఏమి అన్యాయం? ఎమ్·ఎల్·ఏ· అక్కడ ఎవ్వరయినా ఇవ్వదలచుకుంటే ఇవ్వవచ్చుకాదని అనడం లేదు· But, here it is nothing but discrimination. ఇంకొక ఎమ్·ఎల్·ఏ·కి ఈ ఎమ్·ఎల్·ఏ· నియోజకవర్గంలో ఇవ్వమని అఫిషియల్ జి·వో· ఏమిటి? ట్రైబల్ ఎమ్·ఎల్·ఏ· నోరులేనివారిని ఇచ్చారా? ఈ డిస్క్రిమినేషన్ ఏమిటి? తమరి ద్వారా నేను కోరేది ఏమిటంటే, 11 లక్షల ఇళ్ళు మూడు సంవత్సరాల్లో ఎక్కడ కట్టారు? హౌస్ కమిటీ ద్వారా ఏ జిల్లాలో ఎన్ని కట్టారు, ఏ నియోజకవర్గంలో ఎన్ని కట్టారు అనేది పరిశీలించాలి· తమరు నామినేట్ చేసే కమిటీ పరిశీలిస్తే, నేను ఓపెన్‌గా ఈ హౌస్‌లో క్షమాపణ చెబుతాను· కట్టలేదు· 1997–98లో ఒక్క ఇల్లు కూడా కట్టివ్వలేదు· ప్రూఫ్ చేస్తాను· శాసనసభలో ఏ·సి·డి·పి· క్రింద రూ· 25 లక్షలు గృహనిర్మాణ పథకానికి ఇస్తామని అన్నారు· దానికి కట్టుబడి ఉండాలి· మీ చూపు చల్లగా కనిపించాలని శాసన సభ్యులందరూ కోరుతున్నారు· అందరూ ఆందోళన చెందుతున్నారు· జవాబు చెప్పించండి· గవర్నర్‌గారి ప్రసంగంలో, అశోక గజపతిరాజుగారి ప్రసంగంలో చెప్పారు· వాటికి అర్థం, విలువ ఉంది· చెప్పేది ఒకటి చేసేది ఒకటి అనే అభిప్రాయం రావద్దు· Let them answer it clearly. ఎమ్·ఎల్·ఏ·ల కోటా ఎవరిది వారికి ఆర్డర్ ప్రకారంగా పెట్టుకొని ఇవ్వమని చెప్పండి· క్షమాపణ వారు చెప్పాలి, లేదా మేమయినా చెప్పాలి·

10·50 ఉ· శ్రీ ఎన్· రాఘవరెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానం చూస్తే 'అబద్ధాల పంచాంగానికి 66 ఘడియలు' అన్న మాదిరిగా ఉంది·

మిస్టర్ స్పీకర్:– మన పంచాంగానికి ఎన్ని ఘడియలు?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– మామూలు పంచాంగానికి 24 ఘడియలు. ఈ అబద్ధాల పంచాంగానికి 66 ఘడియలు అని చెప్పినట్లు మంత్రిగారి సమాధానం ఉంది. 1997–98వ సంవత్సరానికి గాను ఒక్క ఇల్లు మంజూరు చేయలేదు. అవి అట్లాగే ఉన్నాయి. ఈ సంవత్సరం ఇంతవరకు ఇవ్వలేదు. నాలుగు సంవత్సరాలలో 12 లక్షల ఇళ్ళు కట్టారంటే రెండు సంవత్సరాలలో అన్ని ఇళ్ళు కట్టించినట్లా? ఇది సభని తప్పుదోవ పట్టించేట్లు ఉంది. సభ్యుల దగ్గర ఫిగర్స్ ఉంటాయా? ఏది చెప్పినా వింటారు అన్న ధోరణిలో మంత్రిగారు సమాధానం చెప్పారు. ఇందులో వాస్తవాలు లేవు. ఎ.సి.డి.పి.కి సంబంధించిన 25 లక్షలు ఏమైనాయంటే... వెనుకటికి పూటకూళ్ళమ్మ ఇంటికి ఒకాయన వెళ్ళాడు. ఆమె ఆయనకు భోజనం పెట్టింది. అతను నెయ్యి, కూరా, అడిగితే అవన్నీ అందులోనే ఉన్నాయి కొడకా అవే అనుకో అనే విధంగానే మంత్రిగారూ సమాధానం చెపుతున్నారు. వీరు క్రొత్తగా మంత్రి అయినారు. ఇవ్వని ఇళ్ళు ఉన్నాయా? ఇచ్చిన ఇళ్ళు ఉంటే మనకు కనిపించాలి కదా. మీరు చెపుతున్నదానికీ చేస్తున్నదానికి పొంతన ఉండాలి కదా. 35 సంవత్సరాలు కాంగ్రెస్ వారు పరిపాలించి ఎల్లకాలం మేమే పాలిస్తామని అనుకొన్నారు. కానీ వారు ఇప్పుడు అపోజిషన్‌లో కూర్చొన్నారు. మీరూ అదే విధంగా అనుకొంటున్నారు. కానీ, ఎవ్వరం శాశ్వతంగా రూలింగ్ పార్టీలో ఉండలేము. మనం చేసే ప్రతి పనీ రేపు పొద్దున్న ఒక ఉదాహరణంగా మిగులుతుంది. ఇది గమనించి బాధ్యతాయుతంగా మాట్లాడడం మంచిది. దయచేసి వాస్తవాలు, జరిగినవి జరిగినట్లు చెప్పండి. సభ్యులు శ్రీ నాగేశ్వరరావు ఏద్కైతే డిమాండ్ చేశారో దానికి అంగీకరించండి. సభా సంఘం వేయండి. ఏఏ నియోజక వర్గాల్లో ఎన్నెన్ని ఇళ్ళు కట్టారో వెళ్ళి విచారణ చేద్దాము. ఈ రెండు సంవత్సరాలలో 12 లక్షల ఇళ్ళు కట్టినట్లు తేలితే తప్పకుండా దేనికైనా బాధ్యత వహిస్తామని చెపుతున్నాను.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– అధ్యక్షా, పెద్దలు శ్రీ నాగేశ్వరరావు గారు, వెంకట రెడ్డిగారు, రాఘవరెడ్డిగారు అనేక విషయాలు చెప్పారు. ప్రభుత్వానికి *** చెప్పాల్సిన అవసరంలేదు.

మిస్టర్ స్పీకర్:– ఆ పదం అన్‌పార్లమెంటరీ ఔతుంది. అది మన రికార్డుల్లోకి పోదు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– అధ్యక్షా, ఏ ఏ సంవత్సరాల్లో ఎన్నెని ఇళ్ళు కట్టించి ఇచ్చారో ఆ సమాచారం నా దగ్గర ఉంది. దీంట్లో అనుమానాలకు తావులేదు. సభ్యులు మాట్లాడుతూ 12 లక్షల 24 వేల ఇళ్ళు ఇవ్వలేదని అన్నారు. దానికి సంబంధించిన ఫిగర్స్ నా దగ్గర ఉన్నాయి. ఇస్తాను. 1994–95వ సంవత్సరంలో ఒక లక్షా 5 వేల 803 ఇళ్ళు, 1995–96వ సంవత్సరానికి 3 లక్షల 35 వేల 233 ఇళ్ళు, 1996–97వ సంవత్సరానికి 3 లక్షల 54 వేల 453 ఇళ్ళు, 1997–98వ సంవత్సరానికి 3 లక్షల 64 వేల 271 ఇళ్ళు ఇచ్చాము.

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులు ముకుమ్మడిగా లేచి అవాస్తవాలు చెపుతున్నారని నినాదాలు చేసారు)

*** Expenged as ordered by the Chair.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– నన్ను పూర్తి వివరాలు చెప్పనీయండి. వినే ఓపిక వారికి లేకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్:– మంత్రిగార్ని మాట్లాడనీయండి.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– అధ్యక్షా, నేను వాస్తవాలు చెపుతున్నాను. 1998–99వ సంవత్సరానికి ఒక్క ఇల్లు మంజూరు చేసి పూర్తి చేసిందా అని సభ్యులు నాగేశ్వరరావు గారు ప్రశ్నించారు. 1998–99వ సంవత్సరానికి గాను 31.10.98వరకు 71 వేల 829 ఇళ్ళు పని పూర్తి అయ్యింది. అందులో రూరల్ ఏరియాల్లో 67 వేల 800 పట్టాలు, అర్బన్ ఏరియాల్లో 4 వేల 15 ఇళ్ళు కట్టించి ఇచ్చాము. జిల్లాల వారీగా ఫిగర్స్ అన్నీ ఉన్నాయి. ఏ సంవత్సరంలో ఎన్నెని ఇళ్ళు కట్టించి ఇచ్చామో ఆ వివరాలన్నీ మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తాను.

మిస్టర్ స్పీకర్:– ఆ డీటేల్స్ అన్నీ సభలో పెట్టండి.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– అలాగే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఎ.సి.డి.పి. క్రింద కట్టిన ఇళ్ళవలే ఉన్నాయి. ఒకటీ మాకు కనిపించడంలేదు. మాకు కనిపించకుండా చాటుగా కట్టారా? ఇక్కడ ప్రతిపక్షంలో కూర్చున్న వారి నియోజకవర్గాల్లో ఒక్క ఇల్లు కట్టగా చూడలేదు. అవి కనిపించకుండా పోవడానికి దేవతా వస్త్రాలా?

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– అధ్యక్షా, 31 లక్షలు ఏదైతే ఫిగర్ చెప్పానో అందులో 28 లక్షల 35 వేల 102 గ్రామీణ ప్రాంతాలలో కట్టాము. 2 లక్షల 79 వేల 880 ఇళ్ళు పట్టణాల్లో కట్టాము. జిల్లాల వారిగా నా దగ్గర ఫిగర్స్ ఉన్నాయి. వాటిని సభ ద్వారా సభ్యులకు అందించడం జరుగుతుంది. పెద్దలు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ప్రశ్నను మేమేదో ఆరోజు పోస్ట్‌పోన్‌మెంట్ విషయమై అడిగినట్లు చెప్పారు. అది నిజంకాదు. 17వ తేదీన గాదె వెంకటరెడ్డిగారు ప్రశ్న వేస్తే నేను సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంటే ఆయనే ప్రశ్నను పోస్ట్‌పోన్ చేయమని అడిగారు. ఈ విషయం సభ్యులు గ్రహించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. రాఘవరెడ్డిగారు మాట్లాడుతూ నేను ఇక్కడ అవాస్తవాలు చెపుతున్నానని అన్నారు. ఇందులో ఏ ఒక్కటీ అవాస్తవం కాదు

(అంతరాయం)

11.00 ఉ. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగారికి అవకాశం యిస్తే నాకు అభ్యంతరం లేదు. అయితే వారు చెప్పిందే మళ్ళీ చెపుతున్నారు. చర్విత చర్వణంగా వుంది. మాకు అది ఏమాత్రం అర్థం కావడంలేదు. కనుక దానితో మేము పూర్తిగా విభేదిస్తున్నాము. గవర్నరుగారి స్పీచ్‌లోగాని, ముఖ్యమంత్రిగారు యిచ్చిన పెర్ఫార్మెన్స్ బడ్జెట్ రిపోర్టులోగానీ, ఇప్పుడు మంత్రిగారు ఇచ్చిన ఫిగర్స్‌గానీ ఏదీ టాలీ కావడంలేదు. మంత్రిగారు సభను మిస్‌లీడ్ చేయాలన్నైనా చేసి వుంటారు. లేదా మంత్రిగారికి

డిపార్టుమెంట్‌వారు పూర్తిగా మిస్‌లీడ్ చేస్తేనా వుండాలి. నేను వార్డ్ వేయడం లేదు. అందులో వాస్తవాలు చెప్పడం లేదని నా మనవి. హౌస్ శాంక్షన్ అంకెలు వేరు, హౌస్ కన్‌స్ట్రక్షన్ చేయడం, పెర్ఫార్మెన్స్ వేరు. 1997-98లో ఆంధ్రప్రదేశ్‌లో ఇళ్లు యివ్వ లేదు, రాలేదు, కట్టలేదు. పాతవి ఏమైనా కట్టారేమో తెలియదు. 1997-98లో మాత్రం కట్టలేదు. కాబట్టి ఈ కన్‌ఫ్యూజన్‌ను తొలగించాలంటే గౌరవ మంత్రిగారు హౌస్ కమిటీ వేస్తే, అందరం చర్చిద్దాము. హౌస్ కమిటీ వేయాలని కోరుతున్నాను. అదీ లేకపోతే మంత్రిగారు తమ ఛాంబర్‌లోగానీ, స్పీకరుగారి ఛాంబర్‌లోగానీ అన్ని పార్టీలను పిలిచి తమ తమ జిల్లాలలో వచ్చిన ఇళ్లను గురించి, అధికారులను కూర్చోపెట్టి కనుక్కుని ఒక కామన్ అండర్‌స్టాండింగ్‌కు వస్తే సంతోషం. లేకపోతే మంత్రిగారు సమస్యను పరిష్కారం చేయాలి. ఆంధ్రప్రదేశ్‌లో 1978-79వి ఇంకా పూర్తి కాలేదు. ఇంకా మిగిలి వున్నాయి. వాటిపైన మంత్రిగారు ఒక చర్చ జరిపి, సమష్టి చర్చ జరిపి ఒక అవగాహనకు రావడం చాలా అవసరమని నేను మనవి చేస్తున్నాను. ఎ.సి.డి.పి.కి కూడా చింతపల్లి గురించి స్పష్టంగా చెప్పాము. గౌరవ శాసనసభ్యులు ఉండగా ఆయన అధికారాన్ని కించపరచే పద్ధతిలో మరో తోటి శసనసభ్యునికి అధికారం యిచ్చి అతనిచేత కన్‌స్ట్రక్షన్ చేయించడం నేరం. దయచేసి దీనిమీద తమరు చర్య తీసుకోవాలి. ఎ.సి.డి.పి.కి కూడా మాకు మొదటి నుంచి ఇచ్చిన ప్రకారం సపరేట్‌గా యివ్వాలి. ధరలు పెరిగినప్పటికీ మొత్తం కోటా కంప్లీట్ చేయక తప్పదు. అలాగే ఎ.సి.డి.పి.లో 25 లక్షలు తగ్గించదని, తగ్గించడం అన్యాయం. అది మొత్తం యివ్వాలి. ఎ.సి.డి.పి. మొత్తం హౌస్‌ల సంఖ్య ప్రకారం 500 ఇళ్లు తప్పనిసరిగా ప్రతి ఎం.ఎల్.ఏ.కు ఇచ్చి తీరాలని మనవి చేస్తున్నాను.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు హౌస్‌ను తప్పుతోవ పట్టిస్తున్నారు. బలహీనవర్గాల వారిని తప్పుత్రోవ పట్టిస్తున్నారు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- సురేష్‌రెడ్డి హౌస్‌లో పేపర్ చదవకూడదు.

శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ గవర్నరుగారి ప్రసంగం ఒకలాగా వుంది. ముఖ్యమంత్రిగారి ప్రసంగం ఒకలా ఉంది. మంత్రిగారు చెప్పేది ఇంకోలా వుంది. ఈ బడ్జెటు సెషన్స్‌లో గవర్నరుగారు చదివినది 1998-99లో, పేజ్ నెం. 21లో "My Government have constructed six lakh houses for the weaker sections during the year 1996-97 while the over all national figure was around twenty lakh houses." సార్ దేశం అంతా 20 లక్షలు వుంటే నా గవర్నమెంటులో, నా రాష్ట్రంలో 6 లక్షల ఇళ్లు కేటాయించడం జరిగిందని చెప్పారు. అందువల్ల మేము ఆ రోజు ఆయన ప్రసంగాన్ని ప్రొటెస్టు చేయడం జరిగింది. క్యాబినెట్ పరిశీలనలో నిరాకరించబడిన దానినే బడ్జెటు స్పీచ్‌లో ఆయన చేత చదివించడం జరిగింది. ముఖ్యమంత్రిగారు పెర్‌ఫార్‌మెన్స్ బడ్జెట్ 1997-98లో లక్షా 80 వేల ఇళ్లు కేటాయించామని అన్నారు. కట్టడం జరిగిందనే అన్నారు. మీరు ఎందుకు దగా చేస్తున్నారు? ఎవరిని మోసం చేస్తారు? బలహీనవర్గాల వారిని మోసం చేస్తారా? దళితులను

మోసం చేస్తారా? ఏం ప్రభుత్వం మీది. మీరు గవర్నరును కూడా మోసం చేస్తున్నారు. ఆయన చేత వాస్తవాలను చదివించడంలేదు. నేను మీ ద్వారా మనవి చేసేదేమంటే ఎం.ఎల్.ఏ.లకు ఇచ్చే నియోజకవర్గ డెవలప్‌మెంట్ ఖర్చు 25 లక్షల రూపాయలను మీరు యివ్వడంలేదు. ఇళ్ళు యివ్వడంలేదు. కనుక తమ ద్వారా మనవిచేసేది ఏమంటే దీని గురించి హౌస్ కమిటీ వేసి డిస్కషను చేసుకోవడానికి అవకాశం కల్పించమని అడుగుతున్నాను. అలాగే నియోజకవర్గాల డెవలప్‌మెంట్ కొరకు ఇళ్ళకొరకు యిచ్చే ఫండు సపరేట్‌గా యివ్వమనండి. దానిని యాడ్ ఇటీజ్‌గా యివ్వమనండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– మంత్రివర్యులు మనకు ఇక్కడ ఫిగర్స్ యిచ్చారు. దేశం మొత్తంలో 50 లక్షల ఇళ్ళు కడితే అందులో మన రాష్ట్రంలో 30 లక్షల ఇళ్ళు కట్టామన్నారు. ఒక విషయం దేశంలో అన్ని రాష్ట్రాలకన్నా మనం మన ఆంధ్ర రాష్ట్రం ఈ ఇళ్ళను నిర్మించడంలో ప్రథమం అని జయరాంగారు, రాజయ్యగారు, శ్రీనివాసరెడ్డిగారు అందరూ పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడు అభినందించారు. కాని ఇప్పుడు జరుగుతున్నది ఈ ప్రభుత్వం టి.డి.పి. వారే అని, ప్రతిపక్షాలను మరచి పోతున్నది. కేవలం వారికే ఐ.ఏ.వై. ఇళ్ళు యిస్తున్నారు. మిగిలిన వాళ్ళకు మాకు ఒకటికూడా ఇవ్వడంలేదు. దీనిని గూర్చి హౌసకమిటీ వేయండి. మొన్న కేంద్రమంత్రి శ్రీ రామ్ జెఠ్మలానీగారు వచ్చినప్పుడు ఒక లక్షా 25వేల ఇళ్ళు యిస్తామన్నారు. దానిని యిక్కడ ప్రస్తావించడంలేదు. గత సంవత్సరం 4 లక్షల ఇళ్ళు యిచ్చారు. 1997–98లో 4 లక్షల ఇళ్ళకొరకు జి.ఓ. వేశారా? అందులో కేంద్రం వాటా ఎంత? ఎన్ని ఇళ్ళు కట్టదలచుకున్నారన్నది స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను. అలాగే నియోజకవర్గ డెవలప్ మెంట్ బోర్డు గ్రామాలలో ఎం.ఎల్.ఏ.లకు 25 లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నారు. హైదరాబాదులో మాకు యివ్వడంలేదు. వాటిని కూడా యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఆ ఫండ్స్ రిలీజ్ చేయాలని అడుగుతున్నాను. కేవలం మీరు మీ పార్టీ వారికే యివ్వడం కాకుండా లేకపోతే కలెక్టర్స్‌కు యివ్వడం చేయమని ఆదేశాలు యిచ్చారు. ఐ.ఏ.వై. ఇళ్ళు కలెక్టర్సుకు యిచ్చినా కూడా ఎం.ఎల్.ఎ.లకు యివ్వడంలేదని తెలియజేస్తున్నాను. కనుక దీనిమీద హౌస్ కమిటీ వేయండని అడుగు తున్నాను.

(అంతరాయం)

హౌస్ కమిటీ వేయండని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– బాల్‌రెడ్డిగారూ, హౌస్‌లో సభ్యులకు ప్రాంప్టింగ్ ఉండకూడదు. ఎవరి మనసులో వుంది వారు మాట్లాడాలి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:– అధ్యక్షా, ఈ ఇళ్ళ విషయమై గతంలో కాంగ్రెసు పార్టీ, కమ్యూనిస్టు పార్టీ అని కాదు, దేశం మొత్తం మీద టి.డి.పి. ప్రభుత్వం ప్రథమ స్థానంలో వుందని పి.వి. నరసింహారావుగారు అభినందించారు. అయితే ఇప్పుడు మాత్రం మీరు అవాస్తవాలు చెపుతున్నారు. కనుక దీనిమీద హౌస్ కమిటీ వేయండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మంత్రిగారు ఈ సభకు యిచ్చిన ఫిగర్స్. వారు యిచ్చిన స్టేట్‌మెంట్, గవర్నరుగారు వారి ప్రసంగంలో యిచ్చిన వివరాలు, అశోక గజపతిగారు యిచ్చిన వివరణ ఇవన్నీ అధికారయుతంగా హౌస్‌లో పెట్టిన రికార్డుల నుంచి చదివి వినిపించారు. 1997-98లో మా శాసనసభా నియోజకవర్గానికి డి.డి.ఆర్.సి.లో చర్చకు ఇన్‌చార్జ్ మంత్రిగా మంత్రిగారు మెట్ల సత్యనారాయణ గారు వచ్చిరు. ఆయన ఎక్కడా కోటా యివ్వలేదు, మీరు ఏదైనా వుంటే అడగండి వేరే దానినుండి యిస్తాము అన్నారు. కనుక మీరు యిక్కడ యిచ్చినది నిజం కాదు. మంత్రిగారు సభను తప్పు త్రోవ పట్టిస్తున్నారు. దీనిని ప్రివిలేజ్ సూమోటోగా 1997-98కి సంబంధించి ఒక సభా సంఘానిన వేయాలని కోరుతున్నాము. అత్యవసరంగా అందరిని కూర్చోపెట్టి వారం రోజులలోపల రిపోర్టు మేము ప్రవేశపెడతాము.

Sri Basheeruddin Babu Khan (Bodhan):- Speaker sir, in regard to the allotment of houses to various weaker sections, the Government had issued a G.O., three years back where in it was specified that 10% of the houses would be given to the minorities. Over the last two or three years, I have made an enquiry with so many Collectors and found that no district had fulfilled this quota. In fact it is less than 5%. I would like to know from the Hon'ble Minister whether he would ensure that they will give instructions to all concerned M.L.As., Chairmen of the Planning Boards as well as the District Collectors who will give the administrative sanctions.

Secondly, 20% population of minorities are living in the urban areas. However, this G.O., specifies that 10% houses should be given to the minorities in urban areas. I would like to know whether it would be enhanced to 20% in urban areas since for the first time this year the urban areas have been covered.

(Interruptions)

Sri Asaduddin Owaisi (Charminar):- Let the Hon'ble Minister disclose as to what happened in Babu Khan's constituency.

11.10 ఉ. శ్రీ టి. భద్రయ్య (పాలకొండ):- అధ్యక్షా, ప్రతి ఎం.ఎల్.ఏ.కి వెయ్యి ఇళ్ళు అని ఎలాట్‌మెంటు ఇవ్వడం జరిగింది. మున్సిపల్ ఏరియాలో ఉన్న ఎం.ఎలతోబాటు అర్బన్ హౌసింగ్ ప్రోగ్రాము క్రింద కొన్ని ఇళ్ళు కూడా ఎలాట్‌మెంటు చేయడం జరిగింది.

కాని బెనిఫిషర్సు సెలక్షన్ ఎం.ఎల్.ఏ. కాకుండా ఒక కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీకి జిల్లా మేనేజర్, హౌసింగ్ ఛైర్మన్, ఎం.ఎల్.ఏ. మెంబర్లు, ఎం.ఇ. ఎలక్ట్రికల్ మెంబరు, డి.ఇ. హౌసింగ్ మెంబరు, ఇ.ఓ. పంచాయతీరాజ్ మెంబరుగా ఉన్నారు. ఇంతమంది మెంబర్సు ఉన్న కారణంగా బెనిఫిషర్సు సెలక్షన్ మాత్రం జరగడంలేదు. ఎం.ఎల్.ఏ. కోటా అంటున్నారు. కాబట్టి ఎం.ఎల్.ఏ.కు రెస్పాన్సుబిలిటీ ఫిక్సు చేయమనండి, లేకపోతే జిల్లా, మేనేజర్, హౌసింగ్‌కు అయినా పూర్తి బాధ్యత అప్పగిస్తే బెనిఫిషరీస్ సెలక్షన్ మాత్రం ఆలస్యం జరగదని సభాముఖంగా మంత్రిగారికి తెలియ చేస్తున్నాను. ప్రభుత్వం వారు ఆ జీ.ఓ.ను మాడిఫికేషన్ చేస్తారు.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:– అధ్యక్షా, ఫ్యాక్ట్సు అండ్ ఫిగర్సు ఇక్కడ ఉన్నాయి. ఐ.ఎ.వై. క్రింద ఏ సంవత్సరం ఎన్ని కట్టాము, ఆర్.పి.హెచ్. క్రింద ఏ సంవత్సరం ఎన్ని కట్టాము, అర్బన్ ఏరియాస్‌లో ఏ సంవత్సరం ఎన్ని కట్టాము, స్పెషల్ హౌసింగ్ క్రింద ఏ సంవత్సరం ఎన్ని కట్టామో వివరాలు ఉన్నాయి. తమరి చాంబర్సులో తమరి ద్వారా వారికి సమాచారం అందచేయడం జరుగుతుంది. ఇందులో ఎటాంటి అవాస్తవాలు లేవు, నూటికి నూరు పాళ్ళు నిజం, ఇందులో కట్టినటువంటి ఇళ్ళే ఉన్నాయి కట్టనటువంట ఇళ్ళు లెక్కలో చూపించవలసిన అవసరం లేదు. నిలువ నీడలేని పేదవాళ్ళకి పక్కా ఇళ్ళ నిర్మాణ కార్యక్రమం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే మొదలైనది. కాంగ్రెస్ ప్రభుత్వం వారు గాలివస్తే ఎగిరిపోయే 400/– రూపాయలు గుడిసెలు వేశారు.

(అంతరాయం)

జిల్లాల వారిగా ఫిగర్సు ఉన్నాయి తమరి ద్వారా వారికి చూపించడం జరుగుతుంది.

(అంతరాయం)

బద్దం బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఐ.ఎ.వై. స్కీమ్ క్రింద ఇళ్ళు తెలుగుదేశం కార్యకర్తలకు ఇస్తున్నారని చెప్పారు. ఈ యొక్క ఐ.ఎ.వై. క్రింద ఇళ్ళు మంజూరు చేసే అధికారం జిల్లా కలక్టరుకు ఉన్నది. ఐ.ఎ.వై. క్రింద ఇళ్ళు మంజూరు చేయడంలో ఏ యొక్క శాసనసభ్యుడు కాని పొలిటికల్ ఇన్‌ఫ్లూయన్సు కాని లేదు. బాబుఖాన్‌గారు మైనారిటీస్ కోటా గురించి ప్రస్తావించారు. రాష్ట్రం మొత్తంమీద యావరేజిన 10 శాతం మైనారిటీస్‌కు ఫిక్సు చేశారు. ఈ సంవత్సరం 20,830 ఇళ్ళు మైనారిటీస్‌కు ప్రత్యేకించి కట్టించాలని ప్రభుత్వంయొక్క ఆలోచన. ఇది తప్పనిసరిగా దీని కంటే ఎక్కువ ఇళ్ళు కట్టిస్తామనే కాని తక్కువ కట్టించే ప్రసక్తేలేదు. వారు హైదరాబాదులో ఎక్కువ పాప్యులేషన్ వుంది కొన్ని జిల్లాలలో తక్కువ వుందని చెప్పారు. ఒకచోట 10 శాతం, 14 శాతం, 8 శాతం ఈ విధంగా యావరేజిన 10 శాతం వచ్చే విధంగా పాప్యులేషన్ బేస్ చేసుకొని మైనారిటీస్‌కు ఇళ్ళు కట్టించడం జరుగుతుంది. భద్రయ్యగారు చెప్పిన దాంట్లో ఈ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కాకుండా పట్టణ గృహ నిర్మాణ పథకంలో అక్కడ ఉన్నటువంటి లబ్ధిదారులకు ఎంపికచేసే కార్యక్రమంలో ఎంపవర్ కమిటీ సిఫార్సు మేరకే

ఇక్కడ ఎం·డి·గారు మంజూరు ఇస్తారు· అందులో కొన్ని పొరపాట్లు ఉన్నట్లయితే సవరించవలసిన అవసరం వుంటే దానిని కూడా పరిశీలిస్తామని వారికి మనవి చేస్తున్నాను· ఎ·సి·డి·పి· క్రింద ఇచ్చినటువంటి ఇళ్ళ గురించి గత శాసనసభ సమావేశాల్లో ఫైనాన్సు మంత్రిగారు సమాధానం ఇచ్చారు· ఎ·సి·డి·పి· క్రింద ఇచ్చినటువంటి 25 లక్షల మొత్తాన్ని గ్రామీణ గృహ నిర్మాణం పథకం క్రింద ఆర్·పి·హెచ్· బడ్జెటుకు ఎడ్జెస్టు చేయడం జరిగింది· హౌస్ కమిటీ వేయవలసిన అవసరంలేదు· ఫిగర్సు ఉన్నాయి· అల్ ఫ్లోర్ లీడర్సు రావచ్చు తమరి చాంబర్సులో, తమ సమక్షంలో వారికి చూపిస్తాను·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, మంత్రిగా సమాధానం జాగ్రత్తగా విన్నాము· మళ్ళీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది· 1997–98 సంవత్సరంలో ఏ మాత్రం ఇళ్ళు ఇవ్వలేదు· అదే మేము కంటిన్యు చేస్తున్నాము· వారి సమాధానంలో తృప్తిపడలేదు· తమరికి తెలియంది కాదు ఎస్టిమేట్సు కమిటీ, పి·ఎ·సి· కమిటీలో ఉంటాము ఫిగర్సు వేరు ఫ్యాక్ట్సువేరు· ఫిగర్సు మనకు చాలా కనపడతాయి ఫ్యాక్ట్సులోకి వెళ్ళితే అసలు ఫిగర్సు అన్నీ తప్పు క్యాలుక్లేటెడ్ మిస్ రిప్రజంటేషన్ తెలుస్తుంది· మొదలే చెప్పినట్లు డిపార్టుమెంటు కాని లేక మంత్రికాని మిస్‌లీడ్ అవుతున్నారా లేక మిస్‌లీడ్ చేస్తున్నారని మేము మనస్ఫూర్తిగా అనుకొంటున్నాము· అందుకొరకు నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి 25 లక్షల రూపాయలు ఓవర్ అండ్ ఎబౌగా ఇళ్ళు ఇవ్వాలి, ఇవ్వలేదు· అందులోనే కలిపారో లేక అదే చూసుకోమంటున్నారో ఇలాంటి కన్‌ఫ్యూజన్ విపరీతంగా వుంది· ఫ్లోర్ లీడర్సు అందరం కూర్చొని మాట్లాడదాము అంటే దానికి స్పందించలేదు కాబట్టి హౌస్ కమిటీ వేయమనండి·

మిస్టర్ స్పీకర్:– రాజేశ్వరరావుగారు అందరు ఫ్లోర్ లీడర్సును కూర్చొపెట్టి మాట్లాడదామని మంత్రిగారు చెప్పారు·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, ఎస్యూరెన్సు ఇవ్వమనండి·

Mr. Speake.:- Yes, he has replied.

11·20 మ· శ్రీ పి· నాగేశ్వరరావు:– హౌస్ కమిటీ వేసి దీని విషయం తేల్చండి·

శ్రీ పి· శ్రీనివాసరెడ్డి:– గౌరవ సభ్యులు పెద్దలు రాజేశ్వరరావుగారు చెప్పిన విషయం మీద నాకు ఎలాంటి అభ్యంతరం లేదు· అందరు ఫ్లోర్ లీడర్స్‌తో తమరి ఛేంబర్‌లో వాస్తవాలన్నింటిని, ఫిగర్స్, ఫ్యాక్ట్స్ పెట్టడానికి నాకు ఎలాంటి అభ్యంతరంలేదు· రడీగా వున్నాము·

శ్రీ సిహెచ్· రాజేశ్వరరావు:– అధ్యక్షా, వారు నన్ను అపార్థం చేసుకుంటున్నారు· ఏదయినా డాక్యుమెంట్ ఫైల్ అయితే స్పీకర్‌గారి టేబుల్ మీద పెడితే చూసుకుంటాము కానీ ఇక్కడ అలా కాదు· మంత్రిగారు వారి అధికారులతోసహా వారి ఆఫీసులో అందరి లీడర్స్‌ను కూర్చోబెట్టి ప్రాబ్లంను షార్ట్‌అవుట్ చేస్తే అందరం ఒక ఏకాభిప్రాయానికి రావచ్చు·

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి:- ఒ.కె. అగ్రీడ్. తప్పనిసరిగా కూర్చోబెట్టి మాట్లాడుతాను. అందులో ఎలాంటి అనుమానం లేదు.

Mr. Speaker:- Please. Assurance has been given by the Minister. He will convene a meeting of all the Floor Leaders with the officers concerned.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఇందిరానగర్ వున్నది. 1965వ సంవత్సరంలో ఇందిరాగాంధీ సమాచారశాఖా మంత్రిణిగా వున్నప్పుడు ఈ ఇందిరా నగర్‌ను ప్రారంభోత్సవం చేయడం జరిగింది. నేను మనవిచేసేది ఏమిటంటే 1965వ సంవత్సరం నుంచే గృహ నిర్మాణ కార్యక్రమాలు తీసుకున్నారు.

మిస్టర్ స్పీకర్:- వారు చెప్పేది పక్కా ఇళ్ల గురించి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నేను పక్కా ఇళ్ల గురించె మాట్లాడుతున్నాను సర్. త్రిబుల్ స్టోర్ హౌసెస్. తమరు సాయంత్రం వస్తే చూపిస్తాను సర్ ఆ కాలనీని. వారు అన్నీ అబద్ధాలు చెబుతున్నారు. మంత్రిగారు హౌస్‌ను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. తెలుగుదేశ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే పక్కా హౌసెస్ తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఇచ్చిన లిస్ట్‌లో 1983-84వ సంవత్సరంలో 1,16,733 ఇళ్ళు తీసుకున్నట్లు వారు చెబుతున్నారు మేము గవర్నమెంట్ ఇచ్చిన లిస్టే చదివాను. ఇక ఇంతకంటే హౌస్‌ను తప్పుదారి పట్టించడం ఏమీ వుండదు. 1996-97వ సంవత్సరంలో 6 లక్షల ఇళ్ళు పూర్తి చేసినట్లు చెప్పడం జరిగింది. కానీ ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో 1,80,000 ఇళ్ళు కట్టినట్లు వున్నది. మరి మంత్రిగారేమో 1,80,000 ఇళ్ళు చేపట్టడం జరిగిందని అన్నారు. 1997-98వ సంవత్సరంలో ఒక్క నయాపైసా కూడా శాంక్షన్ చేయలేదు. బ్యాక్‌లాగ్ పూర్తి చేయడం జరుగుతుంది కానీ ఆ ఫిగర్ ఇక్కడ చెప్పడం న్యాయంకాదు. కొత్తగా శాంక్షన్ చేయలేదు. నియోజకవర్గం డెవలప్‌మెంట్ ఫండ్స్ రూ.25 లక్షలు ఇస్తున్నది ఎం.ఎల్.ఎ. మీదనే వదిలివేసి వీటికి అదనంగా ఇవ్వాలి. కాబట్టి ఈ ఇష్యూ విషయంలో హౌస్ కమిటీని వేయండి. మంత్రిగారు అవాస్తవాలు చెబుతున్నారు. సభను తప్పుత్రోవ పట్టిస్తున్నారు. బలహీన వర్గాలకు ఇచ్చే ఇళ్ల విషయంలో తప్పుదారి పట్టిస్తున్నారు. ముఖ్యమంత్రిగారు 5 లక్షల ఇళ్ళు ఇస్తామని అంటున్నారు. ఊరికే మాటలు చెప్పడం తప్ప వీళ్ల చేత ఏదీ కాదు. ఇది చేతకాని ప్రభుత్వం. ప్రజలను మోసం చేసే ప్రభుత్వం. బలహీనవర్గాల వారిని మోసం చేస్తున్నది. ఇంతకన్నా ఇక ఏమి కావాలి? 16-3-98వ సంవత్సరంలోనే తప్పుడు ప్రసంగం గవర్నర్‌గారి ద్వారా చేయించారు. ఇది తమాషానా? ఎం.ఎల్.ఎ.లకు ఇచ్చేది కూడా ఇవ్వడంలేదు. హౌస్ కమిటీని వేయించండి. సమయం వృథాగాకుండా సేవ్ చేయాలి కాబట్టి హౌస్ కమిటీని వేయించండి.

Mr. Speaker:- Government is not for House Committee. You resort to whatever you want. I will try my level best.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఈ హౌస్‌లో ఇచ్చిన ఎస్యూరెన్స్‌ను ప్రొటెక్ట్ చేయండి.

Mr. Speaker:- Let me look into the assurance given by the Government.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎథిక్స్ గవర్నమెంట్‌కు వుండదా?

శ్రీ వంకా సత్యనారాయణ:- నాదొక పాయింట్ సర్. 1997-98వ సంవత్సరంలో 60 వేల ఇళ్ళు నిర్మాణం చేశామని చెబుతున్నారు. ఎం.ఎల్.ఎ.లకు ఏ ఇల్లు కూడా కేటాయింపు చేయకుండా ఎలా 60 వేల ఇళ్ళు నిర్మాణం చేశారు? ఎవరి ద్వారా చేయించారు? ఆ కోటా ఎవరిది? ఇప్పుడు ఎ.సి.డి.పి. విషయం వచ్చేసరికి ఒక నిర్ణయం ప్రకటించాలి. హౌస్‌లో ఎస్యూరెన్స్ ఇచ్చారు. 25 లక్షల రూపాయల బాపతు వర్క్సుకు ఇచ్చిన తరువాత ఇళ్ళ నిర్మాణానికి వచ్చేసరికి మా ప్రమేయం లేకుండా చేసే హక్కు వారికి ఎక్కడిది? వారి ప్రొమిస్‌ను వయలేట్ చేశారు. తమరు డైరెక్షన్ ఇవ్వండి.

Mr. Speaker:- I am very clear about my powers. Direction cannot be given. I will look into the assurance given by the Government. I will try to mediate if any positive effect is there.

Sri Gade Venkat Reddy:- I would like to clarify one point very clearly. So far as A.C.D.P. is concerned, it is a separate quota under the G.O. So far as R.H.P. is concerned, the policy of the Government is that if 1000 houses are sanctioned, 50% goes to MLA and the remaining 50% goes to In-charge Minister. I fyou taken Rs. 25.00 lakhs, it will automatically cut.......

(Interruptions)

It is a deviation of the practice. 1993-94లో సపరేట్ కోటా ఇచ్చారు. 1995-96వ సంవత్సరంలో ఎన్.టి. రామారావుగారు వున్నప్పుడు కూడా సపరేట్ కోటా యిచ్చారు. 1997-98వ సంవత్సరం ఎ.సి.డి.పి.కి కోటా ఇష్యూ చేయలేదు. This is an assurance given by the Minister for Legislative Affairs on the Floor of the House. He said that he would issue the G.O. keeping in view the subsidy that was enhanced. Suppose, if they do not give, it amounts to contempt of the House. That is one aspect. So far as second aspect is concerned, the G.O.s that were issued contained different figures. Budget speech is quite different. There is a difference in the speech of the Governor and the performance

of the Chief Minister. If that is so, it amounts to violating Ethics. I said very clearly in the Ethics Committee that the accountablity of the Ministers comes under the purview of Ethics. The matter should be settled. You have a right to give direction to the Government to ensure that the G.O.s are issued and implemented.

11.30 ఉ. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, తమరి దృష్టిని ఆకర్షించే అవసరమేమంటే ఎన్ని రాజకీయాలు చెప్పినా దాగే విషయం కాదు. ప్రెస్టేజి సమస్య ఉండనేకూడదు. జి.ఒ. లున్నాయి. కన్వెన్షన్ ఉంది. ప్రాక్టీస్ ఉంది. సభలో చేసిన వాగ్దానాలున్నాయి. గవర్నర్‌గారి స్పీచ్ ఉంది. ఆనరబుల్ లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారి స్పీచ్ ఉంది. తరువాత మంత్రిగారు చెప్పిన ఫ్యాక్ట్స్ ఉన్నాయి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, ఇంత చర్చ జరిగిన తరువాత ఇందులో ఉత్పన్నమయ్యే సమస్య ఏమిటంటే ప్రతి శాసనసభ్యునికి నియోజకవర్గానికి ఇంత అని ఇచ్చే కేటాయింపు ఒకటి, కాన్‌స్టిట్యుయన్సీ డెవలప్‌మెంట్ ఫండ్ నుండి ఇచ్చే కోటా ఒకటి. ఈ రెండు నిర్ణయాలు అసులులో ఉన్నాయి. వీటిలో జోక్యం చేసుకుని చర్చనీయాంశాలుగా మారినప్పుడు, వాగ్దానాలు భంగమయ్యాయని పదే పదే చెబుతున్నప్పుడు తమరు శాసనసభ్యుల గౌరవాన్ని, శాసనసభ గౌరవాన్ని, మా ప్రివిలేజెస్‌ను రక్షించడానికి తమరు జోక్యం చేసుకుని ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వాలి. దానికి అవసరమయినంత సమయం తీసుకోండి. మంత్రిగారితో మాట్లాడండి. మాతో మాట్లాడండి. ఇతరులతో మాట్లాడండి. మా చిక్కు సమస్యను తమరే పరిష్కరించాలి. లేకపోతే మాకు అనుమతి ఇవ్వండి. మేము ప్రివిలేజ్ క్రింద పోతాము. తమరి అనుమతితో చర్చిస్తాము.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు నా ఛేంబర్స్‌లో మీటింగ్ పెట్టడానికి ఒప్పుకున్నా మీరు ఒప్పుకోలేదు కదా.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- దానికి సిద్ధమే. కాని మీరు పిలవండి.

Mr. Speaker:- If you agree for a meeting to be held in my Chambers, I will try to mediate.

డా. డి.ఎల్. రవీంద్రారెడ్డి (మైదుకూరు):- అధ్యక్షా, 1997 ఆర్థిక సంవత్సరం అంటే 1997 ఏప్రిల్ 1 నుండి 1998 మార్చి 31 వరకు ఉంటుంది. 1997లో ఈ ప్రభుత్వం అక్టోబర్ వరకు నిద్రపోయింది. వీకర్ సెక్షన్ హౌసింగ్ ప్రోగ్రాం గురించి మాట్లాడలేదు. 1997 నవంబర్‌లో పార్లమెంటు డిజాల్వ్ అవుతుందని, ఎన్నికలు జరుగుతాయని చెప్పి ముఖ్యమంత్రి గారు ఈ శాసనసభలో.......

(అంతరాయం)

Mr. Speaker:- I told that I would go into the records. I will try to mediate. I will try to help the Members.

డా.డి.ఎల్. రవీంద్రారెడ్డి:- సార్, మీరు దయచేసి వినాలి సార్......

Mr. Speaker:- My Assurance to the House is that I will try to mediate.

డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:- సార్, నాకు రాకరాక అవకాశం వచ్చింది సార్. మీరు దయచేసి వినాలి.

(అంతరాయం)

1997 అక్టోబర్ వరకు ఈ ప్రభుత్వం నిద్రపోయింది. బలహీనవర్గాల గృహ నిర్మాణాన్ని పూర్తిగా మరచిపోయింది. నవంబర్‌లో పార్లమెంట్ డిజాల్వ్ అవుతుందని, ఎన్నికలు వస్తాయని ముఖ్యమంత్రిగారు ఈ శాసనసభలో 50 వేల పంపుసెట్లు, 4 లక్షల ఇళ్ళన్నారు. ఒక్క ఇల్లు కట్టలేదు. పంపుసెట్లు ఒక్కటీ ఇవ్వలేదు. ఆ తరువాత ఆ సమావేశాలలోనే ఎ.సి.డి.పి.ని అశోక్ గజపతిగారు ఎనౌన్స్ చేశారు. రూ. 25 లక్షలు వర్క్స్ కోసం, రూ. 25 లక్షలు ఇళ్ళకోసం ఎలాట్ చేశారు. కాబట్టి దీనిమీద హౌస్ కమిటీని వేయండి. ఫ్యాక్ట్స్ బయటకు రానివ్వండి ఆచరణ సాధ్యంకాని హామీలను ఇచ్చి ఈ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నది.

(అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- అధ్యక్షా, ఎవరు ఎన్ని చెప్పినా ప్రభుత్వం నిర్మించిన ఇళ్ళ గురించి అనుమానాలు లేవు. తమరు అస్యూరెన్స్ ఇచ్చారు. ఫ్లోర్ లీడర్స్‌తోనూ, మంత్రిగారితోనూ అందరితోనూ తమరి ఛేంబర్స్‌లో డిస్కస్ చేసి మెంబర్స్ రెస్క్యూకు వస్తానని, మీడియేట్ చేస్తానని అస్యూరెన్స్ ఇచ్చారు. వారికి ఇంకా ఏమి కావాలి సార్. 10 క్వశ్చన్స్ ఉన్నాయి. 4వ దానిలోనే ఇంకా ఉన్నాము. తమరి అస్యూరెన్స్‌ను టాప్‌మోస్ట్ ప్రయారిటీగా తీసుకోవాలి సార్. మెంబర్స్ మీరిచ్చిన వాగ్దానాలను సరియైన రీతిలో అర్థం చేసుకోవాలి సార్.

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మా ఆవేదన మీరు అర్థం చేసుకోవాలి.

Mr. Speaker:- Other postponed questions and 304 discussions are yet to be taken up. You have to understand.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, మీరు డైరెక్షన్ ఇవ్వండి. ఒక నిమిషంలో అయిపోతుంది.

Mr. Speaker:- I am very clear. I will call a meeting with the Officials and the Minister and also the Floor Leaders of all parties. I will try to mediate between the Government and the legislators.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మై సబ్‌మిషన్ సర్, 1997-98లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చిన తరువాత మమ్మల్నందరినీ అడిగి 24.12.1997న గవర్నమెంటు జి.ఒ.ఎంఎస్.నెం.120 ఇష్యూ చేసింది. సబ్‌సీక్వెంట్‌గా

క్యాన్సిల్ చేశారు. ఆ సంవత్సరం ప్రోగ్రాం అంతా క్యాన్సిల్ చేశారు. ఆ ఇయర్‌లో ఎమ్మెల్యేలకు 50 శాతం ఏవయితే వస్తాయో వాటిని మేము ఫోర్గో అయ్యాము. మీరు మా హక్కులను రక్షించాలి. మొత్తం 50 లక్షల్లో 25 లక్షలు రూరల్ హౌసింగ్ ప్రోగ్రాం క్రింద ఇస్తామని చెప్పారు. దానిని వెనక్కిపెట్టారు. లాస్టియర్ అశోక్ గజపతిగారు హౌస్‌లో చెప్పారు. మాడిఫై చేస్తున్నాము, సబ్సిడీ ఇన్‌క్రీజ్ అవుతుంది, దాని ప్రకారం ఎన్ని ఇళ్లు వస్తాయో అవి తప్పకుండా ఇస్తామని చెప్పారు. మాకు ఇచ్చిన ఈ రెండు హక్కులను ప్రొటెక్ట్ చేయడం కోసం మీరు ఏ చర్య తీసుకున్నా మేము దానికి కట్టుబడి ఉంటామని, మా హక్కులను ప్రొటెక్ట్ చేయవలసిన బాధ్యత మీమీద ఉందని మనవి చేస్తున్నాను. మీరు ఏ డైరెక్షన్ ఇస్తే దానికి కట్టుబడి ఉంటాము. మమ్మల్ని పిచ్చివాళ్లను చేసి బెనిఫిషరీస్ లిస్ట్ ఇవ్వమని, అది సబ్మిట్ చేసిన తరువాత కలెక్టర్లు దానిని పెండింగ్‌లో పెట్టి, పునాదులు కట్టిన తరువాత ఇలా చేస్తే ఏమనుకోవాలి? ప్రజలు మమ్మల్ని తిట్టరా? 1997-98లో మాకు రావలసిన 50 శాతం కోటా మాకు ఇప్పించాలి. 25 లక్షలు మా డిస్క్రిషన్. అందులో 50 శాతం తీసుకోడానికి లేదు. మా ఈ రెండు హక్కులను ప్రొటెక్ట్ చేయండి. మీ డైరెక్షన్‌ను ఆమోదిస్తాము.

Mr. Speaker:- If you are satisfied with what I have stated, then it is OK. Let us close it. I have categorically stated that I would convene a meeting with the Minister, officials plus Floor Leaders. We will discuss the issue. I will try to mediate. Beyond that I can do nothing.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మీరు ప్రొటెక్ట్ చేస్తే మాకు అభ్యంతరం లేదు సార్.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మీరు ఇన్‌వాల్వ్ అయి.....

(అంతరాయం)

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, ఈ హౌస్‌లోనే మీ ద్వారా మేమంతా అడిగిన తరువాత ఎమ్మెల్యేలకు, ఎక్స్ ఎమ్మెల్యేలకు మెడికల్ ఫెసిలిటీస్ ఇస్తామని సి.ఎం.గారు చెప్పి ఇప్పుడు "నో సర్" అని ఈరోజు సర్క్యులేట్ చేశారు సార్. ఆ రోజు మీరూ ఒప్పుకున్నారు. వారూ ఒప్పుకున్నారు. వాటీజ్ దిస్ సర్?

Mr. Speaker:- Which one?

శ్రీ పి. నాగేశ్వరరావు:- చూడండి సర్ ఈ సర్క్యులర్. సార్ మీరు మా హక్కులను కాపాడాలి సార్.

Mr. Speaker:- Yes. I have seen. Because the situation is like that. I will try to mediate.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, వంకా సత్యనారాయణగారు, సుబ్బరాజుగారు, రామకృష్ణగారు అండ్ అదర్స్ అడిగారు సర్. దానికి ఇలా ఆన్సర్ ఇచ్చారు సార్.

Mr. Speaker:- There is no proposal to extend medical facilities to the Ex. MLAs on par with sitting MLAs. ఆ డిపార్టు మెంటుకు సి.ఎం.గారు అస్యూరెన్స్ ఇచ్చినట్లు తెలిసినుండదు :

Sri P. Nageswara Rao:- This is the state of affairs of the Government. I ti s unfortunate to have seen all these things.

Mr. Speaker:- I will see that the assurance is implemented.

11.40 ఉ. శ్రీ వి. జనార్ధన్‌రెడ్డి:— నేను మనవి చేసేదేమంటే, హౌసింగ్ విషయం చాలా ముఖ్యమైనది. గవర్నర్‌గారి ప్రసంగంలో ఒకటి చెబుతున్నారు, ముఖ్యమంత్రిగారు మరొకటి చెబుతున్నారు. మీరు రెస్పాన్సిబిలిటీ తీసుకొని సాల్వ్ చేస్తామని అంటున్నారు, అంతకంటె సంతోష మరొకటి లేదు. మీరు ఇన్వాల్వ్ అయి దీన్ని సాల్వ్ చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— తమరు మీటింగ్ పెడతామని అంటున్నారు. అధికారులను, మంత్రిగారిని, మమ్ములను పిలిచి ఒక మీటింగ్ పెడతామని అన్నారు. విషయం ఏమంటే వారు 1997—98లో యిన్ని యిండ్లు కట్టామని అంటున్నారు. కట్టలేదని మేము అంటున్నాం. కట్టినట్లు మాకు ఎక్కడ కనిపించడంలేదు. ఫలానా వారికి ఇళ్లు కట్టించామని చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:— నా నియోజకవర్గానికి వెళ్లి వచ్చిన తర్వాత కట్టారా లేదా అనే విషయం చెబుతానులేండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— మీ అధికార పార్టీకి యిచ్చారేమో మాకు తెలియదు. మాకు మాత్రం యివ్వలేదు.

మిస్టర్ స్పీకర్:— అందరికీ ఒకటే రూల్ ఉంటుందండీ.

### ప్రకాశం జిల్లాలో తుఫానుకు గురిఅయ్యే ప్రాంతాలలో అభివృద్ధి పనులు

84——

*7954— సర్వశ్రీ గాదె వెంకటరెడ్డి, వి. జనార్ధన్‌రెడ్డి, ఎం. కోదండరెడ్డి, కె.ఆర్. సురేష్‌రెడ్డి, డి. నాగేందర్, జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):— రెవిన్యూ శాఖామంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రకాశం జిల్లాలో, ప్రతి సంవత్సరం తుఫానుకు గురి అయ్యే 10 మండలాలలో మౌలిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి కార్యకలాపాలను చేపట్టటానికిగాను రాష్ట్ర ప్రభుత్వం 1998—99 ఆర్థిక సంవత్సరంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి జిల్లా కలెక్టరుకు 4 కోట్ల రూపాయల మొత్తాన్ని విడుదల చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ కార్యక్రమం క్రింద మంజూరు చేసిన పనులేవి; ప్రత్యేకించి, చిన గంజాల మండలంలో మంజూరు చేసిన పనులేవి?

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:- (అ) అవునండి·

(ఆ) ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తుఫాను సహాయ నిధి క్రింద మంజూర్చైన పనుల వివరాలను సభాసమక్షంలో ఉంచడమయింది·

ప్రశ్న నెం· 7954 (బి) ఖండానికి సమాధానం (సభాసమక్షంలో ఉంచబడినది)

ఏ·పి·సి·ఎం· తుఫాను సహాయ నిధి క్రింద ప్రకాశం జిల్లాలో మంజూర్చైన పనుల వివరణ

| | పనిపేరు | మొత్తం (రూ·లక్షలలో) |
|---|---|---|
| 1 | ఉలవపాడు మండలం, టెంకాయచెట్లపాలెందగ్గర ఎస్· కెనాల్ కుడి గట్టుపై వంతెన నిర్మాణం | 5·00 |
| 2· | గూడూరు మండలం, ఆవులవారిపాలెం గ్రామం దగ్గర బి· కెనాల్‌పై వంతెన నిర్మాణం | 30·00 |
| 3· | గుడ్లూరు మండలం నుండి రోడ్డుపై ఉప్పుటేరుపై పూర్తికాని కాజ్‌వే నిర్మాణం | 22·00 |
| 4· | సి·సి· పల్లి మండలంలోని బట్టుపల్లి, కనిగిరి మండలంలోని ఏరువారి పల్లి మధ్య పాలేరు నదిపై సి·డి· పని | 25·00 |
| 5· | పామూరు మండలంలోని దక్షిణ బొట్లగూడూరు దగ్గర మన్నేరుపై సి·డి· పని | 15·00 |
| 6· | పామూరు మండలంలోని అప్పమాంబపురం గ్రామం మన్నేరుపై సి·డి· పని | 15·00 |
| 7· | వేటపాలె మండలంలోని దేవంగపురి, అక్కయ్యపాలెం మధ్య కుందేరుపై వంతెన నిర్మాణం | 8·00 |
| 8· | చీరాల మండలంలోని బుర్లవారిపాలెంవద్ద ఏపురుపాలెం స్ట్రయిట్ కట్ మీదుగా వంతెన నిర్మాణం | 50·00 |
| 9· | సింగరాయకొండ మండలంలోని పాకాల పల్లిపాలెం గ్రామం దగ్గర బకింగ్‌హాం కెనాల్‌పై ఎం·165/5-6 దగ్గర "ఎల్" క్రాస్ వంతెన నిర్మాణం | 48·00 |

| పనిపేరు | మొత్తం. (రూ. లక్షలలో) |
|---|---|
| 10. మార్టూరు గ్రామం, జనార్ధననగర్ కాలనీలో వరద గేట్లు ఏర్పాటు | 4·00 |
| 11. రాజుగారిపాలెం గ్రామం దగ్గర వాగు కుడి ప్రక్కన వరద గేట్లు ఏర్పాటు | 25·50 |
| 12. మార్టూరు మండలం, రాజుగారి పాలెం గ్రామం మీదుగా, మార్టూరు నుండి ద్రోనాదుల రోడ్డుపై సి.డి. వర్కు నిర్మాణం మిస్సింగులింకు ఏర్పాటు | 5·00 |
| 13. మార్టేరు మండలంలోని ద్రోనాదుల నుండి పొన్నూరు రోడ్డుపై కాజ్‌వే నిర్మాణం | 6·00 |
| 14. మర్రిపూడి మండలంలో రామాయపాలెం నుండి చిలంకార్ రోడ్డుపై కాజ్‌వే నిర్మాణం | 10·00 |
| 15. ఒంగోలు మండలంలో కొప్పుల మోతుమాల రోడ్డుపై బి. కెనాల్‌పై సి.డి. వర్కు నిర్మాణం | 50·00 |
| 16. ఉల్పి–పాతపాడు రోడ్డుపై సి.డి. వర్కు నిర్మాణం | 10·00 |
| 17. 1997 భారీ వర్షాలు/వరదలవల్ల దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు (జిల్లాపరిషత్‌కు తిరిగి చెల్లింపు) | 67·50 |
| మొత్తం | 396·00 |

పై 17వ అంశంలో పేర్కొన్న రూ. 67·50 లక్షల నుండి, చినగంజాం మండలంలో ఈ క్రింది పనులను మంజూరు చేయడం జరిగింది:

| వరుస సంఖ్య | పని పేరు | ఓచరు నెంబరు తేది | వ్యయం రూ. |
|---|---|---|---|
| 1. | మోటుపల్లి నుండి ఆడవీధిపాలెం రోడ్డుకు మరమ్మతులు | 56/1–98 | 59,547/– |
| 2. | మున్నంవారి నుండి జి.టి.సి. రోడ్డు ర్త్వైల్వే గేటు రోడ్డుకు మరమ్మతులు | 67/1–98 | 49,814/– |
| 3. | చిన్నగంజాం ర్త్వైల్వేగేటు నుండి మున్నవారి పాలెం రోడ్డుకు మరమ్మతులు | 68/1–98 | 29,903/– |
| 4. | చిన్న గంజాం నుండి క్రొత్తపాలెం రోడ్డుకు మరమ్మతులు | 69/1–98 | 50,000/– |

| వరుస సంఖ్య | పని పేరు | ఓచరు నెంబరు తేది | వ్యయం రూ. |
|---|---|---|---|
| 5. | పల్లిపాలెంనుండి, రాజానగర్ రోడ్డుకు మరమ్మతులు | 84/2-98 | 49,662/- |
| 6. | చిన్న గంజాం నుండి పల్లిపాలెం రోడ్డుకు మరమ్మతులు | 85/2-98 | 1,09,887/- |
| 7. | ఉప్పుగుండూరు ఆర్.ఎస్. నుండి ఏటిమొగ రోడ్డుకు మరమ్మతులు | 91/2-98 | 1,60,000/- |
| | | మొత్తం : | 5,08,813/- |

రూ. 70.00 లక్షల అంచనా వ్యయంతో చిన్నగంజాం మండలంలోని రాజు బంగారు పాలెంవద్ద రొంపేరు డ్రెయినుపై వంతెన నిర్మాణానికై చేసిన ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, వివరాల్లోకి వెళ్ళే ముందు నేను ఒక విషయం మనవిచేస్తాను. దేవేందర్‌గౌడ్‌గారు ఇపుడున్న కేబినెట్ మంత్రుల్లో సమర్థులని, రికార్డులను పూర్తిగా చదివి అర్థం చేసుకుంటారని, విజ్ఞత కలవారనే ప్రతీతి వుంది. But, here the question is quite clear. 'Whether it is a fact that the State Government has released an amount of Rs.4.00 crores to the District Collector during financial year 1998-99 from C.M's Relief Fund to take up infrastructure and other developmental activities in 10 mandals in Prakasam District which are cyclone prone every year! It is a fact that 10 mandals in Prakasam district are cyclone prone every year, out of which Chinaganjam mandal is also one of the cyclone prone mandals evey year. Mandal wise details as on the date of 27-7-1998 are: Kandukur - Rs. 57.00 lakhs, Kanigiri - Rs.55.00 lakhs, Vatepalem _ Rs.58.00 lakhs, Singarayagudem - Rs. 56.00 lakhs and for Martur - which is not a cyclone prone area, has also received the funds. 1996-97లో జిల్లాపరిషత్‌నుండి కొంత అమౌంట్ రియంబర్స్ చేశారు, ఫండ్స్ వచ్చినపుడు చినగంజాం మండలంలో రూ. 5 లక్షలు ఖర్చుపెట్టి పనులు చేశామని సమాధానం చెప్పడం జరిగింది. This shows the callous attitude of the Government. It is the wrong information given by some political people. This is quite unfair on the part of the Government to show discrimination towards non-ruling

party MLAs. ఈ విధమైన తప్పుడు సమాచారం యివ్వడం మంచి పద్ధతి కాదు, ఏదో సంతకాలుపెట్టి పంపించడం కాదు, పంపించేముందు సరిచూసుకొని పంపాలి. నేను కలెక్టర్ గార్కి, ముఖ్యమంత్రిగారి పేషీలో అదేవిధంగా అపుడున్నటువంటి అధికారి టిగిడీ గార్కి కూడా 10 మండలాలకు సంబంధించి ఒక రెప్రజెంటేషన్ యిచ్చాను. 9 మండలాలకు యిచ్చి చినగంజాంకు ఎందుకు నిధులు యివ్వలేదు? అది తరచుగా తుఫానులకు గురయ్యే ప్రాంతం, సముద్రానికి అయిదు కిలోమీటర్ల దూరంలోనే వుంది, అటువంటి ప్రాంతానికి ఎందుకు నిధులు శాంక్షన్ చేయడంలేదని అడుగుతున్నాను. నేను కాంగ్రెస్ మెంబర్‌ను అయినందుకే యివ్వడం లేదా? 9 మండలాలకు వర్క్ ఆర్డర్స్ యిచ్చి అదొక్క మండలానికి ఎందుకు యివ్వలేదు. I am not telling anything more than what is mentioned in the paper. You should not mislead the House. ఐటెమ్-17 చూడండి, మీకే తెలుస్తుంది, అవి 1997లో శాంక్షన్ చేసిన పనులు. అందువల్ల నేను దేవేందర్‌గౌడ్ గారికి మనవి చేసేదేమంటే మీరు నిధులు, యిస్తారా, లేదా? మాకు బెగ్ చేయవలసిన అవసరం లేదు, దయచేసి మీరు తప్పుడు ఆన్సర్ యివ్వకండి. , మీరు మాకు న్యాయం చేయాలి ఏదో కళ్ళు తుడవడానికి సమాధానం యిచ్చే పద్ధతి వుండకూడదు. ప్రాపర్ ఆన్సర్ యివ్వవలసిన అవసరం వుంది. You should not give an answer which misleads the House. The answer furnished by the Government is quite for from truth. Before you approve them, you must ensure that the answers should be correct.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, పెద్దలు వెంకటరెడ్డిగారు చాలా ఆవేశంతో మాట్లాడారు. బహుశా తన ప్రాంతానికి నిధులు రాలేదనిచెప్పి, ఆవేశంగా మాట్లాడారేమో, ఏ శాసనసభ్యునికైనా ఆవిధంగా వుంటుంది. హౌస్‌ను మిసలీడ్ చేస్తున్నారని అన్నారు, వారు ఏ బ్యాక్‌గ్రౌండ్‌లో క్వశ్చన్ వేశారో మాకు తెలియదు, మోహన్‌రెడ్డిగార్కి కూడా అర్థం కాలేదు, భవిష్యత్తులో ఎవరు ఏమి ఊహించుకొని అడుగుతారో చెప్పే నాలెడ్జ్ నాకు లేదు.

ప్రకాశం జిల్లాలో ప్రతి సంవత్సరం తుఫానుకు గురయ్యే 10 మండలాల్లో మౌళిక సదుపాయాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి, 1998-99 ఆర్థిక సంవత్సరంలో రూ. 4 కోట్ల మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం జిల్లా కలెక్టర్లకు విడుదల చేసిన మాట నిజమేనా? అని అడిగారు. అది వాస్తవం, నాలుగు కోట్ల రూపాయలు విడుదల చేశామని సమాధానం చెప్పాను.

రెండవ ప్రశ్న, అయితే చిన్నగంజాం మండలానికి ప్రత్యేక నిర్దేశంలో ఆ కార్యక్రమం క్రింద మంజూరైన పనుల వివరాలేమిటి? అని అడిగారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తుఫాను సహాయ నిధి క్రింద మంజూరైన పనుల వివరాలను సభాసమక్షంలో ఉంచడమైనదని చెప్పాను. ముఖ్యమంత్రి సహాయ నిధితో మీమండలంలో పనులు చేపట్టలేదని అంటున్నారు. వివరాల ప్రకారం జిల్లాపరిషత్ వాళ్ళు చిన్నగంజాం మండలంలో ఆరు లక్షల రూపాయలు ఖర్చు చేశారు, తుఫాను రిలీఫ్ ఫండ్స్ నుంచి రియంబర్స్ చేయడం జరిగిందని సమాచారం యిచ్చారు. పనులకు సంబంధించి యింకా ఏవయినా ప్రతిపాదనలు వుంటే, వాటిని

పరిశీలించి, జెన్యుయిన్‌గా వుంటే బేకప్ చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ, అన్యాయం జరిగింది, అక్కడ పనులు చేయలేదు, తప్పుడు సమాచారం యివ్వారనడం నాకు కొంచెం బాధ కలిగించింది. నేను ఎంతో క్లియర్‌గా ప్రశ్నలకు సమాధానం యిచ్చాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మీరు చేసిన ఆన్సర్‌ను చూడండి, మేము అడిగిన ప్రశ్న ఏమంటే, 1998-99లో పనులు శాంక్షన్ చేశారా, లేదా అని అడిగాము, అయితే ఆన్సర్‌లో ఐటెమ్ నెం. 17 క్రింద ఏమి చెప్పారో చూడండి. 'Repairs to roads damaged during heavy rains/floods in 1997 (reimbursement to Zilla Parishad) Rs. 67.50 lakhs. సెప్టెంబర్, 1997లో యిచ్చిన కోటిపదరూపాయలు రిలీజ్ చేశారు, డిసెంబర్‌లో కొన్ని పనులకు అమౌంట్‌ను రిలీజ్ చేశారు, వాళ్ళేదని కోటిరూపాయలు ఎక్కువ యివ్వాలని అడిగాము. ఈ కోటి రూపాయల కండిషన్ ఏమిటంటే
11.50 రీఇంబర్స్ చేయమని ఇచ్చాం. అది 97 చరిత్ర. 1997లో ఈ నియోజవర్గంలోనే
ని. కాదు, అన్ని నియోజకవర్గాలలో 4 కోట్ల రూపాయల లెక్కన వర్క్స్ తీసుకొన్నారు. ఇప్పుడు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీస్ డెవలప్ చేయాలన్న ఉద్దేశంతో 22.7.98లో ఆర్డర్‌ను 1997 ఏప్రిల్‌లోనో, మార్చిలోనో, సెప్టెంబరులోనో ఇచ్చిన దానితో ముడిపెట్టి రూ. 5 లక్షలు ఖర్చు పెట్టామనీ చెప్పడం ఎంతవరకు భావ్యం అది తప్పు అని నేను అంటే తప్పా? అది కూడా మీరు 17 నెంబర్ ఐటమ్‌ను చదవండి. ఆన్సర్‌ను బట్టి మేము అడుగుతున్నాం. ఫ్లడ్స్‌వల్ల రోడ్స్ డామేజ్ అయింది 1997లో అప్పుడు వున్నదానికి, దీనికి సంబంధం లేదు. అవి వేరే గ్రాంట్స్ which will be released by the Government wherever and whenever there are floods in the State. దానికీ, దీనికి ముడిపెట్టి పర్చూరు నియోజకవర్గానికి సాంక్షన్ చేసామని చెప్పడం భావ్యంకాదు; and the answer furnished by the Governemnt is quite misleading. I request that even now, if you are convienced about it, you please sanction one for Rs. 40.00 lakhs and another for Rs.70.00 lakhs and if you don't want to sanction, it will be nothing but showing discrimination towards Congress Members. This sort of discrimination is very unfair on the part of the Government. It is very condemenable by everybody. I feel very sorry about this state-of-affirs.

(శ్రీ డి. శివరాంనుంచి అంతరాయము)

Mr. Speaker:- Please take your seat. What is this?

Sri Gade Venkat Reddy:- In no way you are concerned with it. నీకేమి సంబంధం, వాటీజ్ దిస్ యాటిట్యూడ్?......

(ఈ సందర్భంలో కాంగ్రెస్‌కు చెందిన గౌరవ సభ్యులు అభ్యంతరం తెలియజేస్తూ తమ స్థానాలనుంచి ముందుకు వచ్చారు).

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– ఎందుకు ఇట్లా చేస్తున్నావు?

శ్రీ టి. జీవన్‌రెడ్డి:– ఇది బాధ్యతారాహిత్యం·····

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:– ఒకటి, రెండు సార్లు కాదు, ఎప్పుడూ ఇట్లా చేస్తావు·····

Mr. Speaker:- Please take your seat. Let him complete.

(Interruptions)

Sri T. Jeevan Reddy:- Let him apologise.

Mr. Speaker:- If there is any unparliamentary word, I will ask him to apologise. వెంకటరెడ్డిగారూ, కంటిన్యూ చేయండి. వి హావ్ నో టైం·····

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:– గాదె వెంకటరెడ్డిగారు ఏదైనా ప్రశ్న అడిగితే దేవేందర్ గౌడ్‌గారు సమాధానం చెపుతారు కదా ఆయన మధ్యలో ఎందుకు ఇంటర్‌ఫియర్ కావాలి. గాదె వెంకటరెడ్డిగారు ఎప్పుడు లేసినా, ఆయన ఏమనుకొంటున్నారు? ఇది మంచి పద్ధతి కాదు. ఆయనను హౌస్‌కు క్షమాపణ చెప్పమని చెప్పండి, ఈ విధంగా ప్రవర్తించ కుండా ఒళ్ళు జాగ్రత్తగా పెట్టుకొని మాట్లాడండి·····

Mr. Speaker:- Let him complete. Please take your seat.

(Interruptions)

I warn him not to interfere when others speak.

Sri Gade Venkat Reddy:- I am speaking from the information furnished by the Government. I am not deviating from it. Neither I am saying any untruth nor any unnecessary matter. These are the floods which have occurred during the year 1997 and the Government has issued a G.O. releasing some amount towards relief and rehabilitation measures in those flood affected areas, in 1997. But నేను వేసిన క్వశ్చన్ 1998–99కి సంబంధించి అన్ని నియోజకవర్గాలకు 22·7·98న ఒక ఆర్డరు ఇచ్చారనేది అయితే నాకు సమాధానం చెప్పింది 97 ఫ్లడ్స్‌లో 5 లక్షలు ఖర్చుపెట్టాం చినగంజాం మండలంలో అన్నారు, ఇది సి·ఎం· రిలీఫ్ ఫండ్ కంటారా? జిల్లా పరిషత్ ఎడ్జస్ట్ చేసిన ఎమౌంట్‌ను సి·ఎం· రిలీఫ్ ఫండ్‌నుంచి ఇచ్చామంటారా? ఇలా సమాధానం చెప్పడం భావ్యంగా లేదు· You can go through it. You are a man of very kind nature and you can understand the things that are going on analytically, very well. Before you sign on the papers, you should know what is

correct and what is not correct. I am not begging. This shows that how the Government has furnished the answer. I request you to please go through the answer and rectify it. If you don't rectify it, I have no objection and If you don't want to sanction the amount, I will leave it to the discretion of the Government. But I am very sorry at the attitude of the Government.

(గౌ. డెప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ డి. శివరాం (కందుకూరు):- అధ్యక్షా, నేను ఒక పాయింట్ క్లియర్ చేయదలచుకొన్నాను. నేను ఏ మెంబర్‌గారిని అగౌరవపరచడంలేదు. నేను అడిగింది ఒక్కటే. దీనిని రాజకీయం చేయకుండా, మిగతా చోట్ల ఎందుకు ఇచ్చారనే ప్రశ్న కాకుండా ఇంకా కావాలని అడుగుదాం, అందరం అడుగుదాం. చినగంజాంలోగాని, ఇంకెక్కడైనా సరే అవసరమైనచోట్ల ఫండ్స్ అడుగుదాం కాని అక్కడ ఎందుకు ఇచ్చారు, కందుకూరులో ఎందుకు ఇచ్చారు అనకుండా చినగంజాంలో ఇంకా ఖర్చుపెట్టవలసిన అవసరం వుందని అడిగితే బాగుంటుంది అన్నాను. అంతేకాని గాదె వెంకటరెడ్డిగారిని అగౌరవపరచలేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- 9 మండలాలు ఉన్నాయి, డబ్బు రిలీజ్ చేసి అందరికీ ఇచ్చి మాకు ఎందుకు ఇవ్వలేదు, ఎందుకు డిస్క్రిమినేట్ చేసారన్న పాయింట్ వచ్చింది. అంతే తప్ప వాళ్ళకు ఎందుకు ఇచ్చారన్న ప్రశ్న రాలేదు. ఎక్కడైనా డెవలప్‌మెంట్ జరిగితే వాళ్ళకు వద్దని అనము - I am the first person who evinces interest in the development of any area. I always go for positive attitude and never adopts negative attitude. అందువల్ల మినిస్టరు గారిని రిప్లయి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, వారికి కొంత అనుమానం ఉంది. ఆ అనుమానంతో వారు బాధపడుతున్నారు. నాకు అవన్నీ తెలియవు. నా దగ్గర వున్న ఇన్‌ఫర్మేషన్‌ను వారికి ఫర్నిష్ చేసే ప్రయత్నం చేసాను. ఆ మండలంలో ఫండ్స్ రాకపోవచ్చు. గ్యారంటీగా వారు చెపుతున్నారు, మా అధికారులు ఇచ్చిన ఇన్‌ఫర్మేషన్ ప్రకారం వారు అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పే ప్రయత్నం చేసాను. కానీ ఆయన నామీద పడితే నేనే ఏమీ అనలేక కూర్చున్నాను. మీరు గత రెండు, మూడు సంవత్సరాల నుంచి చూస్తున్నారు. ఈ ఆగస్టు వాక్‌లో చూస్తున్నారు. ఎప్పుడైనా సైక్లోన్ పనులకు సంబంధించిన ఫ్లెడ్స్ వస్తే అలాంటివాటిలో రాజకీయ కన్సిడరేషన్స్‌ను మేము తీసుకోము, ఐ యామ్ బిల్డింగ్ ఫ్రాంక్‌లీ; ఏ ఏరియాస్ ఎఫెక్ట్ అవుతాయో అక్కడ జాగ్రత్తగా ఇవ్వండి అని మాత్రం సిన్సియర్‌గా, చాలా స్పష్టంగా చెపుతాను. ఏ ఏరియా అనేది కూడా మేము డీప్‌గా పోము, అది గాదె వెంకటరెడ్డిగారి మండలం అని కూడా నాకు తెలియదు. వారి ఏరియాకు జిల్లా పరిషత్ నుంచి 1997లో ఖర్చుపెట్టిన డబ్బు గురించి చెపుతున్నాము మేము అన్నారు. ఆ డబ్బును సి.ఎం. రిలీఫ్ ఫండ్‌నుంచి రీఇంబర్స్ చేసారు. అయితే వారు

చెప్పింది మిగతా అన్ని మండలాలకు ఇచ్చారు కాని వారి నియోజకవర్గంలోని ఒక మండలానికి ఇవ్వలేదు అంటున్నారు. ఆ విషయాన్ని కూడా నేను కనుక్కొంటాను. ఇంకా సి.ఎం. రిలీఫ్ ఫండ్‌లో డబ్బులు ఉన్నాయి. నేను కలక్టరుగారిని కనుక్కొంటాను. మీ వర్క్ ఏమైనా వుండి మీరు రిప్రజెంటేషన్ ఇస్తే నిష్పక్షపాతంగా మీ ఏరియాకు న్యాయం చేస్తామని, ఆ విధంగా స్పెసిఫిక్‌గా ఆర్డర్స్ కూడా పంపిస్తామని మీద్వారా తెలియ జేస్తున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- లిస్ట్ కలెక్టరుగారు ఆల్‌రెడీ పంపించారు. అప్పుడు రోశయ్య గారు ఉన్నారు, వారికి కూడా కాపీస్ ఇచ్చాము, ముఖ్యమంత్రిగారి పేషీకి ఇచ్చాము, నేను పర్సనల్‌గా జిరాక్స్ కాపీలు తీయించి ఇచ్చాను.

12.00 మ. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- నా నోటీసుకు రాలేదు. It is a fact. ఇప్పుడు మీరు ఇన్‌ఫర్‌మేషన్ ఇస్తానంటున్నారు. తీసుకురండి, జెన్యూయిన్‌గా వుంటే డెఫినెట్‌గా నేను చర్య తీసుకుంటాను I will direct the District Collector and soon I will also issue necessary orders.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, యీ వరద ప్రాంతాలలో సి.ఎం. రిలీఫ్ ఫండు నుంచి డబ్బులు ఖర్చు చేసింది లిస్టు ఇచ్చారు. మొత్తం ఫ్లడ్ రిలీఫ్ కింద ఎంత మొత్తం ఎన్నికోట్లు వచ్చాయి అని మీద్వారా అడుగుతున్నాను. ఈ మధ్య 1996-97లో చీఫ్ మినిష్టరు రిలీఫ్ ఫండుకు ఎన్ని కోట్లు వచ్చాయి? ఎంత ఖర్చు చేశారు?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- రూ. 69 కోట్ల 68 లక్షలు వచ్చాయి. డిఫరెంటు హెడ్స్ క్రింద మేము ఖర్చు చేశాము. హౌసింగుకు తరువాత ఇన్‌ఫ్రాస్ట్రక్చరు ఏక్టివిటీస్‌కు ఖర్చు చేశాము. అది అంతా పెద్ద లిస్టు వుంది. లిస్టు కావాలంటే, ఫర్నిష్ చేస్తాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎంత ఖర్చు చేశారు? ఎంత మిగిలింది?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఇంకా ఒకటిన్నర కోటి రూపాయలు మిగిలి వున్నాయి. దాంట్లో నుంచి ఇవి కన్‌సిడర్ చేయాలని చెపుతున్నాము. లిస్టు అందరికి ఫర్నిష్ చేస్తాను.

Mr. Deputy Speaker:- Question No. 86 (7771). Already answered on 26th November, 1998.

శ్రీ కె. రామకృష్ణ:- మంత్రిగారు సమాధానం చాలా వివరంగా ఇచ్చారు. ఎక్స్‌టర్నల్ డెట్స్‌కు సంబంధించి ప్రపంచ బ్యాంకు నుంచి 6482 కోట్ల రూపాయలు అప్పు తీసుకున్నట్లుగా చెప్పారు. యీ సందర్భంగా మంత్రిగారిని మేము అడిగింది ఏమిటంటే, ప్రత్యేకించి పెద్ద మొత్తం ప్రపంచ బ్యాంకు నుంచి తీసుకువస్తున్నారని వారు చెప్పారు. ప్రపంచ బ్యాంకు ఏవైనా షరతులు విధించిందా? మనది ట్రాన్స్‌పరెంటు గవర్నమెంటు అని చెపుతున్నారు. ట్రాన్స్‌పర్సరెంటు కాబట్టి అన్ని వివరాలు సభ ముందు ఉంచుతారా?

రెండవది - విదేశీ సంస్థలనుంచి హ్యాబిక్ స్పీడులో అప్పులు తెస్తున్నారు. అలా దేశంలో కూడా అప్పులు చేసి వుంటారు; రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశంలో ఎంత మొత్తంలో అప్పులు చేశారు? మూడవది - యీ రాష్ట్ర ప్రభుత్వం విదేశీ సంస్థలదగ్గర తెచ్చిన అప్పులకు, మన దేశంలో తీసుకున్న అప్పులకు ప్రతి ఏటా ఎంత మొత్తంలో వడ్డీ చెల్లిస్తున్నారు? ఈ మూడింటికి ఆన్సర్ చేయాలి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- బడ్జెట్ డాక్యుమెంటులో అవన్నీ ఉంటాయి. గౌరవ సభ్యులకు చదివి వినిపిస్తాను అధ్యక్షా. We have got a large number of externally aided projects in our State and the Hon. Members know them very well. At present 25 externally aided projects are under implementation in Andhra Pradesh. They cover health, nutrition, agriculture, irrigation, technical education, fisheries, family welfare, power and road sectors. The World Bank is funding for 11 projecrts. The share of the Funding Agency is Rs. 6492.34 crores and State's share is Rs.2632.57 crores, totalling to Rs. 9124.91 crores which works out 62.71%. International Fund for Agricultural Development, i.e. two projects, is Rs. 241.14 crores and the State's share is Rs. 52.46 crores, totalling to Rs. 293.60 crores.

(ఇంటరప్షన్స్)

ఎవరు అయినా మాట్లాడుతున్నపుడు మధ్యలో దూరుతూ వుంటే, కంటిన్యుయిటీ ఆఫ్ థాట్ పోతుంది. మనం బిగినింగు నుంచి చూస్తున్నాము; అదె టాక్టిక్స్‌తో వస్తున్నారు. కానీ, కొన్ని విషయాలు మాత్రం మనం గుర్తుంచుకోవాలి. ఇప్పుడు మనకు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్సు వున్నాయి. అది గౌరవసభ్యులకు తెలుసు.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- ఎక్స్‌టర్నల్ డెట్స్ గురించి అడిగాము. అది చెప్పమనండి.

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:- అడిగిన ప్రశ్నకు సమాధానం యివ్వాలా వద్దా? తమరే నిర్ణయం తీసుకోండి. వద్దు అంటే కూర్చుంటాను. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సభ్యులవద్ద ఆ ఇన్‌ఫర్‌మేషన్ వుంది······

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోక గజపతిరాజు:- మధ్యలో దూరడం మాత్రం న్యాయం కాదు. I strongly condemn such benaviour. The Department for

12.10 ము· International Development(U.K.) is funding for three projects. The share of the Funding Agency in రూ.110.20 crores while the State's share is Rs. 80.00 lakhs, totalling to Rs. 111.00 crores which is coming to 4.76% of external funding. Overseas Economic Co-operation Fund (Japan) is funding five projects. The share of Funding Agency is Rs.3765.63 crores while State's share is Rs.1150.44 crores totalling to Rs.4916.07 crores and the total percentage is of 33.78%. Netherlands Assisted Projects are three. The share of the Funding Agency is Rs. 77.23 crores while the State's share is Rs. 11.86 crores, totalling to Rs. 89.09 crores, and the percentage to the total is 0.61%. Australia is funding for Hyderabad Waste Management project with an amount of Rs.12.05 crores while the State's share is Rs. 4.38 crores, totalling to Rs. 16.43 crores, and the percentage to the total is 0.11%. Total 25 externally aided projects are there for which various external agencies are funding Rs. 10698.59 crores while the State's share is Rs. 3852.51 crores, totalling to Rs. 14551.10 crores.

Part from them, the Government of Andhra Pradesh has taken-up the Economic Restructuring Project. As you know very well that the State of Andhra Pradesh is very backward in the field of education, therefore, we are trying to lay utmost emphasis on this field. Primary education will be given top priority. Again, the poor people are being affected by poor health conditions, hence, primary health will also be taken into consideration. Again, infrastructure is very weak i.e. irrigation, roads (operation and maintenance), restructuring of public sector undertakings etc. We have contracted the loans from the World Bank, for all these things. The Hon'ble Member has asked about World Bank conditions. Yes, there are certain conditions on the loans taken from the World Bank for improving the power sector. As per the percentage of the G.S.D.P., the financial deficit should not be more than 3% and it has to come down still further to 2.5%. The revenue deficit which is at present 0.4%, has to come down to 0.84%.

The salary bill of the State Government, as the Hon'ble Members are aware, is very high, which is at present 5.3% as per the G.S.D.P., has to come down to 5%. The expenditure on primary education has to go up from 1.3% to 2.2%. This is one of the neglected areas which needs immediate attention of the Government. The issue of 'operation and maintenance' which is at present 1.3%, as per G.S.D.P., has to go up to 2.2.%. The interest payment, which is now at 2.7% as per the G.S.D.P., should not exceed 2.9%. Outstanding debts, which is now at 22.6% as per the G.S.D.P., has to come down to 20% and the Cash Guarantees, which this Government gives, at 9%, should remain as 9% only. These are the conditionalities.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- అధ్యక్షా, ఈ ప్రపంచ బ్యాంకు నుంచి లోన్ తీసుకోవడం అనేది క్రొత్తది కాదు. గతంలో కూడా ఈ బ్యాంకు నుంచి అనేక ప్రభుత్వాలు లోన్ తెచ్చాయి. కానీ మొదటిసారిగా ప్రపంచ బ్యాంకు వారు మన రాష్ట్రానికి లోన్ ఇచ్చేటప్పుడు ఎన్నో కండిషన్స్ పెట్టారు. ఈ కండిషన్స్ ఫలితంగా ఈ రోజు రాష్ట్ర ప్రజానీకం మీద నడుం విరిగే విధంగా భారం వేసి, ఈ లోన్స్ ఇచ్చారు. ముఖ్యంగా చెప్పేది, బహుశా ఈ లోన్ ఇచ్చే విషయంలో నెగోషియేట్ చేసేటప్పుడు ముఖ్యమంత్రిగారు తమ బిజినెస్ ట్రిక్స్‌తో లోన్ తెచ్చారని భావిస్తున్నాను. హ్యూమన్ టచ్‌లేదు. ప్రపంచ బ్యాంకు వారు చుట్టు ప్రక్కల ఏ రాష్ట్రాలకు ఇన్ని కండిషన్స్ పెట్టలేదు. ఈ సంవత్సరం మీరు చెప్పారు. ఫిగర్స్ ఇచ్చారు. దీనిలో ప్రపంచ బ్యాంక్ షేర్ ఎంత, రాష్ట్ర ప్రభుత్వం షేర్ ఎంత అనేది చెప్పారు. ఈ సంవత్సరం ఈ బడ్జెటులో వరల్డ్‌బ్యాంక్‌కు మ్యాచింగ్‌గా స్టేట్ షేర్‌గా ఎంత ఇయర్‌మార్క్ చేశారు? ఆరు మాసాలు దాటారు. బడ్జెట్ ప్రసంగం చేసినప్పటి నుంచి ఇప్పటివరకు మీరు ఎంత ఎమౌంట్ రిలీజ్ చేశారు? డెట్ రీపేమెంట్‌కోసం ఈ సంవత్సరం ఎంత మొత్తం రిలీజ్ చేశారు? ఎంత కట్టారు? ఎ.పి.ఇ.ఆర్.పి. ప్రోగ్రాం గురించి చెప్పారు. ఈ సంవత్సరం ప్రత్యేకంగా కొన్ని వెనుకబడిన జిల్లాలలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కోసం డబ్బు కేటాయించడం జరిగింది. అది ప్రకటనలకే పరిమితం చేశారు. కానీ ఇంతవరకు ఈ సంవత్సరం దీని క్రింద రోడ్లు, మెడికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు ఎంత రిలీజ్ చేశారో చెప్పలేము. ఎంత రిలీజ్ చేశారు? ఎంత ఖర్చు చేశారు? పావర్ ట్యాక్సేషన్‌తో ప్రజలమీద పెద్ద భారం పెట్టిన తరువాతే ఈ లోన్ వచ్చింది. దురదృష్టవశాత్తు మీరు అధికారంలోకి వచ్చిన తరువాత రుణాలు తెస్తున్నారు తప్ప కేంద్రం నుంచి ప్రత్యేకంగా గ్రాంట్ ఏమయినా తెచ్చారా? తెస్తే ఎంత తెచ్చారు? ప్రపంచ బ్యాంక్ రుణంతో శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ ప్రాజెక్టు నడుస్తోంది. పి.ఎ.సి. కూడా విజిట్ చేసింది. ఒ.ఇ.సి.ఎఫ్. క్రింద ఇప్పటివరకూ రూ. 1200 కోట్లు ఖర్చు చేశామన్నారు. దానిలో చాలా మిస్‌యూజ్ అవుతోంది. షరతులతో తెచ్చారు కనుక మిస్‌యూజ్ అవుతోంది కనుక చర్య తీసుకుంటారా?

ఎ.ఐ.డి.ఎస్. క్రింద డబ్బు తెచ్చారు. ఆ డబ్బు జన్మభూమిలో పోస్టర్స్ ప్రింట్ చెయ్యడానికే వాడుతున్నారు. ఆపడానికి చర్యలు తీసుకోలేదు. వాస్తవంగా ఎ.ఐ.డి.ఎస్. కేసులు ఈ డబ్బు రిలీజ్ అయిన తరువాత ఎక్కువయినాయి. దానికి ఏం చర్యలు తీసుకుంటారు? ఈ సంవత్సరం రాష్ట్ర ప్రభుత్వం షేర్‌గా ఎంత ఎమౌంట్ బడ్జెటులో ప్రపంచ బ్యాంక్ లోన్‌కి మ్యాచింగ్‌గా పెట్టారు? ఎంత రిలీజ్ చేశారు? ఎంత ఖర్చు చేశారు?

Sri P. Ashok Gajapathi Raju:- As far as the Economic Restructuring Programme is concerned, the state fund is being borne by the Government of India. Loans which we get from the external agencies, are routed through the Government of India on 70:30 bais to the State. These are the loans which have to
12.20 be paid over a period which I have stated already.
మ. Here, the total cost of the project is Rs. 3,346 crores. The cost of the project for primary education is Rs. 674 crores. For nutrition under the Centrally Sponsored Scheme the cost is Rs. 439.20 crores. The cost of the primary health which helps the poorer sections comes to Rs. 280.80 crores. In respect of the public sector reforms the cost of the project is Rs. 104.80 crores. On roads it is Rs. 718 crores. On irrigation it is 1129.20 crores.

Sri K.R. Sduresh Reddy:- Sir, the Hon'ble Minister is saying that.......

Sri P. Ashok Gajapathi Raju:- Why are you trying to come in the way? If you want you write it down and send to me, I will give answer. But, this is not the way to behave. The expenditure during 1998-99 upto 31.10.1998 has been Rs.218.52 crores. It is from 1.4.1998 to 31.10.1998. The institution has agreed for finance and we are going ahead. As and when we retroactive incur the expenditure we will put it up.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, ఇది ఆంధ్ర రాష్ట్రంయొక్క భవిష్యత్తుకు సంబంధించిన ముఖ్యమైన అంశం. కాబట్టి ఇప్పుడు సభ ముందుకు వచ్చినప్పుడు ఎవరి అభిప్రాయాలు వారు చెప్పకోవడం అవసరం. మీరు ప్రపంచ బ్యాంక్ ఇంకా ఇతర ఎక్స్‌టర్నల్ ప్రాజెక్టుల నుంచి ఆంధ్ర రాష్ట్రంకోసం అప్పుడు తెచ్చుకుంటున్నారు. ప్రభుత్వానికి హక్కు ఉంది. ప్రభుత్వం నెగోషియేట్ చేసిన దానిని గురించి ఆ డిస్ప్యూట్‌లోకి పోవడంలేదు. అందుచేత ఈ అప్పులు తెస్తున్నామన్న పేరుతో ప్రపంచ బ్యాంక్‌తో

నెగొషియేట్ చేసే సందర్భంగా ప్రపంచ బ్యాంక్ వారు ఈ రాష్ట్రంలో ఏ ఏ రంగాలలో ఏ ఏ సంస్కరణలు తీసుకు రావాలో అన్న విషయం మీద కొన్ని గైడ్‌లైన్స్ మీకు ఇచ్చారా, లేదా? ఆ గైడ్‌లైన్స్ ప్రకారం మొత్తం మీ రంగాలను సంస్కరించుకుంటే మేము అప్పు ఇస్తామన్న షరతు మీ దగ్గరపెట్టారా, లేదా?

ఆ షరతులకు తలొగ్గి, అందులో మీ ఈ రాష్ట్రంలో ఉండే పేద ప్రజల రైతుల ప్రయోజనాలను తాకట్టు పెట్టే పద్ధతిలో ఏమయినా షరతులు అంగీకరించారా, లేదా? అందులో ముఖ్యంగా ప్రపంచ బ్యాంక్‌తో నెగొషియేట్ చేసిన సందర్భంగా ఫుడ్ సబ్సిడీ మొత్తాన్ని రీస్ట్రక్చర్ చేస్తామని ప్రభుత్వం అంగీకరించి ప్రస్తుతం ఉన్న తెల్ల కార్డులను 35 శాతానికి తగ్గించడానికి అంగీకరించారా, లేదా? రైతులకు సబ్సిడీమీద ఇచ్చే విద్యుత్‌ను క్రమంగా తగ్గించి, ఎలక్ట్రికల్ ఛార్జెస్ పెంచుతామని అంగీకరించారా, లేదా? హాస్పిటల్ యూజర్ ఛార్జెస్ పేరుతో ఎవరైతే పేషంట్స్ వస్తున్నారో డబ్బు ఇస్తే తప్ప చూడమని జీ.ఓ. జారీ చేస్తామని 151 జీ.ఓ. జారీ చేశారా, లేదా?

అందులో భాగంగా విద్యా సంస్కరణలకు సంబంధించి విద్యార్థుల మీద, తల్లిదండ్రుల మీద ఎంతో కొంత డబ్బు భారం పెట్టి వారి పార్టిసిపేషన్ పేరుతో వారి దగ్గర డబ్బులు వసూలు చేసి ఆ కమిటీలతో నడిపిస్తామని ఒప్పుకున్నారా, లేదా? ప్రజలయొక్క ప్రయోజనాలకు విరుద్ధంగా మీరు షరతులు అంగీకరించారా, లేదా? ఈ షరతులను మానిటర్ చేయడంకోసం ఛీఫ్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో స్టీరింగ్ కమిటీ వేసి టైం టు టైం వరల్డ్ బ్యాంక్‌కు మీరు ఏ ఏ విషయాలలో సిఫారసులు అంగీకరించి అమలు చేస్తున్నదీ రిపోర్టు సబ్మిట్ చేస్తున్నారా, లేదా? ఈ వాస్తవాలు సభ ముందు పెట్టండి, వరల్డ్ బ్యాంక్ నెగొషియేట్ చేయడానికి సంబంధించి డాక్యుమెంట్స్ పెట్టండి. ఇది ఆంధ్రరాష్ట్ర ప్రజలు తెలుసుకోవాలి. ఆంధ్ర ప్రజలను మోసం చేసే పద్ధతిలో చెబుతున్నారు. వాస్తవాలు దానికి భిన్నంగా ఉన్నాయి కాబట్టి ఏ ఏ షరతులు ఇచ్చి వరల్డ్ బ్యాంక్ లోన్స్ తెస్తున్నారో ఆ షరతులన్నీ సభ ముందు పెడతారా, లేదా?

శ్రీ పి. అశోక్‌గజపతిరాజు:— అధ్యక్షా, సభ్యులు అన్నమాట వాస్తవం. షరతులున్న మాట నూటికి నూరు పాళ్ళు వాస్తవం. ఆ షరతులు ఏమిటీ అన్నది చదివి వినిపించమంటే మళ్ళీ చదివి వినిపిస్తాను. నాకు ఎటువంటి అభ్యంతరంలేదు. ఫైనాన్షియల్ డెఫిసిట్ యాజ్ ఎ పర్సెంటేజ్ ఆఫ్ ది జి.ఎస్.డి.పి. ప్రస్తుతం 3 నుంచి 2.5 శాతానికి దింపాలి. రెవిన్యూ డెఫిసిట్‌లో మైనస్ 0.4 శాతం నుంచి ప్లస్ 0.8 శాతానికి పెంచాలి. రెవిన్యూ డెఫిసిట్ ఉండకూడదని మేము ప్రతి బడ్జెటు స్పీచ్‌లో చెప్పింది అంగీకరించాము. Salary bill is the major portion of our expenditure. ఇది 5.3 శాతం నుంచి 5 శాతానికి యాజ్ ఎ పర్సెంటేజ్ ఆఫ్ ది జి.ఎస్.డి.పి. తగ్గించాలి. ఆ షరతు కూడా ఒప్పుకున్నాము. పేదవారికి ఉద్యోగ అవకాశాలు తక్కువ ఉన్నాయి కనుక ప్రస్తుతం రాష్ట్రంలో వారిపైన ఖర్చు పెట్టేది తక్కువగా ఉంది కనుక ప్రస్తుత జి.ఎస్.డి.పి.పైన పర్సెంటేజిని చూస్తే 1.3 శాతం నుంచి 2.2 పర్సెంటేజ్ వరకు ప్రైమరీ ఎడ్యుకేషన్‌పైన పెంచాలన్నది

మనం అంగీకరించిన మాట వాస్తవం. అలాగే ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ ఎక్స్‌పెండిచర్‌కు సంబంధించి మనం ఈనాడు ప్రొవిజన్లు పెడుతున్నాము. పూర్తి వినియోగంలోకి లేకుండా పోతున్న మాట వాస్తవం. ఆపరేషన్ అండ్ మెయిన్‌టెనెన్స్ ఎక్స్‌పెండిచర్ యాజ్ ఎ పర్సెంటేజ్ ఆఫ్ ది జి.ఎస్.డి.పి. తక్కువ ఉండడంవల్ల 1.3 శాతం నుంచి 2.2 శాతం పెంచడానికి అంగీకరించాము. క్యాపిటల్ ఔట్‌లే ఫార్మేషన్ ఎక్స్‌పెండిచర్ ఆన్ క్యాపిటల్ ఔట్‌లేస్ తక్కువ ఉన్నాయి. కనుక 1.2 నుంచి 2.2 శాతానికి పెంచడానికి అంగీకరించాము. ఇంటర్‌స్టేట్ పేమెంట్స్ మరీ ఎక్కువ కాకూడదని రాష్ట్రం ఎకనామిక్‌గా ఇంబ్యాలెన్స్ కాకూడదని ప్రస్తుతం ఉన్న 2.7 యాజ్ ఎ పర్సెంటేజ్ ఆఫ్ ది జి.ఎస్.డి.పి. నుంచి 2.9 శాతానికి మించకూడదని కూడ మనం అంగీకరించామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను. అగ్రికల్చర్ ఔట్‌స్టాండింగ్ డెట్ ప్రస్తుతం 22.6 శాతం నుంచి మనకున్న అప్పులు తగ్గించాలి కనుక యాజ్ ఎ పర్సెంటేజ్ ఆఫ్ ది జి.ఎస్.డి.పి.తో పోల్చుకుంటే ప్రస్తుతం ఉన్న 22.6 శాతం నుంచి 23.1 శాతానికి పెరిగితే మాకు ప్రాబ్లమ్ అని అది కూడా పెంచకుండా ఉండాలని సలహా ఇచ్చారు. అంగీకరించాము.

అధ్యక్షా, తమకు తెలియనిది కాదు. గ్యాస్ గ్యారంటీస్ గవర్నమెంట్ గ్యారంటీస్ ఇస్తుంటుంది. ఇది 9 శాతం జి.ఎస్.డి.పి. కంటే పెరగకూడదని సలహా ఇవ్వడం మనం అంగీకరించి 9 శాతం కన్నా ఎక్కువ పెంచకూడదనుకున్నాము. ఇవి కండిషన్స్. దీనిని ఇంప్లిమెంట్ చేయడానికి కావలసిన చర్యలన్నీ తీసుకుంటాము. పేద వారిని ఖచ్చితంగా ఆదుకుంటాము. మన రాష్ట్రంలో ప్రైమరీ ఎడ్యుకేషన్‌పైన ఇచ్చిన ప్రైస్ ఖచ్చితంగా ఇస్తాము. ప్రైమరీ హెల్త్‌పైన ఖచ్చితంగా ఇస్తాము. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇరిగేషన్, రోడ్స్‌పైన ఖచ్చితంగా ఇచ్చి మన ఎకానమీ మనం డెవలప్ చేసుకుంటాము. వైట్ ఎలిఫెంట్స్ అయిన పబ్లిక్ సెక్టార్స్ వైట్ ఎలిఫెంట్స్ కాకూడదని We are not encouraging. We will not allow it as it is a permanent drain on the State Exchequer.

12.30 మ. శ్రీ గాదె వెంకటరెడ్డి:— అధ్యక్షా, ప్రపంచ బ్యాంకు నుండి, ఇతర దేశాల నుండి సహాయం తీసుకోవడంలో నిబంధనలు వున్నాయి. ఈ నిబంధనల ప్రకారం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా వచ్చే డబ్బులో 70 శాతం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అట్టేపెట్టుకొని 30 శాతం గ్రాంట్‌గా యిస్తుంది. 13 శాతం యింటరెస్ట్ క్యాలిక్యులేట్‌చేసి ప్రతి ఏటా కట్టాలనే నిబంధనలు కూడా వున్నాయి. ఇదివరకు ఆక్సిలరేటెడ్ ప్రాజెక్ట్స్ అన్నీ కూడా ప్రాజెక్ట్‌వైజ్, సెక్టార్‌వైజ్ తీసుకునేవారు. Please make a note of it. You take the World Bank aid to any State. రూ.1400కోట్లు గుజరాత్ ప్రభుత్వం తీసుకుంది. రూ. 1250 కోట్లు మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకుంది. ఒరిస్సా, బెంగాల్ గవర్నమెంట్స్ కూడా తీసుకున్నాయి. Nowhere in the entire country any State Government వరల్డ్ బ్యాంక్ షరతులకు తలవొగ్గి అంగీ కరించిన సంఘటన లేదని మనవిచేస్తున్నాను. నెంబర్ టు — ఏ నిబంధనలు పెట్టారనేది. 1996—97 బడ్జెట్ ఏదయితే ప్రవేశపెట్టారో Is it a fact or not? అనేది Isitnot

not a fact that you have pleased a person of the Team that has come from the World Bank?ఈ రెండు పాయింట్స్ మీద చెప్పవలసిన అవసరం వుంది. మూడవది స్పెసిఫిక్‌గా అడిగారు. Is there any condition imposed by the World Bank to reduce the White Cards from 72% to 52%? Is there any condition that has been imposed by the United States to reduce the subsidies that are being given to the farmers and others? ఒక విషయం మనవి చేస్తున్నాను. ఎప్పుడు కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వము కూడా తన రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టలేదు. వాటర్ యూజర్స్ అసోసియేషన్ సంగతి చెప్పాను. 15 పర్సెంట్ డబ్బు కలెక్టు చేయాలన్నారు. డీప్ అప్ స్కూల్స్, కంట్రిబ్యూషన్ కట్టాలంటున్నారు. వారా స్కూల్స్ అంటున్నారు, పిల్ల కాయల నుండి డబ్బు వసూలు చేయండని అంటున్నారు. These are the things which have been imposed by the World Bank. Is it not a fact? రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి వరల్డ్ బ్యాంక్ లోన్ తెచ్చారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాల కాలంలో ఎన్ని అప్పులు తెచ్చారనేది అందరికీ తెలుసు. రూ. 11 వేల కోట్ల నుండి రూ. 24 వేల కోట్లకు రుణభారం పెరిగింది. అప్పులు పెరుగుతూ వుంటే యింటరెస్టు ఎలా తగ్గిస్తారు? These are quite contrary to the Statement that has been given by the Hon'ble Minister for Finance. Sir, I want answer for all the questions which I have put.

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బాగుచేయడం కోసం మంచి సలహాలు ఎవరు యిచ్చినా తీసుకోవచ్చు; అప్పు మనకు కావలసిందే. ఏ అప్పు తెచ్చినా పెట్టుబడిగా వాడుకోవాలి. ఇందులో మాకున్న డౌట్స్ క్లియర్ చేయాలి. వరల్డ్ బ్యాంక్ సలహాలను రాబోయే కాలంలో యింప్లిమెంట్ చేయకపోతే వరల్డ్ బ్యాంక్ అప్పు యివ్వకుండా ఆపు చేసే ప్రమాదం వుందా? దయచేసి చెప్పమనండి. వారి సలహాలను అమలు చేయకపోతే అప్పులను ఆపుచేస్తామని చెప్పారా?

శ్రీ ఎం.ఎ. గఫూర్:- అధ్యక్షా, మొన్న కూడా ఒక బిల్లుకు సంబంధించి మేము వాకౌట్ చేసిన తరువాత, గౌరవ ఆర్థికమంత్రిగారు చేసిన స్టేట్‌మెంట్‌ను బయటనుండి విన్నాము. ఆయన మాట్లాడుతూ వరల్డ్ బ్యాంక్ నుండి అప్పు తేవడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామనే పద్ధతిలో ఆవేశంగా మాట్లాడారు. వరల్డ్ బ్యాంక్ నుండి, ఇతర ఎక్స్‌టర్నల్ ప్రాజెక్ట్స్ నుండి అప్పులు తీసుకురావడానికి మేము వ్యతిరేకం కాదు. దీన్ని క్లారిఫై చేయాలి. వెస్ట్ బెంగాల్‌లో వేస్తే పొగుడుతారు, ఇక్కడ వేస్తే వ్యతిరేకిస్తారని వారు ఆరోజు అన్నారు. మేము చైనా తరఫున మాట్లాడే వాళ్ళంకాదు. వెస్ట్ బెంగాల్‌కు సంబంధించి మా బాధ్యత వుంది. అక్కడ యిటువంటి షరతులను అంగీకరించి వుంటే, ఆ రాష్ట్ర ప్రభుత్వాన్ని కూడా తప్పకుండా విమర్శిస్తాను. నా పాయింట్ ఏమిటంటే, మానిటరింగ్ చేయడంలో కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం డైరెక్ట్‌గా మానిటర్ చేయడంలేదు.

They are directly addressing the Principal Secretary. The Letter from the World Bank is 112 MW/Washington/USA directly addressed to Mr. Anwar.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— ఆ లెటర్ మీకు ఎలా వచ్చింది?

శ్రీ ఎం.ఎ. గఫూర్:— ఇది పబ్లిక్ డాక్యుమెంట్. ఎట్లా వచ్చిందనేది తరువాతి సంగతి.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. అశోకగజపతిరాజు:— ఇందులో సీక్రెసీ లేదు. మొత్తం యింటర్‌నెట్‌లో వుంది. There is nothing secret in this. All these things are there in the internet and everybody has access to it. If they want I will give the address. The Government is very transparant.

శ్రీ ఎం.ఎ. గఫూర్:— మీరు చెప్పేది మీరు చెప్పండి, బాధ లేదు. Another letter dated 23rd June, 1998 is there and they have directly addressed the Chief Secretary. చీఫ్ సెక్రటరీ వరల్డ్ బ్యాంక్‌కు వ్రాశారు. 'మీరు చెప్పినవి ఫలానా స్కీమ్ విషయంలో యింప్లిమెంట్ చేస్తున్నాము' అని. ఇంటర్ నెట్‌లో వున్నాయని మంత్రిగారు చెబుతున్నారు. మంత్రిగారికి గుర్తుండే వుంటుంది, నేను డైరెక్ట్‌గా ఈ సభలోనే అడిగాను. ఎ.పి. రిస్ట్రక్చరింగ్ ప్రాజెక్ట్‌కు సంబంధించి గైడ్‌లైన్స్ యిచ్చారు కదా. కాపి యిస్తారా అని అడిగితే, అది ప్రభుత్వానికే అని అన్నారు. అందుకు మాకు అభ్యంతరంలేదు. 'ఔను, అంగీకరించాము' అని అంటున్నారు. శాసన సభలో మా దృష్టికి తీసుకురాలేదు. మీరు తెచ్చిన అప్పు తాలూకు ప్రయోజనం ఆంధ్ర దేశ ప్రజలకు ఏ రూపంలో దక్కుతుందో తెలీడంలేదు. జీవో నం.151, హాస్పిటల్స్‌కు యిస్తూ చేశారు. దాని ఫలితంగా ఏర్పడిన ప్రత్యేక పరిస్థితిని ముఖ్యమంత్రిగారి నోటీసుకు కూడా తీసుకుపోయినాము. అనంతపురంలో నిండు గర్భిణిని జనరల్ హాస్పిటల్‌కు తీసుకుపోతే, ఆమెకు సిజరిన్ ఆపరేషన్ చేయవలసిరాగా, డబ్బు కడితే తప్ప ఆపరేషన్ చేయడానికి రూల్స్ పర్మిట్ చేయవని, పేషెంట్ చచ్చినా ఫరవాలేదని, రూల్స్ గురించి చెప్పగా పెద్ద గొడవయింది. అనంతపురం జిల్లాలో లాఠీ ఛార్జి కూడా అయింది. పేద ప్రజల మీద విపరీతంగా భారం వేస్తూ, ఉద్యోగుల సంఖ్యను తగ్గిస్తూ, రేషన్ కార్డ్సు తగ్గిస్తూ, ఫార్మర్స్‌పై పన్నులు పెంచుతూ వున్నారు. మేము చెప్పేది తప్పయితే అడగండి. డాక్యుమెంట్స్ మా ముందు పెట్టండి, సభముందు పెట్టండి. ఎం.ఎల్.ఏ.లకు యివ్వండి. వారిది ట్రాన్స్‌పరెంట్ గవర్నమెంట్ కాబట్టి, మమ్మల్ని విశ్వాసంలోకి తీసుకొని చర్చించమనండి. ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను ఈ ప్రభుత్వం తాకట్టు పెడితే, ఈ ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్ర వినాశనం చేసినట్లు అవుతుందని చెప్పకతప్పదు.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— అధ్యక్షా, రాష్ట్రాభివృద్ధికోసం ప్రపంచ బ్యాంకు సహాయం తీసుకోవచ్చు. తీసుకోవద్దని మేము అనడంలేదు. కానీ కొన్ని కండిషన్స్‌కు మాత్రం తలవొగ్గవలసిన అవసరం లేదు. ఎందుకు తలవొగ్గవలసిన పరిస్థితి ఏర్పడుతోందో అర్థం కావడంలేదు. అఫిషియల్స్ మీద ఒత్తిడి తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వం అఫిషియల్స్ మాట వింటుంది. ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలను ప్రపంచ బ్యాంకుకు తాకట్టు పెట్టడం మంచిది కాదనేది మా భావన. ఇప్పటిదాకా గఫూర్ చాలా విషయాలు చెప్పారు. నేను సామాన్య ప్రజల విషయం మాట్లాడుతున్నాను. హాస్పిటల్స్‌కు పోతే డబ్బు కట్టందే ట్రీట్‌మెంట్ చేయడంలేదు. జనరల్ హాస్పిటల్స్‌లో ఫ్రీగా వైద్య సహాయం అందించలేకపోతున్నాము. ఇకముందు కూడా ఫ్రీగా వైద్యసహాయం కొనసాగించవలసిందిగా కోరుతున్నాను. వరల్డ్ బ్యాంక్‌వద్ద ఆ రకమైన కండిషన్ వుంటే తొలగించండి. హైదరాబాదు సిటీలో కానివ్వండి, రాష్ట్రం మొత్తంమీద కానివ్వండి, అమలు చేస్తున్న డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్ విషయంలో ఇప్పుడున్న రేట్లను పదింతలు పెంచవలసిందిగా ప్రపంచ బ్యాంకు వారు చెబుతున్నారు. రాష్ట్రప్రభుత్వం పెంచము అని చెబుతున్నారు. అదే విధానానికి కట్టుబడి వుండవలసిందిగా కోరుతున్నాను. అటువంటి కండిషన్స్ ఏవయినా వుంటే డిలీట్ చేసుకోండి.

ఎలక్ట్రిసిటీ విషయంలో కూడా ఈనాడున్న యూనిట్ రేటును పదింతలు పెంచవలసిందిగా వరల్డ్ బ్యాంక్ వారు చెబుతున్నారు. ఆ ఆలోచన మంచిది కాదు. విరమించుకోవలసిందిగా కోరుతున్నాను. ఎడ్యుకేషన్ విషయంలో అదే జరుగుతోంది. విద్యాశాఖ క్రిందవున్న పాఠశాల అభివృద్ధి కమిటీలు టీచర్స్ ఎపాయింట్‌మెంట్స్ చేస్తున్నాయి. మేము దాన్ని వ్యతిరేకిస్తున్నాము. ప్రభుత్వానికి పొంతనలేకుండా, చట్టాలతో నిమిత్తం లేకుండా వారు ప్రవర్తించడం, వరల్డ్ బ్యాంక్ మిమ్మలను శాసించే విధానం ఏమిటి అని అడుగుతున్నాను. మిగతా రాష్ట్రాలలో జరగనివి మన రాష్ట్రంలో జరిపించడానికి మన రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు వస్తుందో అర్థం కాదు. ఇది మంచిది కాదు. ఆల్ ఇండియా లెవెల్‌లో వున్న దానికి, రాష్ట్ర లెవెల్‌లో వుండే దానికి పొంతన, సమన్వయం వుండాలి. దేశం అంతా ఒకతీరు, రాష్ట్రం ఒక తీరు వుండడం మంచిది కాదు. దేశ సమైక్యత దెబ్బతినే ప్రమాదం ఏర్పడుతుంది. దేశ ప్రయోజనాలను తాకట్టు పెట్టే ప్రమాదం కూడా వుంది. డెవలప్‌మెంట్ విషయంలో కండిషన్స్ ఏవయితే వున్నాయో అవి ఛేయండి. సామాన్య ప్రజల పొట్టకొట్టడానికి, వారిని బాధించడానికి చేసే చర్యల విషయంలో సభలో చర్చించి విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

12.40 మ. డా. డి. ఎల్. రవీంద్రారెడ్డి:— అధ్యక్షా, 1994–95 ఆర్థిక సంవత్సరంలో రూ. 10 వేల కోట్ల అప్పు వుండేది. మా ప్రభుత్వం అధికారంలో వున్నప్పుడు అశోక గజపతిరాజుగారు ఇక్కడ ప్రతిపక్షంలో కూర్చొని 'మీరు డెట్ ట్రాప్‌లో పడ్డారు ఆర్థిక ఊబిలో పడ్డారు. ఏమి చేస్తున్నారు?' అని అడిగారు. వారి స్టేట్‌మెంట్ ప్రకారం 1998–99 ఆర్థిక సంవత్సరానికి రూ. 20,430 కోట్ల అప్పు వుంది. ఈ అప్పును ఎలా

తీరుస్తారు? మీ ప్లాన్స్ ఏమిటి? ఇందాక గఫూర్‌గారు చక్కగా అడిగారు. What were the conditions laid down by the World Bank. మీరు ఏమి అంటున్నారు? ట్రాన్స్‌పరెంట్ ప్రభుత్వమనీ, ఏదీ దాపరికం లేదనీ అంటున్నారు. వరల్డ్ బ్యాంక్‌తో ఎంటర్ అయిన ఆగ్రిమెంట్ కాపీ సభముందు వుంచుతారా? అధ్యక్షా, తమ ద్వారా అడుగుతున్నాను. వరల్డ్ బ్యాంక్‌తో అగ్రిమెంట్ ఎంటర్ అయినప్పుడు పెట్టిన కండిషన్స్ ఏమిటి? Sir, the World Banks is directly negotiating with the concerned Secretaries and the Chief Secretary. మంత్రులు, ప్రభుత్వంలేదు సర్. వీరు ఎందుకు సర్? మంత్రులు, ప్రభుత్వాన్ని వరల్డ్ బ్యాంకుకు తాకట్టు పెట్టారు. డైరెక్టుగా అఫిషియల్స్‌కు వ్రాస్తే ఎట్లా? అధ్యక్షా, మీ ద్వారా అడుగుతున్నాను. మంత్రిగారు ఏమి చెప్పారంటే ఎ.పి. ఎకనమిక్ రీస్ట్రక్చరింగ్ ప్రాజెక్టులో స్టేట్ షేర్ రూ.1174 కోట్లు అని చెప్పారు. ఇది గవర్నమెంట్ గ్రాంట్ అని అన్నారు. ఇది డొనేషన్ గ్రాంటా లేక ఫ్యూచర్‌లో పే చేయాలా? ఈ కండిషనాలిటీస్‌ను దయచేసి ప్రజలకు తెలియజేయండి. ఆరకంగా తెలియజేసి ట్రాన్స్‌పరెన్సీని నిరూపించుకోండి. ఇందులో స్పెసిఫిక్‌గా ఒక కండిషన్ వుంది. ప్రతి సంవత్సరం ఉద్యోగస్థుల సంఖ్యను 1.9 శాతం తగ్గించాలనేది ఆ కండిషన్. అన్నీ పొందుపరచిన అగ్రిమెంట్ కాపీని సభముందు వుంచుతారా?

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, as soon as we enter into an agreement, definitely we will place them before the House. There is no problem on that count. That formality is there and we will fulfil it.

Sir, regarding conditionalities, I wish to inform the House, that there are conditionalities. One Hon'ble Member has asked as to how we will cut our salaries bill from 5.3% G.S.D.P. to 5% G.S.D.P., how the 1.97% should be maintained. Sir, every year nearly 2.2% of our employees will retire. We will not resort to more than the required recruitment but only recruit teachers, doctors and para-medical staff. We will not recruit attenders and other cadres. That is one way of doing it.

Sir, then in Government we have lot of redundancy. We are trying to evolve training programmes to convert this redundancy into productivity. This type of exercise is also going on. By taking these steps we would like to bring the salaries bill to 5% of the G.S.D.P. in a reasonable period of

time, say..... by 2002 or 2003. Because we feel it is in the interest of the people. They somebody talk of State Government Officials exchanging and negotiating with World Bank. I do not think so. All these are public documents and they are available everywhere. The World Bank has put it in internet and we are also planning to put it in Internet, Intranet, Etranet... and things like that. Sir, so, transparency is there at all levels.

Then Sir, a question was raised as to whether it is going the counter funding is going to be a grant from Government of India? Yes Sir, it is a grant from the Government of India and Government of India is also committed that any State is going on with economic restructuring, 30% of the counter part funding will be made available to them. Sir, Government of India is keen on economic discipline. Therefore, they are encouraging the State which is opting for economic restructuring.

(Interruptions from opposition benches)

Sir, they have suggested for elimination of bogus cards and keep the rice subsidy at the current level. Sir, they recognise that 70% of the population is covered by these subsidy rice scheme. The Government is bent upon strengthening the existing Food Committees at all levels and to increase the number of women representatives to monitor the programme more effectively.

Sir, unless we involve people, our achievements are never going to be satisfactory. But where we are involving people we are having satisfactory results. So, sir we are proceeding in the direction. అభూతకల్పనలు సృష్టించడానికి ప్రయత్నించారు అధ్యక్షా. వైట్ కార్డ్స్ పీకివేస్తున్నారని, సబ్సిడీ రైస్ వుండదని, అభూత కల్పనలు సృష్టించడం జరిగింది. Sir, regarding tarriffs. I wish to say that these are dependent on many factors like prices of inputs, salaries, expenditure incurred on transport etc.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- వారిని చెప్పనీయండి. దయచేసి అందరూ కూర్చోండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, Sir, I told about GOI funding and other conditionalities. Let us anybody can write to anybody on any of these point. We have no objection. We are one country i.e., India, were are part of India and we will abide by the rules and regulations of Government of India. Sir, with regard to the conditionalities, the Members can suggest anything. If they think that financial deficit is on the higher side, please let us communicate their opinion, if they think that revenue deficit on the hgiher side, they can make their suggestions. Let them write if they think that expenditure on primary education and primary health should come down. But we will never agree with them on these counts. బద్దం బాల్‌రెడ్డిగారు మాట్లాడుతూ ఎ.పి.ఎస్.ఇ.బి. ట్యారిఫ్ ఎత్తివేసినట్లుగా చెప్పారు. ఆనాటి నుండి ఈనాటివరకు అదే ట్యారిఫ్‌తో నడిచింది. అటువంటి అవగాహన ఉంటే అది తప్పు అవగాహన. జి.వో.ఐ. ఫండింగ్ గురించి చెప్పాను. కండిషనాలిటీస్ గురించి

12.50 మ. (కాంగ్రెస్, ఉభయ కమ్యూనిస్టు పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు తిరిగి మాట్లాడటానికి లేచి నిలబడ్డారు,

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి. జీరో అవర్ తీసుకోవాలి. 35 మంది వరకు పేర్లు ఇచ్చారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ఒక్క సెకండ్..... అధ్యక్షా, ఆర్థిక శాఖ మంత్రిగారు మాట్లాడుతూ ఫైనాన్స్ డెఫిసిట్‌ను 3.1 శాతం నుండి 2.5 శాతానికి తగ్గించడం, అదే విధంగా రెవెన్యూ డెఫిసిట్, సాలరీ ఎక్స్‌పెండిచర్ తగ్గించడం మొదలైన ఎనిమిది, తొమ్మిది కండిషన్స్ గురించి చెప్పారు. నేను ఆర్థిక శాఖ మంత్రిగారికి మనవి చేసేదేమిటంటే, వీటన్నింటిని తగ్గించడంవల్ల ఎవరిపైన ఎఫెక్టు పడుతుంది? ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ఈ రోజు భర్తీ చేయడం లేదు. వరల్డ్ బ్యాంక్ నుండి డబ్బులు తేవడం చేస్తున్నారు; కాని ఉన్న మెషినరీని ఉపయోగించుకోవడానికి ఏమి చేస్తున్నారు? ఎన్నో ఇండస్ట్రీస్‌ను మూసివేస్తున్నారు. గతంలో మా కాంగ్రెస్ గవర్నమెంట్‌కూడ వరల్డ్ బ్యాంక్ నుండి అప్పు తీసుకొనిరావడం జరిగింది; కాని మేము అటువంటి కండిషన్స్‌కు ఒప్పుకోలేదు. పేద ప్రజానీకానికి బాగా ఉపయోగపడుతున్న పబ్లిక్ ట్యాప్స్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే, వాటికి కూడ మీటర్లు పెట్టి, డబ్బులు వసూలు చేస్తున్నారు వరల్డ్ బ్యాంక్ చెప్పిన ప్రకారం; పేద ప్రజానీకానికి కనీసం త్రాగే నీళ్లను కూడ ప్రభుత్వం ఉచితంగా అందించలేక పోతున్నది; ఇందాకే గౌరవ సభ్యులు చెప్పారు అనంతపురం జిల్లాలో ఒక గర్భిణి స్త్రీ హాస్పిటల్‌కు వెళ్ళితే, కనికరంలేకుండా, డబ్బులు ఇవ్వందే ట్రీట్‌మెంట్ చేయమని చెప్పడం,

ఆ సంఘంన లాఠిఛార్జ్ చేయడంవరకు వెళ్ళింది. హాస్పిటల్స్‌లో కూడ డబ్బులు వసూలు చేయడం జరుగుతున్నది. ఈ రోజు బోగస్ కార్డుల పేరుతో వైట్ కార్డులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వరల్డ్ బ్యాంక్ కండిషన్స్‌కు పూర్తిగా లొంగిపోయి, రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టే విధంగా మీరు కండిషన్స్ ఒప్పుకోవడం జరిగింది. ఈ రోజున ఎలక్ట్రిసిటీ బోర్డు రీ-స్ట్రక్చరింగ్ పేరులో, వరల్డ్ బ్యాంక్ డైరక్షన్స్ ప్రకారం దానిని మూడు ముక్కలు చేయడం జరిగింది. దానివల్ల రైతులమీద, ప్రజల మీద భారం పడుతుంది. వరల్డ్ బ్యాంక్ వాళ్ళు మిమ్మల్ని అప్రిసియేట్ చేయవచ్చు. వరల్డ్ బ్యాంక్ అప్రిసియేట్ చేయడం కాదు, ఇక్కడ ఉండే పేద ప్రజలు చేయాలి. డ్రీమ్ క్యాబినెట్‌లో ముఖ్యమంత్రికి స్థానం దొరికి ఉండవచ్చు. ముఖ్యమంత్రిని ఎందుకు పొగొడుతున్నారు? కాంగ్రెస్ పార్టీ కాని, రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాని వరల్డ్ బ్యాంక్ కండిషన్స్‌కు ఒప్పుకోలేదు. అయితే చంద్రబాబునాయుడు వరల్డ్ బ్యాంక్ చెప్పిన కండిషన్స్‌కు లొంగిపోయి, వారు చెప్పినట్లుగా రిఫామ్స్ తెచ్చి, రాష్ట్రాన్ని, ప్రజల్ని తాకట్టు పెడుతున్నందుకే ఈ రోజు వరల్డ్ బ్యాంక్‌తో సంబంధం ఉన్న అమెరికా వంటి దేశాలు పొగడడం జరుగుతున్నది. బెస్ట్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అవార్డు, డ్రీమ్ క్యాబినెట్ ముఖ్యంకాదు. ఇక్కడి పేద ప్రజల్ని ఆదుకోవడం ముఖ్యం అని నేను మనవి చేస్తున్నాను. వరల్డ్ బ్యాంక్ కండిషన్స్‌వల్ల ఏ ఏ వర్గాలు, ఎక్కడెక్కడ, ఎఫెక్టు అవుతాయో మీరు చెప్పాలి. వరల్డ్ బ్యాంక్ పెట్టిన కండిషన్స్ పైన మీరు జరిపిన కరస్పాండెన్స్ ఏమిటి మొదలైన వివరాలు పెట్టాలి. ఆర్.టి.సి. సంస్థను రీ-స్ట్రక్చరింగ్ చేయాలని చెప్పి దానిని ప్రయివేటీకరణ చేయాలని చూస్తున్నారు.

(శ్రీ కరణం రామచంద్రరావు అధ్యక్షస్థానం వహించారు)

ఆ విధంగా లాభాలతో నడుస్తున్న సంస్థలను మూసివేయాలని ఆలోచిస్తున్నారు. కాబట్టి వీటి అన్నిటి గురించి చెపుతూ, మీరు జరిపిన కరస్పాండెన్స్ వివరాలను టేబుల్‌పైన పెట్టాలని నేను మీద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, ఒక కీలకమైన ప్రశ్నమీద మా పార్టీ తరఫున పువ్వాడ నాగేశ్వరరావుగారు అడిగిన దానికి మంత్రిగారు సమాధానం ఇవ్వలేదు. మేము బడ్జెట్ సమావేశాల్లోనూ, ఇటువంటి సందర్భాల్లోనూ మా పార్టీ తరఫున సామాన్యంగా అందరం కూడ చెపుతూనే ఉన్నాం. మన రాష్ట్రంలో ద్రవ్యలోటు తగ్గించుకోవలసిన అవసరం ఉంది. దానికి అభ్యంతరం లేదు. ఎవరూ అడ్డుకోరు. ద్రవ్యలోటు తగ్గించే నిరంతర ప్రయత్నం చేయాల్సి. ఆర్థిక లోటును తగ్గించుకోవడానికి నిరంతర ప్రయత్నం చేయాలి. ఉద్యోగస్తులపై, ఎస్టాబ్లిష్‌మెంట్‌పైన అనవసరమైన దుబారా ఖర్చు తగ్గించుకోవాలి, కట్ చేసుకోవాలి. మీకూ, మాకు అందులో అభ్యంతరం లేదు. అట్లాగే విద్యపైన ఖర్చు పెట్టేది పెంచాలి. చాల తగ్గించారు. చాల పెంచవలసిన అవసరం ఉంది. ఇంకా మనం ప్రైమరీ ఎడ్యుకేషన్‌ను అందరి అందుబాటులోకి తేలేదు. మహిళా విద్య చాల

అభివృద్ధిగా ఉండిన్ని ఓ అండ్ ఎం (ఆపరేషన్ అండ్ మెయిన్ టెనెన్స్) ఖర్చులు తగ్గించు కోవలసిన అవసరం ఉండిన్ని జనరల్‌గా క్యాపిటల్ అవుట్ లే చూస్తే ప్రతి సంవత్సరం, నేను మాట్లాడుతున్నాను, మనమందరం మాట్లాడుకొంటున్నాం, రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ తప్ప క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్ పూర్తిగా తగ్గిపోతున్నది. ప్రాజెక్టులు కట్టుకోవడం, రోడ్లు వేసుకోవడం, పరిశ్రమలు పెట్టుకోవడం ఇవన్నీ అవసరం, అనివార్యం. దానికోసం సర్వసెక్టర్లు ఒడ్డవలసిందే. ఇలాగే మిగతా అప్పులు, వడ్డీలు తగ్గించుకోవడం, అలాగే గవర్నమెంట్ యొక్క గ్యారంటీ శాతాన్ని తొమ్మిదికి తగ్గించుకోవడం కూడ అవసరమే. ఇవన్నీ మీ వరల్డ్ బ్యాంక్ చెప్పినవి కావు. వరల్డ్ బ్యాంక్ ఇప్పుడు వచ్చింది. మన దేశంలో ఉన్న మన అర్థశాస్త్రవేత్తలు, మేధావులు, భారతదేశానికి స్వావలంబన కావాలనే వారు నిరంతరం, ప్రొఫెసర్ కోడ్డె కూడా చెపుతున్నారు. ఇలాంటి పద్ధతుల్లో పోతే నాన ఆర్థిక పరిస్థితి బాగుంటుంది అని. టెన్త్ ఫైనాన్స్ కమీషన్ వాళ్ళు కూడ ఈ కండిషన్స్ అన్నీ పెట్టారు. ఏ రాష్ట్ర ప్రభుత్వం అయినా వాటిని పాటించకపోతే, ఆ రాష్ట్రం అభివృద్ధి చెందదు, అటువంటి రాష్ట్రానికి ఎక్కువ కేటాయింపులు చేయం అని చెప్పి మన స్వతంత్ర భారతదేశంలోని స్వతంత్ర ప్రతిపత్తిగల టెన్త్ ఫైనాన్స్ కమీషన, నైన్త్ కమీషన, ఇప్పుడు వచ్చే 11వ కమీషన్ చెపుతూనే ఉంది ఇలాంటి ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోతే దేశం బాగుపడదని చెపుతూనే ఉన్నారు. మాకు వచ్చిన అభిప్రాయం ఏమిటంటే వరల్డ్ బ్యాంక్ వాళ్ళు సలహా ఇస్తే సంతోషం, ఏషియన్ బ్యాంక్ వాళ్ళ ఇస్తే సంతోషం, కె.ఎఫ్.సి. వంటి ప్రపంచ సంస్థలు, బాగా డబ్బు ఉన్న దేశాలు అప్పులు ఇస్తున్నారు, మనం పుచ్చుకొంటున్నాం. అందులో మాకేమి సైద్ధాంతిక అభిప్రాయ భేదాలు లేవు. అభిప్రాయ భేదమల్లా ఎక్కడ వస్తున్నది అంటే, పర్సెంటేజ్ ఎప్పుడయితే ఫిక్స్ చేశారో – బడ్జెట్ సమావేశాల్లో మీరే చెపుతారు; మార్చిలో మీరే చెపుతారు – ఈ రేషియో ప్రకారం, ఈ పర్సెంటేజ్ ప్రకారం మీకు తగ్గించుకోవడంలో విఫలత చెందినట్లయితే అప్పుడు మీకు ఇచ్చే అప్పు ఆపేస్తారా? ఇక ముందు వచ్చే ఇన్‌స్టాల్‌మెంట్స్ ఆపేస్తారా? ఏ ఒక్క షరతు అయినా ఒప్పుకోకపోతే మన జుట్టు పట్టుకొని, డబ్బులు ఇవ్వమని చెపుతారా? కేంద్రప్రభుత్వం అయితే ఆలోచిస్తాం, చర్చిస్తాం. పార్లమెంట్‌లో చర్చిస్తాం. కాని విదేశీ ప్రభుత్వం, విదేశీ బ్యాంకులు పెట్టిన షరతులకు లోబడకపోతే మీకిచ్చిన అప్పులను వడ్డీతోసహా వసూలు చేసుకొంటాం, వచ్చే ఇన్‌స్టాల్‌మెంట్స్ ఇవ్వమనే పద్ధతిలో షరతులు పెట్టారా? ఆ షరతులను మీరు అంగీకరించారా? అలా అంగీకరిస్తే స్వాతంత్ర్యాన్ని తాకట్టు పెట్టినట్లు కాదా? మా సందేహాలకు, మా విమర్శలకు సమాధానం చెప్పమనండి

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, ప్రశ్న అయినప్పటికీ చర్చలాగానే జరుగుతున్నది. మంచిదే. నేను ఇంతకు ముందు చెప్పాను. గత సమావేశాల్లోనూ, అంతకు ముందు సమావేశాల్లోనూ చెప్పాం. ఎలక్ట్రిసిటీ బోర్డు బిల్ వచ్చినపుడు కూడ చెప్పాం. మా పార్టీ తరఫున గఫూర్‌గారు చెప్పారు. చాల మంది సభ్యులు చెప్పారు. ఎలక్ట్రిసిటీ బోర్డును మూడు ముక్కల్ని చేయడం వరల్డ్ బ్యాంక్ షరతులకు లోబడే అని మేము చెపుతున్నాం. అట్లాగే విద్యాకమిటీలు, ఎంప్లాయిమెంట్ తగ్గించడం, పేరెంట్స్ కమిటీలు, అట్లాగే నీటి వినియోగదారుల సంఘాలు ఇవన్నీ కూడ వరల్డ్ బ్యాంక్ యొక్క షరతులకు లోబడే చేశారు. మీరు చెప్పేటటువంటి ప్రోగ్రామ్స్ అన్నీ కూడ మీ ఆలోచనలు కావు. వరల్డ్ బ్యాంక్ బుర్రలో వచ్చిన ఆలోచనలనే మీరు ప్రోగ్రామ్ రూపంలో చెప్పుకొంటున్నారు. దీనిని

మేము ఇంతకు ముందు చెప్పాం, ఇప్పుడూ చెపుతున్నాం. మేము కోరేదేమిటంటే రాష్ట్ర ప్రభుత్వం ప్రతినిధులు వరల్డ్ బ్యాంక్ అధికారులతో జరపిన చర్చల మినిట్స్‌ను బయట పెట్టండి. మా దగ్గర ఉన్న కాపీలను మేము పెట్టాం. మినిస్టరు బయట పెట్టరనే మా
1.00 దగ్గర వున్న కాపీని పంపాము. అది కాదని అనుకొంటే చెప్పలేము. వరల్డ్
మ. బ్యాంకుతో మీరు కుదుర్చుకొన్న ఒప్పందాలను ఆ మినిట్స్‌ను ఈ రాష్ట్రప్రభుత్వం ఈ శాసనసభ ముందు ఉంచుతుందా లేదా? అది రహస్యమా అని అడుగుతున్నాము. రహస్యం అయితే అదే చెప్పాలి. ట్రాన్స్‌పరెన్సీ అంటూ దాపరికంలేని ప్రభుత్వం అంటున్నారు. ఆ విధంగా వున్నప్పుడు రాష్ట్ర ప్రజలను తాకట్టుపెట్టే ఆ ఒప్పందం శాసనసభ ముందు పెట్టాలని అడుగుతున్నాను. పెట్టము, లేదు అని చెబితే మేము ఏమి చేయదలచుకొంటున్నామో తమకు చెబుతాము. ఆ ఒప్పందాలు శాసనసభముందు పెడతారా లేదా? పెట్టను అంటే నిజంగా తాకట్టు పెట్టడానికి మన రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను వరల్డ్ బ్యాంకులోను, ఇతర ఐ.ఎం.ఎఫ్. వారికి తాకట్టు పెట్టే ఆలోచనలో వున్నారని ప్రజలు గ్రహించవలసి వస్తుంది మీరు పెడతారా లేదా అని అడుగుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:— నేను మొన్న చెప్పాను. As soon as it is finalised and signed formally, I will definitely place it before this August House.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— తాకట్టు పెట్టిన తరువాత పెడతారా? ముందు సభలో పెట్టండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:— జనార్ధన్‌రెడ్డిగారు అడిగారు. రిక్రూట్‌మెంట్‌లు లేవు అని అంటున్నారు. We are only recruiting teachers, we are only recruiting para-medical people and we are not recruiting other people. No Government has recruited close to eighteen thousand teachers. We had done it. పరిశ్రమలను మూసివేస్తున్నారు అన్నారు. మూసివేయడంలేదు. పరిశ్రమలు అభివృద్ధి చెందాలని మన రాష్ట్రంలో ఉద్యోగ అవకాశాలు ప్రొడక్టివిటీ, ఎంప్లాయిమెంట్ పెరగాలని ప్రయత్నం చేస్తున్నాము. తరువాత హాస్పిటల్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ అయ్యాయా అన్నారు. గతంలో అయ్యాయి. ఇప్పుడు కూడా అవుతున్నాయి. బోగస్ కార్డుల పేరుతో అన్ని కార్డులను పీకివేస్తున్నాము అన్నారు. మేము పీకడంలేదు. బోగస్ కార్డులను పీకివేయడానికి ప్రయత్నం చేస్తున్నాము. సబ్సిడీ రైస్ తెలుగుదేశం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. We are committed to subsidised rice scheme and we will continue it. రీ స్ట్రక్చరింగ్ ఒరిస్సా చేసింది. అక్కడ కాంగ్రెస్ గవర్నమెంట్ ఏమన్నా కండిషన్స్ పెట్టారా? రాజస్థాన్‌లో రీ స్ట్రక్చరింగ్ చేశారు. అక్కడ బి.జె.పి. గవర్నమెంట్ ఉంది. వారు కండిషన్స్ పెట్టారా? అభూత కల్పనలు చేయడానికి విశ్వప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ఈ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు మీరు. ఆ టెరమ్స్ అండ్ కండిషన్స్ టేబుల్ మీద పెబతారా లేదా? మీరు ఏ ఎగ్రిమెంట్ అయితే చేసుకొన్నారో దానిని టేబుల్ మీద పెడతారా?

శ్రీ సి.హెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారి దగ్గర రెండుసార్లు లేవదీశాము. మొదట పువ్వాడ నాగేశ్వరరావుగారు అడిగారు. అదే ప్రాసెస్ అంతా వివరంగా అడిగాము. వరల్డ్ బ్యాంకులో ముఖ్యంగా అప్పు తీసుకొనే సందర్భంగా చెప్పినవాటిని అన్నింటినీ పర్సెంటేజీ డిస్కౌంటుతోసహా అమలు చేస్తారు. అమలుపరచడంలో విఫలం అయితే పెనాల్టీ వేస్తాము. ఇచ్చే ఇన్‌స్టాల్‌మెంట్ ఆపివేస్తాము అనే షరతులకు తలవంచి సంతకాలు పెట్టారా? దానికి సమాధానం కావాలి. వాటికి చెప్పండి.

శ్రీ ఎం.ఏ. గఫూర్:- గవర్నమెంట్ కొన్ని విషయాలు చెబుతోంది. మాకు మా వద్ద ఉన్న సమాచారం మేరకు మేము కొన్ని ఛాలెంజ్‌లు చేస్తున్నాము. వరల్డ్ బ్యాంకు తరఫున లింగారు వచ్చి ముఖ్యమంత్రిగారితో సమావేశమయి గౌరవ ముఖ్యమంత్రిగారు వరల్డ్ బ్యాంకు మధ్య ఒప్పందాలు షరతులు ఉభయులు కలసి కొన్ని పేపర్లు రాసుకొన్నారు. దాని ప్రకారం చర్యలు చేపడతామని చెబుతున్నారు. యాక్సిగారు ఎస్.ఎల్. బ్యాంకు సీనియర్ కన్సల్టెంట్ దీనిని మానిటర్ చేస్తున్నారు. చీఫ్ సెక్రటరీ గిరాల్డ్ చేస్తున్నారు. చంద్రబాబు నాయుడుగారితో ఒప్పందం చేసుకొన్న దాన్ని బట్టి అంతా ఇట్లా వచ్చింది అంటున్నారు. ఆ డిపార్ట్‌మెంట్ కరస్పాండెన్స్ ఉందా? గౌరవ ఆర్థిక శాఖమంత్రిగారు సప్లయ్ కార్డులలో బోగస్ రేషన్ కార్డులను తగ్గించడానికి చర్య తీసుకొంటామని చెబుతున్నారు. The World Bank suggested that the coverage of rice scheme should be brought down from 72% to 50%. 55 శాతం నుండి 55 శాతంవరకు అనే షరతులకు మనవాళ్ళు నెగోషియేట్ చేసి వచ్చే ఎలక్షన్‌లో దీనివలన తమకు నష్టం జరుగుతుందని, ఆ ఆలోచనతో మేమిచ్చే కార్డుల సంఖ్య తగ్గిస్తామని ఈ పర్సంటేజి చేస్తామని చెప్పారు. మేము ఏదయితే ఆరోపణ చేస్తున్నామో దానిమీద ఈ రోజు ప్రభుత్వాన్ని సవాలు చేస్తున్నాము. పేదప్రజలకే వ్యతిరేకంగా వ్యవసాయ పంటమీద కరంటు ఛార్జీలు పెంచడానికి అంగీకరించారు. రోగులపై చార్జీలు వేయడానికి యూజర్స్ పేరుతో ఒప్పుకున్నారు. విద్యా కమిటీల పేరుతో ప్రజలమీద భారం వేయడానికి ఒప్పుకున్నారు. అంగన్‌వాడీలను ప్రైవేటైజ్ చేయడానికి ఒప్పుకున్నారు. ఆ మినిట్స్ కాపీ సభలో పెట్టండి. ఆ కరస్పాండెన్స్ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సంబంధించింది. మేము ప్రజలకు జవాబుదారీ వుండాలి వారికి బయట చెప్పాలి. అన్ని విషయాలు తెలుసుకొనే హక్కు మాకుంది. దయచేసి ఆ విషయాలు సభముందు పెట్టండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- ఇవన్నీ అభూత కల్పనలు. ఇప్పుడు హౌస్‌లో చెప్పాము. We will not increase the existing expenditure on subsidised rice and at the existing level we would not go higher. అదే మేము చెప్పాము. వారు ఏమి చెబుతున్నారంటే ఒక పర్సంటేజికి కార్డులను తగ్గించాలని We are against it. How do we do that? దయచేసి అభూతకల్పనలు సృష్టించవద్దు.

(ఇంటరప్షన్)

వారికి ఆన్సర్ వినడం ఇష్టంలేదు అధ్యక్షా, వాటర్ యూజర్స్ అసోసియేషన్‌కు కూడా వరల్డ్ బ్యాంకు కండిషన్ వర్తింపజేస్తున్నామని అన్నారు. ఎడ్యుకేషన్ కమిటీలు కూడా

వరల్డ్ బ్యాంకు కన్సిడరేషన్‌లో వున్నాయని వారు అంటే ఏమనమంటారు అధ్యక్షా.

1.10 మ.

(తీవ్ర అంతరాయం)

సర్, ఇది న్యాయం కాదు, ఐ ప్రొటెస్ట్. నాకు సమాధానం ఇవ్వడానికి కూడా మీరు అవకాశం ఇవ్వడంలేదు, ఐ ప్రొటెస్ట్.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను వరల్డ్ బ్యాంక్ దగ్గర తాకట్టు పెడుతుంటే, ఇంకేం ప్రొటెస్ట్?

(ప్రతిపక్ష సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ పి. రామయ్య:- సర్, ఇది ఎక్కడో ఒక చోట ఆగాలి. దయచేసి తమరు వినాలి. స్పీకర్ సర్, మేము చాలా ఆందోళన చెందుతున్నాము, రాష్ట్ర ప్రజలు కూడా చాలా ఆందోళన చెందుతున్నారు ఆ మినిట్స్ మీద. మాది అభూత కల్పనని మంత్రిగారు అంటున్నారు. ఎవరిది అభూత కల్పనో తేలాలంటే ఆ ఒప్పందాల మినిట్స్‌ను శాసనసభ ముందు పెట్టమని మేము అడుగుతున్నాం. దానికి వారు అంగీకరించడంలేదు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- నేను ఎన్నిసార్లు చెప్పాలి? As soon as it is signed, I will put it అని ఎన్నిసార్లు చెప్పాలి? ఏ భాషలో చెప్పాలి?

శ్రీ పి. రామయ్య:- అంటే దీని అర్థం, వారు ఇంతగా చెబుతున్నారంటే, మన రాష్ట్ర ప్రయోజనాలను వరల్డ్ బ్యాంకు దగ్గర తాకట్టు పెట్టడానికే సిద్ధంగా వున్నారు. లేకపోతే సభముందు పెట్టేవారే. వారు నిగూఢంగా, రహస్యంగా వారు చేసుకున్న ఒప్పందాన్ని సభ ముందు పెట్టడానికి నిరాకరిస్తున్నారు. దానికి నిరసనగా మేము సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఎం. సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సర్, ఆర్థిక శాఖామంత్రి గారిని రాష్ట్ర ప్రభుత్వం వరల్డ్ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందం తాలూకు మినిట్స్‌ను సభలో పెట్టమని ప్రతిపక్ష సభ్యులందరూ అడిగారు. అయితే వరల్డ్ బ్యాంకు నుండి లోన్ తీసుకోవడం కొత్తేమీ కాదు. గతంలో కాంగ్రెసు ప్రభుత్వం వున్నప్పుడు కూడా తీసుకోవడం జరిగింది. కాని పేద ప్రజానీకాన్ని తాకట్టుపెట్టే నిర్ణయాలను ఎప్పుడూ తీసుకోలేదు. ఈ చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో వుండే రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రాన్ని, ఆంధ్ర రాష్ట్ర ప్రజలను, వారి ప్రయోజనాలను తాకట్టు పెట్టడం జరిగింది. కిలో బియ్యం రూ.2.00లకు ఇస్తామని చెప్పి దానిని రూ. 3.50 లకు పెంచడం జరిగింది. వైట్ రేషన్ కార్డులను తగ్గించాలని ప్రయత్నిస్తున్నారు. ఉద్యోగస్థుల జీతభత్యాలను, వారి సంఖ్యను తగ్గించాలని ప్రయత్నిస్తున్నారు. రైతులకు ఇచ్చే పవర్ సబ్సిడీ విషయంలో ఎలక్షన్లకు ముందు ఒకమాట చెప్పి తరువాత దానిని తగ్గించడం జరిగింది. వరల్డ్ బ్యాంక్ ఇన్‌స్ట్రక్షన్స్

ప్రకారం ఎలక్ట్రిసిటీ బోర్డును 3 ముక్కలు చేయడం జరిగింది. వేరే గవర్నమెంట్స్లు చేసాయంటే, అక్కడ ప్రతిపక్షం అడగలేదు. కాని మేము ఇక్కడ నిలదీస్తున్నాము. మీరు చేసే తప్పులను గురించి మిమ్మల్ని నిలదీస్తున్నాము. రీస్ట్రక్చరింగ్‌వల్ల కూడా రైతులమీద భారం పడుతుంది.

ప్రభుత్వ ఆసుపత్రులకు దరిద్రులు, ఆర్థికంగా వెనుకబడిన వారు, నిరుపేద కార్మికులు వెళతారు. వారికి కూడా ఛార్జీలను పెడుతున్నారంటే ఎంత సిగ్గుచేటైన విషయమో అర్థం చేసుకోవాలి. కర్మాగారాలను మూసేసి కార్మికులను రోడ్డున పడేస్తే, వారు ఆకలి చావులకు గురవుతున్నారు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. మీరు చేసుకున్న ఒప్పందాన్ని సభ ముందర పెట్టమని మేము పదేపదే అడిగినా వారు పెట్టడంలేదు. సంతకాలు పెట్టిన తరువాత పెడతానని అంటున్నారు. మా తలలు నరకబడిన తరువాత పెడతా నంటే అది ఎంత వెర్రితనమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వరల్డ్ బ్యాంకు ఒప్పందం మా ముందు పెట్టని దానికి నిరసనగా మేము సభనుండి వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెసు పార్టీ సభ్యులు సభ నుండా వాకౌట్ చేసారు)

శ్రీ పి. నాగేశ్వరరావు:— సర్, మేము పెద్ద పెద్ద ఆరోపణలు చేయడం లేదు. మేము ఈ గవర్నమెంట్ నుంచి క్లారిఫికేషన్లను అడిగాము. ఇవి ప్రీ కండిషన్సా? ఈ కండిషన్లను నిర్వర్తించకపోతే వరల్డ్ బ్యాంకు నుంచి వచ్చే ఎయిడ్ ఆగిపోతుందా? దయచేసి ఆ మినిట్స్‌ను బయట పెట్టమని అడిగాము. ఈ గవర్నమెంట్ ట్రాన్స్పరెంట్ గవర్నమెంట్ అని చెబుతూనే మరొక వైపున ట్రాన్స్‌పరెన్సీ లేకుండా చేసారు. ఆ డాక్యుమెంట్లను ముందర పెట్టడంలో విఫలం అయ్యారు. దానికి నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. సభ్యులు సభ నుండి వాకౌట్ చేసారు)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:— సర్, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, ప్రజలను బాగు చేయాలన్నా మనం ప్రపంచ బ్యాంకునుంచి లోన్ తీసుకురావడం అనే ఆనవాయితీ మనకు వుంది. అందులో మేము తప్పు పట్టడంలేదు. కొన్ని చిన్న చిన్న తప్పులు దొర్లుతున్నాయి. మీరు చేస్తున్న పనులవల్ల మాకు అనుమానం కలుగుతోంది. గ్రామ పంచాయతీల విషయానికి వచ్చినపుడు పంచాయతీరాజ్ శాఖామంత్రి మంత్రిగారు కొన్ని ఐటమ్స్‌మీద పన్నులు పెంచుకోమని సర్పంచులకు ఆర్డర్లు ఇస్యూ చేసారు. గౌరవ ముఖ్యమంత్రిగారు వెంటనే దానిని విత్‌డ్రా చేసుకోమని అన్నారు, విత్‌డ్రా చేసుకున్నారు. విద్యా కమిటీలను ఏర్పాటు చేసుకోమని, పాఠశాలలను ఏర్పాటు చేసుకోమని చెబుతున్నాము. డబ్బులు వసూలు చేసుకుని జనరల్ హాస్పిటల్స్‌ను రన్ చేసుకోమని చెబుతున్నారు.

వరల్డ్ బ్యాంకు పెట్టిన కొన్ని కండిషన్ల ప్రకారం సామాన్య ప్రజలను బ్రతక నివ్వకుండా మీరు పన్నులను వేస్తున్నారు. మీకు వారితో ఒక ఒప్పందం కుదిరినట్లుగా అనుమానం వుంది. మీరు ఆ మినిట్స్‌ను బయటపెడితే మాకు ఇంత బాధ వుండేది కాదు, ప్రతిపక్ష పార్టీలవారు వాకౌట్ చేసే పరిస్థితి వుండేది కాదు. మీరు దేశ సమగ్రత గురించి పాటు పడుతున్నామని చెబుతున్నారు. మంచిదే, పాటు పడండి. మేము వ్యతిరేకించే పరిస్థితి

ఏమీ లేదు. కాని సామాన్య ప్రజల విషయంలో మాత్రం ఎట్టి పరిస్థితులలోనూ ఇటువంటి సబ్సిడీలను తగ్గించకూడదు. వీటిని తగ్గించకుండా సామాన్య ప్రజలకు అందుబాటులో వుంటే, ప్రభుత్వం చౌకగా అందించే ప్రభుత్వం అని పేరు మీకు రావాలంటే, మినిట్స్‌ను ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యత మీ మీద ఉంది. అలా తెలియజేస్తారని ఆశిస్తూ, నేను దీనికి నిరసనగా, వ్యతిరేకతా తెలియజేయకుండా కూర్చుంటున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have to set the records straight. లేకపోతే మనకు ప్రాబ్లమ్ వస్తుంది.

(Interruptions from Sri M.B. Chowhan)

I am willing to answer your question. ఈ హౌజ్ సమ్మన్ అవగానే, ప్రభుత్వం తరఫున 7 అంశాలపై చర్చ రావాలని మేము గవర్నమెంట్ తరఫున పట్టు పట్టాము. అవి ఏమిటంటే, floods, cyclones, price rise, land purchase scheme, power tool kits, irrigation works, tender procedures and economic restructuring. బి.ఎ.సి.లో we agree with all this అని గౌరవ సభ్యులు చెప్పడంతో మేము ఆనందించాము. కాని దురదృష్ట వశాత్తు, ఇక్కడ సిట్యువేషన్ ఎట్లా తీసుకొచ్చారంటే ఇన్సూరెన్స్ డిస్కస్ చేయడానికి మాలాంటి మనుషులకు ప్రాణాలు పోయే విధంగా వుంది. దేముడు కొంచం ఆరోగ్యం ఇచ్చాడు. లేకపోతే హార్ట్ అటాక్‌తో హాస్పిటల్‌లో వుండేవాడిని. నా పరిస్థితిని అలా తయారు చేసారు. I have not missed the words at all. అభూత కల్పన వద్దని చెప్పాను. అంత వరకే చెప్పాను. క్లారిటీస్ ఇచ్చాను. కండిషనాలిటీస్‌ను పర్టిక్యులర్‌గానే చెప్పాను. చెప్పిన తరువాత అదృష్టంవల్ల ఎటిలీస్ట్ రాజేశ్వరరావుగారు ఒక విషయం చెప్పారు. He agrees that conditionalities are financial disciplines. అని ఆయన చెప్పారు. వారు కూడా డిమాండ్ చేస్తున్నారు, ఫినాన్షియల్ డిసిప్లిన్ రాష్ట్రంలో వుండాలని. వారందరూ డిమాండ్ చేసారు, నేను కూడా విన్నాను. Even the Government of India has agreed to those states which goes into economic restructuring. They are willing to counter-part fundings. రవీంద్రారెడ్డిగారు అడిగారు. కౌంటర్‌పార్ట్ ఫండ్ ఇవ్వాలని అన్నారు.
1.20 ఈజ్ ఇట్ ఎ గ్రాంట్, ఎస్, దటీజ్ ఎ గ్రాంట్ ఫ్రమ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా.
మ. అంతేకాదు All external aid comes through Government of India. Andhra Pradesh is part of India whether it is ruled by Communist or by Congress or by Telugu Desam. The Government of India gives us aid on 70:30 basis i.e., 70% as loan and 30% as grant. We pay back to the Government of India. మనం వేరే దేశంలో లేము. మనం, భారతదేశంలో ఒక భాగం. We have to accept the financial discipline, otherwise there is no meaning. అయితే పెళ్లి అయ్యే రోజే డైవర్స్ అవుతుందా? అలా మాట్లాడితే ఎలా? వాటర్ యూజర్స్ అసోసియేషన్

వారు ఫెయిల్ అవుతారు కాబట్టి ఈ చర్యలు తీసుకోవాలని ఎవరు అనుకుంటారు? We want to succeed. We want ground-level participation. We want our family-value structure to be developed. విలేజ్ ఎడ్యుకేషన్ కమిటీలు పెట్టాము. అవి కూడా వరల్డ్ బ్యాంక్‌పైన తోసేస్తే......

(అంతరాయం)

They are bankers. They insist on finanical discipline. For those States which are going for economic re-structuring, they will fund. We want financial discipline. We don't want Andhra Pradesh to be deteriorated financially and economically. We want it to be growth-oriented. We want to have better infrastructure. We want the infrastructure in such a way that it will generate employment. To eradicate poverty we want to impart education, that too, primary education. There is no country in the world that has prospered without education. Unfortunately even five decades lapsed after Independence, our educational levels are dismally low. If we want to improve the economic standards of the poorer sections, education is must and we will insist on that. At the same time, it is the poor man who is affected by not having primary health. ఇప్పుడు ఎం.ఎల్.ఏ. అయితే డాక్టర్లే వస్తారు. అదే పాపం పేదవారికి అలా వచ్చేవారు ఎవరున్నారు? వారికోసం అయినా ఖచ్చితంగా చేయాలి.Primary Health has to be improved. The Government is committed to improve the primary health. Coming to the nutrition, it affects poorer sections of the society. Naturally, we have to increase their level of nutrition and there is a Centrally Sponsored Scheme for that. We need infrastructure. We need road. We need irrigation. We have to address ourselves to these problems. This will generate employment. We are not allowing public sector to grow into a shite elephant for ever. It is not I or you paying them from our personal funds. They are being paid from tax-payers' budget. We should make them productive. నమస్కారం సార్, వారిని గౌరవిస్తాము. ఐ.డి. యాక్ట్‌లో మంచి డీల్ రాదు కాబట్టి వి.ఆర్.ఎస్.కి ఇచ్చి మానవతాదృష్టితో కాపాడాలి..... అందుకోసమే రూ. 104 కోట్లు... We don't want continuous drain on the Exchequer. We believe in economic re-structuring. We will have economic restructuring. ఈ అభూత కల్పనలను ఖండిస్తూ..

Please don't believe it అని తమరి ద్వారా గౌరవసభ్యులకు, ప్రజలకు తెలియ చేస్తున్నాను. If they have any doubts, I am willing to clear them. In the beginning itself today I told the same. I submit to this August House that it is a vast subject to have come in Question Hour. తమరు అడ్మిట్ చేశారు, చూశారు. The House is entitled for information. The people of Andhra Pradesh is entitled for information and it is our duty to provide information. This has started with the White Paper. That we have put in the House. We have developed our own programme, and that programme has come in for implementation. The results are encouraging and we intend to keep it up. Thank you.

Chairman:- Short Notice Question to be answered is postponed.

The Starred-questions posted today i.e., L.A.Q.Nos. 6095, 4217, 7326 and 7300 are deemed to have been answered.

### గిరిజన ప్రాంతాలలో జూనియర్ కళాశాలలను మంజూరు చేయుట

*6095- సర్వశ్రీ కె. చిట్టినాయుడు, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, ఎస్. జయ రాజు (నాగూర్):- ఉన్నత విద్యా శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1995-96లో, పదకొండు ప్రభుత్వ జూనియర్ కళాశాలల స్థాపనకు ప్రభుత్వం మంజూరు విచ్చినదా; వాటిలో ఒక దానిని గిరజన ప్రాంతంలో, విశాఖపట్నం జిల్లాలోని పాడేరువద్ద స్థాపించవలసి యున్నదా;

(ఆ) అయినచో, ఇంతవరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఒక్క దానిని కూడా స్థాపించ కుండుటకుగల కారణాలెవ్వి; ఆ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను కనీసం 1997-98 విద్యా సంవత్సరంలోనైనా స్థాపించెదరా?

ఉన్నత విద్యా శాఖామంత్రి (శ్రీమతి కె. ప్రతిభా భారతి):- (అ), (ఆ) లేదండీ, అయితే, 1975-76 విద్యా సంవత్సరంలో పాడేరువద్ద ప్రభుత్వ జూనియర్ కళాశాల స్థాపనకు అనుమతిస్తూ, 28-6-1975 తేదీగల విద్యాశాఖ ఎంఎస్.నెం. 776 జి.ఓ.లు ఉత్తరువులను జారీ చేయడమయింది. 1996-97 సంవత్సరంలో రాష్ట్రంలో పదకొండు (11) ప్రభుత్వ జూనియరు కళాశాలలు స్థాపనకు అనుమతి ఇవ్వడం జరిగింది. పాడేరులోని ప్రభుత్వ జూనియరు కళాశాల వాటిలో ఒకటికాదు. ఆ 11 కళాశాలలకు గాను,

4 కళాశాలలు (1) వరంగల్లు జిల్లా కేశవపురం, (2) వరంగల్లు జిల్లా నర్సంపేట, (3) కరీంనగర్ జిల్లా కోడిమ్యాల్, (4) ఖమ్మం జిల్లా కూనవరంలలో 1996-97 నుండి పని చేస్తున్నాయి. మిగిలిన 7 కళాశాలలు (1) విశాఖపట్నం జిల్లా నర్సీపట్నం, (2) నల్గొండ జిల్లా భువనగిరి, (3) వరంగల్లు జిల్లా మరిపెడ (4) మెదక్ జిల్లా తూప్రాన్ (5) చిత్తూరు జిల్లా పుంగనూరు (6) శ్రీకాకుళం జిల్లా పాల్కొండ (7) పశ్చిమ గోదావరి జిల్లా ఎలమంచిలిలలో సంబంధిత కళాశాల అభివృద్ధి కమిటీలు కార్పస్ ఫండ్ చెల్లించనందున 1996-97 సంవత్సరంలో ప్రారంభించ లేకపోవడం జరిగింది.

కార్పస్ ఫండ్ చెల్లించిన మీదట 1997-98 సంవత్సరంలో ఈ జూనియర్ కళాశాలలు పని చేయడం ప్రారంభించాయి.

## బోధన ఆసుపత్రుల మెరుగుదల

2—

*4217— సర్వశ్రీ పి. జనార్ధన్‌రెడ్డి, ఎం. కోదండరెడ్డి, డి.ఎల్. రవీంద్రారెడ్డి, జె.సి. దివాకరరెడ్డి, ఎన్. వరదరాజులురెడ్డి (ప్రొద్దుటూరు), డి. నాగేందర్:— వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆయుర్వేద, యునాని, హోమియో బోధనా ఆసుపత్రి ఎక్కొక్క దాని మెరుగుదలకోసం రూ. 50 లక్షల మొత్తాన్ని విడుదల చేయడం జరిగినదా;

(ఆ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

వైద్య, ఆరోగ్య శాఖామంత్రి (డా. ఎన్. జనార్ధన్‌రెడ్డి):— (అ) లేదండి.

(ఆ) అలోపతి ఆసుపత్రులను మెరుగుపరచడానికి, మౌలిక సదుపాయాల మరమ్మత్తులకు, అంతేకాక ఇతర స్వల్ప అవసరాల నిమిత్తం ఒక్కొక్క జిల్లాకు రూ.50.00 లక్షల చొప్పున మొత్తాన్ని విడుదల చేస్తూ 17.9.1996 తేదీగల వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ (ఎం) శాఖ ఎం.ఎస్.నెం. 363 జి.ఓ.లో ఉత్తరువులు జారీ చేయడం జరిగింది.

## పాలను నిల్వ చేయుటకు రసాయనాలను కలుపుట

4—

*7326— సర్వశ్రీ పి. వాగేశ్వరరావు, సిహెచ్. రాజేశ్వరరావు, కె. సుబ్బరాజు, ఎం. ఆంజనేయులు, వంకా సత్యనారాయణ, సిహెచ్. విఠల్‌రెడ్డి:— ఆరోగ్య, వైద్య శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పాలు ఎక్కువ కాలం నిల్వ వుండేటట్లు చేయుటకు జంటనగరాలలోని అమ్మకం దార్లు సరఫరా చేసే పాలలో కలుపుతున్న రసాయనాల కారణంగా ప్రజల ప్రాణాలకు ముఖ్యంగా పిల్లల ప్రాణాలకు ముప్పు కలుగుతున్న విషయం వాస్తవమేనా;

(అ) పాలలో సింథటిక్స్‌ను ఎక్కువగా కలుపుతున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో ఈ విషయమై ప్రభుత్వం తీసుకున్న చర్యఏమి?.

డా. యన్. జనార్ధన్‌రెడ్డి:- (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

### అప్పర్ ధూల్‌పేటలోని పి.హెచ్.సి. స్థాయి పెంపుదల

9—

*7300-(ఐ)- సర్వశ్రీ బద్దం బాల్‌రెడ్డి, పి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కార్వాన్ నియోజకవర్గంలోని అప్పర్ ధూల్‌పేట్‌లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ హామీని నెరవేర్చుటకు ప్రభుత్వం తీసుకున్న చర్యలెవ్వి;

(ఇ) ఆ ఆసుపత్రి నిర్మాణం పని ఎప్పటికి పూర్తి కాగలదు;

(ఈ) కూకట్‌పల్లిలోగల కుష్ఠు కేంద్రాన్ని తరలించాలను ప్రతిపాదన ఏదైనా కలదా?

డా. యన్. జనార్ధన్‌రెడ్డి:- (అ) లేదండి. కార్వాన్ నియోజకవర్గంలోని అప్పర్ ధూల్‌పేటవద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలేదు.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఇ) ఈ ప్రశ్నకు తావులేదు.

(ఈ) ధూల్‌పేటవద్ద ప్రభుత్వ లెప్రసీ సంట్రోల్ క్యాంప్ లేదు.

### ప్రకటనలు

### 1. నక్షత్రపు గుర్తుగల నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు వాటి సమాధానములు (జాబితాలో చేర్చబడనివి) సభాసమక్షంలో ఉంచుట గురించి.

**Chairman:-** I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of rocedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly answers

to 52 Starred Questions, 17 un-starred Questions not included in the lists till 27-11-1998 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

2. 74 మరియు 304 నియమముల క్రింద ప్రస్తావించబడిన అంశములు (అజెండాలో చేర్చబడనివి) సమాధానములు నేరుగా సభ్యులకు పంపించుట గురించి

Chairman:- I am also to announce to the House that such of the admitted Short Notice Questions which have not been taken up for answer will be treated as Ordinary Starred Questions. The Ministers concerned will be requested to furnish replies direct to the Members in respect of notices under Rule 74 and 304 which were admitted and sent to them earlier and not included in the Agenda.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్. అధ్యక్షా, ఈ రోజు అనధికార తీర్మానంరోజు. 11 గంటల నుండి ఉండాలి. ఒకటిన్నర అయిందా? అనధికార తీర్మానం మీద మాట్లాడడానికి ఒక గంట ఇచ్చిన తరువాత మిగతాది ఏమయినా మాట్లాడించండి. మాట్లాడాలి. పోయిన వారం అలాగే చేశారు. ఈ వారం కూడా వ్వకపోతే ఇది అన్యాయం.

ఛైర్మన్:- జీరో అవర్ తరువాత తీసుకుంటాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఈనాడు ఈ సభ ఇప్పటి బిజినెస్‌తో క్లోజ్ అయ్యే పరిస్థితి ఉంది కాబట్టి చాలా విషయాలు ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలి. అందరికి జీరో అవర్ అలా చేయాలని కోరుతున్నాను. జీరో అవర్ తరువాత సాయంత్రం 5 గంటలవరకు అయినా మిగతా విషయాలు చర్చించుకోవచ్చును. కాబట్టి ముందుగా జీరో అవర్ ప్రారంభించాలని కోరుతున్నాను.

## జీరో అవర్

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇది ఆల్విన్ వాచ్ ఫ్యాక్టరీకి సంబంధించిన అంశం. ఈ ఫ్యాక్టరీ 1979లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పటిది. అనంతపురం జిల్లా వెనకబడిన ప్రాంతం అని అక్కడ ఈ వాచ్‌లకు సంబంధించి బెల్ట్స్, క్యాబిన్ తయారు చేయడానికి ఒక ఫ్యాక్టరీ పెట్టడం జరిగింది. అప్పుడు 139 మంది పనివారు ఉండగా అందులో 90 మహిళలు ఉండినారు. 1979లో పని ప్రారంభించినారు. వీరంతా బెంగళూరు హెచ్.ఎం.టి.కి జాబ్‌వర్క్ క్రింద పనిచేసేవారు. అటువంటిదే పటాన్‌చెరువులో శ్రీమతి ఇందిరా గాంధీగారు 1981లో మెదక్ నుండి ఎన్నికయి ప్రధానమంత్రి అయినప్పుడు అక్కడ వాచ్ ఫ్యాక్టరీని తీసుకు వచ్చారు. షుమారు 2,001 మంది కార్మికులు ఆ కర్మాగారంలో పని చేస్తున్నారు. అందులో 50 శాతం అంటే 1,000 మంది మహిళలు ఉన్నారు. ఈ

1·30 మ· ఫ్యాక్టరీని అభివృద్ధి పంచాలన్న ఉద్దేశ్యంతో జపాన్ నుండి అత్యాధునికమైన యంత్రసామాగ్రిని నెలకొల్పి, అధికారులకు ట్రియినింగ్ ఇప్పించడం జరిగింది· ఈ ఫ్యాక్టరీ అభివృద్ధికి ప్రభుత్వం గతంలో ఎంతో కృషిచేసింది· 1989వ సంవత్సరం నుండి కార్మికులతో ఎటువంటి అగ్రిమెంట్ చేసుకోవడంలేదు· వీరికి బోనస్ ఇవ్వడంలేదు· గత నాలుగు సంవత్సరాల నుండి ముఖ్యంగా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఈ ఫ్యాక్టరీపై శ్రద్ధ కనబరచడంలేదు· వారికి సరైన వర్కింగ్ క్యాపిటల్ ఇవ్వడంలేదు· ఈ ప్రభుత్వం మహిళలకు 33 1/3 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో కల్పిస్తుందనే, ఎప్పుడూ చెపుతుంది· కానీ ఈ ఫ్యాక్టరీలో మూడు వంతుల మంది మహిళలే పనిచేస్తున్నారు· మరి వీరి విషయం ప్రభుత్వానికి పట్టదా అని ప్రశ్నిస్తున్నాను· వీరికి బోనస్ ఇవ్వడంలేదు· గత మూడు మాసాలుగా జీతాలు ఇవ్వడం లేదు· రెగ్యులర్‌గా జీతాలు వస్తుంటేనే సరిపోని ఈ రోజుల్లో అసలు జీతాలు లేక వారు ఎలా బ్రతుకగల్గుతారని అడుగుతున్నాను· ఈ ఫ్యాక్టరీలో 10 సంవత్సరాల లోపు సర్వీసు ఉన్న వారికి 30 వేల రూపాయలు ఇచ్చి పంపేస్తామని అంటున్నారు· 10 సంవత్సరాల సర్వీసు లోపు ఉన్న వారు దాదాపు ఆరువందల మంది ఉన్నారు· 9 సంవత్సరాల సర్వీసు ఉన్న వారు దాదాపు 500 మంది ఉన్నారు· నేను మనవి చేసేదేమంటే వి·ఆర్·ఎస్· తీసుకొన్న వారికి వారి వారి అర్హతలను బట్టి కోఆపరేటివ్ సొసైటీల్లోగానీ, మార్కెటింగ్ శాఖలో కానీ, పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో కానీ ఉద్యోగాలు ఇవ్వండి· మీరేమో ఇవ్వమని అంటున్నారు· ఆ విధంగా కండీషన్స్ పెడుతున్నారు· 9 సంవత్సరాలు పనిచేసిన కార్మికులు చాలామంది ఉన్నారు· మరి వీరివిషయం ఏమిచేస్తారు? 15 సంవత్సరాల సర్వీసుచేసిన వారు దాదాపు 15 వందల మంది, ఉన్నారు· రేపు వీరు వి·ఆర్·ఎస్· తీసుకొన్న పిదప వీరి భవిష్యత్తు ఏమిటని ప్రశ్నిస్తున్నాను· ఈ ఫ్యాక్టరీలో మూడొంతుల మంది మహిళలు పనిచేస్తూ, వారి వారి తల్లిదండ్రులను, కుటుంబాన్ని పోషించుకొంటున్నారు· వీరి పరిస్థితి ఆలోచించాలని కోరుతున్నాను· నేడు వి·ఆర్·ఎస్· తీసుకొన్నా వారికి దాదాపు ఇంకా 20 సంవత్సరాల సర్వీసు ఉంటుంది·

(అంతరాయం)

రేపు ఎలక్షన్స్ వచ్చినప్పుడు ఈ విషయాలన్నీ కనిపిస్తాయి· మీ సిస్టర్స్ కానీ, బ్రదర్స్ గానీ ఇందులో పనిచేస్తుంటే మీకు తెలిసొచ్చేది· ఈ రోజు ఎంతో మంది నిరుద్యోగులై పోతున్నారు· ఆకలి చావులకు గురౌతున్నారు· మూడు మాసాల నుండి పనిచేయించుకొని వారికి జీతాలు ఇవ్వడంలేదు· వీరి వి·ఆర్·ఎస్· తీసుకొన్న తరువాత వీరికి 60, 70 వేల రూపాయలు మాత్రమే వస్తాయి· అవేమి సరిపోతాయి? నేను ముఖ్యమంత్రిగారికి ఈ విషయమై ఒక మెమోరాండం కూడా సబ్మిట్ చేయడం జరిగింది·

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– జనార్ధన్‌రెడ్డి గారు అసలు విషయమేమిటి? చెప్పండి· ఇది జీరో అవర్·

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— అధ్యక్షా, ఇక్కడ కొంతమంది పన్నమ్మగాలను తింటున్నారు. వారిగురించి మాట్లాడుతున్నాను. ఆ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులు చాలా బాధ పడుతున్నారు. దీంట్లో పని చేస్తున్న వారికి ఇంకా 20, 30 సంవత్సరాల సర్వీసు ఉంది. వీరికి పబ్లిక్ అండర్‌టేకింగ్స్‌లో ఉద్యోగాలు ఇవ్వాలని కోరుతున్నాను. వి.ఆర్.ఎస్. క్రింద వీరికి ఒక లక్ష రూపాయల కంటే ఎక్కువరాదు. వీరికి అదనంగా మరో లక్ష రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నేను ముఖ్యమంత్రిగార్కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఆల్విన్ ఆటో డివిజన్‌లో పనిచేసే కార్మికులకు ఎక్కువ సర్వీసు ఉంది. కాబట్టి వారికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వమన్నారు. వీరికి సర్వీసు తక్కువగా ఉన్న దృష్ట్యా వీరికి ఎక్కువ అమౌంటు ఇవ్వండి. ఈ ఫ్యాక్టరీ భవిష్యత్తు ఏమిటి? మీరు ఈ ఫ్యాక్టరీని నడుపుదామని అనుకొంటున్నారా? లేదా? హై టెక్ సిటీకి బేగంపేట విమానాశ్రయం నుండి రోడ్డు వేయడానికి 35 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. 35 కోట్ల రూపాయలు ఎల్.అండ్ టి. వారికి ఇస్తున్నారు. ఆ విధంగానే ఈ కార్మికుల నిమిత్తం 20 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే వీరి కుటుంబాలు బ్రతుకుతాయి. వీరి మీద ఆధారపడ్డ వారు బ్రతుకుతారని తెలియ జేస్తున్నాను. కార్మికులకు జీతాలు వెంటనే చెల్లించాలని మంత్రిగార్కి విజ్ఞప్తి చేస్తున్నాను. అలాగే ప్రతి కార్మికుడికి లక్ష రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కోరుతున్నాను. ఈ ఫ్యాక్టరీని ఎఫెక్టివ్‌గా రన్ చేయించడానికి తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ వి. చంద్రశేఖర్:— అధ్యక్షా, జనార్ధన్‌రెడ్డిగారు చెప్పిన విషయాలను నోట్ చేసుకొన్నాను. ఈ సమస్యలన్నీ ముఖ్యమంత్రిగార్కి చెప్పారు. వారు, యూనియన్ నాయకులు నా దగ్గరకు వచ్చి మాట్లాడారు. అక్కడ వి.ఆర్.ఎస్. యింప్లిమెంటయ్యింది. సగం మందికిప్పుడా అప్ళయి చేసుకొన్నారు. ఎం.డి. అన్ని చర్యలు తీసుకొంటారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— కార్మికులకు జీతాలు ఎప్పుడిస్తారో చెప్పమనండి. మంత్రి గారివద్ద ఈ సమాధానంకూడా లేకపోతే ఎట్లా?

(అంతరాయం)

ఛైర్మన్:— ఇది జీరో అవర్. మీరు కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— జీతాలు ఇవ్వమని కోరితే ఆ విషయంపై మాట్లాడకుండా కూర్చొని ఉంటే ఎట్లా?

శ్రీ వి. చంద్రశేఖర్:— అక్కడ ఎం.డి.గారు ఉన్నారు. వారు అన్ని చర్యలు తీసుకొంటారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— ఫ్యాక్టరీని ఎఫెక్టివ్‌గా రన్ చేస్తారా? లేదా?

శ్రీ వి. చంద్రశేఖర్:— అధ్యక్షా, గతంలో అన్నీ విపులంగా చర్చించడం జరిగింది. 15 రోజుల క్రితమే చర్చలు జరిగాయి. జనార్ధన్‌రెడ్డిగార్కి అన్ని విషయాలు తెలుసు. వీరు కార్మికులకు లేనిపోని ఆశలు కల్పిస్తున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— మీరు జీతాలు ఇవ్వడంలేదు. ఇది ప్రభుత్వానికి సిగ్గుచేటైన విషయం. మూడు మాసాల నుండి జీతాలు ఇవ్వడంలేదు. ఇచ్చే ఆలోచన ప్రభుత్వానికి ఉందా?

(అంతరాయం)

1.40 మ. శ్రీ పి. చంద్రశేఖర్:— అధ్యక్షా, దీని గురించి విపులంగా తెలుపడం జరిగింది. 15 రోజుల క్రితం వాళ్ళందరితో చర్చలు చేయడం జరిగింది. ఇప్పుడు యిక్కడ వేళ్ళు యిన్ని చెపుతున్నారు గానీ, ఈ నాయకులే కార్మికులకు చేసినోని ఆశలు కల్పించి వారు కష్టపడి సంపాదించిన దానిలో నుంచి ఏదో చేస్తామని, రెండు రూపాయలు, మూడు రూపాయలు చొప్పున నెలకు చందాలు వసూలు చేసుకుని కార్చుకొనుక్కొన్నారు. ఇప్పుడు యిక్కడ గొడవలు సృష్టిస్తున్నారు. గతంలో ఈ ఫ్యాక్టరీలో రిఫ్రిజిరేటర్స్ తయారు చేసే వాళ్ళు. దానిని ఓల్టాస్‌కు అమ్మింది వీరే. ఈ కాంగ్రెసు నాయకులే. ఆనాడు ఈ ఫ్యాక్టరీ నాశనం అవడానికి కారణం వీరే. ఇప్పుడు ఈ విధంగా ఇక్కడ అడుగుతున్నారు. మొత్తం చేసింది అంతా చేసి అది పూర్తిగా చెడిపోయిన తరువాత యిలా యిక్కడ గొడవలు చేస్తున్నారు.

(అంతరాయం)

వారికి జీతాలు ఆగస్టు వరకు యివ్వడం జరిగింది. ఇంకా యివ్వాలంటే ఎం.డి.గారు వున్నారు, వారు పరిశీలన చేస్తామన్నారు. మేము జీతాలు యివ్వవద్దని అనడంలేదు.

(అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:— నాకు మైకు యివ్వండి. నాపైన పర్సనల్ చార్జ్ పెట్టారు. నేను మాట్లాడాలి.

(అంతరాయం)

అధ్యక్షా, నేను ఆల్విన్ కార్మికుల గురించి మాట్లాడాను. వాచ్ ఫ్యాక్టరీ కార్మికుల యొక్క సమస్యల గూర్చి అడగడం జరిగింది. దానికి ఆయన నేను రెండు రూపాయలు చందాలు వసూలు చేశాము అంటున్నారు. మీరు దీనిపై హౌస్ కమిటీ వేయండి. ఎక్కడ, ఎలా, ఎప్పుడు వసూలు చేశామన్నది తెలుస్తుంది. అందులో నేను ఎక్కడ పైసలు వసూలు చేసిందీ తెలుస్తుంది. నేను ఒక్క పైసా వారి నుండి చందా వసూలు చేసినట్లు తేలితే నేను రాజీనామా చేస్తాను. మంత్రిగారు అది లేకపోతే తాను రాజీనామా పెడతారా? చెప్పమనండి. దమ్ములు లేకపోతే, ఈ విరికి మంత్రిగారు ఎందుకు మాట్లాడాలి? ప్రూవ్ అయితే నేను రాజీనామా పెడతాను రాజకీయాలనుండి విరమించుకుంటాను .. రమ్మనండి. దగాకోరులు, మోసగాళ్ళు, దొచ్చుగాళ్ళు, మీరు మీ ముఖ్యమంత్రిగారు రాష్ట్రాన్ని దోచుకుంటున్నారు. కార్మికుల రక్తం తాగుతున్నారు.

(అంతరాయం)

ఛైర్మన్:- జీరో అవర్‌లో హౌస్ కమిటీ వుండదు నోట్ చేసుకోవడం మాత్రమే జరుగుతుంది.

(కాంగ్రెసుకు చెందిన సభ్యులందరూ తమ తమ స్థానాలలో నిలబడి సభకు అంతరాయం కలిగించారు.)

శ్రీ పి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఒక సజెషనండీ. ఇది ఆల్విన్ కంపెనీలో ఉద్యోగస్థులైన కార్మికులకు సంబంధించిన సమస్య. వారికి జీతభత్యాలు లేక మూడు నెలలుగా అవస్థలు పడుతున్నారు. అవి యివ్వమని అడుగుతున్నారు. ఆ విషయమై వారడుగుతారు. మీ ప్రభుత్వం జీతాలు యిప్పించవచ్చు, లేకపోతే డబ్బులు లేవని సమాధానం చెప్పించవచ్చు. అది వేరే విషయం. అవన్నీ వదిలేసి వాళ్ళు డబ్బులు చందాలు వసూలు చేస్తున్నారనడం సమంజసం కాదు. ముఖ్యంగా తమకు ఒక విషయం చెపుతాను. ట్రేడ్ యూనియన్స్, ఆర్గనైజేషన్స్ ఏవైతే వుంటాయో వాటికి యూనియన్ ఆర్గనైజ్ చేసేందుకు సభత్వ రుసుం వుంటుంది. అది రెండు రూపాయల నుంచి 5 రూపాయలలోపుగా వసూలు చేస్తారు, దానిని వసూలు చేసే హక్కు 1948 సంవత్సరపు ఇండస్ట్రియల్ డిస్ప్యూట్ యాక్టు క్రింద రిజిస్టరు అయిన సంఘం కూడా సభ్యత్వ రుసుము వసూలు చేసుకునే అవకాశం వుంది. వారు చేస్తారు, మేము చేస్తాము, అందరూ వసూలు చేస్తారు. ఐ.ఎన్.టి.యు.సి., సి.ఐ.టి.యు., బి.ఎం.ఎస్., హెచ్.ఎం.ఎస్; అందరూ కూడా వసూలు చేస్తారు. దానికి వారిని కించపరచవలసిన అవసరంలేదు. ఆయన సొంతానికి ఏమీ తీసుకోరు. ఆయనను అలా అనడం భావ్యం కాదు. ఇప్పుడు వారు ఛాలెంజ్ చేశారు. హౌస్ కమిటీ వేయండి. ఇది రాజ్యాంగపరంగా కల్పించబడిన హక్కు. దయచేసి అటువంటి కించపరచే మాటలు అనవలసిన అవసరం లేదు. కనుక మంత్రిగారు దీనిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఆంజనేయులు:- అధ్యక్షా, జీరో అవర్ ప్రొసీజర్ ఏమంటే వారు మెన్షన్ చేసిన దానిని మంత్రిగారు నోట్ చేసుకుంటారు. మీరు దానిని డిస్కషనుకు డిఫ్‌ఎలా చేస్తున్నారు. మంత్రిగారు సమస్యను నోట్ చేసుకున్నారు. దీనిమీద డిస్కషను లేదు.

శ్రీ ఎం.ఏ.గఫూర్:- అధ్యక్షా, ఇప్పుడు సమస్య జీరో అవర్‌లో స్పీకర్‌గారికి చెప్తారు. ముఖ్యమైన ఇష్యూలను గూర్చి జీరో అవర్‌లో గవర్నమెంటుకు స్పీకర్స్ చెపుతారు. ప్రభుత్వం తమ వైపు నుంచి సమాధానం చెప్పవచ్చు, లేకపోతే మానుకోవచ్చు. నేను వారి వివరాలకు పోను. ఇక్కడ ఒక హ్యూమన్ ప్రాబ్లం గూర్చి సభలో జనార్ధన్‌రెడ్డి గారు రైజ్ చేశారు. కార్మికుల జీతాల గూర్చి. అది అత్యవసరమైన సమస్య. గౌరవ లేబర్ మినిస్టరుగారికి తెలుసు. 1926 సంవత్సరంలో ఇండియన్ ట్రేడ్ యూనియన్ యాక్టు ప్రకారం సభ్యత్వ రుసుము వసూలు చేయకపోతే ఆ ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ రద్దు అవుతుంది. ఇది సెంట్రల్ యాక్టు. ఆ తరువాత సంవత్సరానికి ఒకసారి యాన్యువల్ రిటర్న్సు పంపాల్సి వుంటుంది. దేనికి ఎంత ఖర్చు పెట్టారన్నది కూడా ప్రభుత్వానికి తెలువాలి. అవన్నీ వదలి పరిశ్రమల శాఖా మంత్రిగారు కార్మిక సంఘాన్ని కించపరచే

విధంగా మాట్లాడటం మంచిది కాదు. ఆ సంఘంయొక్క జనరల్ బాడీ యొక్క ఇష్టానుసారం రెండు లేక మూడు రూపాయలు ఎంతైనా వారు సభ్యత్వ రుసుము వసూలు చేసుకోవచ్చు. దానికి మీరు ఏమీ చేయలేరు. కనుక ఇలాంటి వ్యాఖ్యానాలను దయచేసి మంత్రివర్యులు ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఇది కార్మిక సంఘాలకు సంబంధించిన విషయం. ఇప్పుడు కార్మిక సంఘాలను కించపరచే పరిస్థితికి గౌరవ మంత్రివర్యులు తీసుకురావడం శోచనీయం. యూనియన్‌లో సబ్ స్క్రిప్షన్ క్రింద రెండు నుండి 5 రూపాయల వరకు కలెక్షను చేయడం జరుగుతుంది. ఎ.ఐ.టి.యు.సి., ఐ.ఎన్.టి.యు.సి., బి.ఎం.ఎస్. హెచ్.ఎం.ఎస్., సి.ఐ.టి.యు.సి.లలో కార్మిక నాయకత్వం కొరకు ఎవరో బయటి నుంచి మా లాంటి వారిని నాయకత్వం కొరకు ఎవరో బయటి నుంచి మా లాంటి వారిని నాయకత్వం వహించమని అడుగుతారు. మేము వారినుండి ఎటువంటి పేమెంట్ ఆశించము. ఈ రోజు భారతీయ మజ్దూర్ యూనియన్ ఆల్ ఇండియా లెవల్‌లోనే ప్రథమంగా వున్న సంస్థ. అందులో ఎవరూ కూడా స్వార్థంగా పనిచేయరు. నిస్వార్థంగా, డబ్బు తీసుకోకుండా పనిచేస్తారు. కనుక ఈ రకంగా కార్మిక నాయకుని కించపరచడం అన్నది విచారకరం. జనార్ధన్‌రెడ్డిగారు జీతాలు యివ్వమని మానవతా దృక్పథంతో అడిగితే మీరు రెండు రూపాయలు, మూడు రూపాయలు చందాలు వసూలు చేసుకుంటున్నారు

1.50 అనడం అన్యాయం. ఇది మంచిదికాదు. మంత్రిగారు రెండు రూపాయల
మ. విషయంలో విరమించుకోవాలని మీద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ వి. చంద్రశేఖర్:- అధ్యక్షా, నేను చెప్పిన చందా వసూలు చేసిన మాట నిజమని అందరూ ఒప్పుకొన్నారు.

(అంతరాయం)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, అది కార్మికుల సంక్షేమంకోసం.

శ్రీ వి. చంద్రశేఖర్:- అధ్యక్షా, నా బాధ ఎక్కడ అంటే ఒక ఫ్యాక్టరీ నష్టాల్లో పోతున్నది. అందువల్ల ఫ్యాక్టరీలో జీతాలు లేవు. జీతాలు వాళ్ళకి ఇవ్వలేదు. జీతాలు ఇవ్వనప్పుడు కార్మిక చట్టాన్ని అడ్డం పెట్టుకొని వాళ్ళ దగ్గర మెంబరు షిప్ అని డబ్బులు వసూలు చేశారు. అది ఆపవచ్చు కదా?

(అంతరాయం)

అన్ని పార్టీల నాయకులతో మాట్లాడడం జరిగింది. అన్ని పార్టీల కార్మికులను కన్విన్సు చేయడం జరిగింది. ఆ ఫ్యాక్టరీ నష్టాల్లో నడుస్తున్నది బాగు చేయడానికి వీలులేని పరిస్థితి ఉన్నది. దీనికి వి.ఆర్.ఎస్. అప్లయి చేయమని చెప్పాము సగం మంది వి.ఆర్.ఎస్. అప్లయి చేశారు. వాళ్ళకి ప్రభుత్వపరంగా ఇదివరకు వేరే ఫ్యాక్టరిలో ఏ విధంగా ఇచ్చామో దాని ప్రకారంగా వాళ్ళకి ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది.

అయినా కూడా దానికి కొంతమంది ఏమి చేశారు అంటే మీరు సి.ఆర్.ఎస్. అప్లయి చేయకుండా నష్టాలలో నడవనీయండి, ఫ్యాక్టరీ మూతపెట్టకుండా చూస్తాము మీకు 2 లక్షల నుంచి 3 లక్షల రూపాయలవరకు ఇప్పిస్తాము అని చెప్పి చేసిపోని ఆశలు కల్పించి ఫ్యాక్టరీ ప్రొడక్షన్ బంద్ చేశారు. ఫ్యాక్టరీ మూడు నెలల క్రితంవరకు దాదాపు 40 వేల వాచీలు తయారుచేసేది. అది కూడా మూసివేసి మీకు మొత్తం డబ్బు ఇప్పిస్తామని అంతవరకు ఫ్యాక్టరీలో పని చేయవద్దు అని చెప్పారు. ఇవాళ్ల టోటల్ ప్రొడక్షన్ బంద్ అయినవి. టోటల్ ప్రొడక్షన్ బంద్ అయితే జీతాలు ఎవరు ఇస్తారు? పనిచేస్తేనే జీతాలు వచ్చినా నష్టం ఉన్న పరిస్థితులలో అసలు పని చేయకుండా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ మూతపెట్టుకొని రెండు లక్షలు మూడు లక్షల రూపాయలు ఇవ్వండి అంటే ఎట్లా? నాయకులతో మాట్లాడినప్పుడు ఏది అయితే చెప్పామో దాని ప్రకారం చేస్తామని చెప్పడం జరిగింది. నేను ఎవరి పేరు ఎత్తలేదు. ఫలానా వాడు తిన్నాడు అని చెప్పలేదు. ఫ్యాక్టరీలో ఉండే కార్మికులపైన ప్రేమ ఉంటే వారియొక్క మెంబరుషిప్ కాని వారి బాగోగులకు ప్రయత్నం చేయాలి. ఫ్యాక్టరీకి నాయకత్వం పని అంటే ఫ్యాక్టరీని అభివృద్ధిచేసి ఫ్యాక్టరీలో ఉండే కార్మికులు పర్మినెంటుగా బ్రతికే విధంగా చేయాల్సింది పోయి ఫ్యాక్టరీ మొత్తం చెడిపోయే దాకా చూసి ఫ్యాక్టరీ చెడిపోయిన తరువాత ప్రభుత్వం పుణ్యానికి ఇస్తుందా? ప్రభుత్వంలో ఉన్న డబ్బు కూడా ప్రజలదే. నేను ఎక్కడ తప్పు మాట్లాడలేదని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, చేత కాని మంత్రి ఎవరి దగ్గర మాట్లాడుతారు? ఈ చేత కాని మంత్రి ఏమి చేశారో చెప్పమనండి.

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, నేను ఎవరినీ కించపరచలేదని చెప్పాను. ఏ కార్మిక నాయకుడ్ని కించపర్చాలని మాట్లాడలేదు. మాట్లాడదల్చుకోలేదు. మాట్లాడలేని పరిస్థితుల్లోనే నేను మాట్లాడాను. కాని ఎవరన్నా అలాభావిస్తే దానికి పొరపాటు అనుకొంటే తప్పు చేశాను అని మీరు అనుకొంటే దానిని నేను విత్‌డ్రా చేసుకొంటున్నాను అని చెప్పి మనవి చేస్తున్నాను.

(అంతరాయం)

(కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి వచ్చి తెలుగుదేశం ప్రభుత్వం నశించాలని నినాదాలు చేశారు)

ఛైర్మన్:- ఇది జీరో అవర్ అండీ.

(అంతరాయం)

శ్రీ ఎన్. ఆంజనేయులు:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్, గౌరవ సభ్యులు జీరో అవర్‌లోపల ఆల్విన్ ఫ్యాక్టరీ కార్మికుల గురించి చెప్పారు. దాని ప్రకారం మంత్రిగారు

జీరో అవర్‌లోపల సమాధానం ఇవ్వవలసిన అవసరం లేదు. కాని మంత్రిగారు చర్చనటువంటి సమాధానం కూడా చెప్పడం జరిగింది. ఇది క్లోజ్ చేయాలి. జీరో అవర్లో వేరే వారికి అవకాశం ఇవ్వాలి.

(కాంగ్రెస్ సభ్యులు వారి స్థానాలకు వెళ్లి కూర్చొన్నారు.)

శ్రీ పి. చంద్రశేఖర్:- అధ్యక్షా, నేను క్లియర్‌గా చెప్పడం జరిగింది. ఏ కార్మిక నాయకుడ్ని అవమనాపరచాలని, కార్మిక సంఘాన్ని అవమానపర్చాలని నేను మాట్లాడలేదు. నా బాధ ఒకటే కార్మికుల దగ్గర నుంచి వాళ్లకి జీతాలు లేనప్పుడు చందా వసూలు చేయడమే. ఫలానా వారి గురించి అని నేను ఎవరి పేరు చెప్పలేదు. ఎవరన్నా నా పేరు ఎత్తారు లేకపోతే నన్ను అవమానపరిచారు అని ఫీల్ అయితే తప్పకుండా విత్‌డ్రా చేసుకొంటాను. అది రికార్డులో ఉంది చూసుకోండి.

(అంతరాయం)

ఛైర్మన్:- మంత్రిగారు చెప్పారు అయిపోయింది. ఇది జీరో అవర్ అండీ.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, కార్మికుల నాయకులు అక్కడ కార్మికులను రెచ్చగొట్టి ప్రొడక్షన్ పాడుచేశారని మంత్రిగారు చెప్పారు.

(అంతరాయం)

శ్రీ పి. కేశవ్:- అధ్యక్షా, జీరో అవర్లో అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. కాకపోతే ఈ రోజు సభ దృష్టికి తీసుకొచ్చేది ఏమంటే 8 రోజులపాటు సభా సమావేశాలు జరిగితే అధికార పక్షంలో 200 మందిపైగా ఉన్నాము. మేము ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాము. అధికార పక్షంలో కూర్చున్నప్పుడు మా సమస్యలు చెప్పకోడానికి అవకాశం ఇవ్వాలని పలుమార్లు మీ దృష్టికి తీసుకొనివచ్చాము. మాకు జీరో అవర్లో తప్ప ఎక్కడా అవకాశం రావడంలేదు. మరి చిట్టచివరి రోజు వస్తున్నది. జీరో అవర్లో 8, 10

2.00 మ. మంది మాట్లాడారు. మధ్యలో ఈ చిన్న సమస్య జరిగిన దానికి మంత్రిగారు వివరణ ఇచ్చారు. ప్రజా సమస్యలను గురించి స్పందించాలని అనుకొనేవారు ఇక్కడ ఇంకా చాలామంది వున్నారు. మా హక్కులను కాపాడాల్సిన బాధ్యత మీమీద వుంది. మంత్రిగారు వివరాలు ఇస్తూ ఎవరినీ కించపరిచే విధంగా, అవమాన పరిచే విధంగా మాట్లాడలేదని అన్నారు. నా ఉద్దేశ్యం అదికాదని క్లియర్‌గా చెప్పిన తరువాత ఈ జీరో అవర్లో డిస్కషన్ చేసి మాలాంటివారు హక్కులు వినియోగించుకోడానికి అవకాశం లేకుండా చేయడం భావ్యం కాదు. శాసనసభలో అవకాశం లేదని అనుకొంటే వేలాది ప్రజలకు, ప్రజాసమస్యను అసెంబ్లీలోకాక నేరుగా ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉంది కాబట్టి సభా సమయం వృధాకాకుండా మాలాంటి వారికి కూడా అవకాశం ఇచ్చి మా హక్కులు కాపాడా[illegible] అభ్యర్థిస్తున్నాను. ఈ ఫ్లోర్‌లో వున్న సీనియర్ నాయకులు మా ఆవేదనను అర్థం

చేసుకొని చెప్పిన విషయాన్నే పదే పదే చెప్పకుండా విషయాన్ని క్లుప్తంగా చెప్పాలని చేతులెత్తి ప్రార్థిస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంత్రిగారు మాట్లాడారు. మేము మాట్లాడవద్దా? ఒక్క నిముషం మైక్ ఇవ్వండి. ఒక్క నిముషం సార్.

ఛైర్మన్:- లేదండీ.

శ్రీ వంకా సత్యనారాయణ:- నేను ముఖ్యమయిన విషయాన్ని సభదృష్టికి తెస్తున్నాను. ఇందులో ముఖ్యంగా దీనికి సంబంధించిన నోటీసు హోంమంత్రిగారికి ఇవ్వడం జరిగింది.

(Interruptions from Congress Members)

Chairman:- You know the rules. You cannot demand an answer, from the Government during the Zero Hour.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిముషం సార్.

ఛైర్మన్:- మిగతావాళ్ళు కూర్చోండి. ఆయనను మాట్లాడనివ్వండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి):- జీరో అవర్లో ఇంత సమయం ఎందుకు తీసుకొంటారు? చెప్పనివ్వకుండా ఇతరులకు అవకాశం రానివ్వకుండా ఇదేమిటి సార్? మా హక్కులను కాపాడండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు మేము కార్మికులను రెచ్చగొట్టడం జరిగిందని చెబుతున్నారు. ఆ కంపెనీ నష్టాలలో వున్నప్పుడు కార్మికుల దగ్గర నుండి కొద్ది మొత్తంలో డబ్బు కూడా వసూలుచేసి దీనిని కాపాడాలని ప్రయత్నం చేశాను. ఇది వాస్తవం కాదా. ఎంక్వయిరీ చేయండి. వాస్తవం అని తేలితే మంత్రిగారు రాజీనామా చేయాలి. లేదు అని అంటే నేను రాజీనామా చేస్తాను. ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడమనండి. పిచ్చి పిచ్చిగా మాట్లాడవద్దని మంత్రికి చెప్పండి.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, దీనిపై హోంమంత్రిగారికి నోటీసు ఇవ్వడం జరిగింది. దురదృష్టవశాత్తు వారు సభలో లేరు. చాలా ముఖ్య విషయం. పశ్చిమగోదావరి జిల్లా, తణుకులో వున్న తణుకు గవర్నమెంట్ జూనియర్ అండ్ డిగ్రీ కాలేజీలో ఇ.ఎస్.వి.ఎల్. నరసింహారావు అనే సెకండియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకొన్నారు. దానికి కారణం గత 15 సంవత్సరాలుగా అక్కడ వున్న ప్రిన్సిపాలు, లెక్చరర్లు ట్రాన్స్‌ఫర్ కాకుండా ఒక ప్రైవేటు కాలేజీని పెట్టుకొని చదువు సరిగా చెప్పడంలేదు. వారి నిర్లక్ష్యం వలన చదువు పూర్తిగా పడిపోయినందున ఆ కాలేజీ విద్యార్థినాయకుడయిన ఇతను

లెక్చరర్లను తమకు తగిన విధంగా చదువు చెబితే తప్ప మరి భవిష్యత్తు ఉండదనే ఉద్దేశ్యంతో ఈ విషయమై నిలవేసిన విద్యార్థి నాయకుడిని కాలేజి నుండి బయటకు పంపారు. ఇందులో నేను కూడా ఇంటర్ఫియరయి ఇది అన్యాయమని చెప్పాను. వారు మరల చేర్పించుకొంటామని చెప్పి నేను హైదరాబాదు రాగానే టి.సి. ఇచ్చి బయటకు పంపారు. దానిపై అతనికి టి.సి. ఇచ్చినందుకు నిరసనగా, దానిపై గవర్నమెంట్ చర్య ఏమీలేనందుకు కాలేజీ ఆవరణలో విషం తీసుకొని చనిపోయాడు. వారి తల్లిదండ్రులకు ఇతను ఒక్కడే కుమారుడు. తండ్రి పెరాలిసిస్ పేషెంటు. ఇతను చనిపోయినందుకు నిరసనగా 15 రోజులు విద్యార్థులు కాలేజిని బాయ్‌కాట్ చేశారు. ఇతనిపై కాలేజీ ప్రిన్సిపాలు లేనిపోని అబద్ధాలతో పోలీసు రిపోర్టు ఇచ్చినందున అతనిని పోలీసు స్టేషనుకు తీసుకొని వెళ్ళడం జరిగింది. ఇంతేకాకుండా ఇతని తల్లిదండ్రులను కూడా పోలీసు స్టేషన్‌లో అవమానించినందున ఆ విద్యార్థి మరణించడం జరిగింది. ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తెచ్చాను. హోంమంత్రిగారి దృష్టికి తెచ్చాను. టెలిగ్రాంలు ఇచ్చాను, లెటర్లు రాశాను. దురదృష్టవశాత్తు ఈ ప్రజాస్వామిక యుగంలో తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలనలో ఒక విద్యార్థి దౌర్జన్యానికి గురయి, ప్రెషర్‌కు గురయి ప్రాణాలు పోగొట్టుకొంటే కనీసం విచారణ చేయలేదు. ఈ విషయంలో డాక్యుమెంట్స్ వున్నాయి. తెలుగుదేశం ప్రభుత్వం అతనికి అభినందన పత్రాలు ఇచ్చింది. జన్మభూమిలో చేసినందుకు పత్రం ఇచ్చింది. సోషల్ వెల్ఫేర్ వారు ఇచ్చారు. ఇటువంటి విద్యార్థి అకాలమరణానికి గురయితే దానికి బాధ్యుడయిన ప్రిన్సిపాల్, ఎస్.ఐ.లపై వెంటనే చర్య తీసుకోవాలి. ఇందులో పోలీసులు, కాలేజి యాజమాన్యం కలిసి కుట్రపన్ని లేనిపోని రిపోర్టులు ఇక్కడకు పంపారు. దీనిపై ఎ.ఆర్.డి. వచ్చారు. వస్తే ఆయనను తీసుకొని వెళ్ళి త్రీ స్టార్ హోటల్లో పెట్టి సారాయి, మాంసం సరఫరా చేసి తమకు అనుకూలంగా మార్చుకున్నారు. దీనిపై తిరిగి విచారణ చేసి ఆ కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి. ఆ కాలేజిలో 5 సంవత్సరాల కంటే ఎక్కువకాలం పని చేస్తున్న లెక్చరర్లను వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయాలి. అది గవర్నమెంట్ కాలేజి. మనం కనీసం ఈ మాత్రం చేయకపోతే మనకు భవిష్యత్తు ఉండదు. కాలేజి ప్రిన్సిపాల్‌ను, సి.ఐ.ను ట్రాన్స్‌ఫర్ చేయడమే కాక, ఐదు సంవత్సరాలు ఆ కాలేజీలో సర్వీసు దాటినవారిని వెంటనే ట్రాన్స్‌ఫర్ చేయించాలనీ, ఆ కుటుంబానికి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

2.10 మ. శ్రీమతి కె. ప్రతిభా భారతి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. హోం డిపార్ట్‌మెంట్‌కు సంబంధించి ఆ మంత్రిగారికి పాసాన్ చేయడం జరుగుతుంది. నా డిపార్ట్‌మెంటుకు సంబంధించి ప్రిన్సిపల్ ట్రాన్స్‌ఫర్ గురించి అడిగారు. దానిని పరిశీలించి వెంటనే చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, లెక్చరర్స్‌ను కూడా ట్రాన్స్‌ఫర్ చేయాలి. 15 ఏళ్ళ నుండి అక్కడే ఉన్నారు.

శ్రీమతి కె. ప్రతిభాభారతి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగిందని, నెసెసరీ యాక్షన్ తీసుకోవడం జరుగుతుందని చెప్పాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, ఇది ఆర్థిక శాఖామాత్యులకు, పంచాయితీరాజ్ శాఖామాత్యులకు సంబంధించినది. రాష్ట్రంలో ఉన్న స్థానిక సంస్థలన్నింటినీ 73, 74 రాజ్యాంగ సవరణ ద్వారా 11వ షెడ్యూల్ ప్రకారం 29 అంశాలలో పంచాయతీలకు కొన్ని ప్రత్యేకమైన అధికారాలు కేటాయించారు. వాటిని మన రాష్ట్రప్రభుత్వం పట్టించుకోవడం లేదు. అలాగే 21,934 మంది ఉన్నటువంటి సర్పంచులను కాదని మీరు వేరే కొన్ని సంఘాలు పెట్టి వాటిద్వారా అధికారాలు నడుపుతున్నారు. ఎన్నికలు నామత: జరిపించారు. పంచాయతీలకు విధులు, నిధులు సంక్రమింప జేయడంలేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం రికమెండేషన్స్‌ను అమలు జరపడంలేదు. పదవ ఆర్థిక సంఘం ఎంత కేటాయించమని చెప్పిందో, ఒక్క ఇన్‌స్టాల్‌మెంట్ మాత్రమే ఇచ్చారు. 1997-98లో రూ.87 కోట్లు ఒక వంతు మాత్రమే ఇచ్చి రెండో వంతు ఇవ్వలేదు. అలాగే 1998-99 సంవత్సరానికి ఇంతవరకు ఒక్క నయాపైసా కేటాయించలేదు. పంచాయతీలకు ఇవ్వవలసిన సీవరేజ్ బకాయిలు వంద కోట్లు ఇవ్వలేదు. వృత్తిపన్ను బకాయిలు 40 కోట్లు పంచాయతీలకు ఇవ్వవలసినవి ఇవ్వలేదు. అంతేకాకుండా ఎస్.సి., ఎస్.టి. సర్పంచులకు ఆనరోరియం ఇవ్వాలని చెప్పారు. ఇంకా ఇవ్వడంలేదు. ఇచ్చే ఆనరోరియం కూడా బహు స్వల్పంగా ఉంది. అందుచేత వాళ్లు కూలికి వెళ్లవలసివస్తున్నది. వారికి తప్పనిసరిగా ఆనరోరియం పెంచవలసిన అవసరముంది. మా అంత గొప్పగా దేశంలో ఎవరూ చేయడంలేదని మంత్రులు చెబుతున్నారు. పశ్చిమబెంగాల్ వారు వారి బడ్జెట్‌లో 50 శాతం ఇప్పటికే పంచాయతీల ద్వారా ఖర్చు పెట్టిస్తున్నది. ఈ సంవత్సరం 75 శాతం ఇస్తామని, అన్ని పనులు పంచాయతీల ద్వారా చేయిస్తామని చెబుతున్నారు. మనం వారికి ఉన్న అధికారాలను పీకేసి నోడల్ ఆఫీసర్ల పేరు మీద, నీటి సంఘాలపేరు మీద, విద్యా సంఘాల పేరు మీద అన్ని ఇతర సంఘాల పేరుమీద పంచాయతీలకున్న అధికారాలు దినానికొకటి లాగేసుకుంటూ చేస్తున్న పద్ధతి మంచిదికాదు. మనం ఎలా ఎన్నుకోబడ్డామో వారు కూడా అలాగే ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి రాజ్యాంగం కేటాయించిన అధికారాలు కూడా ఇవ్వకుండా, నిధులు కేటాయించకుండా వారిని ఇబ్బంది పరచడం, వారి విధులు నిర్వహించకుండా ప్రభుత్వం చేయడంవల్ల ఎంతో నష్టం జరుగుతున్నది. కాబట్టి దయచేసి ప్రభుత్వం ఇప్పటికయినా గుర్తించి వెంటనే వారికి ఇవ్వవలసిన హక్కులు, రావలసిన డబ్బులు విడుదల చెయ్యాలని కోరుతున్నాను. అది ఎప్పటిలోగా ఇస్తారని ఆర్థికశాఖా మాత్యులను అడుగుతున్నాను. మనం మాత్రం ఎన్నికయ్యాము, కేంద్రం నుండి రావలసినవి రావాలంటున్నాము. కాని మన నుండి పోవలసినవి పోవు. ఇదీ మన పరిస్థితి. కాబట్టి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. అయితే కొన్ని విషయాలు చెప్పకపోతే గౌరవ సభ్యులు నాపైన అక్షింతలు వేస్తారని నాకు తెలుసు. We agreed totally not only with the 73rd and 74th amendments not only in letter but also with the spirit of it. ప్రజాప్రతినిధులను గౌరవించడం అందరి ధర్మం. మీ ధర్మం, మా ధర్మం కూడా అని నేననుకుంటున్నాను. అధ్యక్షా, సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వ్యతిరేకంగా గౌరవ

సభ్యులున్నారు. ఆ సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు వ్యతిరేకంగా ఎందుకు స్టాండ్ తేసుకున్నారో నాకు మాత్రం అర్థం కావడంలేదు. వారు మంచి పని చేస్తున్నారు. ప్రభావం కూడా మంచిది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అధ్యక్షా, రాజ్యాంగరీత్యా ఎన్నికైన వారికి ఫైనాన్స్ కమిటీల వారు రెకమెండ్ చేసిన ఆర్థిక సౌకర్యాలు ఇవ్వకుండా చేస్తున్నారు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, నాకు చెప్పడానికి అవకాశమిస్తారా, లేకపోతే నోట్ చేసుకుని కూర్చోమంటారా? మీరు అడిగారు గౌరవించి నోట్ చేసుకున్న మాట వాస్తవం. చెప్పాలనుకుంటే చెప్పవచ్చు, లేకపోతే మానివేయవచ్చు. అధ్యక్షా, సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల గురించి పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఎందుకు వ్యతిరేకిస్తున్నారో నాకు అర్థం కావడంలేదు. అయితే అక్కడ ఫలితాలు బాగా వస్తున్నాయి. Enrolment in schools has increased. Retention in schools also increased. Through programmes like Water Users Association and DWACRA, I can proudly say that the Andhra women have increased their savings on economic activities than in other parts of the country. As far as functioning of local bodies and civil bodies is concerned, he drew a picture about that. What the State Government has accepted financially has already been placed on the table of the House. What are the functions of the civil bodies has been given by the Finance Commission and what we have accepted we are implementing. It is a continuous process and we will continue to implement it whether you like it or not. With regard to honararium to S.C., S.T. Sarpanchs, I will bring to my colleague's notice. Yes, we do have nodal officers and their duties and functions are clearly defined. They will function accordingly. With regard to allotment of 50% Budget to Panchayat Raj in West Bengal, I have no idea. I will get the information from them.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- దయచేసి వినండి. నేను అడిగింది టెన్త్ ఫైనాన్స్ కమీషన్ ప్రకారం వారికి రావలసిన డబ్బు 1997-98వ సంవత్సరానికి రూ. 87 కోట్లు రాలేదు, ఎప్పుడు విడుదల చేస్తారని అడిగాను. 1998-99లో రూ. 87 కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారని అడిగాను. సీవరేజ్ వంద కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారని అడిగాను. శాలరీ గ్రాంట్స్ 60 కోట్లు ఎప్పుడు విడుదల చేస్తారని అడిగాను. అసలు మీ బాధ్యత నెరవేర్చమని నేను అంటే నేను మహిళా సంఘాలు వద్దన్నానట, సి.ఎం.ఇ.వై. గ్రూపులు కాదన్నానట. ఏమిటి నా మీద అంత కసి? ఈ విధంగా చిత్రీకరించే పద్ధతి ఏమీ బాగాలేదు.

2·20 మ· శ్రీ పి· అశోక గజపతిరాజు:- అధ్యక్షా, దీని పేరే జీరో అవర్· నేను ఒక విషయం మనవి చేస్తున్నాను, మనం అగ్రి అయిన ప్రతి పైసా విడుదల చేస్తున్నాము· What the Finance Commission recommended we did not agree. What we have agreed we have placed before this House. We will rlease. We are releasing, we will release and we will continue to release whether Raghava Reddy likes it or not. As per our commitment we are releasing money including Annas, Rupees and Paise. Whatever is committed according to the report we will definitely give to the local bodies.

శ్రీ ఎన్· రాఘవరెడ్డి:- నీవరేజి ఛార్జెస్, వాళ్ళకు యిస్తామన్న జీతాలు ఎప్పుడు ఇస్తారు? వారు ఆందోళన చేస్తున్నారు రాష్ట్ర వ్యాప్తంగా· 21 వేల సర్పంచులకు జీతాలు యివ్వకుండా నీరో చక్రవర్తులమంటే మీ యిష్టం, రేపు మీకు వారు జవాబు చెబుతారు·

శ్రీ పి· రామస్వామి:- అధ్యక్షా, నేను చెప్పబోయే విషయం చాలా సీరియస్ విషయం· నీటిపారుదల, రెవెన్యూ మంత్రులకు సంబంధించినది· 1967లో నాగార్జున సాగర్ డ్యాము కట్టినపుడు దానిక్రింద లంబాడీ తండాల వారి భూములు ఎన్నోమునిగి పోయాయి· 1967 నుంచి ఈనాటివరకు వారికి సరైన ల్యాండ్‌గాని, నష్టపరిహారం గాని యివ్వలేదు· ప్రభుత్వంతో ఎన్నిసార్లు వారు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదు· 1997లో ఒకసారి మాఫ్లోర్‌లీడర్‌గారు ఈ విషయాన్ని రెవెన్యూ మినిష్టర్‌గారి దృష్టికి, ట్రైబల్ వెల్‌ఫేర్ మినిష్టర్‌గార్కి రెప్రజెంటేషన్ కూడా యిచ్చారు· కాని ఇంతవరకు ఎటువంటి సమాధానం రాలేదు· పరిష్కారమార్గం చూపించలేదు· రాష్ట్రంలో అత్యున్నత న్యాయస్థానమైన హైకోర్టు కూడా వారికి న్యాయం చేయాలని డైరెక్షన్ యిచ్చింది, అదేవిధంగా లంబాడీ వారు లోకాయుక్తను అప్రోచ్‌కాగా, లోకాయుక్త కూడా వారికి ల్యాండ్ యివ్వాలని, సరైన పద్ధతిలో సహాయం చేయాలని డైరెక్షన్ యిచ్చినప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు· ఒకవైపు మంత్రులు, ముఖ్యమంత్రిగారు మేము బీదలకు సహాయం చేస్తున్నాం, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని చెబుతున్నా, 1967 నుంచి ఈనాటివరకు 31 సంవత్సరాలు గడిచినా వారి గోడును పట్టించుకునే నాథుడే లేడు· బీదవాళ్ళు కూలి, నాలి చేసుకొని వారి భూములను వారే చేసుకుంటుండేవారు· అటువంటి వారి భూములు సాగర్ క్రింద మునిగిపోవడంతో వారి పరిస్థితి చాలా దయనీయంగా మారింది, ప్రభుత్వం యిప్పటికీ స్పందించకపోవడం విచారకరం· లంబాడీలు రిక్షాలు తొక్కుతూ, వేరే కూలీ పనులు చేసుకుంటున్నారు, మా ఫ్లోర్‌లీడర్ బాల్‌రెడ్డిగారు లంబాడీలకు సహాయం చేయమని కొన్ని సంవత్సరాల క్రితం రిప్రజెంటేషన్ యిచ్చినప్పటికీ ప్రభుత్వం పట్టించుకోలేదని తెలియజేస్తున్నాను· కాబట్టి, ఇప్పుడైనా సరే తక్షణమే వారికి సహాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను· కొంతమంది కూలీనాలీ చేసుకుంటున్నారు· కొంతమంది అయితే ఏమీ చేతకాని, ముసలివారున్నారు· తినడానికి కూడా తిండి లేక యిబ్బంది పడుతున్నారు· ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది· తమ బ్రతుకు జీవనం భారం అయింది· ఎటువంటి ఆధారం లేదని, మమ్ముల్ని ఆదుకోమని ఏడుస్తూ

చెప్పారు. కావున ఈ పరిస్థితిని సీరియస్‌గా తీసుకొని, వెంటనే తగిన పరిష్కార మార్గాన్ని చూపించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- రామస్వామిగారు విషయం గురించి చాలా వివరాలు చెప్పారు. హైకోర్టు ఆర్డర్స్ వున్నాయి, అదేవిధంగా లోకాయుక్త ఆర్డర్స్ వున్నాయని చెప్పారు. వివరాలు పంపిస్తే, చర్యలు తీసుకొని, ఏమి చర్యలు తీసుకున్నామో ఒక వారము లోపల సమాచారం పంపిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. రామస్వామి:- ఎంతోమంది పేదవాళ్ళు అక్కడ యిబ్బందులు పడుతున్నారు. ఈ విషయం యొక్క సీరియస్‌నెస్‌ను గుర్తించి వీలైనంత త్వరగా సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఇది 1967 సమస్య అని చెప్పారు. ఎంబాడీలు 31 ఏళ్ళ నుంచి బాధపడే వుంటారు కాబట్టి దీన్ని సీరియస్‌గా తీసుకొని ఒక వారం లోపల ఏమి చర్యలు తీసుకున్నామో మీకు తెలియజేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. లక్ష్మణరావు (నర్సన్నపేట):- అధ్యక్షా, వాతావరణ కాలుష్యం, రోడ్లు భవనాలశాఖా మాత్యులకు సంబంధించిన విషయం. విజయనగరం జిల్లా, భోగాపురం నియోజక వర్గంలో ఎన్.హెచ్. 55వ కిలోమీటరు దగ్గర వేర లేబరేటరీస్ అనే ఒక కెమికల్ ఫ్యాక్టరీ వుంది. అందులో కెమికల్స్‌తోబాటు, కెమికల్ వేస్ట్ వాటర్ కూడా ప్రొడ్యూస్ అవుతుంది. ఆ వేస్ట్ వాటర్‌ను ఎక్కడో ఒకచోట డంప్ చేయవలసినప్పటికీ, విశాఖపట్నం కార్పొరేషన్‌వారు దాన్ని సముద్రంలో కలపడానికి నిరాకరించడంతో, ఈ వేస్ట్ వాటర్‌ను ఎక్కడ పోయాలనే సమస్య వచ్చింది. ఫ్యాక్టరీకి చెందిన వ్యక్తులు ఈ కెమికల్ వేస్ట్ వాటర్‌ను ట్యాంకర్ల ద్వారా కిలోమీటర్ 45 నుంచి 65 మధ్యలో రోడ్డు మీద పోస్తున్నారు. రాత్రి 9 నుంచి 10 గంటల మధ్య ట్యాంకర్ లీక్ అయినట్లు చేసి, ఉద్దేశ్య పూర్వకంగా అక్కడ పోయడం లేదనే విధంగా, ట్యాంకర్ల ద్వారా ఆ రోడ్డుమీద పోస్తున్నారు. దానివల్ల 20 కిలో మీటర్ల రోడ్డుమీద కెమికల్ రియాక్షన్‌వల్ల, ఆర్. అండ్ బి. రోడ్లు గుంతలు పడి, చెడిపోతున్నాయి. ఎంతో నష్టం కలుగుతోంది. ఈరోజు ప్రభుత్వంవారు రోడ్లకు, వాటి పునర్నిర్మాణానికి ప్రాధాన్యతను యిచ్చి చేస్తుంటే, ఈ విధంగా 20 కిలోమీటర్ల మేరకు కెమికల్ వేస్ట్ వాటర్‌ను పోసి నాశనం చేస్తున్నారు.

రోడ్డుప్రక్కన వుండే ప్రజానీకం కూడా (20 కిలోమీటర్లమేరకు) అనారోగ్యానికి గురవుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణం చేసేవారు కూడా చాలా యిబ్బందులు పడుతున్నారు. నియమనిబంధనలున్నప్పటికీ, పొల్యూషన్ కంట్రోల్ రూల్స్ ప్రకారం నేషనల్ హైవే ఒక కిలోమీటరు పరిధిలో యిండస్ట్రీస్‌కు లైసెన్స్ యివ్వకూడదని వుంది. అయితే ఈ కెమికల్ ఫ్యాక్టరీకి ఎపుడో అనుమతినిచ్చారు. సంబంధిత అధికార్ల నిర్లిప్త[illegible] వల్ల ఎవ్వరూ ఆ విషయాన్ని పట్టించుకోవడంలేదు. ప్రజల ఆరోగ్యం [illegible] ఎన్నో కో[illegible] రూపాయలను ఖర్చుచేసి వేసిన ఆర్. అండ్ బి. రోడ్లు పాడవుతున్నా[illegible] [illegible] ఎంక్వైరీ చేయించండి, కెమికల్ టెస్ట్ చేయించండి, నిరూపింపబడితే, నష్టపో[illegible]

మొత్తాన్ని మనం రికవరీ చేయవచ్చు. దానితోబాటు స్థిరమైన చర్య తీసుకోవాలని ప్రధానా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. కెమికల్ వాటర్ ప్రభావంవల్ల 20 కిలోమీటర్ల రోడ్డు నాశనం అయిందని చెప్పారు. అధికారులను తక్షణమే అక్కడికి పంపించి రోడ్డను కాపాడడానికి ప్రయత్నం చేస్తామని గౌరవసభ్యులకు తెలియచేసుకుంటున్నాను.

2.30 మ. Ms. Della Codfrey (Nominated):- Mr. Speaker, Sir, I would, just, like to ask the Government with regard to the grants given for the Christian community. There have been grants given for the Wakf Board and Endowment Dept., for repairs and construction of mosques and temples. Sir, I would like to know from the Government that is there any grant sanctioned for the Christian community also for undertaking repairs and renovations. I wish to state that there are many Churchs which fall under the category of heritage buildings and which are taken care by HUDA. When the Churches come under the heritage buildings we are not able to takeup repairs unless we take permission from HUDA. These buildings are more than 150 years old and there are more than sixty such Churches in the State of Andhra Pradesh. We are facing this difficulty of repairs and renovation of Churches. Can the Government tell us whether there is any grant-in-aid sanctioned for restoration of Churches and other Christian properties? Since HUDA has declared them as heritage buildings when we asked HUDA they said that we have to make our own efforts for poolingup of resources for maintenance or repairs or renovation of Churches. These are very old buildings. They not only need external repairs but internal repairs. This costs the Community a tremendous amount. Unless we take permission from the HUDA we cannot takeup restoration or repairs of Churches. Even if we take permission from the HUDA the funds are quite insufficient. Therefore, I would ask the Government whether there is any grant available for restoration of these historical monuments.

Sir, another point is that when the issue of minority welfare comesup our Community is not given a fair share in

disbursement of loans to the Christians. Ours is the second largest minority community and we find that disbursement is not being done in the proper ratio. I had the privilege of being invited for one of the meetings of the A.P. Minorities Finance Corporation when disbursement of loans was made. I demanded that I should be present when the interviews were held. I saw that 235 applicants were interviewed out of whom there were hardly eight to ten Christians whose applications for loans were accepted. One point is they were unnecessarily troubled and their application forms were unnecessarily delayed. The A.P. Minorities Finance Corporation asked our people to come after three months to collect the loan. I request the Government to see that the welfare fund is disbursed in proper ratio in respect of each minority. I also say that the Government should give instructions to the A.P. Minorities Finance Corporation that proper information about disbursement of loans should be brought to the notice of the Government from time to time. Thank you, Very much.

Sri T. Devender Goud:- Sir, right now, the Minister for Minorities' Welfare is not in the House. I have no information about the grant for maintenance of repairs of the Churches. I will pass on the information to him and see that she will get the answer.

శ్రీ వి. చెన్నయ్య (కోడూర్):- అధ్యక్షా, ఇది ఆర్.టి.సి.కి సంబంధించిన విషయం. నా నియోజకవర్గం రైల్వే కోడూరులో బస్ స్టేషన్ పెట్టి 16 సంవత్సరాలైనా అక్కడ బస్సులు ఆగడంలేదు. నేను శాసనసభ్యుడిని అయిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు రూ. 19 లక్షలతో అప్రోచ్ రోడ్డును సాంక్షన్ చేయడం, ఆ రోడ్డు నిర్మాణం పూర్తి కావడం కూడా జరిగింది. అయినా ఆర్.టి.సి. అధికారులు అక్కడి బస్ స్టాండ్‌లో బస్సులను ఆపడంలేదు. అందువల్ల దూరప్రాంతాలకు పోయేవారికి రాజంపేటకు రావడానికి, పోవడానికి అనవసరంగా 90 కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వస్తుంది. మా దగ్గర బస్సులు ఆపితే ఇబ్బంది ఉండదు. అందువల్ల బస్ స్టేషన్‌లో అన్ని బస్సులను ఆపినట్లయితే ప్రజలు సకాలంలో అక్కడి నుంచి ప్రయాణం చేయడానికి వీలు కలుగుతుంది. అక్కడ బస్సుల్ని ఆపకపోవడంతో నా నియోజకవర్గంలోని ప్రజలకు ఇబ్బంది కలుగుతోంది. బస్సు డిపో కూడా ఎప్పుడు నిర్మిస్తారని ప్రజలు జన్మభూమి కార్యక్రమం సందర్భంలో

జరుగుతున్నాయి. ఊరోపల అక్కడ కనీసం 40, 45 బస్సులను ఆపుతామని ఆర్.టి.సి. వారు చెప్పారు. కానీ ఇందుకు వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు......

శ్రీ జె.సి. దివాకర్‌రెడ్డి:- ఈవేళ చివరి రోజు అధ్యక్షా. అందువల్ల మీరు అందరికీ ఒకేసారి అవకాశం ఇస్తున్నారు. అయితే జీరో అవర్‌లో చెప్పేది సంబంధిత మంత్రిగారు నోట్ చేసుకొంటే బాగుంటుంది, ఇంకో మంత్రి నోట్ చేసుకొంటే లాభంలేదు. బయట వున్న మంత్రులను లోపలికి రమ్మనీ చెప్పండి.

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి:- ట్రాన్స్‌పోర్ట్‌కు సంబంధించిన అంశాలు కూడా నేను నోట్ చేసుకొంటున్నాను. చెన్నయ్యగారు చెప్పిన విషయంలో తప్పకుండా చర్య తీసుకొంటాము.

శ్రీ వి. చెన్నయ్య:- రైల్వే కోడూరు, నెల్లూరు జిల్లాలోని రాపూరుకు, అదేవిధంగా తిరుపతి, మద్రాసుకు పోవడానికి అవకాశం వున్న నియోజకవర్గం. రాజంపేటనుంచి తిరుపతికి 100 కిలోమీటర్లు ఉంది, ఈ మధ్యలో బస్ డిపోలేదు. అది ఎస్.సి. నియోజక వర్గం అక్కడ డిపో ఏర్పాటుచేసే విషయం ఆలోచించకపోవడంతో ప్రజలు చాలా బాధ పడుతున్నారు. ఇప్పటికైనా రేపు జన్మభూమి కార్యక్రమం ప్రారంభమై[illegible]దినుంచి అయినా అక్కడ అన్ని బస్సులకి ఆపాలని కోరుతున్నాను.

(గౌరవ డిప్యూటీ స్పీకర్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

శ్రీ టి గోపాలకృష్ణారెడ్డి:- అధ్యక్షా, గౌరవ చెన్నయ్యగారు రెఫర్ చేసింది బస్సు డిపో గురించా? బస్ స్టేషన్ గురించా? బస్ స్టేషన్ వేరు, డిపో వేరు. బస్ స్టేషన్ అంటే ప్రజలకు అవసరమే. కాబట్టి బస్ స్టేషన్ అంటే అందుకు ప్రయత్నం చేస్తాము. ఇక బస్ డిపో అంటే అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్‌ను బట్టి వేసుకుంటారు కాబట్టి డిపో పెట్టలేదని బాధ పడవలసిన అవసరం లేదు. వారు చెప్పింది నోట్ చేసుకొన్నాము, ప్రజల అవసరాలను బట్టి బస్సులు అక్కడ ఆపడం జరుగుతుంది, ప్రజల అవసరాలమేరకు సౌకర్యం కల్పించడానికి డిపో విషయంలో కూడా తగు చర్య తీసుకొంటాం.

శ్రీ ఎస్. వెంకట వీరయ్య:- అధ్యక్షా, పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగారు ఇప్పుడు లేరు, కాబట్టి నేను చెప్పే విషయాన్ని మా జిల్లా మంత్రిగారు నోట్ చేసుకొని వారికి తెలియజేయాలి. ఖమ్మం జిల్లా పాల్వంచ మండలంలో రాజాపురం టు ఉలవలూరు 13 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ఆర్.ఆర్.ఎం.లో 60 లక్షలు అంచనావేసి 1997 డిసెంబరులో టెండర్లు పిలవడం జరిగింది. అయితే ఎక్సెస్ టెండర్స్ వేసారనే ఉద్దేశంతో, సుమారు 14 పర్సెంట్ ఎక్సెస్‌తో వేసారనే ఉద్దేశంతో వాటిని కేన్సిల్ చేయడం జరిగింది. తరువాత 1998 మే నెలలో అందరికీ అందుబాటులో వున్న పత్రికలో కాకుండా, ఖమ్మం టౌన్‌లో మాత్రమే సర్క్యులేషన్‌లో వున్న 'జనతా' దిన పత్రికలో రోడ్డుకు సంబంధించిన టెండర్ షెడ్యూల్స్ ప్రకటించి నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. అయితే 17 పర్సెంట్ ఎక్సెస్‌తో టెండర్లు వేయడంతో 18 లక్షల రూపాయలమేరకు రాష్ట్ర ప్రభుత్వానికి లాస్ అవుతుంది.

ఈ విషయం ఈనాడు పత్రిక ఖమ్మం ఎడిషన్‌లో ఫ్రంట్ పేజీలో రావడం జరిగింది. గతంలో 14 పర్సెంట్ ఎక్సెస్‌తో టెండర్లు వేసారని వాటిని కేన్సిల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు 17 పర్సెంట్, 20 పర్సెంట్ ఎక్సెస్‌తో టెండర్లు వేసారు కాబట్టి ఎగ్రిమెంట్ చేయకుండా వాటిని రద్దుచేసి తిరిగి టెండర్లు పిలిచేందుకు చర్య తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, వెంకట వీరయ్యగారు చెప్పింది ఎక్స్‌ట్రీమిస్టు ప్రాబ్లం వున్న ప్రాంతానికి సంబంధించింది. అక్కడికి పోవడానికి దారిలేకుంటే 90 లక్షలతో రోడ్డును సాంక్షన్ చేశాం. పోయినసారి ఇదేరకంగా కంప్లెయింట్ వస్తే కేన్సిల్ చేసాం. ఇప్పుడు వారు చెప్పింది ఎంక్వైరీ చేయించి అవకతవకలు జరిగితే టెండర్లు కేన్సిల్ చేయిస్తాము.

2-40 మ. శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఇది హోం మినిష్టరుగారికి సంబంధించింది. అనంతపూర్ జిల్లా అన్ని విషయాలలో వెనుకబడి వున్నా రక్తపాతంలో, హత్యలలో ఎవరూ సరిలేరు. చాలాముందు వుంది. ఈ విషయంలో అనంతపూర్ జిల్లాలో ప్రగతి మాత్రం విపరీతంగా వున్నది. ఇంతకు ముందు సంవత్సరానికి 110 హత్యలు వుంటే, ఈ సంవత్సరం 11 మాసాలలో 239 హత్యలు అయ్యాయి ఇప్పటికి అంటే ప్రభుత్వం ఏరకంగా వున్నది దయచేసి ఆలోచించాలి. ఈ ప్రగతి ఎందుకు వచ్చింది అంటే, పచ్చచొక్కాలు ధరించినవారు, తెలుగుదేశంలో వున్నవారు ఎప్పుడూ సుప్రిమసీ సంపాదించాలి. ఇప్పుడు కాకుంటే ఎప్పుడు డబ్బు సంపాదించాలనే యావతో చేస్తున్నారు. దొంగసారాయి, రక్తపాతం రెండూ వున్నాయి. పోయిన శనివారం రోజున నా కాన్‌స్టిట్యూయెన్సీలో, యాడికిలో ఇద్దరు దళితులను ఎం.పి.పి. అధ్యక్షులను, వారి తండ్రి డిస్‌మిస్ అయిన వి.ఎ.వో. ప్రోద్బలంతో రెండు హత్యలు జరిగాయి. ఇద్దరు దళితులే. బస్‌స్టాండులో హత్యచేయడం జరిగింది. ఇది కొత్తకాదు. పోయిన సంవత్సరంలో కూడా సి.పి.ఐ. నాయకులు వెంకోబా నాయుడిని హత్యచేయడం జరిగింది. అప్పుడు కేసు పెట్టినా వారి ప్రభుత్వం అనే ఉద్దేశ్యంతో కేసులన్నింటిని ఎత్తివేయడం జరిగింది. యాడికి పట్టణంలో ఇద్దరు ఎస్.ఐ.లను స్టేషన్‌కు పోయి కొడితే కూడా దిక్కులేని పరిస్థితి వున్నది. ఎస్.పి.గారితో చెప్పినా, డి.ఐ.జి.కి చెప్పినా, ఎస్.ఐ.లను కొడుతున్నారని చెప్పితే చర్య తీసుకోండని అంటే ఇంతవరకూ ఒక్క కేసు పెట్టిన పరిస్థితి లేదు. వారు విచ్చలవిడిగా తిరుగుతున్నారు. ప్రభుత్వం ఆలోచన చేయవలసిన అవసరం వున్నది. అధికారం వస్తుంది, పోతుంది కానీ శాంతిభద్రతలు రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంటుంది. ఇద్దరు దళితులను చంపితే ఎవరిని అరెస్టు చేయలేదు. ఎస్.ఐ.లను కొడితే కేసు పెట్టలేదు. ఆ దళితులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వవలసిన అవసరం వున్నది. ప్రభుత్వం వారికి రెండు లక్షలు యివ్వాలి. ఈ కేసులో వున్నవారిని వెంటనే అరెస్టు చేయాలి. వారు ఎక్కడికి పోలేదు. రోజూ ఆ పోలీసు స్టేషన్ ఎదుటే తిరుగుతూనే వున్నారు. బ్రాంది షాపులోనే వుంటున్నారు. డిస్‌మిస్ అయిన వెంకట్రాముడు ఆయన విచ్చలవిడిగా దొంగసారా వ్యాపారం చేస్తున్నారు. చిన్న చిన్న దొంగసారా వ్యాపారంచేసేవారిని పిలిపించి నేను చెప్పిన సరుకు మాత్రమే అమ్మాలి, వేరే అమ్మడానికి వీలులేదంటే, వారు అమ్మడానికి నిరాకరించడంవల్ల సాయంత్రం 5 గంటలకల్లా మిమ్మల్ని అంతం చేస్తానని చెప్పి బస్‌స్టాండులో చంపడం జరిగింది. ఈనాటికి

అది జరిగిందని చెప్పే పరిస్థితి లేదు. ఎట్లా వుంటుంది? ఇద్దరు ఎస్.ఐ.లను కొడితే, రక్షణ లేకుంటే వేరే వారికి ఏమి రక్షణ వుంటుంది? దయచేసి ప్రభుత్వాన్ని కోరుచున్నాను. ఇక్కడ వున్నవారు, మీరు ఏదో సపోర్టు చేస్తున్నారని కాదు. తెలుగు దేశంవారు ఉపేక్షచేస్తున్నారు. దయచేసి ఏక్షన్ తీసుకోవాలి. వారికి రూ. 2 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి.

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. రామకృష్ణ:- హోం మినిష్టరుగారు యిందులో రియాక్టు కావాలి. అనంతపూర్ జిల్లా ఒకప్పుడు ప్రశాంతంగా వుండేది. యీ పదేళ్ల కాలంలో లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ చాలా ఎక్కువ అయింది. శాంతిభద్రతలకు విఘాతం కలిగి చాలా ఇబ్బందికరంగా వుంది. దేశంలో, రాష్ట్రంలో ఏ జిల్లాలో ఇంత రికార్డు స్థాయిలో జరగలేదు. 10 నెలలలో 202 హత్యలు జరిగాయి. ఇప్పటికి కూడా రౌడీలు, నకిలీ నక్సలైట్లు విచ్చలవిడిగా స్వైరవిహారం చేస్తున్నారు. అనంతపురం, హిందుపూర్, గుంతకల్లు, ధర్మవరం, నార్పల టౌన్లలో వ్యాపారస్థులను బెదిరించి వసూలు చేస్తున్నారు. ఇది చాలా ముఖ్యమైంది. మంత్రిగారికి తెలుసు. యాడికిలో జరిగింది. ఎస్.ఐ.ని కొట్టినా కూడా రక్షణ లేని పరిస్థితి వున్నది. రాజకీయంగా చెప్పడం కాదు. హోంమంత్రిగారు మంత్రికాకముందు కూడా తెలుసు. ప్రతిపక్షంలో వున్నపుడు శాంతిభద్రతల పరిస్థితి తెలుసు. మొత్తం పోలీసు వ్యవస్థను ప్రక్షాళన చేయాలి. కనీసం కొత్తగా 10 మంది సి.ఐ.లను, 10 మంది ఎస్.ఐ.లను పంపించి కాపాడండి. జె.సి. దివాకరరెడ్డిగారు అడిగారని పొలిటికల్‌గా సమాధానం చెప్పవద్దు. శాంతిభద్రతలను కాపాడకపోతే విచ్చలవిడిగా వ్యవహరిస్తారు. మరింత నాశనం అవుతుంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గౌరవసభ్యులు ఎవరు అయితే అక్కడ జరిగిన సంఘటనలను, దళితులను చంపిన విషయం, ఎస్.ఐ.లను కొట్టిన విషయం మా దృష్టికి తెచ్చారు. దానిమీద నిన్ననే యీ విషయం తెలిసింది. ఎస్.పి.కి ఆదేశాలు ఇచ్చాను. నిందితులు ఎవరు అయినప్పటికి ఏక్షన్ తీసుకోవాలని ఆదేశాలు యివ్వడం జరిగింది. ఎక్స్‌గ్రేషియా గురించి అడిగారు. ఎలిజిబుల్ పర్సన్స్ అయితే, నారమ్స్‌లో వస్తే, తప్పకుండా ప్రభుత్వపరంగా ఇస్తున్నాము. మర్డర్స్ గురించి ఇద్దరు సభ్యులు చెప్పారు. రామకృష్ణగారు చెప్పవచ్చు కాని, దివాకరరెడ్డిగారు మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా వుంది. వాస్తవానికి 40 సంవత్సరాలు పరిపాలించి ఇవన్నిటిని పోషించారు. అనంతపూర్‌లో మర్డర్స్ జరగలేదని చెప్పడంలేదు. జరిగాయి - ఎందువల్ల జరిగాయి? రాజకీయ పార్టీలో నేరచరితులు చేరడంవల్ల వారికి అవసరం వున్నపుడు మర్డర్స్ చేసి కక్షలు సాధించుకోవడం జరుగుతోంది. ఇది ఈనాడు వచ్చింది కాదు. మొదటి నుంచి పెంచి పోషించారు. ఎట్లా కంట్రోలు చేయాలి? నక్సలైట్లను కొంతవరకు కంట్రోలు చేసుకుంటూ ముందుకు వెళ్లాము.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఇది 1983 నుంచి జరుగుతోంది.....

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఇది రాజకీయ కక్షలతో జరుగుతున్నది. వివిధ రాజకీయ పార్టీల వారి ముఠాకక్షలతో, తగాదాలతో యివన్నీ చేస్తున్నారు. ఏంటి ఎలిమెంట్సును ఐడెంటిఫై చేసి తప్పకుండా కంట్రోలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

2.50 మ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, స్పెషల్ మెన్షన్ చేస్తానంటే మీరు అంగీకరించినందుకు ధన్యవాదాలు. ఈ రోజు హైదరాబాదు సిటీలో ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని, భయభ్రాంతులతో బ్రతుకుతున్న పరిస్థితిలో కొందరు సంఘ విద్రోహ శక్తులు, దేశద్రోహులు సంఘంలో ఏ విధంగా 6 డిసెంబర్‌ను దృష్టిలో పెట్టుకుని మళ్లీ ఒకసారి మత కలహాలను సృష్టించడానికి, ప్రజల ఆస్తులను ధ్వంసం చెయ్యడానికి, ప్రార్థనా మందిరాలను, దేవాలయాలను ధ్వంసం చెయ్యడానికి పూనుకుంటున్నారో గమనించాలి. మనం గతంలో కూడా చూశాము. ఒక కరపత్రం తీసి గణేష్ విగ్రహాన్ని మసీదుమీద వాల్‌పోస్టర్‌గా అంటించి, ఇతర మతస్థులను అవమానం చేస్తున్నట్లు పెట్టారు. మత సంఘర్షణలకు గురి చేశారు. అదే విధంగా ఇప్పుడు కూడా కొన్ని మసీదుల వద్ద వాల్‌పోస్టర్లు పెట్టారు. పురానాహవేలీ సమీపంలోగల ప్రార్థనా మందిరం వద్ద, యత్‌బార్‌చౌక్‌వద్దగల ప్రార్థనా మందిరం మసీదువద్ద గణేష్ దేవుని బొమ్మ, శివలింగం, శివుని బొమ్మ పెట్టి, దాని క్రింద వివాదాస్పద మందిరం – వారి దృష్టిలో బాబరీ మసీదు కావచ్చు, ఈ విధంగా పెట్టి, శుక్రవారం కనుక మళ్లీ ప్రజలను రెచ్చగొట్టడానికి 6 డిసెంబర్‌వరకు ప్రశాంతతను కొనసాగనివ్వకుండా వారు చేస్తున్న కార్యకలాపాలు రోజు రోజుకూ పెరుగుతున్నాయి. ఆ మధ్యలో జరిగిన సంఘటనలు చెబుతున్నాను. టి.జె.ఎస్. ఆర్గనైజేషన్ సెమినార్ ఆన్ ది టాపిక్ – ఇండియన్ ముస్లిమ్స్ ఆర్ ది ఏజెంట్స్ ఆఫ్ ది ఇస్లాం అని 22.11.98న అజం ఫంక్షన్ హాల్‌లో రెచ్చగొట్టే ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. అలులాగ కార్యకర్తలని రాజమండ్రిలో ఈ మధ్య పోలీసులు పట్టుకోవడం జరిగింది. ముషీరాబాదు జైలులో ఐ.ఎస్.ఐ. ఏజెంట్స్ 18 మంది ఉన్నారు. వారిలో ముగ్గురిని బాంబేకు విట్‌నెస్‌కి, కోర్టు కేసుకి తీసుకుపోగా మిగతా 15 మంది ఉన్నారు. ఆ జైలు నుండి కార్యకలాపాలు చేస్తున్నారు. బయట వారికి హెచ్చరికలు చేస్తున్నారు. కరపత్రాల ద్వారా రెచ్చగొట్టే పదాలతో, ఛీత్కారం చెయ్యాలని ఐ.ఎస్.ఐ. ఏజెంట్స్ జైలు నుంచి కార్యకలాపాలు చేస్తున్నారు. ఇంటెలిజెంట్ డిపార్ట్‌మెంట్ పూర్తిగా ఫెయిల్యూర్ అయింది. ఈ రోజు ఎవరిని నమ్మాలో, ఎవరిని నమ్మరాదో బాధాకరంగా ఉంది. అటువంటి ఏజెంట్స్ ఓటర్స్ లిస్టులో పేర్లు నమోదు చేసుకుంటున్నారు. రేషన్ కార్డులు, ఉద్యోగాలు సంపాదిస్తున్నారు. జైలులో నుంచే కుతంత్రాలు చేస్తున్నారు. చాలా బాధాకరం. గతంలో జరిగిన సంఘటనలు మీ దృష్టికి తెస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

డిసెంబర్ 6న బ్లాక్ డే సందర్భంగా నగరంలో అల్లర్లు సృష్టించడానికి చూస్తున్నారు. కొన్ని ప్రధానమైన కేంద్రాలలో నిఘా పటిష్టం చెయ్యడం తప్ప శాశ్వతంగా వారి ఉనికిని

రాష్ట్ర ఇంటెలిజెన్స్ అధికవేగ్ఞ స్థితిలో లేదు. పత్రికా ప్రకటనలు వస్తున్నాయి. మన స్టేట్ ఇంటెలిజెన్స్ పూర్తిగా ఫెయిల్యూర్ అయింది. దీనికి ఏం బాధ్యత వహిస్తారు? ఇంతకంటే సిగ్గుచేటు లేదు. జైలునుంచే వారు ఈనాడు రెచ్చగొట్టే విధంగా చేస్తూ, కరపత్రాలు పంచే విద్రోహశక్తులను ఏం చేస్తున్నారు? 6 డిసెంబర్‌న తిరిగి ఆ సంఘటనలు జరగకుండా కాపాడే బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. రాష్ట్రప్రజల ఆస్తులు, మందిరాలు, మసీదులు కాపాడాలి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వాల్‌పోస్టర్స్ విషయం చెప్పారు. వాస్తవమే. కొన్ని వాల్ పోస్టర్స్ అంటించారు. అందులో అభ్యంతరకరమైనవి లేవు. కానీ ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. 6 డిసెంబర్‌కు అందరూ భయపడుతున్నారని అన్నారు. భయపడే పని లేదు. ముందు జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుని, పోలీసు ఫోర్స్ ఏర్పాటు చెయ్యడం జరుగుతుంది. ఐ.ఎస్.ఐ., అల్‌ఉమా గురించి చెప్పారు. ఇంటెలిజెన్స్ గురించి చెబుతూ ఇంటెలిజెన్స్ ఫెయిల్యూర్ అయిందన్నారు. అది వాస్తవం కాదు. ఐ.ఎస్.ఐ.కి చెందిన వారిని అరెస్టు చేశాము. ఆర్.డి.ఎక్స్ సీజ్ చేశాము. అల్‌ఉమాకి సంబంధించి రాజమండ్రిలో అరెస్టు చేశాము. గత మూడు సంవత్సరాల నుంచి హైదరాబాదులో మత సామరస్యాన్ని కాపాడుతూ, ముందుకు పోతున్నాము. గత సంవత్సరం మత సంఘర్షణలు వచ్చినా 24 గంటలలో కంట్రోల్ చేశాము. బాల్‌రెడ్డిగారికి తెలుసు. ప్రజలు భయపడే అవసరం లేదు. ఏదో జరుగుతుందనే ఆందోళన చెందనవసరం లేదు. తప్పకుండా చర్యలు తీసుకుంటామని మనవి చేస్తున్నాను.

శ్రీమతి వై. అన్నపూర్ణమ్మ (పార్వతీపురం):- మా నియోజకవర్గంలో ఈ నెల 3న తుఫానువల్ల పంటలు పాడయినాయి. రైతులు చాలా బాధపడుతున్నారు. వరి, పత్తి, చెరకు పంటలు పాడయినాయి. ముఖ్యమంత్రిగారికి మనవి చేస్తున్నాను. రైతులకు న్యాయం చెయ్యాలని కోరుతున్నాను. వరాలగడ్డ ప్రాజెక్టు శాంక్షన్ అయినా ఇప్పటివరకూ ప్రారంభంకాలేదు. దివంగత ఎం.ఎల్.ఎ.గారి ఆశయాన్ని పూర్తి చెయ్యాలని పదే పదే విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి. గోపాలకృష్ణారెడ్డి:- వరాలగడ్డ గురించి వారికి బాగా తెలుసు. కాంట్రాక్టర్స్ రింగ్ అయి 25 శాతం ఎక్కువ పెట్టారు. పేపర్‌లో వచ్చింది. క్యాన్సిల్ చేశాము. మళ్ళీ రీటెండర్ పెడితే అదే కాంట్రాక్టర్ 25 శాతం లెస్ చేశారు. అతనిదే లెస్ కాదు. వేరే వారు 30 శాతం, 40 శాతం తగ్గించి వేశారు. ఆయన కోర్టుకుపోయి, తనకే ఇవ్వాలన్నారు. ఆ కాంట్రాక్టర్ మీద చర్యలు తీసుకోడానికి అల్‌రెడీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాము. మళ్ళీ క్యాన్సిల్ చేసి రీకాల్ చేస్తాము. వన్‌వీక్ మాత్రమే టెండర్ నోటీసు ఇచ్చి లేట్ కృష్ణమూర్తిగారి కోరిక మేరకు కంప్లీట్ చేస్తామని మనవి చేస్తున్నాము.

డా. డి. శివరాం:- అధ్యక్షా, ఇది హయ్యర్ ఎడ్యుకేషన్‌కు సంబంధించినది. ప్రకాశం జిల్లా, కందుకూరులో గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఉంది. దానిలో గర్ల్స్‌కు రిజర్వేషన్ 33 శాతం పాటించడంలేదు. కారణం ఏమంటే అక్కడ ఉమెన్‌కు జూనియర్ కాలేజీ

ఒకటి వుంది. దానికి పంపేట్ల ఒక జి.వొ. ఇచ్చినట్లు చెబుతున్నారు. ప్రయివేట్ కాలేజీకి కూడా కాంగ్రెస్ వారి సహకారంతో అన్యాయంగా రాయితీలు ఇచ్చారు. కార్పస్ ఫండ్ లేకుండా శాంక్షన్ చేశారు. అది 5 సంవత్సరాలు అవుతున్నా ప్రభుత్వ భవనంలోనే కంటిన్యూ అవుతోంది. ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఎక్స్టెన్షన్ తీసుకుంటున్నారు. రూ. 2 వేల నుంచి రూ. 3 వేల వరకూ ఫీజు చెల్లించాలి. పేదవారు చదువుకోవాలంటే చదువుకోలేని పరిస్థితి ఉంది. ఇది అడ్డం పెట్టి, జి.ఓ. ఇచ్చారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో కూడా గర్ల్సుకు రిజర్వేషన్ విధానం అమలు చెయ్యడం లేదు. ఆ కాలేజీ ఇప్పుడు జడ్.పి. హైస్కూలు భవనంలోనే ఉంది. సరైన వసతి లేకుండా చెట్ల క్రింద చదువుకునే పరిస్థితి ఉంది. స్వంత భవనం నిర్మించాలి. జడ్.పి. స్కూలు విద్యార్థులకు ప్రత్యేకంగా వసతి కలుగచెయ్యాలని మంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీమతి కె. ప్రతిభా భారతి:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. యాక్షన్ తీసుకుంటాను.

3.00 మ. శ్రీ కె. మీనాక్షినాయుడు (ఆదోని):- అధ్యక్షా, ఇది లేబర్ మినిస్టర్ గారికి సంబంధించిన విషయం. ఆదోని పట్టణంలో 1950లో రాయలసీమ స్పిన్నింగ్ మిల్ స్థాపించబడింది. 47 సంవత్సరాలలో ఏ రోజు కూడ మూత పడకుండా మిల్ నడుస్తున్నది. 1995లో 22 వేల షేర్స్ని ఎల్.వి. కృష్ణారెడ్డి మిల్ నుండి హ్యాండోవర్ చేసుకున్నారు. ఆయన హ్యాండోవర్ చేసుకున్న తరువాత ఈ సంవత్సరం మార్చి వరకు మిల్ నడిచింది. ఎనిమిది నెలలయింది మిల్ మూతపడి. ఐక్య కార్యాచరణ కమిటీ మెంబర్స్, లేబర్ కమిషనర్గారు మూడుసార్లు మీట్ అయ్యి పిలిచినా ఎల్.వి.కృష్ణారెడ్డి రాలేదు. కమిటీ 24.4.98, 4.5.98, 11.5.98 తేదీలలో పిలిచినా ఆయన రాలేదు. లాకౌట్ ఇల్లీగల్ అని చెప్పినా జి.ఓ.నెం. 1167, 1168 ఇష్యూ చేసినా ఓపెన్ చేయలేదు. హైకోర్టు నుంచి స్టే తెచ్చుకున్నాడు. ప్రభుత్వం ఆ స్టే వెకేట్ చేయించి మిల్ తెరిపించవలసిందిగా మంత్రి గారిని కోరుతున్నాను. అదే విధంగా కార్మికులు 6 సార్లు మేనేజ్మెంట్ దగ్గర మాట్లాడడానికి రావడం జరిగింది. 5.7.98, 20.7.98, 12.8.98, 4.9.98, 28.9.98, 12.10.98 నాడు వందల మంది కార్మికులు ఎమ్.డి. దగ్గరకు పోయి మాట్లాడితే ఆయన చర్య తీసుకోలేదు. రిలే నిరాహార దీక్షలు జరిగాయి. మొన్న 16వ తేదీన ఆదోనిలో బంద్ కూడా చేశారు. గతంలో కూడ అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు చెప్పడం జరిగింది. మంత్రిగారికి ఇప్పుడు కూడా తెలియజేస్తున్నాను. స్టే వెకేట్ చెయించి త్వరలో మిల్ ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేయాలి. మా జిల్లాలో చాలాచోట్ల మిల్లులు బంద్ అయ్యాయి. కొటారి స్పిన్నింగ్ మిల్, ఎమ్మిగనూరు స్పిన్నింగ్ మిల్ అవి కూడ బంద్ అవుతాయి. మంత్రిగారు లేబర్ ఆఫీసర్ గారిని పిలిపించి త్వరలో చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. చట్టపరంగా అన్ని చర్యలు చేపట్టి వీలయినంతవరకు త్వరలో సమస్య పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను.

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానం వహించారు.)

శ్రీ ఎమ్. నర్సింహులు:- అధ్యక్షా, చాలా దురదృష్టకరం. ముఖ్యంగా ఈ దళిత వర్గాల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఎవరూ అడగకముందే తన స్వలాభంకోసం రాజకీయ లబ్ధికోసం, ముఖ్యంగా మాదిగల ఓట్లు కావాలని ఈ హౌస్‌లో తనంతటతాను ప్రకటన చేసుకుని, చదువుకున్న 70 లక్షల దళిత విద్యార్థులు, మాదిగ కమ్యూనిటీ బజారుకు వచ్చి మాకు న్యాయం చేయమని కోరుతుంటే నేను చేస్తానని చెప్పి గత పార్లమెంట్ ఎన్నికలలో ఓట్లు వేయించుకున్నారు. నేను మనవి చేసేది ఏమంటే ఇది రాజకీయ నిర్ణయం. జయలలితగారు, సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ మించకూడదని ఇచ్చినా దానికి వ్యతిరేకంగా కేంద్రప్రభుత్వంతో మాట్లాడి అసెంబ్లీలో చట్టం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించుకుని 69 శాతం చేశారు. తమిళనాడులో అమలు జరుగుతోంది. పంజాబ్ హైకోర్టు ఎ.బి.సి.డి.లు న్యాయ సమ్మతమని సామాజిక న్యాయంకోసం రాజకియాలకు అతీతంగా తీర్పు ఇచ్చింది. పంజాబ్ హైకోర్టు అమలు చేయాలని తీర్పు ఇచ్చినా ఈనాడు చంద్రబాబు నాయుడుగారు కేవలం రాజకీయ లబ్ధికోసం చేసిన దానివల్ల దళితులు విడిపోవడమేకాకుండా పోరాటం చేస్తున్న కృష్ణను అరెస్టు చేసి జైలులో పెట్టడమే కాకుండా 5 వేల మందిని జైలు పాలు చేశారు. మాదిగ కమ్యూనిటీని మొత్తం అరెస్టు చేసి పోలీసు స్టేషన్స్‌లో పెట్టడమే కాకుండా రకరకాలుగా హింసలు పెట్టారు.

ఇకపోతే మాలమహానాడుకు సంబంధించి చంద్రబాబునాయుడు చేసిన ఘోర తప్పిదం వల్ల, పి.పి. రావును ఉద్యోగంలోనుంచి తీసి వేశారు. ఆ ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కింది. ఇది ఏ రకంగా న్యాయమో ఇక్కడున్న పెద్దలను ఆలోచన చేయమని కోరుతున్నాను. వారు ఒక్క విషయం ఇక్కడ ప్రకటన చేస్తే బాగుండేది. ఈ సభలో వారంతట వారే ఏమి జరిగిందో చెబితే బాగుండేది. గవర్నర్‌గారిని అడ్డం పెట్టుకుని ప్రెసిడెంట్ గారికి పంపించామని చేతులు దులుపుకున్నారు. న్యాయంగా ముఖ్యమంత్రిగారే స్వయంగా ప్రకటన చేస్తారనుకుంటే అది జరగలేదు. నేను బాధపడుతున్నాను. ఇవ్వాళ ముఖ్యమంత్రిగారు లేరు. రేపు ఉదయం అయినా సరే దీనిపైన ప్రకటన చేయవలసిందిగా 70 లక్షల మంది మాదిగల తరఫున విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు రాగానే ఆయన ఒపీనియన్ రేపు ఉదయం ఇది అవుతుంది లేక కావడంలేదు అనో వారు ప్రకటన చేయాలని ఎదురుచూస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- రేపు ఎథిక్స్ కమిటీ రిపోర్టుపై చర్చ తప్ప వేరే ఏ బిజినెస్ లేదు.

శ్రీ ఎమ్. నర్సింహులు:- ఈ రకంగా చంద్రబాబునాయుడు మోసం చేస్తూ కూర్చుంటే మేము కూర్చోలేము. మాకు సామాజిక బాధ్యత ఉంది. అందుకని ఈనాడు ఈ సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ పది రోజుల కాలం నుంచి చెప్పలేదు. ఇది ఒక సంవత్సరంలో చెబుతారని ఆశించాను. వారు చెప్పకపోగా ఈ విధంగా హెరాస్‌మెంట్ జరుగుతోంది. ఎన్నో వేల మందిపైన కేసులు పెట్టారు. ఈ ప్రభుత్వం మరొకసారి

ఆలోచిస్తే మంచిదని మనవి చేస్తున్నాను. రేపు పొద్దున్న ఖచ్చితంగా ప్రకటన చేయాలి. లేకపోతే అధ్యక్షా, ఈ సభలో నేను ధర్నా చేస్తానని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- Let me clarify one thing to you. Tomorrow there will not be any business except the discussion on the report of Code of Conduct.

శ్రీ ఎమ్. నర్సింహులు:- మేము ఉండి ఏమి చేయాలి?

Mr. Speaker:- You do whatever you want, I don't mind.

శ్రీ ఎమ్. నర్సింహులు:- నేను క్లియర్‌గా చెబుతున్నాను. ఇది పేదవారికి సంబంధించినది. తమరు దయచేసి ఏదయినా సమాధానం ఇప్పించండి. లేకపోతే ధర్నా చేస్తాను.

మిస్టర్ స్పీకర్:- ధర్నా చేస్తే I know how to take action.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, వారు చాలా స్వీపింగ్ రిమార్క్స్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయం, సాంఘిక న్యాయంకోసం రాజ్యాంగ బద్ధంగా సాధించిన రాయితీలు అందరికీ సమంగా పంచాలనే ఆలోచనతోనే షెడ్యూల్డు కులాల వర్గీకరణకు సమ్మతించడం జరిగింది. ఏ రాజకీయ ఆపేక్షతో కాని దళితులలో విభజన తీసుకు రావాలనే ఉద్దేశ్యంకానీ ఎన్నడూ కూడ ప్రభుత్వానికి ఆలోచన లేదు. ఉద్యమం వచ్చింది. ఉద్యమం యొక్క వత్తిడిమేరకు ప్రభుత్వం కూడ ఆ ఉద్యమం వెనుక న్యాయం ఉంది, ధర్మం ఉందని ఆలోచించి అన్ని ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు, మేధావులందరూ సమ్మతించిన మీదటనే రాష్ట్ర ప్రభుత్వం కూడ దానికి సమ్మతం తెలియజేస్తూ ఈ శాసన సభలో ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. ఆ తీర్మానానికి కట్టుబడి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్న విషయం మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. కాని దురదృష్టవశాత్తు ఆ సమస్య ఇంకా పరిష్కరించబడలేదు. ఆ సమస్య పరిష్కారంకొరకు అందరమూ చిత్తశుద్ధితో సంయమనంతో పని చేయవలసిన అవసరం ఉన్న నేపథ్యంలో గౌరవ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వంపైన నిందలు వేయడం సముచితం కాదు. రాజకీయ అవసరాల కొరకు రాజకీయాలకొరకు దళితులను విభజించారని మాట్లాడిన దానిని నేను పూర్తిగా ఖండిస్తున్నాను. గతంలో ఎన్నడూ లేని విధంగా దళితుల సంక్షేమంకొరకు, దళితుల విద్యావసరాలకొరకు, సమాజ అవసరాలకొరకు చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నది. ఈనాడు ఆ విషయానికి సంబంధించి, ఆ సమస్యకు సంబంధించి పలు రకాలైన టెక్నికల్ ప్రాబ్లమ్స్ ఎదుర్కొని ఉన్నాము. లీగల్ ప్రాబ్లమ్స్, కాన్‌స్టిట్యూషన్ ప్రాబ్లమ్స్ ఎదుర్కొన్న సంగతి గౌరవ సభ్యులకు తెలుసు. దానిని ఇంకో రకంగా చిత్రీకరించడంకోసం ప్రయత్నం చేయడం రాజ్యాంగపరంగా ధర్మం కాదని నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. చట్టపరిధిలో, రాజ్యాంగ పరిధిలో ఈ రాష్ట్ర
3.10 ప్రభుత్వం దళితులయొక్క సంక్షేమానికి, వాళ్ళయొక్క ఆర్థికాభివృద్ధికి,
మ. విద్యాభివృద్ధికి మరియు వాళ్ళను కాపాడడంకోసం అన్ని రకాల కృషి చేయడానికి

కట్టుబడి ఉన్నది. వారు మాట్లాడిన విషయాలను నేను పూర్తిగా ఖండిస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్ ఇష్యూ మీరు రెయిజ్ చేశారు.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా కేంద్ర ప్రభుత్వంతో ఎందుకు మాట్లాడలేదు. ఈ సమస్యను ఎందుకు పరిష్కారం చేయడంలేదు? ఇక్కడ ఎమ్మెల్యేలను మాట్లాడనీయకుండా నోరు నొక్కడం మంచిది కాదు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- నర్సింహులుగారు ఒక్క నిమిషం వుండండి. నేను చెబుతాను.

(శ్రీ ఎం. నర్సింహులు నుంచి అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. జీరో అవర్ ఇష్యూ మీరు ఆల్‌రడీ రెయిజ్ చేశారు. ఇక ఈ ఇష్యూను ప్రొలాంగ్ చేయకండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్టు. గౌరవ శాసన సభ్యులు లేవదీశారు. మా మంత్రిగారు కూడా క్లారిఫై చేశారు. తమ ద్వారా కాంగ్రెస్ పార్టీని ఒక్కటే అడగదలచుకున్నాను. దీనిమీద అనేక సందర్భాలలో మీటింగ్స్ ఏర్పాటు చేశాము. ప్రతి ఒక్కరి అభిప్రాయాలు తెలియజేయడం జరిగింది. గౌరవనీయ ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో ఈ విషయానికి సంబంధించి మీటింగ్ ఏర్పాటు చేసినప్పుడు వారు ఎన్నడూ మీటింగ్‌కు రారు. ఆ సమావేశాల్లో వాళ్ళ అభిప్రాయాలు చెప్పరు. ఈరోజు ఈ ఇష్యూపైన వాళ్ళ స్టాండ్ ఏమిటో చెప్పమనండి. ఆ ఇష్యూపైన ఏనాడు వాళ్ళ స్టాండ్ చెప్పరు. ఒక్క నరసింహులుగారు తప్ప ఆ పార్టీలో రెండవ వ్యక్తి ఎవ్వరు కూడా ఈ ఎస్.సి.లలో ఎ.బి.సి.డి.ల వర్గీకరణ కావాలనో, వద్దనో ఏ విషయం ఇప్పటికి తెలియ జేయకుండా వాళ్ళు మాత్రం న్యూట్రల్‌గా వుండడానికి ప్రయత్నం చేసుకుంటున్నారు. మేము మొదటి నుంచే పార్టీపరంగా కట్టుబడి వున్నాము. ప్రభుత్వం కూడా కట్టుబడి వుంది. దీనికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేస్తున్నాము. అన్నీ అధిగమించడానికి ముందుకు వెడుతూ వుంటే ఇతను ఏమో లేనిపోని రాజకీయాలు ఇక్కడ మాట్లాడుతున్నారు. అసలు వాళ్ళ పార్టీ స్టాండ్ ఏమిటో చెప్పమని తమద్వారా కోరుతున్నాను. First of all, let them spell out their stand on the issue.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, మంత్రివర్యులు దేవేందర్‌గౌడ్‌గారు కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటో చెప్పమని అన్నారు. నేషనల్ ఎస్.సి., ఎస్.టి. కమీషన్ నుంచి క్యాటగరైజేషన్‌ను వ్యతిరేకిస్తూ తీర్మానాలు వచ్చాయి. వాళ్ళ దగ్గర నుంచి క్లారిఫికేషన్స్ వచ్చాయి. దానిపైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిని రియాక్టు అవమని అడిగితే నో కామెంట్స్

అన్నారు. తరువాత పత్రికా ప్రకటనలో ఇది రాష్ట్ర పరిధిలో లేదు, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు వెళ్ళాలి అన్నారు. అధ్యక్షులు కాకముందు క్యాటగరైజేషన్‌ను సమర్థిస్తున్నాను అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. అధ్యక్షులు కాగానే క్యాటగరైజేషన్‌మీద నో కామెంట్స్ అన్నారు. ఈ రోజు వరకు కూడా చాలా స్పష్టంగా నరసింహులుగారు బాధ పడుతున్నారు. క్యాటగరైజేషన్ కావాలనే తపన, బాధ నరసింహులుగారికి వున్నది. మాకు కూడా ఆ తపనే వున్నది. కానీ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటో కనీసం ఈనాడు అయినా ఫ్లోర్ ముందు ఖచ్చితంగా తెలియజేయవలసినదిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- నరసింహులుగారిని అడగండి కానీ కాంగ్రెస్ పార్టీ అని ఎందుకు?

శ్రీ కడియం శ్రీహరి:- నరసింహులుగారిని కాంగ్రెస్ పార్టీగా మేము పరిగణించడం లేదు. ఆయన స్టాండ్ కాంగ్రెస్ పార్టీ స్టాండ్ కాదు. సి.ఎల్.పి. లీడర్ కానీ, సి.ఎల్.పి. ప్రతినిధి కానీ, లేకపోతే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కానీ, ఎవ్వరయినా ఒకరు క్యాటగరైజేషన్ పైన స్పష్టమైన స్టాండ్‌తోని బయటికి రావాలి. ఆరు, ఏడు సంవత్సరాలుగా ఈ రకమైన మాటలతో దళితులను మోసం చేస్తూ కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ పంథాతో నడుస్తున్నదని చెబుతున్నాను. దళితులమీద ఈ ప్రభుత్వానికి శ్రద్ధ వుండబట్టే చిత్తశుద్ధితో పని చేస్తున్నదని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎం. నర్సింహులు:- వర్గీకరణ విషయంలో శనివారం అసెంబ్లీలో ప్రకటన చేయకపోతే అసెంబ్లీలోనే ధర్నా చేస్తాను.

Mr. Speaker:- Please take your seat. Tomorrow, I will not takeup any other subject except discussion on the report of the Committee on Ethics.

(Interruptions)

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అతను ఇష్యూ లేవనెత్తదలచుకుంటే మాకు అభ్యంతరం లేదు. ఆయన ఒక అధ్యక్షుడిగా సపోర్టు చేయవలచుకుంటే మేము ఆహ్వానిస్తాము. కాంగ్రెస్ పార్టీ తరఫున మాట్లాడుతున్నానని ఆయనను చెప్పమనండి. కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఇదే అని చెప్పమనండి. కాంగ్రెస్ పార్టీ తరఫున మేమందరం యునానిమస్‌గా సపోర్టు చేస్తున్నామని చెప్పమనండి. నరసింహులుగారు స్పైకిల్ గుర్చుపై వచ్చి అక్కడ కూర్చున్నారు. నరసింహులుగారి స్టాండ్ చెప్పమనండి. రేపు ఎక్కడ కూర్చుంటారో మాకు తెలియదు.

శ్రీ ఎం. శిఖామణి (కోడుమూరు):- అధ్యక్షా, ........

శ్రీ ఎం. నరసింహులు:- అధ్యక్షా, పేద వర్గాలకు సంబంధించిన ఇష్యూ మాట్లాడడానికి సమయం ఇవ్వకపోవడం మంచిదికాదు. వర్గీకరణ విషయంలో ముఖ్యమంత్రిగారు ప్రకటన చేయాలి.

మిస్టర్ స్పీకర్:- ఈ విధంగా చేస్తే నేను హౌస్ అడ్జర్న్ చేస్తాను.

శ్రీ ఎం. నరసింహులు:- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు స్వయంగా ఈ సభలో రిజొల్యూషన్ మూవ్ చేశారు. ఇక్కడున్న అన్ని రాజకీయపార్టీలు కూడా యునానిమస్‌గా ఆనాడు సపోర్ట్ చేస్తే మరి ఈనాడు .రిజల్యూషన్‌ను కూడా అవమానపరిచే పద్ధతిలో ముఖ్యమంత్రిగారు ఉన్నందున వారి చిత్తశుద్ధిని శంకిస్తున్నాము. ఇక్కడ దానిని రాజకీయం చేయవలసిన అవసరంలేదు.

శ్రీ కడియం శ్రీహరి:- క్యాటగరైజేషన్ పైన కాంగ్రెస్ పార్టీ స్టాండ్ ఏమిటో చెప్పమనండి.

శ్రీ ఎం. నరసింహులు:- కాంగ్రెస్ పార్టీ ఈ విధంగా రిజొల్యూషన్‌ను సపోర్ట్ చేయడమేగాక అసెంబ్లీకంటే వున్నతమైనది ఎక్కడయినా వున్నదా? అసెంబ్లీలో ఎప్పుడయితే రిజొల్యూషన్ మూవ్ చేశారో, కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వచ్చి సపోర్ట్ చేసి పని చేసుకరమ్మని చెబితే ఇవాళ అడ్డదారులు తొక్కి దానిని మలుపుకొచ్చి రాజకీయం చేయవలసిన అవసరం వారికి ఎందుకు వచ్చింది? వారు ఎందుకు చేయలేకపోతున్నారు? దీనిమీద వాళ్ళకు చిత్తశుద్ధిలేదని వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు క్లియర్‌గా చెప్పారు తప్ప వారు ఎందుకు రాజకీయం చేస్తారు? న్యాయంకోసం పోరాటం చేయవలసిన అవసరం వున్నది. దయచేసి దీనిని రాజకీయం చేయవద్దని మనవి చేస్తున్నాను.

Mr. Speaker:- Please take your seat. This is zero hour.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, with your permission I would like to introduce one Bill.

Mr. Speaker:- I have to give one ruling, First let me complete it. Please take your seats.

శ్రీ ఎం. శిఖామణి:- మాకు అవకాశం యివ్వండి. వారు మా పార్టీ గురించి మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:- దయచేసి కూర్చోండి. మీ పార్టీ గురించి ఏమీ చెప్పలేదు. రూలింగ్ ఇవ్వాలని చెబుతూ వుంటే మధ్యలో ఎందుకు మాట్లాడుతారు?

(Interruptions from Sri M. Sikhamani)

This is Zero Hour. I will give you mike on some other subject. I have to give one ruling, please take your seat. In regard to yesterday's incidents I want to give my ruling.

## సభాపతి రూలింగ్
## హైకోర్టు జడ్జీల ఖాళీల భర్తీకై సిఫారసుల ప్రస్తావన గురించి

Mr. Speaker:- Yesterday, Dr.D.L. Ravindra Reddy raised an issue relating to the recommendation of names made by the High Court of Andhra Pradesh for fillingup of certain vacancies of judges during the zero hour.

Sri T. Devender Goud, Minister for Revenu and Sri P. Ashok Gajapathi Raju, Minister for Legislative Affairs while objecting to the matter being raised on the Floor of the House requested the Chair to give a ruling whether judges' conduct can be discussed on the Floor of the House.

As you are aware, judiciary has been assigned an important place in our Constitutional scheme. In order to secure the independence of judges, the Constitution prohibits discussion in the legislature on the conduct of judges of Supreme Court or High Court in discharge of their duties. Therefore, judicial conduct of a judge cannot be raised on the Floor of the House in any debate or by way of a question or adjournment motion etc. According to the Article 217 of Constitution of India, judges of High Court are appointed by the President of India in consultation with the Chief Justice of India, Governor of the State and the Chief Justice of High Court. The process of consultation is essentially a judicial function and no motive should be attributed to the judge while discharging his Constitutional obligation. The powers of each organ of the State should be exercised subject to the provisions of the Constitution relating to that organ individually as well as the powers of other organs. It is the respect that is accorded by one organ of the State to the others that ensures healthy working of our Constitution. It is suffice to note that by virtue of Article 211 of Constitution of India and the law declared by the Supreme Court, discharge of functions by the Chief Justice of High Court and other judges of the High Court, who are a part of the consultation process regarding appointment of judges to High Court is part of their Constitutional and legal duties.

Article 211 of the Constitution of India states that no discussion shall take place in the Legislature of a State with respect to the conduct of any judge of the Supreme Court or a High Court in the discharge of his duties.

3.20 మ. As the discharge of constitutional and legal duties of the Chief Justice of the High Court and other Judges of the High Court in relation to appointment of judges of a High Court is the discharge of duties within the meaning of Article 211 of the Constitution of India, no discussion shall take place in the Legislature with respect to the conduct of the Chief Justice or other Judges of the High Court in relation to the discharge of their duties. I therefore, rule that the conduct of the Chief Justice and the judges of the Supreme Court or the High Court relating to the recommedations made by the High Court in the process of appointment of judges falls within the scope of Article 211 of the Constitution and no Member should raise such matters on the Floor of the House.

## సభాసమక్షంలో ఉంచిన పత్రములు

All the Papers are deemed to have been laid on the table of the House.

1. A copy in each of the following Notifications, as required under Section 6 of the A.P. Relief Undertakings (Special Provisions) Act, 1971 (Act No.XIX of 1971).

| Sl. No. | G.O.Rt.No. and Date |
|---|---|
| 1. | G.O.Rt.No. 124 Industries & Commerce (Tex.) dt.24-2-98 |
| 2. | G.O.Rt.No. 125 Industries & Commerce (Tex.) dt. 24-2-98. |
| 3. | G.O.Rt.No. 126 Industries & Commerce (Tex.) dt. 24-2-98. |
| 4. | G.O.Rt.No. 127 Industries & Commerce (Tex.) dt. 24-2-98. |
| 5. | G.O.Rt.No. 444 Industries & Commerce (Tex.) dt. 2-7-98. |
| 6. | G.O.Rt.No. 445 Industries & Commerce (Tex.) dt. 2-7-98. |

2. A copy of A.P. School Education (Community Participation) Rules, 1998 issued in G.O.Ms.No. 214, Education (Prog.II-2) dt. 10-7-1998, as required under Section 19 of the A.P. School Education (Community Participation) Act, 1998.

Mr. Speaker:- All the Reports of the House Committees are deemed to have been presented.

నివేదికల సమర్పణ

1. తిరుపతిలో పుష్పతోటను దుకాణాల సముదాయంగా మార్చుటను గూర్చి నియమించబడిన సభా సంఘం నివేదిక

"The Report of the House Committee to enquire into conversion of Pushpathota into Shopping Complex at Tirupathi which was presented to the Hon'ble Speaker on 30-9-1998 when the House was not in Session."

2. గాజువాక పురపాలక సంఘంపై నియమించబడిన సభా సంఘం నివేదిక

"The Report of the House Committee on Gajuwaka Municipality which was presented to the Hon'ble Speaker on 31-8-1998 when the house was not in Session."

Mr. Speaker:- Report presented.

ప్రభుత్వ ప్రతిపాదన

1996, హైదరాబాద్ నగరపాలక సంస్థ (సవరణ) బిల్లుపై విశిష్ట సమితి గడువు పొడగింపు గురించి

Sri B. Satyanarayana Murthy:- Sir, I beg to move:

"That the time for presentation of the Report of the Select Committee on Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1996 be extended upto last day of the next Session."

Mr. Speaker:- Motion moved. The question is:

"That the time for presentation of the Report of the Select Committee on Hyderabad Municipal Corporation (Amendment) Bill, 1996 be extended upto last day of the next Session."

(Pause)

Mr. Speaker:- Motion was Adopted and the time was extended.

ప్రభుత్వ బిల్లులు

1. 1998, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల రక్షణ బిల్లు

Sri P. Ashok Gajapathi Raju (Deputising the Chief Minister):- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Protection of Depositors of Financial Establishment Bill, 1998."

Mr. Speaker:- Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Protection of Depositors of Financial Establishments Bill, 1998."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

2. 1998, రిజిస్ట్రేషన్ (ఆంధ్రప్రదేశ్ రెండవ సవరణ) బిల్లు

2. The Registration (Andhra Pradesh Second Amendment) Bill, 1998.

Sri T. Devender Goud:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Registration (Andhra Pradesh Amendment) Bill, 1998."

Mr. Speaker:- Motion moved. Now, the Question is:

What leave be granted to introduce the Registration (Andhra Pradesh Second Amendment) Bill, 1998."

(Pause)

The Motion was adopted and the Bill was introduced.

జీరో అవర్ (కొనసాగింపు)

3.20 మ. శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి (పులివెందుల):- అధ్యక్షా, దాదాపు 55 వేల ఎకరాలలోని ఆయకట్టును స్థిరీకరించడానికి, పులివెందుల తాలూకాలోనే కాకుండా, అనంతపురం జిల్లాలోని 5 వేల ఎకరాల ఆయకట్టుకు, అంతేకాకుండా అనంతపురం జిల్లాలోని చాలా గ్రామాలకు మంచినీరు అందించడానికి, సత్యసాయిబాబా మంచినీటి పథకానికి, అంతేకాకుండా పులివెందుల తాలూకాలోని 172 గ్రామాలకు మంచినీరు అందించే విధంగా చేయడానికి, వీటన్నింటికీ ప్రాణాధారమైనది చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్. 1973 నుండి ఎన్నో ఆందోళనలు చేసిన ఫలితంగా 1993లో ఈ స్కీము శాంక్షన్ కావడం జరిగింది. 1993లో రూ. 32 కోట్ల ఎస్టిమేషన్‌తో ఈ స్కీము శాంక్షన్ కాగా, ఆ టెండర్‌ను దక్కించుకున్న సుబ్బనాయుడు అనే కంట్రాక్టర్ రూ.8 కోట్లు ఖర్చు చేసి, చాలా లోపభూయిష్టంగా ఆ డ్యాంను నిర్మించారు. అసెంబ్లీ ద్వారా, పత్రికల ద్వారా ఆ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగింది. వాటి దర్యాప్తు కూడా జరిగింది. ఎన్నో నెలల తర్వాత ఆ దర్యాప్తు నివేదిక కూడా వచ్చింది. ఆ డ్యాం పునర్నిర్మాణం విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్య తీసుకుంటుంది? ఎప్పుడు తీసుకుంటుంది? ఈ కార్యక్రమం ఎప్పటికి ముగుస్తుందోనని చాలా ఆందోళనగా, ఆరాటంగా మా తాలూకా ప్రజలు వెయ్యి కళ్ళతో ఎదురు చూస్తున్నారు. అటువంటి అత్యధిక ప్రాధాన్యతగల స్కీము గురించి దాదాపు లక్షమంది సంతకాలు పెట్టి గత సంవత్సరం ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ అనేది మాకు త్రాగునీటికి, సాగునీటికి చాలా

ముఖ్యమైన ప్రాజెక్టు అర్ధాంతరంగా ఆగిపోయిన ఈ ప్రాజెక్టును కొంతవరకు రిపెయిర్స్ చేయడానికి కూడా వీలులేదు. ముఖ్యంగా, నివేదిక వచ్చిన తరువాత కూడా, నిపుణులు చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ రిపెయిర్స్ చేసినా పనికిరాదని అభిప్రాయపడుతున్నారు. మొన్న ఈనాడు పత్రికలో కూడా వార్త రావడం జరిగింది. పనికిరాని ఆ యొక్క నిర్మాణాన్ని తొలగించి, పటిష్టమైన బ్యాలెన్సింగ్ రిజర్వాయరును నిర్మించే కార్యక్రమాన్ని వెంటనే మొదలుపెట్టి, త్వరితగతిన ముగించాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. ప్రతి వేదికపైన, ప్రతి సభలోను, సమావేశంలోను, స్థానిక శాసనసభ్యునిగా నాకున్న అత్యంత ముఖ్యమైన సమస్యగా ఈ సభలో ఎన్నోసార్లు ప్రస్తావించడం జరిగింది. గత నాలుగైదు నెలల నుండి, స్థానిక తెలుగుదేశం నాయకులు, ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. స్థానిక తెలుగుదేశం నాయకులు 'నెలలోపల టెండర్స్ పిలుస్తాము. 60 కోట్ల రూపాయల నిధులను నాబార్డ్ నుండి సేకరించడం జరిగింది' అంటూ న్యూస్ పేపర్లలో లోకల్‌గా వార్తలు వ్రాయిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:— మీ డిమాండ్ ఏమిటో చెప్పండి.

శ్రీ వై.యస్. వివేకానందరెడ్డి:— ఈ ప్రాజెక్టు విషయంలో, అంతకుముందు జరిగిన సమావేశాల్లో మన మంత్రిగారు ఎ.ఐ.డి.పి. ద్వారా పునర్నిర్మిస్తామని హామీ యివ్వడం కూడా జరిగింది. ఇప్పుడు ఎ.ఐ.డి.పి. కాకుండా నాబార్డ్ అని చెబుతున్నారు. ఇన్ని వేల కోట్ల రూపాయల అప్పులను తెచ్చే ప్రభుత్వం రూ.70 కోట్లు ఖర్చు చేసి మా దగ్గర ఎందుకు వర్క్స్ పూర్తి చేయడం లేదు? అక్కడ కక్షలు, కార్పణ్యాలు, ఫ్యాక్షన్స్ వున్నాయని, పోలీసుల ద్వారా అణగద్రొక్కాలనే ప్రభుత్వం అనుకుంటుంది. ఆర్థికంగా, సాంఘికంగా, సామాజికంగా వ్యవసాయం తప్ప మరే జీవనాధారం లేని ప్రజానీకానికి అనువుగా వుండే విధంగా ఇటువంటి మంచి ప్రాజెక్టును వెంటనే నిర్మించవలసిందిగా కోరుతున్నాను. ఈ ప్రాజెక్టు నిర్మాణంకొరకు కావలసిన రూ. 70 కోట్లు వెంటనే అందించి తద్వారా రైతులకు, రైతు కూలీలకు, ప్రతి ఒక్కరికి, సంవత్సరం పొడవునా పంటలు వేయడానికి, పనులు చేసుకోవడానికి అవకాశం యిస్తే ఈ ఫ్యాక్షన్స్ కూడా తగ్గుతాయనే మంచి భావంతో మన ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ప్రకటనలతో సరిపుచ్చకుండా నిర్దిష్ట ప్రణాళికతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని చాలాసార్లు
3.30 చెప్పడం జరిగింది. మంత్రిగారు రిప్లయి యిచ్చిన తరువాత మా సి.బి.ఆర్.ను
మ. ఇచ్చేటట్లు, పూర్తి స్థాయిలో 10 టి.ఎం.సి. కెపాసిటీతో పటిష్టంగా నిలబడేదానికి కావలసిన విధంగా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకోవాలని మా డిమాండ్. దానికి మంత్రిగారు సమాధానం ఇచ్చిన తరువాత మా క్లారిఫికేషన్సు అడుగుతాము.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:— అధ్యక్షా, తమరు దయతో ప్రాజెక్టు ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని రూ. 74 క్రింద ఎడ్మిట్ చేశారు. దీనికి సవివరమయిన నోట్‌ను తయారుచేసి సభ్యులకు ఇచ్చాను. గత అసెంబ్లీలో వచ్చిన ఫిర్యాదులకు అనుగుణంగా న్యూస్‌పేపర్లో వచ్చిన వార్తలకు అనుగుణంగా పనులు పర్‌ఫెక్ట్‌గా జరగలేదనో, లేక క్వాలిటీ సరిగా లేదనో వచ్చిన దానిపై శివరామ కృష్ణయ్యగారి ఆధ్వర్యంలో ఎక్స్‌పర్ట్ కమిటీ

చేశారు. దాని రిపోర్టు ప్రభుత్వానికి అందింది. ఆయా ప్రాంత శాసనసభ్యుల అవసరాలను తెలుసుకోడానికి, ఆ శాసనసభ్యులతో ఆ ప్రాజెక్టు పెట్టేదానికి తీసుకోవలసిన చర్యలు. అది సక్రమంగా జరగడానికి కావలసిన చర్యలు తీసుకోవడంలో, ఆయా ప్రాంతాల శాసన సభ్యులతోనే గాక ఆల్‌పార్టీ లీడర్స్‌తోను, ఫ్లోర్ లీడర్స్‌తోనూ ఈ ప్రాజెక్టుపై మీటింగ్ పెట్టడానికి సిద్ధంగా వున్నాము. ఎక్కడ జరిగింది, ఎలా జరిగింది, ఎందుకు జరిగింది జరిగినదానికి బాధ్యులు ఎవరు, భవిష్యత్తులో ఇటువంటివి రాకుండా ఏ రకంగా చేయాలని అనేదానికి అందరినీ సంప్రదించి చేయడానికి సిద్ధంగా వున్నానని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. గోవర్ధన్:– అధ్యక్షా, నిజామాబాద్ జిల్లా పరిషత్ కార్యాలయంలో అవినీతి, అవకతవకలు రోజు రోజుకు ఎక్కువ అవుతున్నాయి. కానీ తగ్గడంలేదు. టీచర్స్ కౌన్సిలింగ్ విషయంలో కూడా జరిగాయి. ఈ మధ్య ఒకే గ్రామంలో 16 బోర్లు డ్రిల్ చేయడం జరిగింది. స్టేట్ ఫైనాన్స్ కమీషన్‌ద్వారా ఇచ్చిన హైస్కూలు బిల్డింగులు కూడా అవసరం ఉన్నచోట ఇవ్వకుండా ఉన్నచోటే 3, 4 ఇవ్వడం జరిగింది. చెట్ల క్రింద పాఠశాలలు నడుస్తున్నాయి. జయశ్రీ అనే టీచరు జంగంపల్లిలో వుంటే వేరే స్కూలుకు తేవడం జరిగింది. ఎక్కడో వున్న టీచర్‌ను ఇక్కడ వేసి సంగంపల్లిలో వున్న టీచర్‌ను వేరే స్కూలు వేసి, ఈ విధంగా అవకతవకలు జరిగాయి. అక్కడ వున్న సి.ఇ.వో. గత నాలుగు సంవత్సరాలుగా నిజామాబాద్‌లోనే వుండి ఈ మధ్య కొంతకాలం రంగారెడ్డి జిల్లాకు వెళ్లి మళ్ళీ నిజామాబాద్‌కు రావడం జరిగింది. వెంటనే ఆ సి.ఇ.వో.ను సస్పెండ్‌చేసి రికార్డులను సీజ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:– నోట్ చేసుకున్నాను సార్. సమాచారం మంత్రిగారికి ఇస్తాము.

శ్రీ జి. గోవర్ధన్:– మంత్రిగారు సమాధానం చెప్పాలి సార్.

మిస్టర్ స్పీకర్:– పంచాయతీరాజ్ మంత్రిగారు ఇండియాలో లేరు. నోట్ చేసుకొన్నారు. చర్య తీసుకొంటారు.

శ్రీ వి. చందర్‌రావు:– అధ్యక్షా, నాగార్జున సాగర్ ఎడమకాలువ క్రింద ఈ సంవత్సరం ఆలస్యంగా నాట్లు వేశారు. బాగా దిగుబడి తగ్గిపోయింది. తుఫానువలన ఉన్న వరిపొలాల్లో కూడా నష్టం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ ఎడమకాలువకు రెండవ పంట నీటి విషయంలో మార్చి నెలాఖరు వరకు నీటి వసతి కల్పించడానికి ప్రభుత్వం జి.వో. ఇవ్వడంలేదు. పూర్తిగా ఏప్రిల్ 15 వరకు ఇచ్చే విధానం ఉంటే రెండవపంట వేసుకోడానికి అవకాశం ఉంటుంది కాబట్టి మంత్రిగారు వెంటనే ఈ హౌస్‌లో ఎనౌన్స్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– అధ్యక్షా, చందర్‌రావుగారు నాగార్జునసాగర్ ఎడమ కాలువ క్రింద అధికవర్షాలవలన నష్టపోయిన రైతులకు రెండవపంట ఇవ్వాలని అన్నారు.

తప్పకుండా నాగార్జునసాగర్ కాకుండా మిగిలిన గోదావరి, కృష్ణ, వంశధార, నిజాం సాగర్, నాగార్జున సాగర్ ఎస్.ఆర్.ఎస్.పి. అన్నింటికీ డేట్ ఎనౌన్స్ చేస్తాము. నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలు మార్చి నెలాఖరువరకు ఇవ్వాలని కోరతున్నారు. హెచ్.ఎల్.సి. కె.సి. కెనాల్ ప్రాంత గౌరవ సభ్యులతో కూడా సమావేశం ఏర్పాటుచేసి చర్య తీసుకొంటాము. నెలాఖరులో ఐ.డి.బి. మీటింగ్ జరుగుతుంది. అప్పుడు జరిగిన చర్చలకు అనుగుణంగా వారి మనోభావాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

శ్రీ గాదె లింగప్ప (గుత్తి):- స్పీకర్‌గారు మా శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలి. నియోజకవర్గాల అభివృద్ధి అందరికీ సమానంగా నిష్పక్షపాతంగా ప్రభుత్వం చేసేందుకు తమరు డైరెక్షన్ ఇవ్వాలని మనవిచేస్తున్నాను. 1998-99 సంవత్సరానికి స్పెషల్ ఆర్.ఆర్.ఎం. గ్రాంటు క్రింద ప్రతి నియోజకవర్గానికి 50 లక్షల రూపాయలను గ్రాంటుగా ఇచ్చారు. నేను కూడా రూ. 55 లక్షల ఎస్టిమేట్‌ను రోడ్లకొరకు ఇవ్వడం జరిగింది. నా శాసనసభ నియోజకవర్గంలో వున్న పనులు ఈ లిస్ట్‌లో పెట్టకుండా గుత్తి నియోజకవర్గం అని మాత్రం రాశారు. పనులు ఉరవకొండ నియోజకవర్గంలోవి పెట్టారు. నీతి, నిజాయితీగా వున్నందున ఇది పరిహారమా సార్? ఎందుకు ఈ ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుంది అనేది మాకు తెలియజేయాలని కోరుతున్నాను. గుత్తి నియోజకవర్గం అని అనగాన దొడ్డి, అబ్బయ్యదొడ్డి, పెద్దదొడ్డి, బ్రాహ్మణపల్లి, ఎర్రగుడి, ఈశ్వరపల్లి గ్రామాలను చెప్పారు. ఇవి నా నియోజకవర్గంలోనివి కాదు. నా నియోజకవర్గంలో స్పెషల్ రిపేర్లకు రాజాపురం నుండి వై.వి. చెరువు, బావుల దొడ్డి నుండి కిష్టపాడు, గుంతకల్లు నుండి అమీన్‌పల్లి రోడ్లకు నేను ఇవ్వడం జరిగింది. దీనిమీద సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

**Mr. Speaker:- You send it to me.**

**Sri P. Ashok Gajapthi Raju:- There are certain guidelines for Special R.R.M. Grant. We will look into the matter. It will be brought to the notice of the concerned.**

మిస్టర్ స్పీకర్:- నాకు పంపండి.

శ్రీ ఎం.ఏ. గఫూర్:- ఇది గౌరవ పరిశ్రమల శాఖ మంత్రిగారికి సంబంధించిన విషయం. నా కానిస్టిట్యుయెన్సీకి సంబంధించి గత శాసనసభ సమావేశాలలో కూడా రెయిజ్ చేశాను. రాయలసీమ పేపర్‌మిల్లు రాయలసీమలో కెల్లా పెద్ద పేపర్ మిల్లు. 3 వేలమంది ప్రత్యక్షంగా పనిచేస్తుంటే మరో రెండు మూడు వేలమంది పరోక్షంగా దీనిమీద బ్రతుకుతున్నారు. ఇది 89 లో క్లోజ్ అయింది. బి.ఐ.ఎఫ్.ఆర్. సహకారంతో 95లో ఓపెన్ చేశారు. మరల 97లో క్లోజ్ అయింది. దీనికి 90 కోట్లు ఎన్.ఆర్.ఐ.ల నుండి తెచ్చారు. ఆ డబ్బులు ఏమయినాయో తెలియదు. కార్మికులు పస్తులు ఉంటున్నారు. దాదాపు నలుగురైదుగురు ఈ సంవత్సరం ఆత్మహత్యలు చేసుకొన్నారు.

3·40 గౌరవ మంత్రిగారిని గతంలో అడిగినపుడు ఒక మీటింగ్ ఏర్పాటు చేసి సమస్య
మ· పరిష్కరిస్తానని చెప్పారు అప్పటి కార్మిక శాఖా మంత్రివర్యులు· ఇప్పుడు పరిశ్రమల శాఖా మంత్రిగారిని అడుగుతున్నాను, అక్కడ కార్మికులు పస్తులు వుంటున్నారు, ఆకలి చావులు వస్తున్నారు, ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి వుంది· అందుచేత దయచేసి ఐ·డి·బి·ఐ·తో కాని, ఎస్·బి·ఐ· వారితో కాని ఒక మీటింగ్‌పెట్టి ఒక వే అవుట్ చూడండి·

శ్రీ వి· చంద్రశేఖర్:– మా ఐ·డి·బి·ఐ· ఎం·డి·గారికి చెబుతాను, వారు ఏ ప్రయత్నం చేయమంటే, ఆ ప్రయత్నం చేద్దాము, మీరు రండి, మాట్లాడదాం·

,, వి· సూర్యనారాయణ (సత్తివాడ):– అధ్యక్షా, గ్రామీణ పాఠశాలలలో ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి ఈ రోజు విద్యా వాలంటీర్లను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఆదేశాలను, గైడ్‌లైన్స్‌ను ఇవ్వడం జరిగింది· అందులో ఏజ్ లిమిట్ మాగ్జిమమ్ 35 యియర్స్‌గా ప్రిస్క్రైబ్ చేయడం జరిగింది· కామన్‌గా ఉద్యోగాలు ఇవ్వడానికి ఏజ్ లిమిట్ రిలాక్సేషన్ అనేది వుంటుంది· కాని ఈ వాలంటీర్ల విషయంలో ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వలేదు· ఎస్·సి·, ఎస్·టి·, బి·సి· క్యాటగిరీల వారికి మిగతా ఉద్యోగాల విషయంలో ఇస్తున్న విధంగానే ఈ ఉద్యోగాలకూ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను·

శ్రీ టి· దేవేందర్‌గౌడ్:– కన్‌సర్న్డ్ మినిష్టర్‌గారి దృష్టికి దీనిని తీసుకువెళతాను·

శ్రీ ఎన్· ఇంద్రకరణరెడ్డి (నిర్మల్):– సర్, నేను చెప్పబోయేది చేతి వృత్తి పనివారలకు సంబంధించిన విషయం, అదే విధంగా అటవీశాఖామంత్రిగారికి సంబంధించిన విషయంకూడా· ఎన్నో తరాలుగా హస్తకళలవారికి ఎంతో ప్రాముఖ్యత వహించి ఈ రోజు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి వహించిన నిర్మల్ కొయ్య బొమ్మల పరిశ్రమపై కొన్ని వేల మంది కళాకారులు జీవిస్తున్నారు· ఈ పరిశ్రమలో తయారు చేస్తున్న కొయ్య బొమ్మలు కాని, పెయింటింగ్స్ కాని రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా అంతర్జాతీయంగా ఎంతో పేరు గాంచినవి· బొమ్మలను తయారు చేయడానికి కావలసిన రామెటీరియల్స్ కాని, 40 సి·ఎం·టి· పుణికి కర్ర కానీ వారికి సప్లయి చేయవలసిన అవసరం వుంది· ఆ కర్రను గతంలో సప్లై చేసేవారు· ఫారెస్ట్ కన్‌జర్వేషన్ యాక్ట్, 89 ప్రకారం ప్రభుత్వం కర్ర సప్లయి చేయకూడదని ఆర్డర్స్ ఇస్యూ చేయడం జరిగింది· తద్వారా ఈ పరిశ్రమ మూత పడిపోయే పరిస్థితి వచ్చింది· ఈ వృత్తి పనివారలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది· ఎన్నో వేల మంది పురాతన కాలంనుండి జీవిస్తున్న ఆ పరిశ్రమను, ఆ కళను ప్రభుత్వం పోషించాలని, పుణికి కర్రను ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇప్పించేందుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను·

శ్రీ కె·ఇ· ప్రభాకర్:– గౌరవ సభ్యులు చెప్పినట్లుగా నిర్మల్‌లో ఈ కొయ్య బొమ్మల పరిశ్రమమీద 200 కుటుంబాల వారు జీవనాధారం సాగిస్తున్న విషయం తెలుసు· ఈ అటవీ ప్రాంతంలో పుణికి కర్రకు ఎక్కువ ప్రాధాన్యత వుంది· అది ఆ ప్రాంతంలో వున్న అడవులలో ఎక్కువగా లభ్యం అవుతుంది· వి·ఎస్·ఎస్·లను ఏర్పాటు చేసి ఈ 200 కుటుంబాల వారిని జాయింట్ ఫారెస్ట్రీ క్రింద ఫార్మ్ కమ్మని చెప్పడం జరిగింది· నిర్మల్‌లో

చేతి వృత్తుల వారిని, కొయ్య బొమ్మల పరిశ్రమను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద వుంది కాబట్టి సెంట్రల్ గవర్నమెంట్‌కు కూడా ఒక లేఖ వ్రాయడం జరిగింది.

శ్రీ పి. బ్రహ్మయ్య (రాజంపేట) :- అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. నా నియోజకవర్గంలో 27.8.98వ తేదీన నందలూరులో వున్న అల్వా ఫ్యాక్టరీ కార్మికుల కాలనీ ఇనాగ్యురేషన్ సందర్భంగా ఒక శాసనసభ్యుడి గౌరవ మర్యాదలు కాపాడకుండా ఇనాగ్యురేషన్ జరిగింది. 27-8-98న సాయంత్రం 6 గంటలకు డి.పి.ఒ., కడప, ఇ.ఒ., పంచాయతీ కలసి ఆ కార్యక్రమాన్ని ప్రారంభించుకునేటపుడు లోకల్ సర్పంచ్, సుబ్బరాయుడు, వారి అనుచరులు గంటవరకు నేను వెయిట్ చేసినా రాకుండా ప్రారంభోత్సవానికి ఆటంకాలు కల్పించడం జరిగింది. కడప జిల్లాలో శాంతికాముకులుగా వున్న ఇద్దరు ముగ్గురు ఎం.ఎల్.ఎ.లలో నేనూ వున్నాను. దౌర్జన్యాలు చేసుకోలేక మీరైనా మమ్మల్ని కాపాడతారనే ఉద్దేశ్యంతో వున్నాను. మా జిల్లాలో ఎం.ఎల్.ఎ.లు అందరికీ పోలీసు గార్డు వుంటుంది. నాకు అసలు లేనేలేదు, చెన్నయ్యకి తక్కువ. శాంతి కాముకులుగా వుండే నా లాంటి వారు ఎం.ఎల్.ఎ.లుగా తగమా, ఒక్క ఫొక్షనిస్టులే వుండాలా అని ఆవేదనగా వుంది. మా హక్కులు మీరు కాపాడతారనే ఉద్దేశ్యంతో మీకు మొరపెట్టుకుంటున్నాను. నా నియోజకవర్గంలో, నా ఎ.సి.డి.పి. ఫండ్స్‌తో నేను కాలనీని ప్రారంభించుకుంటే, మాజీ సర్పంచ్ వచ్చి గొడవ చేసిపోతే మా హక్కులను ఎవరు కాపాడతారని అడుగుతున్నాను. దీనికి సంబంధించిన రిపోర్ట్సు తమరికి పంపుతున్నాను, ప్రివిలేజ్ కమిటీ ద్వారా దీనిమీద చర్య తీసుకోవాలని తమను కోరుతున్నాను.

శ్రీ కె. జానకిరాం (నరసాపూర్) :- అధ్యక్షా, ఇది రొయ్యల చెరువులకు సంబంధించిన విషయం. మా డెల్టా ఏరియాలో ఎక్కువ నిరుద్యోగ యువకులంతా రొయ్యల చెరువులపైననే తమ జీవనం సాగిస్తుంటారు. కానీ వరి విత్తనాలకు క్వాలిటీ కంట్రోల్ వుంది కాని రొయ్యలకు సంబంధించి లేదు. హేచరీల నుండి రొయ్యల సీడ్ వస్తుంది. వాటికి క్వాలిటీ కంట్రోల్ లేకుండా వారు ఇచ్చిందే తెచ్చి రైతులు తమ చెరువులలో వేసుకోవడంవల్ల వారికి కోట్లాది రూపాయల నష్టం వస్తోంది. వారు వాడే డోలమైట్ వంటి మెడిసిన్స్‌లో కూడా డూప్లికేట్ మెడిసిన్స్ అమ్మేస్తున్నారు. ఆ డూప్లికేటు మందులను చెరువులలో వేయడంవల్ల పంటకు డామేజ్ జరుగుతోంది. ఇది చాలా ముఖ్యమైన విషయం, దీనిమీద చర్య తీసుకోవాలని కోరుతున్నాను. మొన్న జరిగిన తుఫానులో కూడా వారు లాస్ అయ్యారు. రెవిన్యూ మినిస్టర్‌గారు ఒక్కమాట కూడా చెప్పలేదు.

3.50 మ. శ్రీ పి. అశోక గజపతిరాజు :- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నేను నోట్ చేసుకున్నాను. మా కొలీగ్ ఇక్కడ సభలో లేరు. ఈ సమస్య పరిష్కారం నిమిత్తం ఆ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళతాను.

శ్రీ జె. వెంకటరెడ్డి (మార్కాపూర్) :- ఇది కార్మిక శాఖామాత్యులకు చెందింది. మా మార్కాపూర్ పట్టణంలో చాలా సంవత్సరాల నుండి ఒక ఫ్యాక్టరి ఉంది. పలకల గనులు

ఉన్నాయి. పలకల ఫ్యాక్టరీ ఉంది. అందులో పనిచేసే కార్మికులకి ఏదయినా గాయాలు తగిలినా, యాక్సిడెంట్స్ జరిగినా, జబ్బు చేసినా అక్కడున్న ఇ.ఎస్.ఐ. హాస్పిటల్‌లో చికిత్స దొరికేది. వారు మాత్రలు ఇచ్చేవారు. ఇప్పుడు ఆ హాస్పిటల్‌ని తీసివేస్తామని పేపర్లో ప్రకటించారు. ఆ హాస్పిటల్ తీసవేసినట్లయితే అక్కడి కార్మికుల సంగతి ఏమిటి? కార్మికుల బాగోగులు చూసే బాధ్యత ప్రభుత్వంమీద ఉంది. ఆ హాస్పిటల్‌ను తీసివేయకుండా దానిని 10 పడకలు లేదా 30 పడకల ఆసుపత్రిగా మార్చాలని మా అందరి కోరిక. ఈ విషయమై కార్మిక శాఖామంత్రిగారితో మాట్లాడినప్పుడు అటువంటిది జరగదు అని అన్నారు. ఈ శాసనసభద్వారా వారిని ఖచ్చితంగా హామీ ఇవ్వవలసిందిగా తమద్వారా కోరుతున్నాను.

శ్రీ ఇ. పెద్దిరెడ్డి:- సంతృప్తికరంగా నావద్దనుండి సమాధానం తీసుకున్నా కూడా శాసనసభ ద్వారా సమాధానం కావాలని సభ్యులు కోరారు. తప్పకుండా వారు చెప్పిన విషయాన్ని పరిశీలించి పూర్తిగా న్యాయం చేయడం జరుగుతుందని తెలియచేస్తున్నాను. ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరంలేదని తమద్వారా గౌరవసభ్యులకు తెలియ చేస్తున్నాను.

శ్రీ వి. రామయ్య:- సభ్యులకు మంచి అవకాశం ఇస్తున్నారు. ఉదారంగా అందరికి ఇస్తున్నారు. దానికి అడ్డు చెప్పడంలేదు. ఇందాక తమరు లేరు. అధ్యక్షస్థానంలో ఉన్నవారిని రిక్వెస్టు చేశాము. వారు మాట్లాడడానికి అవకాశం ఇస్తామని అన్నారు. అది గుర్తు చేస్తున్నాను.

శ్రీ జి. దేముడు:- ఇది మెడికల్ అండ్ హెల్త్ మినిస్టర్‌కి సంబంధించింది. అధ్యక్షా, తమరి నియోజకవర్గం, నా నియోజకవర్గం ప్రక్కనే. నా నియోజకవర్గంలో కొంత ప్రాంతం మైదాన ప్రాంతం, కొంత ఏజెన్సీ ప్రాంతం ఉంది. పి.హెచ్.సి. డిస్పెన్సరి ఉంది. ఆసుపత్రి ఉంది. అన్ని బిల్డింగులు కండెమ్ అయినాయి. ఒక్క బిల్డింగ్ కూడా సరిగ్గాలేదు. వర్షంవస్తే లోపలికి నీరువచ్చి మందులన్నీ నానిపోతున్నాయి. డాక్టర్ ఉండే క్వార్టర్స్ అన్ని కండెమ్ అయినాయి. ఎవరూ ఉండలేరు. మైదాన ప్రాంతం నుండి వచ్చి వైద్యం చేస్తున్నారు. దానివల్ల ఇబ్బందిగా ఉంది. ఈ బిల్డింగ్స్ పరిస్థితి ఇది. హాస్పిటల్ పరిస్థితి అది. కుక్కకాటు, పాముకాటుకు మందులు ఉండవు. చాలా ఇబ్బందిగా ఉంది. ముఖ్యంగా వేల్పూరం విషయం చెప్పదలచాను. పోస్ట్‌మార్టం విషయానికివస్తే కొయ్యూరు, గోలుకొండ మండలాల నుండి నర్సీపట్నానికి రావలసిన ఉంటుంది. కొయ్యూరు మండల హెడ్‌క్వార్టర్స్‌కి 100 కి.మీ. దూరంలో కొన్ని ఊర్లు ఉన్నాయి. అక్కడి నుండి నర్సీ పట్నానికి రావాలంటే 150 కి.మీ. శవాన్ని మోసుకొని రావాలి. శవాలు కుళ్ళిపోతాయి. ఇంతదూరం శవాన్ని తీసుకురావాలంటే దాదాపు రూ. 5,000/- వరకూ ఖర్చు అవుతుంది. కాబట్టి ఈ పోస్ట్‌మార్టం సెంటర్‌ని కె.డి.పేటలో పెట్టవలసిందిగా కోరుతున్నాము. అలా అయితే ఇబ్బంది ఉండదు. ఎప్పటి నుండో అడుగుతున్నాము. ధారకొండ హాస్పిటల్‌పైన పోలీస్ అవుట్‌పోస్ట్ పెట్టారు. పేషెంట్స్‌కి రాత్రిపూట ఇబ్బందిగా ఉంటుంది. డాక్టర్లు కూడా పేడిస్తున్నారు. దానిని వేరేచోట ప్రక్కగా మారిస్తే మంచిది. ఒక్క హాస్పిటల్‌ని కూడా

అప్‌గ్రేడ్ చేయలేదు. అప్‌గ్రేడ్ చేయాలని, పాడయిపోయిన బిల్డింగులకు మరమత్తులు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- కొలీగ్ ఇక్కడ లేరు. నేను నోట్ చేసుకున్నాను. వారికి అందచేస్తాను.

శ్రీ ఎం. నారాయణరెడ్డి:- అధ్యక్షా, నా నియోజకవర్గానికి సంబంధించిన ఇష్యూ. ప్రభుత్వ వ్యతిరేక అక్రమాలకు సంబంధించి ఆర్. అండ్ బి. మినిస్టర్‌గారికి తెలియచేయ దలచాను. నా నియోజకవర్గంలో రాయచోటి అంగడిరోడ్డు ఉంది. రోడ్డుకు ఇరువైపులా మట్టిపూడ్చే కార్యక్రమం జె.సి.పి.కి ఇవ్వడం జరిగింది. అది రూ. 8 లక్షల పని ఎటువంటి టెక్నికల్ శాంక్షన్ లేకుండా, అగ్రిమెంట్ కూడా లేకుండా పని చేయడం జరిగింది. వర్క్‌చేసేటప్పుడు రోడ్డు వైపు మట్టి తీసి రోడ్డు పూడ్చడం జరిగింది. అక్కడ మెయిన్ రోడ్డు నుండి పోయే ఎద్దుల బండి రోడ్డునంతా కూడా కట్ చేసి రోడ్డును పూడ్చారు. అదే విధంగా రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్ల మొదళ్ళలోని మట్టిని తీసి రోడ్లు పూడ్చారు. వర్షానికి వచ్చిన గాలికి చెట్లు పడిపోవడం జరిగింది. కాంట్రాక్టర్స్ ఏ టెక్నికల్ శాంక్షన్, అగ్రిమెంట్ ....

(గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

లేకుండానే పని చేస్తున్నారు. ఈ విషయంతో ఆర్. అండ్ బి. మినిస్టర్ స్పందించాలి. ఆ పనులను ఆపివేయించి, సదరు అధికారులమీద వెంటనే చర్య గైకొనాలి.

శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి:- ఏ టెక్నికల్ శాంక్షన్, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ లేకుండా చేస్తే దానికి బిల్లులు రావు. కాబట్టి ఈ విషయంలో ఎంక్వయిరీ చేయిస్తాను. నామినేషన్ పద్ధతిమీద అన్నాము. సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. ఎంక్వయిరీ చేయించి ఏదయినా తప్పు ఉంటే సంబంధిత ఇంజనీర్‌ని సస్పెండ్ చేస్తాము. ఆ పనులను కూడా వెంటనే నిలిపివేస్తాము.

శ్రీ కె. సుబ్బరాజు:- ఇది ప్రివిలేజ్ మెన్షన్. ఒక ఆశ్చర్యకరమయిన అంశము. రెండు సంవత్సరాల క్రితం రీజినల్ పోస్టల్ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా విజయవాడ రీజిన్ నుండి నేను, కర్నూలు రీజిన్ నుండి గఫూర్‌గారు, విశాఖ రీజిన్ నుండి చలపతిరావుగారు నామినేషన్ ద్వారా ఎన్నికయినట్లు 14.12.96న ప్రకటించారు. ఈ పోస్టల్ అడ్వైజరీ కమిటీ పిరియడ్ రెండు సంవత్సరాలు అన్నారు. ఆ పీరియడ్ అయిపోయే పరిస్థితి వచ్చింది. ఇప్పటివరకూ ఒక్క సమావేశం కూడా ఏర్పాటు చేయలేదు. సెంట్రల్ గవర్నమెంట్ అయినప్పటికి అత్యున్నతమయిన శాసనసభ నుండి సభ్యులు ఎన్నికయిన ఈ కమిటీ సమావేశం ఏర్పాటు చేయబడలేదు అంటే ఈ శాసనసభకే అవమానము. ఐదారు జిల్లాలలో ఉన్న పోస్టల్ సర్వీసుల సమస్యలను సమీక్షించడానికి ఏర్పాటయినది, ఒక్క సమావేశం కూడా జరపలేదు. టర్మ్‌కూడా అయ్యే పరిస్థితి ఏర్పడింది. చాలా దురదృష్టకరము. ఈ

విషయంలో తగు చర్యలు తీసుకోవాలి. శాసనసభకే అగౌరవంగా ఉన్న ఈ సమస్యకు సంబంధించి సంబంధిత డిపార్ట్మెంట్స్కి సంవత్సరం క్రితం ఈ హాస్పటల్ అధికారులకు లెటర్స్ వ్రాయడం జరిగింది. ఈ విషయంలో సీరియస్గా ఆలోచించాలి. గౌరవసభ్యులకు ఇకముందు ఇటువంటివి జరగకుండా ఉండే పద్ధతిలో తగు జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. సెంట్రల్ గవర్నమెంట్లో ఉండే హాస్పటల్ అడ్వైజరి కమిటీకి ఆ విధంగా డైరెక్షన్స్ ఇవ్వాలని కోరుతున్నాను. ఇది మన మంత్రులకు చెప్పేది కాదు. దీనికి సంబంధించి ప్రివిలేజ్ నోటీస్ ఇచ్చాను. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడాలి.

4.00 సా. Sri P. Ashok Gajapathi Raju:- When public utilities make a request to this August House to elect some representatives and send them to serve on their Boards, Committees or whatever, the reason is that a public representative can represent peoples' problems correctly and in its right perspective. And when they do not call for a meeting for the period of the time of the office, I think it is unjust. It is not only belittling the Member on an individual basis but it also amounts to requesting this House to send the Membership of the Committee or organisation and then seeing that the whole thing is infructuous. This should be taken seriously. It should be seriously considered and after serious consideration, appropriate action should be initiated.

శ్రీమతి వి. భారతి (సత్తెనపల్లి):- అధ్యక్షా, గుంటూరు జిల్లా కొల్లూరులోని ఇటుకల పరిశ్రమ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందింది. ఇటుకలను తయారు చేయుటకు ఉపయోగించు ముడిసరుకు మొన్న వచ్చిన వరదలవల్ల కొట్టుకుపోయింది. ఈ నెల 13వ తేదీన గౌరవ ముఖ్యమంత్రిగారు కోస్తల్ జిల్లాల పర్యటన సందర్భంగా ఇక్కడకి వచ్చినప్పుడు ఇటుక పరిశ్రమ ఉత్పత్తిదారులు ముఖ్యమంత్రికి విన్నవించడం జరిగింది. వీరిని ఆదుకోడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు హామీ ఇవ్వడం జరిగింది. ఇటుక పరిశ్రమ సంక్షోభానికి ప్రధాన కారణం సేల్స్ ట్యాక్స్ మరియు మైనింగ్ ట్యాక్స్. వీటివల్ల వీరి అమ్మకాలు ఏ మేరకు జరిగినా ఈ ట్యాక్స్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అసలే వీరి ముడిసరుకంతా కొట్టుకుపోయి నష్టాల్లో ఉన్నారు. వరదలవల్ల వచ్చిన నీరు ఇటుక బట్టీల చుట్టూ ఉండడంవల్ల ఇటుక అమ్ముకోడానికి అడ్డంకులు కలుగుతున్నాయి. ఇటుకలు గతంలో తీయడానికిగాను వంద రూపాయల లేబర్ ఛార్జ్ అయ్యేది నేడు అది 8 వందల రూపాయలవరకు పోతోంది. అలా నాలుగువందల ఇటుకను పేరవేయడానికిగాను సొమ్ము కావాల్సి వస్తే ఇటుక ఉత్పత్తి దారులు ప్రయివేటు వ్యక్తుల నుండి అప్పులు తీసుకుంటున్నారు. బట్టీల చుట్టూ నీరు నిల్వ ఉన్నందువల్ల ఇటుక తీసుకోడానికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఈ రైతులు తాము పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వ

దృష్టికి తేవడానికి హైదరాబాద్ వచ్చారు. సేల్స్ ట్యాక్స్, మైనింగ్ ట్యాక్స్ రద్దు చేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు గాజుల్లంకలో చెప్పారు. వీటిని రద్దు చేసినట్లయితే ఇటుక తయారీదార్లకు కొంతవరకు ప్రయోజనం లభిస్తుంది. లేకపోతే ప్రతి లారీకి వీరు సెస్ చెల్లించాల్సి వస్తుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కానీయండమ్మా.

శ్రీమతి పి. భారతి:- అధ్యక్షా, వ్యవసాయ పనులులేని సమయంలో రైతులు ముఖ్యంగా ఇటుక తయారీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్నారు. కాబట్టి సేల్స్‌ట్యాక్స్, మైనింగ్ ట్యాక్స్‌లను వెంటనే రద్దు చేయాలని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు కాబట్టి మంత్రిగారు సభలో ప్రకటించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సత్యనారాయణరావు:- అధ్యక్షా, రేషనలైజేషన్ ఆఫ్ ట్యాక్స్ తీసుకు వస్తాము. అప్పుడు వీరు చెప్పిన విషయం తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ ఎ. గోవిందనాయిక్:- అధ్యక్షా, అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రకులాలవారు దళితులపై తప్పుడు ఆరోపణలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 14.11.98న గిరిజన శాఖ మంత్రి శ్రీ నగేష్‌గార్ని, అదిలాబాద్ ఎం.పి. వేణుగోపాలాచారి గార్ని ఖానాపూర్‌కి పిలిపించడం జరిగింది. వారు ఉదయమే వచ్చి తక్కాపూర్ గ్రామంలో హౌసెస్‌కి శంకుస్థాపన మరియు ఒక కోటి రూపాయలతో నిర్మించిన ఆసుపత్రి బిల్డింగ్‌కి ప్రారంభోత్సవం చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా అక్కడ ఒక ఉన్నత పాఠశాలలో విద్యార్థులు టీచర్స్‌గా వర్క్ చేస్తూ ఒక ప్రోగ్రాం నిర్వహించారు. డి.పి.ఇ.సి. కార్యక్రమానికి మంత్రి శ్రీ నగేష్‌గారు శంకుస్థాపన చేయాల్సి ఉంటే జడ్.పి.టి.సి. సభ్యులు అగ్రకులాలకి చెందిన వారు దీని శంకుస్థాపన చేశారు. అదేకాక అక్కడ ఉన్న టెంట్లు, మైకులు, కుర్చీలు మొత్తం తొలగించి వేయడం జరిగింది. మేము అక్కడకి వెళ్లే సరికి మా కార్యకర్తలు జడ్.పి.టి.సి. ఇంటికి వెళ్లారని తెలిసింది. మేమూ వెంటనే అక్కడకి వెళ్లడం జరిగింది. జె.కె. ప్రభాకర్, శేఖర్ అనే ఎస్.టి. తెలుగుదేశం కార్యకర్తలు వెళ్లి ఆయనని అడిగితే కులంపేరుతో దూషించడం జరిగింది. ఈ విధంగా ఎందుకు చేశారని అడిగిన గిరిజన నాయకుడు శ్రీ బలరాం నాయక్‌ని కూడా దూషించడం జరిగింది. ఈ విధంగా చేయడమన్నది గిరిజన మంత్రికే, గిరిజన ఎం.ఎల్.ఎ.లకు అవమానపరిచనట్లేనని తెలియజేస్తున్నాను. కార్యకర్తలు వెళ్లి అలా ఎందుకు చేశారని వాదోపవాదాలు చేసుకొంటున్నారు. వారిని కొట్టడం కానీ, తిట్టడంకానీ ఏమీ జరుగలేదు. ఎటువంటి రక్తపాతం జరుగలేదు. స్టాబింగ్ కూడా జరుగలేదు. అక్కడ వున్న ఎం.పి.లు,
4.10 సా. మాజీ ఎం.పి.లు జిల్లాపరిషత్ ఛైర్మన్‌లు అందరూ వచ్చి అదే రోజున తెల్లవారు ఝామున పోలీసు స్టేషనులో బైఠాయించారు. రెండురోజులు పోలీసు స్టేషనులో బైఠాయించి మాపై తప్పుడు కేసులు పెట్టారు. మా కార్యకర్తలను 24 గంటలలో రిమాండుకు పంపారు. మాకు అక్కడ ఇంతటి అపారమైన అవమానం జరిగింది. నేను

పోలీసు స్టేషనులో పిటిషను పెట్టాము. ఇప్పటివరకూ ఎటువంటి చర్య తీసుకోలేదు. మరి ఎస్.సి., ఎస్.టి.లను కులంపేరిట దూషించినప్పటికీ, అలా చేశారని వారిపై కేసు పెట్టగా యిప్పటివరకూ ఎటువంటి చర్య తీసుకోలేదు. గిరిజన మంత్రిగానీ, ఐ.టి.డి.ఎ.లు ఇంత గర్వంగా, కావరంతో చేస్తున్న దుశ్చర్య. ఇది క్షమించరాని నేరం. మా అందరిపై కేసులు పెట్టి మనుష్యులను అందరినీ రిమాండ్‌లో పెట్టారని మేము అప్లికేషను పెడితే ఎటువంటి చర్య తీసుకోలేదు. కనుక ఈ విషయమై సరైన చర్య తీసుకోవలసిందిగా తమ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, ఈ సమస్య, సంఘటన గురించి నేను పేపర్స్‌లో చూశాను. వారు దానిని గురించి పేపర్లో రాసి యిచ్చినట్లయితే కలెక్టరుగారికి పంపి, ఏమి జరిగిందో కనుక్కుంటాను.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రామచంద్రారెడ్డి:- అధ్యక్షా, ఇది ఎలక్ట్రిసిటీ మినిస్టరుగారికి సంబంధించింది. శ్రీశైలం పవర్ ప్రాజెక్టు కొంత కాలంగా నీటిలో మునిగిపోయిన విషయం అందరికీ తెలిసిందే. మరి మంత్రిగారు అక్కడ చాలా రోజులుగా మకాం వేశారు. అలా మకాం వేసి, ప్రభుత్వ అధికారులు, యంత్రాంగం అంతా యుద్ధ ప్రాతిపదికన అక్కడ చర్యలు చేపట్టడం జరిగిందనీ, దానిని రెక్టిఫై చేశామని పేపర్లలో వచ్చింది. కాబట్టి ఎప్పటిలోగా ఈ శ్రీశైలం పవర్ ప్రాజెక్టు తిరిగి పున: ప్రారంభించబడుతుంది? ఎన్ని యూనిట్స్ ఎప్పుడెప్పుడు మొదలు పెడతారని తమ ద్వారా అడుగుతున్నాను.

శ్రీ కె. రామచంద్రరాజు:- అధ్యక్షా, సభలోని సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం అంతా ఈ శ్రీశైలం పవర్ ప్రాజెక్టు ఎప్పుడు పవర్ ప్రొడక్షనులోకి వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. ఈరోజు ఉదయం 11.15 నిమిషాలకు ఒక యూనిట్ అంటే నెంబర్ 5 యూనిట్ పని ప్రారంభించడం జరిగింది. ముఖ్యంగా ఇంత తొందరగా ఎవరూ ఊహించని విధంగా ఈ యూనిట్ పని ప్రారంభించడం, ఉత్పత్తిని ప్రారంభించడం సంతోషదాయకం. మిగిలిన యూనిట్స్ కూడా అతి తొందరలో ఉత్పత్తి ప్రారంభించడానికి, మన ముఖ్యమంత్రిగారు దేశంలోని దీనికి సంబంధించినటువంటి వివిధ కంపెనీలన్నింటిని కూడా దీనికి అవసరమైనటువంటి సామానులు అవి తీసుకు వచ్చి పనిచేయాలన్న ఉద్దేశ్యంతో వారందరినీ కూడా పిలిపించడం జరిగింది. ముఖ్యంగా బి.హెచ్.ఇ.ఎల్., ఎ.బి.బి. లిమిటెడ్, ఆస్ట్రమ్, కంట్రోల్ అండ్ స్కెమెటిక్స్, కంట్రోల్ అండ్ స్విచ్‌గేర్, రోహిత్ ఇంటర్‌లాక్ అండ్ ఆటోమేషన్, క్రాంప్టన్ గ్రీవ్స్, బ్లూస్టార్, ఓ.టి.ఐ.ఎస్. ఎక్విప్‌మెంట్ అండ్ సేల్స్, కోశలా కంప్రెషర్స్, ప్రెసిషన్ ఇంజనీరింగ్ వర్క్స్, పెన్‌వాల్వ్, బొంబే, ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్స్ బొంబే, టి.ఇ.ఎల్.కె., అంగమల్లి, ఎన్.హెచ్.పి.సి., నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ కంపెనీలు అన్నీ మోటివేట్ చేయబడి ప్రాజెక్టు పనులు ప్రారంభించడానికి సహకరించాయి. అందరూ ఈ యూనిట్స్ 6 మాసాలలోగానీ, సంవత్సరానికిగానీ పనిచేయవని అనుకుంటున్న తరుణంలో పై కంపెనీల వారందరూ, ప్రభుత్వ యంత్రాంగం ఎ.పి.ఎస్.ఇ.బి. అధికారులంతా, ఎ.పి.ఎస్.ఇ.బి. ఛైర్మన్

అందరూ కూడా కష్టపడి ఈ ప్రాజెక్టును దేశంలో ఎవరూ ఊహించని విధంగా ఉత్పత్తి ప్రారంభించేలా చేశారు. ఎ.పి.ఎస్.ఇ.బి. ఉద్యోగస్తులకు, ఛైర్మన్‌గారికి అందుకుగాను నా శుభాభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా ఇందుకు తోడ్పడిన ముఖ్యమంత్రిగారికి కూడా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అలాగే యూనిట్ నెం. 7, 2, 3 రోజులలో మొదలు పెట్టబోతున్నామని తెలియజేస్తున్నాము. తరువాత 1, 2, 3, 4 యూనిట్స్‌ను కూడా మొదలు పెట్టడం జరుగుతుంది, పనులు ప్రోగ్రెస్‌లో వున్నాయని తెలియ జేస్తున్నాను. ఈ యూనిట్స్ ఇంత తొందరగా, ఎవరూ ఊహించని విధంగా అతి తొందరగా ప్రొడక్షను చేయడానికిగాను సహకరించిన అందరికీ కూడా మరొకసారి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వివిధ కంపెనీలకు కూడా నా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

శ్రీ మల్‌రెడ్డి రంగారెడ్డి:- అధ్యక్షా, నందనవనం పేరుతో ప్రభుత్వం ఒక మంచి కార్యక్రమాన్ని చేయాలని పనులు చేపట్టింది. మూసీనదీ పరీవాహక ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది. అయితే దానికి వ్యతిరేకంగా ఇక్కడ కొందరు అధికారులు పనులు చేపట్టారు. అక్కడ వున్నటువంటి పేదవాళ్ళకు సరూర్‌నగర్ మండలం, కర్మన్‌ఘాట్ గ్రామంలో ఇళ్ళను యిచ్చేందుకు నిర్ణయించారు. అయితే నా నియోజక వర్గానికి చెందిన మలక్‌పేట ప్రాంతంలో వున్న పేదవాళ్ళకు ఈ గ్రామంలో ఇళ్ళను యివ్వడానికి నిర్ణయించగా వారికి యివ్వకపోగా, అధికారులు వేరే ప్రాంతాల వారందరికీ ఇళ్ళను యివ్వడం జరుగుతోంది. మేము అక్కడ వున్న వారి నుండి 100 ఇళ్ళను ఖాళీ చేయించమని కోరడం జరిగినప్పటికీ, అవి ఖాళీ చేయకపోగా హైదరాబాదు నగరంలోని ఇతర ప్రాంతాలకు చెందిన వారిని అక్కడకు చేర్చడం జరుగుతోంది. ఇప్పుడు దాదాపు 1000 ఇళ్ళను యిచ్చినట్లుగా సమాచారం వచ్చింది. ఇక్కడ పేద ప్రజలు మురికి కూపాలలో వుంటున్నారని, అదీగాక నగరాన్ని నందనవనం చేయాలన్న పేరిట నా నియోజక వర్గానికి చెందిన మలక్‌పేట వాసులకు, సరూర్‌నగర్ మండలంలోని, కర్మన్‌ఘాట్ గ్రామంలో ఇళ్ళను యిచ్చేందుకు నిర్ణయం తీసుకున్న తరువాత కూడా ఇలా అక్కడి పేదలకు యివ్వకుండా అధికారులు ఎక్కడెక్కడి వారికో యివ్వడం శోచనీయం. మీరు ఈ విషయాన్ని గమనించి తగు చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా కోరుతున్నాను. మూసీనదిపై రెండవ బ్రిడ్జి నిర్మించారు. అది గతంలో పడిన వర్షాలకు పడిపోయింది. అదేకాకుండా ఈ రోజు నందనవనంపేరిట మూసీమీద ఏదైతే ఛానల్ కడుతున్నారో దానికి ఒక ప్రణాళిక లేకుండా కట్టడం జరుగుతోంది. దాని విషయం కూడా మంత్రిగారి దృష్టికి ఈ సందర్భంగా తేవడం జరుగుతోంది. ఆ విషయంలో కూడా తగు చర్యలు తీసుకోవలసిందిగా తమ ద్వారా మంత్రిగారికి మనవి చేస్తున్నాను.

4.20 సా. శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు, మూసీనది ప్రాంతంలో తొలగించినటువంటి వ్యక్తులకోసం. అక్కడ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం పథకం వేస్తే, వాళ్ళతోబాటు మిగతా వ్యక్తులు కూడా పట్టాలు ఇస్తారని చెప్పి వచ్చినట్లు మా దృష్టికి వచ్చింది. వెంటనే కలక్టరుగారిని వెరిఫై చేసి ఎవరైతే ఎఫెక్టెడ్ ప్రజలు ఉన్నారో వాళ్ళ తప్ప మిగతా వాళ్ళు అందరికి ఇవ్వకుండా మిగిలినవి ఏమైనా ఉంటే స్థానికంగా ఉన్నటువంటి ప్రజలకు ఇచ్చే విధంగా నేను ఆదేశాలు ఇచ్చాను.

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి :- అధ్యక్షా, 1995లో శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు దేశ ప్రధాన మంత్రి గోరుకల్లు రిజర్వాయర్‌కు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈరోజువరకు పని మొదలు పెట్టలేదు. జియాలజికల్ డైరెక్టర్, సెంట్రల్ గవర్నమెంటు, ఈరోజువరకు రిపోర్టు ఇవ్వలేదు. దగ్గర దగ్గర 8 సంవత్సరాలు అయినది. సంబంధించిన ఆఫీసరుతో మాట్లాడి దీనిపైన రిపోర్టు ఇచ్చి రిజర్వాయర్ ఖచ్చితంగా కట్టేట్లు చర్య తీసుకోవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఈ రిజర్వాయర్ లేకపోతే కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్న ఎస్.ఆర్.బి.సి. కాలువ వేస్టు. నగరి-గాలేరుకు నీరు ఇవ్వలేరు. కడప జిల్లాలోని గండికోట రిజర్వాయర్‌కు నీరు ఇవ్వాలన్నా గోరుకల్లు రిజర్వాయర్ నుంచే ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. అదేవిధంగా ఎస్.ఆర్.బి.సి. కాలువలు త్రవ్విన రైతులకు 4 సంవత్సరాల నుంచి నష్టపరిహారం ఇవ్వలేదు. ఇప్పుడు మొదలు పెట్టే పనులకు ఆ రైతులకు తొందరగా నష్టపరిహారం ఇప్పించాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, పిట్స్, ఇన్వెస్టిగేషన్ జరుగుతావుంది. డిటేల్ రిపోర్టు ఇవ్వలేదు. ఏమీ లేకుండా పెద్ద పెద్ద వాళ్లచేత శంకుస్థాపన చేయిస్తే ఎట్లా?

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి.- అధ్యక్షా, అధికారుల మీద యాక్షన్ తీసుకోమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- (మంత్రిగారిని ఉద్దేశించి) 1987-88లో శ్రీ ఎన్.టి. రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే పిట్స్ తవ్వి రిజర్వాయర్ కడతామని చెప్పారు. ఆ తరువాత శ్రీ పి.వి. నరసింహారావుగారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు శంకుస్థాపన చేయించాము. అక్కడ ప్రజల అవసరాలు కొంచెము అర్థం చేసుకోండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, ఏదేమైనా ఫీజిబిలిటి ఉండాలి కాబట్టి క్షుణ్ణంగా పరిశీలన చేయాలి. రిపోర్టు కాకుండానే పనులు ఎట్లా మొదలు పెడతాము?

శ్రీ కె. రాంభూపాల్‌రెడ్డి:- అధ్యక్షా, ట్యాంకులు ఉన్నాయి అవి ఇంకిపోతున్నాయి. ఈ రిజర్వాయర్ కడితే ఎట్లా ఇంకిపోతాయో చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- అధ్యక్షా, సభ్యులు చెప్పింది వెంటనే పరిశీలిస్తాను.

శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- అధ్యక్షా, కరీంనగర్ జిల్లాలో ఫైనాన్సు కంపెనీలలో మోసపోయిన వాళ్లు నా నియోజకవర్గంలో, నా ప్రక్క నియోజకవర్గంలో బుగ్గారంలో కొన్ని వేలమంది వున్నారు. వారు లక్షలాది రూపాయలు నష్టపోయారు. ఫైనాన్సు కంపెనీలలో డిపాజిట్లు చేసుకొన్నవారిలో మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు, వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు ఉన్నారు. వారు కష్టపడి సంపాదించిన డబ్బును ఫైనాన్సు కంపెనీలలో డిపాజిట్ చేయడం జరిగింది. వాళ్లు హంగర్ స్ట్రైక్ చేయడం జరిగింది. రెవెన్యూ మంత్రిగారికి, హోం మంత్రిగారికి ఒకసారి విజిట్ చేయమని

లెటర్సు వ్రాయడం జరిగింది. మండల అధికారులకు, రెవెన్యూ అధికారులకు సబ్ ఇన్స్పెక్టర్సుకు ప్రజలు ఎంత నష్టపోయారో అంచాన వేయమని చెప్పి లెటర్సు వ్రాయడం జరిగింది. ప్రభుత్వం వరదలు, తుఫానులు వచ్చినప్పుడు ఏవిధంగా నష్టపరిహారం చెల్లిస్తారో అదేవిధంగా ఈ బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుచున్నాను. వాళ్ళ పరిస్థితి చూస్తూ వుంటే ఘోరాతిఘోరంగా ఉన్నది కాబట్టి ఫైనాన్సు కంపెనీల ఆస్థులను జప్తు చేసి అక్షన్‌పెట్టి నష్టపరిహారం చెల్లించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కూడా మీటింగ్‌కు ముఖ్యమంత్రిగారు, జిల్లా మంత్రి పెద్దిరెడ్డిగారు వచ్చినప్పుడు గోడున ఏడుస్తూ వాళ్ళ బాధను చెప్పుకొన్నారు. ముఖ్యమంత్రిగారు ఇంతవరకు ఎలాంటి యాక్షన్ తీసుకోలేదు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా, ఈ రోజు ఎజండా చూస్తే పెద్దలకు, ప్రత్యేకంగా గౌరవ శాసనసభ్యురాలికి సంతోషం కలిగే ఉండాలి అని నా భావన. ఈ రోజు Andhra Pradesh Protection of Depositors of Financial Establishments Bill, 1998 is introduced. మన పనితీరువల్ల కన్సిడరేషన్‌లోకి తీసుకు రాలేకపోతున్నాము. మాకు అభ్యంతరం లేదు. If the House is unanimous I do not mind. I will get it passed immediately to protect the people from such financial companies.

(అంతరాయం)

హౌస్ విజ్ఞతకే విడిచిపెట్టాము. నేను ఏమీ ప్రెస్ చేయడం లేదు. ఇలాంటి దోపిడి చాలా చోట్ల జరిగింది. This is due to inadequacies of law. కనుక ఈ బిల్లు తీసుకురావడం జరిగిందని గౌరవ సభ్యులు గ్రహించేవుంటారని నా భావన. అయితే మన అదృష్టం ఏమిటో ప్రత్యేకంగా మీ కంకరెన్సు కావాలి. Really, I pity.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మూవ్ చేయడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, నాట్ మోషన్.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు చదవండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, మనవి జీరో అవర్, జీరో డేస్ అయి పోయింది. జీరో అవర్ పర్వస్ అయిపోయింది. ఈ లోపలనే మనస్సు, పొల్లు నూటికి నూరుపాళ్ళు పాడైపోయింది. దయచేసి హౌస్ ఎడ్జెర్న్ చేస్తే.......

4.30 సా. శ్రీమతి కొమ్మిరెడ్డి జ్యోతిదేవి:- ఇక్కడ ప్రజలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఉన్న చట్టంతోనే యాక్షన్ తీసుకోండి. ఇప్పుడు ఉన్న చట్టంతోనే యాక్షన్ తీసుకోండి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, if all the Floor Leaders agree I also agree. I move motion for consideration of the Bill and we can pass it immediately.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- సభ్యులు ఒక స్పెసిఫిక్ కేసు చెప్పారు. బిల్లుకు, దీనికి సంబంధం ఏమిటి? స్పెసిఫిక్ కేసు చెప్పారు కాబట్టి ఆ కేసు మీద యాక్షన్ తీసుకోమని అంటున్నాము. ఆదరాబాదరాగా బిల్లు పాస్ చేసుకోవడం మంచిది కాదు, ఈ పద్ధతి మంచిది కాదు.

శ్రీమతి కె. జ్యోతిదేవి:- అన్నీ లిస్ట్ జప్తు చేస్తున్నారు సర్.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- ఇది చాలా ఇంపార్టెంట్ బిల్లు. ఈ బిల్లు చట్టం కాకపోతే మీరు చెబుతున్న కేసులపై యాక్షన్ తీసుకోవడం కూడా కుదరదు. మీరు చెబుతున్న సమస్యపై ఈ బిల్లు పాసైతే యాక్షన్ తీసుకోవచ్చు. బిల్ ఎక్సలెంట్‌గా వచ్చింది. మీరు చెబుతున్నటువంటి వారందరినీ చట్టపరిధిలోకి బిల్లుపాసైతే తీసుకురావచ్చు. లేకపోతే ఈ రోజు వారిని అరికట్టటానికి చట్టమే లేదు. కనుక మీరు దయచేసి దీనిని యునానిమస్‌గా పాస్ చేయండి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- బిల్లు పాస్ చేయండి, ఇది అవసరమే.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, right now I move the motion. The C.P.M. has agreed. If Congress Party also agrees I move it right now. I have no problem.

Mr. Deputy Speaker:- What is your opinion, Janardhana Reddy garu?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, జ్యోతిదేవిగారు ఒక సమస్య లేవనెత్తారు. బిల్లుకు, దీనికి ముడిపెట్టి పాస్ చేస్తే తప్ప యాక్షన్ తీసుకోలేమని అంటున్నారు.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- ఇన్‌యాడిక్వసీ ఆఫ్ లా ఉంది కాబట్టే నేను అట్లా ఆన్సర్ చేశాను. అందరూ ఒపీనియన్ ఇస్తామంటే సెలెక్ట్ కమిటీకి పంపాము, సెలెక్ట్ కమిటీలో డిస్కస్ అయినది. ఇప్పుడు జనార్ధన్‌రెడ్డిగారు, సి.పి.ఐ. వారు అంగీకరిస్తే వెంటనే పాస్ చేసుకోవచ్చు, యాక్షన్ తీసుకోవచ్చు. రూల్ ప్రకారం ఎక్స్‌ట్రార్డినరీ సిట్యుయేషన్ ఉంది కాబట్టి అడుగుతున్నాను.

శ్రీ మసాల ఈరన్న (ఆలూర్):- రైతుల సమస్య విజ్ఞప్తి చేయాలంటే ఉదయం 9.00 గంటల నుండి ఇంతవరకు నన్ను పిలవలేదు. జీరో అవర్‌లో ఎడ్జర్న్ చేయండి, లేదంటే బిల్లు తీసుకోండి, వారికి మాత్రం ఇవ్వొద్దు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దేవేందర్‌గౌడ్‌గారూ, వారి సమస్యలన్నీ కూర్చుని విని పరిష్కారం చేయండి.

(అంతరాయం)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- సుబ్బరాజుగారు, జనార్ధన్‌రెడ్డిగారు కూడా వారి అభిప్రాయాలు చెబితే ధైన అక్కర్లేదంటే అక్కర్లేదు, కావాలంటే కావాలి. రూల్స్‌ప్రకారం వి.యే నిమిత్తం అడుగుతున్నాము.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, జ్యోతిదేవిగారు ఒక సమస్య లేవనెత్తారు. లోకల్‌గా ఉన్న ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ అన్ని పేదవారివద్ద అవకాశం తీసుకునిగాని, యాక్ట్‌లో ఉన్న లూప్‌హోల్స్ తీసుకునిగాని వారికి అన్యాయం చేస్తున్నారని ప్రస్తావించారు. ఈరోజు బిల్లు తీసుకు వచ్చారు, ఇప్పుడు......

(అంతరాయం)

శ్రీ మసాల ఈరన్న:- బిల్లు పెట్టండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- లెజిస్లేచర్ ఎఫైర్స్ మినిష్టర్‌గారు వారి సభ్యుల్ని కంట్రోల్ చేయాలి. బిల్లు పాస్ చేద్దామన్నారు, అభిప్రాయం చెప్పమన్నారు. మీ ద్వారా మంత్రిగారిని ఒకటి అడుగుతున్నాను. బిల్లు పాస్ చేయడానికి మాకు ఎటువంటి అభ్యంతరమూలేదు: జ్యోతిదేవిగారు రైజ్ చేసినటువంటి ఇష్యూని తీసుకుని బిల్లు తీసుకుని వచ్చారా? వెంటనే పాస్ చేయమని అడుగుతున్నారు. జ్యోతిదేవిగారి సమస్య కూడా మంత్రిగారు వెంటనే పరిష్కారం చేస్తారా? స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, చెప్పండి.

శ్రీ పి. అశోక గజపతిరాజు:- బిల్లు పాస్ చేయటానికి అభ్యంతరం లేదన్నారు. సి.పి.ఐ., బి.జె.పి. వారు కూడా చెబితే బిల్లు ఇప్పుడే మూవ్ చేస్తాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మూవ్ చేసిన తరువాత ఆ సమస్య పరిష్కారం చేస్తారా?

శ్రీ పి. అశోక్ గజపతిరాజు:- పరిష్కారంకోసమే కదా బిల్లు తెచ్చింది, దయచేసి మీరు కూడా అంగీకరిస్తే మూవ్ చేస్తాము.

శ్రీ కె. సుబ్బరాజు:- గౌరవసభ్యురాలు చెప్పిన పద్ధతిలో ఈ రాష్ట్రంలో చాలామంది మోసపోతున్నారు. దీనికి సంబంధించి ఇంతకుముందు గౌరవ రెవెన్యూ మంత్రిగారి సమక్షంలో అనేక రకాలుగా చర్చించుకోవటం జరిగింది. ఇది చాలా మంచి బిల్లు, దీనిని ప్రవేశపెడితే మాకు అభ్యంతరం లేదు, వెంటనే పాస్ చేయటానికి కూడా అభ్యంతరంలేదు.

శ్రీ పి. రామయ్య:- బిల్లును జాప్యం చేయటం మంచిదికాదు, అవసరాల రీత్యా ఈరోజే చేయవచ్చు. ఇప్పుడు జీరో అవర్ మధ్యలో ఈ సమస్య వచ్చింది. ముందు జీరో అవర్ కంప్లీట్ చేయండి, నాన్‌అఫిషియల్ బిజినెస్ కానీయండి, ఆ తరువాత బిల్లు పెట్టండి, ఆమోదిస్తాము, ఈ రోజే చేసుకోవచ్చు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అశోక్ గజపతిరాజుగారు జీరో అవర్‌లో ఏదైనా రైజ్ చేస్తే జీరో అవర్‌లో అవకాశం తీసుకుని హౌస్ ఎడజర్న్ చేస్తున్నామని అంటున్నారు. అసలు జీరో అవర్‌లో బిల్లు ఇంట్రొడ్యూస్ చేస్తామంటున్నారు ఏమిటి?

Sri P. Ashok Gajapathi Raju:- The motion is already introduced. It is in the House. If you want we will take it up for consideration. If you do not want - Okay. Fine. There is inadequacy in the law. రూల్ ప్రకారం అమెండ్‌మెంట్ తీసుకురాలేము. అందుకు నోటీసు ఇవ్వాలి, దానికి మరొక ప్రొసీజర్ ఉన్నది. అక్కగారు జీరో అవర్‌లో లేవనెత్తిన అంశం గురించి కాదు సమస్య. చట్టంలో ఇన్‌యాడిక్వసీ ఉంది, అందుకొరకే ఈ బిల్లు ప్రవేశపెట్టడం జరిగింది. బిల్లు ఇంట్రొడ్యూస్ అయిపోయింది. కన్‌సిడరేషన్, పాసింగ్ అందరూ అంగీకరిస్తే యునానిమస్‌గా చేద్దాము. అపోజ్ చేసినా లెజిస్లేషన్‌లో తీసుకొనక తప్పదు. మా స్టాండ్ క్లియర్‌గా ఉంది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- నాన్‌అఫిషియల్ బిజినెస్, 304 ఉన్నాయి. అవన్నీ ముందు తీసుకోండి. ఏదేమైనా జోతక్కగారు చెప్పింది రికవరి గురించి, వేరే విధంగా రికవరీ చేయవచ్చు. పోలీస్ కేసెస్ పెట్టి కూడా రికవరీ చేయవచ్చు. దీనికి, దానికి సంబంధం ఏమిటి? పనిచేయటం చేతకాక ఏదో ఒకటి అడ్డం పెడితే ఎలా?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఆర్థిక శాఖామాత్యులు ఈ బిల్లు ఇంట్రొడ్యూస్ చేశారు. ఈ బిల్లు పాస్ చేయమంటే పాస్ చేద్దాము. చర్చించటానికి అవకాశం తీసుకుందాం. పాస్ చేయటానికి మాకు ఎటువంటి అభ్యంతరంలేదు. ఇక్కడ మాట్లాడవలసిన సభ్యులు కొందరు ఉన్నారు, ముందు జీరో అవర్ కానీయండి. జీరో అవర్ అయిన తరువాత ఈ బిల్లు మీద చర్చ చేసి పాస్ చేద్దాము.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, my submission is, now it is already 4-30 p.m. and we are sitting here from 9.00 a.m. onwards. అధ్యక్షా, జీరో అవర్‌కు ఎంతో కొంత సీరియస్‌నెస్ ఉండాలి, ఇన్ని మెన్షన్ వచ్చిన తరువాత ఆ సీరియస్‌నెస్ ఉండదు. మేము ఆకలితో ఉండటమనేది మాకు ఫర్వాలేదు, మేము ఇండివిడ్యువల్స్. అయితే దానికి కూడా ఒక హద్దు ఉండాలి కదా! పర్పస్ లేకుండా జీరో డేస్ చేయటం, జీరో బిజినెస్ చేయటం హౌస్‌లో మంచి పద్ధతికాదని నా అభిప్రాయం. మీరు ఏ బిజినెస్ తీసుకున్నా గవర్నమెంట్ వెనక్కి వెళ్ళే ప్రశ్నేలేదు.

Mr. Deputy Speaker:- Now, the House is adjourned to meet again at 9-00 a.m. tomorrow.

(The House then adjourned at 4-43 p.m. to meet again at 9-00 a.m. on Saturday, the 28th of November, 1998).

-----------XXX-----------

పేజి నెం.


8. ప్రభుత్వ ప్రతిపాదన : ... 515

1996, హైదరాబాద్ నగర పాలక సంస్థ (సవరణ) బిల్లుపై విశిష్ట సమితి గడువు పొడగింపు గురించి

9. ప్రభుత్వ బిల్లులు : ... 515

1. 1998, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల బిల్లు (ప్రవేశపెట్టబడినది)

2. 1998, రిజిస్ట్రేషను (ఆంధ్రప్రదేశ్ రెండవ సవరణ) బిల్లు (ప్రవేశపెట్టబడినది) ... 516

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 333